16-08Pg1exHMNWJQE:Layout 1 1/1/02 6:24 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
16-8-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 197, పేజీలు : 10+6 వెల : 6.50

పెట్రోలు స్టేషన్‌లో పేలుడు: 276మంది మృతి 5లో
టిటిడి ఉద్యోగులకు త్వరలో ఇళ్ల స్థలాలు 15లో



ఆశేష జనసందోహాన్ని ఉద్దేశించి ఎర్రకోటనుంచి స్వాతంత్ర్యదినోత్సవ ప్రసంగం చేస్తున్న ప్రధాని మోడీ

# మళ్లీ వస్తా.. భారత్ 'పవర్' చూపిస్తా

**2047కు అభివృద్ధి చెందిన దేశంగా ఇండియా**

**రూ. 15 లక్షలకు చేరనున్న తలసరి ఆదాయం**

**కొవిడ్ కాలంలో ప్రపంచానికే స్నేహితుడయ్యాం**

**వచ్చే ఐదేళ్లు స్వర్ణకాలం**

**అమృత్ కాల్ ఇక కర్తవ్య కాల్..**

**ఎర్రకోట స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** ప్రజల ఆశీస్సులతో మళ్లీ అధికారంలోకి వస్తామని, భారత్‌ను ప్రపంచంలోని మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా నిలిపేందుకు ఖచ్చితంగా కృషిచేస్తామని ప్రధానిమోడీపేర్కొన్నారు. 2014లో మార్పు తెస్తామన్న హామీతో గెలిపించారని, పనితీరు ఆధారంగా 2019లో మళ్లీ గెలిపించారని, ఇపుడు ప్రగతి నివేదికతో 2024లో మళ్లీ అధికారంలోకివస్తామని మోడీ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం ఎర్రకోట బురుజునుంచి ప్రధానిమోడీ జాతినుద్దేశించి ప్రసంగించారు. ఆర్థికవ్యవస్థను పరిపుష్టిచేయడంతోపాటు ఈశాన్యరాష్ట్రం మణిపూర్‌లోజరిగిన అల్లర్లను సైతం కట్టడిచేస్తామని, మణిపూర్‌లో శాంతియుత వాతావరణం తెస్తామని అన్నారు. అంతేకాకుండా పట్టణ ప్రాంత నిరుపేదలు, చేతివృత్తులు, మహిళలకు కొత్త పథకాలను కూడా ప్రకటించారు. ≫2

గర్భిణులు, పాలిచ్చే తల్లుల కోసం కొత్త పథకం 'మాతృత్వ వందన యోజన' 6లో

సంప్రదాయ వృత్తులకు ఇతోధిక ప్రోత్సాహం కొత్త పథకం 'విశ్వకర్మ యోజన' 6లో

పంద్రాగస్టు ప్రధాని ప్రసంగానికి వెళ్లని ఖర్గే 15లో



మంగళవారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ప్రసంగిస్తున్న సిఎం జగన్

**స్వాతంత్ర్య సమరమే అందుకు స్ఫూర్తి**

**పెత్తందారీ వర్గాలపై పేదల విజయం సాధించే దాకా యుద్ధమే**

**నాలుగేళ్లలో డిబిటి ద్వారా రూ.2.31కోట్ల లబ్ధి**

**వైద్య, ఆరోగ్యశాఖలో విప్లవాత్మక సంస్కరణలు**

**2025 జూన్‌కల్లా పోలవరం పూర్తి**

**77వ స్వాతంత్ర్య వేడుకల్లో సిఎం జగన్**

# గ్రామస్వరాజ్య దిశలో సాగుతున్న ఏపి

**విజయవాడ, ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:** పేదరికాన్ని, అంటరాని తనాన్ని ప్రోత్సహించే పెత్తందారీ వర్గాలపై స్వాతంత్రోద్యమ స్పూర్తి యుద్ధం సాగిస్తునే ఉంటామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా అడ్డుకోవడం,వారికి మంచి విద్యా అవకాశాలు కల్పించడం.సంక్షేమ పథకాలను అందించడం వంటి కార్యక్రమాలను అడ్డుకోవడం అంటరానితనంగానే భావించాలన్నారు.ఆ రకంగా వ్యవహరిస్తున్న కుటిలశక్తులపై పేదలు గెలిచే వరకు తమ పోరాటం సాగుతుందన్నారు.పేదరిక నిర్మూలన దిశలో తమ అడుగులు ముందుకు పడుతునే ఉంటాయన్నారు 2025 జూన్‌నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. భావస్వేచ్ఛలేనిదే సా వ్తతంత్ర్యానికి అర్థం లేదన్న రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అత్యంత భారీ విగ్రహం విజయవాడలో ఆవిష్కరిస్తామన్నారు. రాజ్యాంగ నిర్మాణ ఆవిర్భావం రోజున అంబేద్కర్ విగ్రహం ఆవిష్కృతమవుతుందన్నారు.భారత స్వాతంత్ర్యదినోత్సవ 77వ వేడుకలు మంగళవారం విజయవాడ ఇందిరాగాంధీ నగరపాలక క్రీడామైదానంలో వేడుకగా జరిగాయి. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి సాయుధ దళాల గౌరవ వందనం స్వీకరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించే శకటాలను తిలకించారు.స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేసుకున్నారు. స్వాతంత్ర్యానికి, ప్రజాస్వామానికి,రాజ్యాంగానికి సమానత్వానికి ఆచరణలో అర్థం చెపుతూ రాష్ట్ర అభివృద్ధిపథంతో ముందడుగు వేస్తున్నామని సగర్వంగా చెబుతున్నామని ముఖ్యమంత్రి జగన్ అన్నారు.రాజ్యాంగం పట్ల అపారగౌరవంతో నాలుగేళ్ళలో తమ పరిపాలనలో పేదరిక నిర్మూలన లక్ష్యంగా అన్ని వర్గాలకు సమన్యాయం చేసేవిధంగా ముందుకు సాగుతున్నామన్నారు.ఎన్నికల ప్రణాళికను పవిత్ర గ్రంథంగా తమ ప్రభుత్వం భావించిందన్నారు.99.05శాతం హామీలను అమలు చేసామన్నారు.50నెలల్లో డీబీటీ ద్వారా రూ.2.31 కోట్లు లబ్ధిచేసామన్నారు.2.6లక్షల మందికిపైగా శాశ్వత ఉద్యోగాలు భర్తీ చేశా ≫2



జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అభివాదం చేస్తున్న సిఎం జగన్



## సుప్రీం 'ప్రాంతీయ' తీర్పులు భేష్

**సిజెఐ చంద్రచూడ్‌ను అభినందించిన ప్రధాని**

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చారిత్రక ఎర్రకోట నుంచి జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుపై ప్రశంసలు కురిపించారు. తీర్పులను ప్రాంతీయ భాషల్లోకి అనువాదం చేస్తూ కోర్టు తీసుకున్న నిర్ణయాన్ని కొనియాడారు. ఈ వేడుకలకు అతిథిగా హాజరైన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ మోడీ ప్రశంసలకు స్పందించారు. అభినందనపూర్వకంగాప్రధానికి నమస్కారం ≫2

# ఉల్లాసంగా.. ఉత్సాహంగా 'ఎట్ హోమ్'

**స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా గవర్నర్ ఇచ్చిన తేనీటి విందుకు హాజరైన సిఎం జగన్, హైకోర్టు సిజె జస్టిస్ ధీరజ్‌సింగ్, డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి, తదితరులు**

**హాజరు కాని చంద్రబాబు, పవన్**



ఎట్ హోమ్‌లో సీఎం జగన్,గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాగూర్

**విజయవాడ.ఆగస్టు15,ప్రభాతవార్త,ప్రతినిధి:** స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీం తేనీటి విందును ఏర్పాటు చేసారు.మంగళవారం సాయంత్రం రాజభవన్‌లో ఎట్‌హోమ్ పేరిట జరిగిన ఈ కార్యక్రమానికి ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి హాజయ్యారు. సతీమణి భారతీరెడ్డితో కలిసి వచ్చిన సీఎం దంపతులకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్ సాధారంగా స్వాగతం పలికారు.గవర్నర్ అబ్దుల్ నజీరు గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా మొదటి సారి నిర్వహించిన ఈ తేనేటి విందు కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సతీసమేతంగా హాజరయ్యారు. హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం, ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యన్నారాయణ, రాష్ట్రమంత్రులు ధర్మాన ప్రసాదరావు, జోగి రమేష్,చెల్లుబోయిన వేణు,ఎంపీ బాలశౌరి, ఎంఎల్ఏ మల్లాది విష్ణు, భారతీయ జనతాపార్టీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధ్రేశ్వరి,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ,ఏపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.విశాఖ పర్యటన కారణంగా ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమానికి హాజరుకాలేకపోయారు.జనసేన అధినేత పవన్ కల్యాణ్ వస్తారని ప్రచారంజరిగినా ఆయన రాలేదు. వైకాంగ్రెస్ ఎంఎల్ఏలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి,డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి సమాచారశాఖ కమిషనర్ తుమ్మా విజయకుమార్‌రెడ్డి,జాయింట్ డైరెక్టర్ కస్తూరిబాబు,అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి.విజయబాబు,ఏపీ మీడియా అకాడమీ అధ్యక్షుడు కొమ్మినేని శ్రీనివాస్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.సీఎం జగన్‌తో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ కొద్దిసేపు ముచ్చటించిన తరువాత గవర్నర్ తేనీటి విందు ≫2

## హైకోర్టులో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**విజయవాడ,ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టు ఆవరణలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీరజ్ సింగ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు,జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 77ఏళ్ళ సుదీర్ఘకాలంలో స్వేచ్ఛా భారతం అనేక విజయాలు సాధించిందన్నారు.భారత రాజ్యాంగం భారత స్వాతంత్ర్యానికి ప్రతీకగా నిలిచిందన్నారు. రాజ్యాంగంలో వివిధ నిబంధనలు,ప్రాథమిక హక్కులు మన ప్రజా స్వామ్య వ్యవస్థ మనుగడకు ఆధారంగా నిలిచాయన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో మన న్యాయ వ్యవస్థ నుండి అనేక మంది తమ వంతు పాత్రను పోషించారన్నారు. ప్రజాస్వామిక వ్యవస్థ పరిపుష్టం కావడానికి న్యాయవ్యవస్థ కీలక పాత్ర వహిస్తుందన్నారు.రాజ్యాంగాన్ని గౌరవించుకోవడాన్ని మనం లక్ష్యంగా పెట్టుకోవాల్సిన అవసరం గుర్తించాలన్నారు. ప్రజల హక్కుల పరిరక్షణ న్యాయవ్యవస్థ కీలకంశంగా స్వీకరించాలన్నారు.స్వాతంత్ర్య ఉద్యమం స్ఫూరితో నేటి యువత శక్తివంతమై భారత్ నిర్మాణానికి సంసిద్ధం కావాలన్నారు.హైకోర్టు అడ్వకేట్ జనరల్ ఎన్.శ్రీరామ్, బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఘంటా రామారావు తదితరులు ఈ కార్యక్రమంలో ≫2

# త్వరలో జనసేన 'ప్రజాకోర్టు'



**అధికారంలోకి రాగానే కొత్తపథకాలకు జాతీయ నాయకుల పేర్లు పెడతాం**

**రాజ్యాంగ సూత్రాలు పాటించని సిఎం జగన్**

**స్వాతంత్ర్య వేడుకల్లో పవన్ కల్యాణ్**

**అమరావతి, ఆగస్టు 15, ప్రభాతవార్త ప్రతినిధి:** వచ్చే ఎన్నికల్లో జగన్‌రాకపోతే పథకాలు ఆగిపోతాయేమో. సంక్షేమం నిలిచిపోతుందేమో అనుకోవద్దని, ఇంతకంటే అద్భుతమైన సంక్షేమ పథకాలు ఉంటాయని తప్ప ఏ పథకం ఆగిపోదని, జాతినాయకులు పేర్లతో సరికొత్త పథకాలు అములు చేస్తామని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా అమరావతిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పార్టీ వీరమహిళల మావేశంలో పవన్ ప్రసగించారు. విశాఖ పర్యటనలో ఉండగా ఓ 60 ఏళ్ల ఒంటిరి మహిళ ఓ కాగితం పట్టుకుని తన వద్దకు వచ్చారని, ఆమె రెల్లి సామాజికవర్గానికి చెందిన మహిళ అని చెప్పిందన్నారు. ఇంటికి దిక్కుగా ఉన్న కొడుకును అన్యాయంగా హత్యచేశారంటే కొన్ని చిత్రాలు చూపించారని పేర్కొన్నారు. దీనిపై పోలీసులు పట్టించుకోవటంలేదని, మరోపక్క స్పందన కార్యక్రమంలో ఫిర్యాదుచేసిన జిల్లా అధికారులు ఎవరూ స్పందించలేదని చెప్పిందన్నారు. అలా ఓ తల్లి వేదన తీర్చలేని అధికారం ఉన్నా ఒక్కటే, లేకున్నా ఒక్కటే అన్పించిందన్నారు. మీకు 151 సీట్లు 22ఎంపి స్థానాలు ప్రజలు ఇచ్చినా ఓ తల్లి గుండె ఘోష వినపడనపుడు అధికారం ఉండి ఎందుకు దండగ అన్పించిందన్నారు.

**ఎక్కడికి వెళ్లినా జగన్‌లాంటివాళ్లు ఉంటారు:** కవి శ్రీ కేశవరెడ్డి కథలో రాము రాముడుండాడు. రాజ్యముండాది అన్నట్టుగా దేశంలో ఎక్కడికి వెళ్లినా జగన్‌లాంటి మనుషులు కన్పిస్తూనే ఉంటారన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగన్ వస్తే మేం ఇక్కడి నుంచి పారిపోతాం..ఉండలేం అని నాకు చెప్పుకుని బాధపడేవారే ఎక్కువ కన్పిస్తారని అన్నారు. వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు, డాక్టర్లు, ఇలాభిన్న వర్గాల వారు జగన్ పరిపాన అస్తవ్యస్థంగాఉందని, బతకటానికి భయపడే పరిస్థితులు వచ్చేస్తాయని మదనపడుతుంటారని అన్నారు.ఓ నది ఈ నేల విడిచి ≫2

## బెజవాడలో 144 సెక్షన్

**ఛలో విజయవాడకు అనుమతి లేదన్న వైనం**

**హాజరైన వారిపై కేసులు నమోదు**

**విజయవాడ క్రైం,ఆగస్టు 15,ప్రభాతవార్త:** బెజవాడలో 144వ సెక్షన్ అమల్లో ఉందని సిపి క్రాంతి రాణా టాటా పేర్కొన్నారు. ఈ నెల17న విద్యుత్ ఉద్యోగుల పోరాట కమిటీ ఛలో విజయవాడకు పిలునిచ్చిందని దానికి అనుమతిలేదని,ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిపై కేసులు నమోదు చేస్తామని, ఎస్మా చట్టప్రకారంచర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.మీడియాసమావేశంలో ఆయన మాట్లాడుతూ బెజవాడలో 144వ సెక్షన్, పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నాయని,విద్యుత్ సౌధ,బిఆర్టీఎస్ రోడ్డు ప్రాంతాల్లో ప్రత్యేక సిసి కెమేరాలను ఏర్పాటు చేసామన్నారు. నగర వ్యాప్తంగా 3వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేసామని, ఇప్పటికే విద్యుత్ సంఘ నేతలకు నోటీసులు అందచేసామన్నారు.

# భారత్ వృద్ధికి ఐదు వ్యూహాలు

**మాజీ సిఎం చంద్రబాబు**



**విశాఖపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త :** ఐదు వ్యూహాలు అవలంభిస్తే ప్రపంచాన్ని భారతదేశం ముందుండి నడిపించగలదని, ప్రపంచాభివృద్ధిలో తెలుగువారు ప్రధానపాత్ర పోషిస్తారని మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు బలంగా విశ్వసించారు. స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖపట్నం పోర్టు సిటీలోని ఎంజిఎం పార్క్‌లో యువత, మేధావులు, మహాసభల సమక్షంలో తనకు ఇష్టమైన విన్-2047 డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిన చంద్రబాబు భారతదేశం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశంగా అవతరించనుందని అభిప్రాయడ్డారు.ఆర్థికవృద్ధిలో ఇతర రంగాలలో ≫2

16-08Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:17 AM Page 1






రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం న్యూఢిల్లీలోని నేషనల్ వార్ మెమోరియల్‌వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం



ప్రధాని మోడీ మంగళవారం న్యూఢిల్లీలోని మహాత్మా గాంధీ సమాధి రాజ్‌ఘాట్‌వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

# గ్రామస్వరాజ్య దిశలో సాగుతున్న ఎపి

>> మన్నారు. ఆక్వా జోన్లలో ఉన్న రైతులకు రూపాయిన్నరకే విద్యుత్తు ఇస్తున్నామన్నారు. పాలరైతుల కోసం పాలవెల్లువ కార్యక్రమం తీసుకొచ్చామన్నారు. పాలధర లీటరకు రూ.10 నుంచి రూ.22 వరకు పెంచినట్లు తెలిపారు. పేదలకు అసైన్డ్‌భూములు, లంకభూములు అందించామన్నారు. పరిపాలనలో అట్టడుగు సామాజిక వర్గాలకు అవకాశాలు కల్పించామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు 72శాతం వరకు మంత్రి పదవులు ఇచ్చామన్నారు. స్పీకరుగా బీసీకి, శాసనమండలి చైర్మన్‌గా ఎస్సీని నియమించినట్లు చెప్పారు. గాంధీజీ ఇచ్చిన అహింస, శాంతి సందేశాన్ని భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్ సాహసాన్ని, టంగుటూరి, అల్లూరి, పింగళి త్యాగ నిరతిని, లక్షలాది మంది సమరయోధుల బలిదానాన్ని గుర్తు చేస్తూ మన జాతీయ జెండా ఎగురుతుందన్నారు. ఈ జెండాకు రాష్ట్ర ప్రజల తరుపున సెల్యూట్ చేస్తున్నామన్నారు,. స్వాతంత్ర పోరాటానికి నిలువెత్తు రూపం జాతీయ జెండా అన్నారు. మన తెలుగువారు పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ జెండా భారతీయులగుండె అన్నారు.. జాతీయ జెండా మన స్వాతంత్రానికి. అతి పెద్ద ప్రజాస్వామ్యానికి ప్రతీక అన్నారు. సౌరభౌమత్వానికి, ఏకత్వానికి, దేశభక్తికి, మన ఆత్మగౌరవానికి చిహ్నమన్నారు. అతివాదం, మితవాదం, విప్లవాదం, అహింస విధానంలో వాదాలకు భిన్నంగా నేతలంతా జాతీయ స్ఫూర్తితో దేశ స్వేచ్ఛ కోసం శ్రమించారన్నారు. వారందరికి స్మరించుకోవాలన్నారు. శాంతియుత పోరాటం భారత దేశానికి కాకుండా ప్రపంచ మానవాళికి మహోన్నత చరి త్రగా, తిరుగులేని స్ఫూర్తిగా కలకాలం నిలిచే ఉంటుందని చెప్పారు. ఇంత సుదీర్ఘ స్ఫూర్తిదాయక ఉద్యమం అనంతరం కుడా రా ష్ట్రంలో ఇంత పూర్వం వ్యక్తి స్వామ్యం, అందుకు అను కూల మాధ్యమాలు వ్యవహరించాయన్నారు. మంచి చేయాల్సిన నేతలు, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన మాధ్యమాలు గతి తప్పాయన్నారు. ఇదెవ్వరు ఊహించనిదన్నారు. అణచివేత, శ్రమదోపిడి, ప్రశ్నించే హక్కు లేకుండా చేయడం రాష్ట్రంలో గతంలో చోటు చేసుకున్నాయి. అయితే గత నాలుగేళ్ళలో ప్రశ్నించే హక్కును, అవసరత కోరే అవకాశం కల్పించిందన్నారు. పెత్తందారితనాన్ని నియంత్రించడం జరిగిందన్నారు. ప్రతి గడప. గడపకు సంక్షేమాన్ని అందిస్తున్నారు. అవినీతి లేని పారదర్శక పరిపాలన ప్రజలకు మరింత దగ్గరకు తీసుకుని వెళ్ళేందుకు రాష్ట్ర స్థాయిలో పరిపాలన వికేంద్రీకరణ తమ లక్ష్యమని సీఎం జగన్ స్పష్టం చేసారు. ప్రజాస్వామ్య కల్పించిన హక్కులకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ రాష్ట్రంలో సుపరిపాలనను అందిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. వ్యవసాయరంగానికి 1.27లక్షకోట్లు వ్యయం చేస్తున్నామన్నారు. నాలుగేళ్ళ లక్ష గ్రామ సచివాలయాల్లోగాని, ఇతర ప్రభుత్వరంగ సంస్థల్లోగాని భారీగా శాశ్వత ఉద్యోగాలను ఇచ్చామన్నారు. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిలో భారీగా ఉద్యోగాలను అందించామన్నారు. వైద్యఆరోగ్యశాఖలో 50వేల వరకు ఉద్యోఆలు ఇచ్చామన్నారు. రాష్ట్రంలో పరిపాలనా సౌలభ్యం కోసం జిల్లాల పునర్విభజన చేసి అనేక ఫలితాలను సాధిస్తున్నామన్నారు. ఆం ధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా మూడేళ్ళపాలన సాగిందన్నారు. హక్కులు అందరికి సమానంగా ఉండాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. అనేక కారణాలతో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారు మంచి భవిష్యత్తు ఉండాలని, వారిలో ఆత్మవిశ్వాసం నింపాలని కోరుకున్నారన్నారు. న్యాయబద్ధంగా రావాల్సిన వాటా రావాలని కోరుకున్నారన్నారు. గత ప్రభుత్వ బకాయిలన్నీ చిరునవ్వుతో చెల్లించా మన్నారు. స్వాతంత్ర్యం ప్రాణవాయువులాంటిదని మహాత్మాగాంధీ గాంధీజీ తెలిపారన్నారు. నామినేడ్ పదవులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు కేటాయించామన్నారు. వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు. రూ. అయిదు లక్షలలోపు ఆదాయం వున్న అందరికి ఆరోగ్యశ్రీ వర్తింపజేసామన్నారు. నిత్యావసర వస్తువులు సెపె ్టంబరు నుంచి పోర్టిఫైడ్ బియ్యం రాష్ట్రమంతటా డోర్‌డెలవరీ చేస్తామన్నారు. రాష్ట్ర నీటి ప్రయోజనాల విషయంలో రాజీపడం జరుగదన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, పల్నాడు కరువు నివారణ పథకం, రాయలసీమ కరువు నివారణ ప్రాజెక్టులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఈ సంవత్సరం ఆరు ప్రాధాన ప్రాజెక్టులు వంశధార ఫేజ్-2, వంశధార, నాగావళి అనుసంధానం చేస్తామన్నారు. వెలుగొండ ఫేజ్-1, అవుకు టన్నెల్-2, సంగం బ్యారేజీ, నెల్లూరు బ్యారేజ్‌లను త్వరలో పూర్తి చేస్తామన్నారు. పరిపాలనా వ్యవస్థలో పూర్తిగా మార్పులు తీసుకుని రావడం ద్వారా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకుని వెళ్తుతున్నామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం అమలు మంచిఫలితాలు ఇస్తోందన్నారు.. అనుహ్యాంగా గ్రామీణ ప్రాంత స్వరూపం మారుతుందనా న్నరు. ప్రజల అవసరతలకు అనుగుణంగా అన్ని సేవలు, సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. పరిపాలనా వ్యవస్థను ప్రజల వద్దకే తీసుకుని వెళా ్ళమనా న్నరు. ప్రతి రెండువేల జనభా కలిగిన గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసామన్నారు. ప్రభుత్వ పథకాలు, అన్ని రకాల సంక్షేమ సేవలను ప్రజల గడపవద్దకే తీసుకుని వెళ్ళా మన్నారు. అవినీతిలేని, పారదర్శకత ఉన్న ఓ గొప్ప వ్యవస్థను సృష్టించామన్నారు. అర్హులైన అందరికి సంతృప్త స్థాయిలో ప్రభుత్వ పథకాలు, సేవలు అందిస్తున్నామన్నారు.. ఏడాది తిరుగక ముందే దాదాపు నాలుగు లక్షల ఉద్యోగాలు కల్పించామన్నారు. గ్రామ సచివాలయాల్లో 500ల వరకు కీలక సేవలు అందుతున్నాయన్నారు. ఆరోగ్యశ్రీ నెట్ వర్కు ఆస్పత్రులకు గత ప్రభుత్వం చెల్లించాల్సి బకాయిలన్నింటిని చెల్లించామన్నారు. పొరుగు రాష్ట్రాల ఆస్పత్రుల్లోను ఆరోగ్యశ్రీ సేవలను అందించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ఒక అడుగు ముందుకు వేసి, దేశచరిత్రలో ఎక్కడా లేని విధంగా ఆరోగ్య ఆసరా కార్యక్రమం ద్వారా ఆరోగ్యశ్రీ కార్యక్రమం ద్వారా చికిత్స పొంది ఇళ్ళకు వెళ్ళిన రోగులకు రూ. అయిదువేలు ఆర్థిక చేయూతను అందిస్తున్నామన్నారు. దీర్ఘకాలిక రోగులకు రూ.10వేలు ఇస్తున్నామన్నారు. గ్రామాల్లో, వార్డుల్లో విలేజీ/వార్డు క్లినిక్‌లను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. ఈ క్లినిక్కులో నిరంతరం వైద్యసేవలు అందుబాటులో వుంటాయన్నారు. 24గంటల పాటు ఇక్కడ ఒక ఎఎన్ఎం అందుబాటులో ఉంటారన్నారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యుల పర్యవేక్షణలో ఉండే ఈ క్లినిక్‌లో 56రకాల మందులు అందుబాటులో ఉండటమేకాకుండా, ఇవి రిఫరల్ ఆస్పత్రులుగాను వ్యవహరిస్తాయన్నారు. రాష్ట్రంలో



ఉత్తమసేవలకు పోలీసు అధికారికి పతకం అందిస్తున్న సిఎం జగన్

టెలిమెడిసిన్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచా ్చమన్నారు. దీని ద్వారా ప్రజలకు ఇంటి వద్దకే మందులు అందుబాటులోకి వస్తాయన్నారు. చిన్న మిస్ట్‌కాల్ టెలిమెడిసిన్ సెంటరు నెంబరు 14410కి ఇస్తే చాలు తిరిగి అక్కడ వైద్యబృందం ఫోన్ చేసి అవసరమైన వైద్య సలహాలు ఇస్తారన్నారు. 24గంటల లోపుగా అవసరమైన మందులను అందజేస్తారన్నారు. మహిళల భద్రత కోసం దిశ చట్టాన్ని తీసుకొచ్చామన్నారు. 18 దిశ పోలీసు స్టేషన్లును ఏర్పాటు చేసామన్నారు కేవలం 21రోజుల వ్యవధిలో దిశచట్ట ్టం కింద స్త్రీలకు వ్యతిరేకంగా జరిగే నేరాలను నియంత్రించేందుకు వీలుగా నిందితులపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. దిశ యాప్‌పే 1.25లక్షల మంది అక్కచెల్లెమ్మలు డౌన్‌లోడ్81వేల మం చేసుకున్నారు, 31వేలకుపైగా కేసులు ఈ యాప్‌ద్వారా పరిష్కారం అయ్యాయన్నారు, చేనేత కార్మికులకు రూ. 24వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. 82లక్షలమంది విద్యార్థులకు చేయూతగా 45లక్షల మందికిపైగా తల్లులకు అమ్మఒడి పథకం వారి బ్యాంకు ఖాతాల్లో రూ.15వేలు చొప్పున జమచేసామన్నారు. భారత్ ఏర్పడిన కొత్తలో ఆహార కొరతను ఎదుర్కొందన్నారు. ఇప్పుడు వాటిని అధిగమించి 150 దేశాలకు ఆహార ధాన్యాలు అందిస్తోందన్నారు. స్వాతం త్ర్యం నాటికి 18శాతం సాగుభూమికి నీరందితే ఇప్పుడు 49 శాతం సాగుభూమికి నీరందుతుందన్నారు. రాష్ట్రంలో గత నాలుగేళ్ళ సమగ్ర, సమ్మిళిత అభివృద్ధిని సాధించిందన్నారు. 50 నెలల తమ ప్రభుత్వ పాలనలో గ్రామ స్వరాజా ్యనికి అర్థంతెచ్చామన్నారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకుని వచ్చామన్నారు. మూత పడిన చిత్తూరు డెయిరీతో పాటు సహకార సంఘాలకు జీవం పోసామన్నారు, భూవివాదాలకు ఆస్కారం లేకుండా రైతన్నకు మంచి చేస్తున్నామన్నారు1.54 లక్షల ఎస్టీ రైతులకు 3.23 లక్షల ఎకరాల్లో పట్టాలు ఇచ్చామన్నారు. పరిపాలన వికేంద్రీకరణ మంచిఫలితాలను అందిస్తుందన్నారు. జిల్లాల విభజన ప్రజలకు మంచి చేస్తుందన్నారు. రాజధానుల విషయంలోను మూడు ప్రాంతాలకు హక్కుదారులుగా చేస్తామన్నారు. ఈ జాతీయ ఉత్సవాల్లో అగ్నిమాపకదళ సిబ్బంది ప్రదర్శన పత్యేక ఆకర ్షణగా నిలిచింది. సాయుధ దళాల విన్యాసాలు, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేకంగా అలకరించిన వాహనంలో జాతీయ పతాక ఉత్సవాలు జరిగిన ఇందిరాగాంధీ క్రీడా మైదానంలో సీఎం జగన్ పర్యటించి ప్రజలను ఉత్తేజ పరిచారు.

# భారత్ 'పవర్' చూపిస్తా

>> మళ్లీ వచ్చే ఆగస్టు 15రోజున ఇదే ప్రాంతంనుంచి తమ ప్రభుత్వం చేపట్టిన ప్రగతి నివేదికను దేశప్రజలకు వివరిస్తామని మోడీ పేర్కొన్నారు. దేశంలో 140 కోట్లమంది తనను ప్రేమించారని, తన హామీలు సంస్కరణలు, పనితీరు, పరివర్తనం ద్వారా 2019లోనే చూపించామన్నారు. మార్పుతెస్తానన్న హామీతోనే మీముందుకు వచ్చానని అన్నారు. వచ్చే ఐదేళ్లపాటు స్వర్ణకాలమని 2047 నాటికి భారత్‌ను అభివృద్ధిచెందిన దేశంగా మార్చేందుకు ఇదే మంచి యుగమని మోడీ పేర్కొన్నారు. భౌగోళిక స్వరూపం, ప్రజాస్వామ్యం, భిన్న వైవిధ్యం సమిష్టిగా దేశ కలలను సాకారంచేస్తాయని, భారత్ ప్రజల కలలు నిజంచేసేందుకు ఈ మూడు కీలకమైనవన్నారు. పేదరిక నిర్మూలనలో తమ ప్రభుత్వం అవిరళ కృషిచేయడంవల్లనే 13.5 కోట్లమంది నిరుపేదలకు విముక్తి లభించిందని అన్నారు.

2047లో దేశం వందవ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకునేవేళ అభివృద్ధిచెందిన దేశంగా మారుతుందన్నారు. నేటి అమృత్‌కాల్ ఇకపై కర్తవ్యకాల్ అని బాధ్యతలను గుర్తుచేసే కాలమని పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లు మరింత కీలకమైనవని దేశ ఆకాంక్షలను నెరవేర్చేందుకు సరైన సమయమన్నారు. తమ ప్రభుత్వం కీలక నిర్ణయాల్లో దేశం ఫస్ట్ నినాదంతోనే ముందుకువచ్చిందన్నారు. పన్నుచెల్లింపుదారులు చెల్లించే ప్రతి సొమ్మును వారి సంక్షేమానికే ఖర్చుచేసేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. అవినీతి, వంశపారంపర్యం, బుజ్జగింపుధోరణులకు దూరంగా ఈ మూడు దుష్టశక్తులను దరిచేరనీయకుండా పాలించామని ఆయన పేర్కొన్నారు. ప్రధాని తన ప్రసంగంలో మూడు గ్యారంటీలనుప్రకటించారు.

వచ్చే ఏడాదికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారతామని, ఇళ్లనిర్మా ణానికి సులువుగా రుణపరపతి, 25 వేల జన ఔషధి కేంద్రాల ఏర్పాటు వంటివాటికి హామీ ఇచ్చారు. స్వయంసహాయక బృందాల్లోని మహిళలు మరింత ఆర్థిక స్వయం సమృద్ధిసాధించేవిధంగా మారుమూల గ్రామాలకుసైతం అభివృద్ధి, సంక్షేమ కార్యాచరణను తీసుకువెళుతు న్నామని, రెండుకోట్లమంది అక్కాచెల్లెళ్లలో ఆర్థిక సాధికారత కల్పించేదిశగా తమ ప్రభుత్వం పనిచేస్తుంద న్నారు. తమ విధానాలు స్పష్టమని, స్వచ్ఛమైన పారదర్శకమైన సర్వతోముఖాభివృద్ధి మాకర్తవ్యమని అన్నారు. ప్రాంతీయ భాషలకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తామని ఉన్నత విద్యను కూడా ప్రాంతీయభాషల్లో భోధించేందుకు వీలుగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సుప్రీంకోర్టు తన తీర్పులను ప్రాంతీయ భాషల్లోకి తర్జుమా చేయడం ఎంతో అభినందించాల్సిన అంశంఅని ప్రశంసించారు. తమ ప్రభుత్వం ఇప్పటికే సహకార మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేసిందని, సమిష్టితత్వంతోనే సహకారం వస్తుందన్నారు. విశ్వకర్మల సంక్షేమానికి గాను వచ్చేనెలలోనే విశ్వకర్మ యోజన పేరిట 13 వేల కోట్లతో కొత్తపథకం ప్రారంభిస్తున్నామన్నారు. వారిలో సాంప్రదాయ నైపుణ్యాన్ని మరింత మెరుగుపరుస్తామన్నారు. క్షురకులు, స్వర్ణకారులు, రజకులు వంటి వారి కులవృత్తుల్లో స్వయం సమృద్ధి సాధన దిశగా కృషిచేస్తామన్నారు. కొవిడ్‌కాలంలో ఇతర దేశాలకు సైతం సహాయకారిగా నిలిచిందని భారత్ ప్రపంచదేశాల మిత్రుడని పేర్కొన్నారు. సొంతదేశంపైనే కాకుండా కొవిడ్ తర్వాత అందరిదీ ప్రపంచం అందరికీ ఆరోగ్యం అన్నధోరణితో ముందుకువెళ్లిందని, కొవిడ్‌కాలంలో ప్రపంచానికి మిత్రుడుగా పనిచేసిందని గుర్తుచేసారు. 2047 నాటికి ప్రపంచంలోనే అభివృద్ధిచెందిన దేశంగా మారడంతోపాటు వందవ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలనాటికి దేశంలో తలసరి ఆదాయం 15 లక్షలకుపెరిగేవిధంగా భారత్ కార్యాచరణను అమలుచేస్తుందని ప్రకటించారు.





మంగళవారం స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న సిఎం జగన్

## ఉల్లాసంగా.. ఉత్సాహంగా
# 'ఎట్ హోమ్'

>> కు హాజరైన ప్రతి ఒక్కరిని దగ్గరకు వచ్చి పలుకరించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంద్రేశ్వరి ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా కూర్చుకున్నారు. గవర న్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు పుష్పగుచ్ఛాని ్ని అందించి అభినందనలు తెలిపారు. అనంతరం సీఎం జగన్, చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాగూర్ దంపతులతో కలిసి విందుకు ఉపక్రమించారు. జాతీయ గేయాలాపనతో ఆరంభమైన ఎట్‌హోమ్ కార్యక్రమం జాతీయగీతాలాపనతోనే ముగిసింది. ఎట్ హోమ్‌లో సీఎం జగన్, విపక్షనేతలు పరస్పరం పలుకరించుకుంటారని భావించారు. సీఎం జగన్ గవర్నర్‌తో ఉంటే. మిగిలిన వారంతా వేర్వేరుగానే కూర్చున్నారు.

# తీర్పులు భేష్

>> చేశారు. ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవి ష్కరించిన తర్వాత ప్రధాని మోడీ దేశ ప్రజల నుద్దేశించి సుదీర్ఘ ప్రసంగంచేశారు. ఈ సంద ర్భంగా ప్రాంతీయ భాషల ప్రాముఖ్యతను గురు ్తచేస్తూ సుప్రీంకోర్టు నిర్ణయాన్ని ప్రస్తావించారు. 'ప్రాంతీయ భాషల ప్రాముఖ్యత పెరుగుతోంది. మా తృభాషలో బోధనకు మా ప్రభుత్వం ప్రాధాన్యమి స్తోంది. సుప్రీంకోర్టు కూడా తమ తీర్పు ప్రతులను ప్రాంతీయ భాషల్లోనూ అందుబాటులో ఉంచేందుకు నిర్ణయం తీసుకుంది. ఇందుకు సుప్రీంకోర్టుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నా' అని మోడీ సర్వోన్నత న్యాయస్థానంపై ప్రశంసలు కురిపించారు. ప్రధాని వ్యాఖ్యలకు అక్కడే ఉన్న సిజెఐ స్పందిస్తూ, అభినందన పూర్వకంగా నమస్కారం చేశారు. సుప్రీంకోర్టులో తీర్పు ప్రతులు ఇక ప్రాంతీయ భాషల్లోనూ అందుబాటులో ఉంటాయని ఈ యేడాది ఆరంభంలో సిజెఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ ప్రకటించిన విషయం తెలిసిందే. కృత్రిమ మేధ సాయంతో ఇంగ్లిష్‌లోఉన్న తీర్పు కాపీలను ప్రాంతీయ భాషల్లోకి అనువదిస్తున్నారు. అలా ఇప్పటివరకు దాదాపు 9500 కాపీలను హిందీ సహా పలు భాషల్లోకి అనువదించారు. సుప్రీంకోర్టు ఇప్పటివరకు ఇచ్చిన దాదాపు 35వేల తీర్పు కాపీలను ఇతర భాషల్లోనూ అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు గతంలో సిజెఐ వెల్లడించారు. ప్రస్తుతం హిందీతో పాటు ఒడియా, గుజరాతీ, హిందీ, తెలుగు, అస్సామీ, పంజాబీ, నేపాలీ తదితర భాషల్లోకి అనువదిస్తున్నారు.

# హైకోర్టులో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

>> ప్రసంగించారు. వారు తమ ఉపన్యాసాల్లో సుస్థిర భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు న్యాయ వ్యవస్థ అందిస్తున్న సహకారం అపూర్వ మైన దన్నారు. జాతీయ పతాక ఆవిష్కరణకు ముందు జస్టిస్ దీరజ్ సింగ్ ఠాకూర్ పోలీసులు గౌరవ వందనం చేసారు.

# భారత్ వృద్ధికి ఐదు వ్యూహాలు

>> దేశ దశాబ్దమని నిపుణులు అంటున్నారు. మనం దానిని భారతదేశ శతాబ్దంగా మార్చాలి' అని చంద్రబాబునాయుడు డాక్యుమెంట్‌లో అభిప్రాయపడ్డారు. 2047 వృద్ధికోసం భారతదేశం, భారతీయులు, ఆంధ్రప్రదేశ్, తెలుగువారికోసం మరో ఐదు ముఖ్యమైన వ్యూహాలను అవలంబిచాల్సిన అవసరం ఉందనీ, ఇందులో పి-4 మోడల్‌తో పాటు విజన్‌ఉన్న నాయకుడిగా దేశవ్యాప్తంగా పేరున్న మాజీ ముఖ్యమంత్రి అన్నారు. మంగళవారం ఆయన ఆవిష్కరించిన విజన్-2047 డాక్యుమెంట్‌లో ఈ ఐదు వ్యూహాల గురించి వివరిస్తూ, మొదటి వ్యూహం శక్తిపై ఉందని, ఇది గేమ్ చేంజర్‌గా భావిస్తున్నానని చంద్రబాబు అన్నారు. వివరంగా వివరిస్తూ, 90వ దేశకం చివరలో విద్యుత్ రంగ సంస్కరణలను అవలంబించడంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉందన్నారు. రాష్ట్రం అనుసరించిన సోలార్ విండ్, పంప్డ్ ఎనర్జీ ఉత్పాదక వ్యవస్థతో సౌర విద్యుత్ ధర యూనిట్‌కు రూ.8 నుండి రూ.2కి పడిపోయింది. ఇప్పుడుకూడా రాష్ట్రంలోని పలుప్రాంతాల్లో పరిశోధనా కేంద్రాలతోపాటు హైడ్రోజన్, అమ్మోనియా హబ్‌లను ఏర్పాటుచేసి విద్యుత్ చార్జీలను 30 శాతం తగ్గించేందుకు ప్రయత్నిస్తాం.. అని చంద్రబాబు నాయుడు వివరించారు. నీటి సురక్షిత భారత్‌ను సాధించడం రెండోవ్యూహమని ఆయన అన్నారు. జనాభా విపరీతంగా పెరుగుతోందని, పారిశ్రామికీకరణతోపాటు పట్టణీకరణ కూడా శరవేగంగా ముందుకు సాగుతున్నందున నీటికి ఎక్కువ డిమాండ్ ఉందని అంచనా వేసిన చంద్రబాబు, నదుల అనుసంధానంతో ఈ సమస్యను సులువుగా అధిగమించవచ్చుని, ఇందుకు ఆంధ్రప్రదేశ్ ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. రాష్ట్రం అప్పటి ప్రధానమంత్రి దివంగత అటల్‌బిహారీవాజ్‌పేయినదుల అనుసంధానంపై కమిటీనిఏర్పాటుచేశారని గుర్తుచేసిన మాజీ ముఖ్యమంత్రి , పట్టిసీమ ఎత్తిపోత పథకం ద్వారా రికార్డు సమయంలో గోదావరి, కృష్ణాఅనుసంధానాన్ని అంధ్రప్రదేశ మాత్రమే పూర్తి చేయగలదని అన్నారు. నదుల అనుసంధానంచేపడితే కరువు పీడితరాయలసీమను పోతిరెడ్డి పాడు రెగ్యులేటర్ ద్వారా సారవంతమైన భూమిగా మారుస్తామని, అలాగే రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు కూడా సీజనల్‌గా వచ్చే పంటలన్నింటికి సాగునీరు అందించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఇక మూడో వ్యూహంలోకి వస్తే, దేశప్రగతిలో డిజిటల్ టెక్నాలజీ ఖచ్చితంగా ప్రధానపాత్ర పోషిస్తుందని చంద్రబాబు భావిస్తున్నారు. ఆధార్, బ్యాంకు ఖాతాలు, యూపిఐ, హెల్త్, వ్యాక్సిన్, మొబైల్‌ఫోన్లు ఈ రూపాయి వంటి డిజిటల్ ప్రజావసరాల వల్లదేశానికి ప్రయోజనం ఉందని గమనించిన టిడిపి అధిష్టానం డిజిటల్ ప్రజావసరాల వల్ల దేశానికి ప్రయోజనగం ఉందని గమనించిన టిడిపి అధిష్టానం డిజిటల్ టెక్నాలజీని అన్నిరంగాల్లోను తీసుకురావచ్చని అభిప్రాయపడింది. ప్రధానవ్యూహమైన పి-4 విషయానికి వస్తే, లక్ష్యాలను చేరుకోవడంలో జనాభా నిర్వహణ ప్రధాన పాత్ర పోషిస్తుందని చంద్రబాబునాయుడు విజన్ డాక్యుమెంట్‌లో వివరించారు. భారతదేశంలో ఆధారపడిన జనాభా కంటే శ్రామిక జనాభా ఎక్కువగా ఉందని గమనించిన మాజీ ముఖ్యమంత్రి, 15న నుంచి 59 సంవత్సరాల వయస్సు గల సంపాదన జనాభా వేగంగా తగ్గుతోందని, ప్రత్యేకించి కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అదేవయస్సులో జనాభా ఉందన్నారు. బీహార్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఈ సంఖ్య పెరుగుతుంది. వివిధ దేశాలు , భారతదేథంలోనివివిధ రాష్ట్రాల్లోని మధ్యస్థ వయస్సు, మరియు వృద్ధుల జనాభా గణాంకాలను తెలియచేస్తూ, జనాభా ప్రతికూలతపై యూరప్, జపాన్ మరియు యునైటెడ్‌స్టేట్స్ ఎదుర్కొంటున్న సమస్యల నుండి దేశం నేర్చుకోవాలని చంద్రబాబునాయుడు అన్నారు. దేశంలో 20-25ఏళ్ళ వయస్సులో పెద్ద జనాభా ఉన్నందున అది వెంటనే ప్రారంభించాలని అతను గట్టిగా భావిస్తున్నాడు. ప్రజలు, పబ్లిక్, ప్రైవేట పార్టనర్‌షిప్‌ను పి-4గా పిలుస్తామని, ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉన్న ఉత్తమ అవకాశాలను పొందేందుకు అధికారం ఇవ్వాలని శ్రీచంద్రబాబు అన్నారు. ఐదవ వ్యూ ్యహం గురించి, దేశ పౌరులు మరియు ప్రపంచపౌరులు భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఉదాహరణగా ఎదగగలదని ఆశాభావం వ్యక్తం చేసారు. ప్రపంవ్యాప్తంగా దాదాపు 1.8 కోట్ల మంది భారతీయులు అతిపెద్ద డయాస్పోరా అని ఎత్తిచూపిన ఆయన, యుఎస్‌లో నివసిస్తున్న ప్రవాస భారతీయులు ప్రపంచంలోనే అత్యంత ధనవంతులని అన్నారు. భారతదేశం ప్రస్తుతం ఉన్న 1.8 కోట్ల నుండి 10 కోట్లకు చేరుకునేలా ప్రవాసులనులక్ష్యంగా చేసుకోవాలని చంద్రబాబునాయుడు అభిప్రాయపడ్డారు. అందువల్ల ప్రపంచవ్యాప్తంగా వారిపెట్టుబడులు కూడా భారీగా పెరుగుతాయి. దేశంలో తిరిగి పెట్టుబడులు పెట్టడానికి, పి-4లో పాల్గొనడానికి, అన్ని రంగాల్లో వారి మాతృభూమికి మద్దతుఇవ్వడానికివారిని నిర్ధేశించాలి. ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా ఎదగాలనిచంద్రబాబు ఆకాంక్షించారు.

# త్వరలో జనసేన 'ప్రజాకోర్టు'

>> ఎలా పరిపోలేదో మనం కూడా ఈ నేలను విడిచి పారిపోవాల్సిన అవసరం లేదన్నారు. సమిష్టిగా, ఉమ్మడిగా పోరాడి జగన్‌లాంటి వారిని తరిమికొట్టాల్సిన అవసరంఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటు అనే వజ్రాయుధం ఉపయోగించి జగన్ వంటి వ్యక్తులను తరిమికొడదాం అని పిలుపునిచ్చారు.

**సిఎం నివాసం ఉండే ప్రాంతంలోనే క్రైం రేటు ఎక్కువ:** సిఎం నివాసం ఉండే తాడేపల్లి పోలీసుస్టేషన్ పరిధిలోనే నేరాల రేటు ఎక్కువగా ఉందన్నారు. సిఎం నివాసానికి కూతవేటు దూరంలో ఓ అంధురాలిపై వేధింపులకు దిగి హత్యచేస్తే ఈసిఎం, మంత్రులు నుంచి స్పందన ఉండదన్నారు. నన్ను తిట్టటానికి లేచే నోర్లు అపుడు మూతపడతాయని అన్నారు. రేపల్లె తన సోదరిని వేధించినవారిని ప్రశ్నించిన అమర్నాథ్ అనే బాలుడిని పెట్రోల్ పోసి తగులబెట్టి హత్యచేస్తే, ఈ వైకాపా నాయకులు రాజీ చేయటానికి వెళ్తారన్నారు.. ప్రభుత్వ విధానాలపై ధైర్యంగా మాట్లాడే జనసేన అధికార ప్రతినిధి కీర్తనపై వైకాపా ప్రతినిధులు అనుచితంగా మట్లాడతారని అన్నారు. ఎలా ఉండాలి? ఏం చేయాలి? అనేది నిర్ణయించటానికి వైకాపా నాయకులకు ఏం అధికారం ఉందని ప్రశ్నించారు. 30వేల మంది మహిళలు అదృశ్యం అయిపోయారని నేను చెబితే.. తప్పుడు సమాచారం అన్నారని, సాక్షాత్తూ పార్లమెంట్‌లోనే అది నిర్ధారణ అయ్యాక అయినా, కనీసం సమీక్ష పెట్ట లేదన్నారు. సిఎంకు ఆ సమయం కూడా లేదన్నారు. శాంతిభద్రతల రక్షణకు జనసేన ప్రభుత్వంలో మొదటిప్రాధాన్యం ఉంటుందని, మహిళల భద్రతను మేం అనునిత్యం కాపాడేందుకు వ్యవస్థలను పనిచేసేలా చేస్తామన్నారు.

**రౌడీయిజానికి పన్నువేస్తే...** ప్రజలపై లేనిపోని పన్నులు, వడ్డింపులుచేస్తున్న వైకాపా ప్రభుత్వం చివరికి చెత్తపై కూడ పన్నువేసిందన్నారు. రాష్ట్రంలో రౌడీయిజం చేసే వారిపై పన్నులు వేస్తే., ప్రజలను పట్టి పీడిస్తూ రౌడీయిజం, గూండాగిరిని నమ్ముకున్న వైకాపా నాయకులు చెల్లించే పన్నులతోనే ప్రభుత్వ ఖజానా నిడిపోతుందన్నారు. ప్రభుత్వ రెవెన్యూ లోటు తీరిపోతుందన్నారు. అంతటి దారుణాలను వైకాపా నేతలు చేస్తున్నారని దుయ్యబట్టారు. క్షేత్రస్థాయిలో వైకాపా నేతల దాష్టీకాలను, దుర్మార్గాలను చూసి ప్రజల్లో విపరీతమైన కోపం ఉందని, అది కచ్చితంగా వైకాపా నేతలకు నామరూపాల్లేకుండా వచ్చే ఎన్నికల్లో చేస్తుందన్నారు.

**జనసేన ప్రజాకోర్టులో నిలబెడతాం:** ప్రజాస్వామ్య దేశంలో బలమైన చట్టాలు, న్యాయవ్యవస్థ ఉన్నప్పటికీ నేటి పరిస్థితుల్లో ప్రతి చిన్న అంశానికి సామాన్యుడు కోర్టుల చుట్టూ తిరగలేని పరిస్థితి ఉందన్నారు. జనసేన త్వరలోనే వైకాపా నాయకులు చేస్తున్న అక్రమాలు, దోపిడీలపై ప్రజాకోర్టు నిర్వహిస్తుందన్నారు. దీన్ని ఎలా ప్రజలకు చేరువ చేయాలనేది నిర్ణయిస్తామ న్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న తప్పులకు న్యాయస్థానాలు అయితే ఎలాంటి శిక్షలు వేస్తాయి? అసలు వైకాపా నాయకుల తప్పులకు న్యాయపరంగా ఎలా స్పందించాలి? అనే విషయాలను ప్రజాకోర్టులోతేలుస్తామన్నారు. వైకాపా నాయకుల తప్పులకుప్పలు ఎక్కడికి వెళ్లినా అంతలేకుండా కన్పిస్తున్నాయని అన్నారు. వారిని కచ్చితంగా ప్రజాకోర్టులో నిలబెడతామని, వారు చేస్తున్న తప్పులు రాజ్యాంగానికి ఎంత విరుద్ధమైనవో తెలియజేస్తామన్నారు.

**చుట్టూ కేసులున్నా న్యాయస్థానాలను నిందిస్తున్న జగన్:** రాజ్యాంగం చెప్పిన ఏ ఒక్క అంశాన్ని జగన్ పట్టించుకోరని, రాష్ట్రంలోప్రాథమిక హక్కుల ఉల్లంఘనే కాదు, రాష్ట్రాలు నిర్వర్తించుకోవాల్సిన అంశాలపై రాజ్యాంగంలో పొందుపరిచిన వాటిని సైతం సిఎం పట్టించుకోరని అన్నారు. ఆర్థిక అవకతవకలు చేసి 38 కేసుల్లో 16 నెలలు జైలులో ఉన్న వ్యక్తి రాజ్యాంగ పరిరక్షణ చేసే న్యాయస్థానాలపై నిందలు వేసే స్థాయికి వెళ్లారన్నారు. ఈయన నిర్ణయాలను ఎన్నిసార్లు కోర్టులు తప్పుపట్టినా, మొట్టికాయలు వేసినా వినరని అన్నారు.

**మహిళలు సర్వసత్తాకులుగా ఎదగాలి:** మహిళలు ఆర్థికంగా, సామాజికంగానే కాదు రాజకీయంగా కూడ సర్వసత్తాకులుగ ఎదగాలని పవన్ అన్నారు. దీనికి జనసేన కట్టుబడి ఉందన్నారు. రాజ్యాధికారంలోనూ మహిళలకు మూడోవంతు భాగం ఉండాలన్నారు. గొప్పగా పోరాడే శక్తి ఉన్నవారు మహిళలే అన్నారు. సమాజంలో బలమైన మార్పు తీసుకని రాగల ధైర్యం మహిళలకు మాత్రమే ఉందన్నారు. ఆ బాధ్యతను రాష్ట్రంలోని మహిళా మూర్తులంతా తీసుకోవాలని అన్నారు.

## వారం - వర్జ్యం

**16-8-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి ఆశ్లేష
అమావాస్య మ.01-21; ఆశ్లేష సా.04-29
వర్జ్యం తె.05-48 ల
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** కుటుంబంలో మనస్పర్థలు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**వృషభం:** వ్యాపారులకు సామాన్యం. స్త్రీలకు శుభ యోగం. చర్చలు వాయిదా.

**మిథునం:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది. ఆర్థికంగా బాగుంటుంది.

**కర్కాటకం:** రుణాలు తీరుస్తారు. భూ, గృహ వసతులు ఏర్పాటు చేసుకుంటారు.

**సింహం:** ఆచి తూచి మాట్లాడటం మంచిది. సంయమనం పాటించండి.

**కన్య:** ఆదాయానికి తగిన ఖర్చులుంటాయి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**తుల:** రుణాలు తీరుస్తారు. స్థిరాస్తులు ఏర్పరచుకుంటారు. స్త్రీలకు శుభ యోగం.

**వృశ్చికం:** ఉద్యోగులకు బాగుంటుంది. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**ధనస్సు:** క్రయ-విక్రయాలు సామాన్యం. విద్యార్థులకు శుభ యోగం.

**మకరం:** భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది. వివాదాలు పరిష్కారం.

**కుంభం:** ఉద్యోగులకు స్థాన చలనం. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మీనం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్





మంగళవారం జాతీయ పతాకానికి అభివాదం చేస్తున్న స్పీకరు తమ్మినేని, ఆవిష్కరిస్తున్న శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు

# అసెంబ్లీ ప్రాంగణంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**విజయవాడ,ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రశాసనసభ వద్ద ఘనంగా స్వాతంత్ర్యవేడుకలు ఘనంగా జరిగాయి.ఇక్కడ జాతిపిత చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం శాసన స్పీకరు తమ్మినేని సీతారామ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అభివాదం చేసారు.స్వాతంత్ర్య ఉద్యమస్ఫూర్తి వర్ధిల్లాలని ప్రాధాన్యతను వివరిస్తూ స్పీకరు తమ్మినేని ప్రసంగించారు.అనంతరం ఆయన సిబ్బందికిలిసి వేడుకల్లో పాల్గొన్నారు.శాసనమండలి వద్ద మండలి చైర్మన్ కొయ్యేమోషేన్ రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అభివాదం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ ప్రజాస్వామికవిధానం, రాజ్యాంగం విశ్వజనీనమైనాయ ఉంద న్నారు.76యేళ్ల ప్రజాస్వామిక రాజ్యంలో అనేక మైలురాళ్ళు దాటి ప్రగతిపథంలో ముందుకు సాగుతున్నామన్నారు.సచివాలయ ప్రాంగణంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డిజాతీయ పతాకాన్నిఆవిష్కరించారు.సీఎంవో ప్రాంగణంలో సీఎం జగన్ ముఖ్యసలహాదారు అజేయకల్లం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా అన్ని జిల్లా కేంద్రాల్లోజరిగాయి. ఆయా ప్రాంత మంత్రులు,ఎంఎల్ఏలు, కలెక్టర్లు ఈవేడుకల్లో పాల్గొని ఉత్తమసేవలు అందించిన ఉద్యోగులు,ఉపాధ్యాయులు, సామాజికవేత్తలు, ఇతరులకు అవార్డులు అందించారు.





హైదరాబాద్‌లోని తన నివాసంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన చంద్రబాబు,బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ప్రముఖ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

## మహనీయుల త్యాగఫలం మన స్వాతంత్ర్య భారతం

### జాతీయ జెండా ఆవిష్కరణలో చంద్రబాబు

**అమరావతి, ఆగస్టు 15, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని తన నివాసంలో జాతీయ జెండాను ఎగురవేశారు.స్వాంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఎందరో మహనీయుల త్యాగ ఫలం మన స్వాతంత్ర్య భారతం, స్వాతంత్ర్య సమరయోధుల ఆశయ సాధనకు అద్భుతమైన దేశ నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కోరుతున్నానని అన్నారు.. అసమానతలు తొలగించి పేదరికాన్ని రూపుమాపి తిరుగులేని శక్తిగా భారత్‌ను తీర్చిదిద్దేందుకు స్పష్టమైన విజన్‌తో ప్రయాణం చేయాల్సి అవసరం ఉందన్నారు.తద్వారా 2047నాటికి భారత్‌ప్రపంచశక్తిగా అవిర్భవిస్తుందన్నారు.ఈసందర్భంగా సిబ్బందికి మిఠాయిలు పంపిణీచేశారు.

## అవినీతి, అలసత్వం, మాదక ద్రవ్యాల వినియోగంపై పోరాటం

### స్వాతంత్ర్య వేడుకల్లో నందమూరి బాలకృష్ణ పిలుపు

**అమరావతి, ఆగస్టు 15, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలో నెలకొన్న జాఢ్యాలైన అవినీతి,యువతలో పెరుగుతున్న అలసత్వం, మాదక ద్రవ్యాల వినియోగంపై పోరాడాలని ప్రముఖ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ , రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగానిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ నందమూరి బాలకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం బాలకృష్ణ మాట్లాడారు.. భారత దేశ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలని ఎందరో మహానుభావులు, విప్లవకారులు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని, వారు చేసిన త్యాగాల ఫలితంగా భారతదేశానికి స్వేచ్ఛావాయువులు లభించాయని అన్నారు.. స్వాతంత్ర్యం వచ్చిన తొలి రోజుల్లో తిండి గింజలకు ఇబ్బంది పడే రోజు నుంచి నేడు చంద్రునిపై స్వయంగా కాలునే మోపే స్థాయికి భారతదేశం ఎదిగిందని అన్నారు. దేశానికి ఎందరో మహనీయులు సేవలు అందించారని, వారిలో ఒకరైన తన తండ్రి ఎన్టీఆర్ స్థాపించిన ఈ సంస్థ గత 23 సంవత్సరాలుగా ఎందరో పేద క్యాన్సర్ రోగులకు నిరంతరాయంగా సేవలు అందిస్తోందని అన్నారు.భవిష్యత్తులో కూడా ఈ పంథాకొనసాగాటానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు.. అనంతరం క్యాన్సర్‌పై పోరాడుతున్న చిన్నారులు, వైద్యులతో కలసి మూడు రంగుల బెలూన్లను గాలిలో ఎగురవేశారు. చిన్నారులకు, రోగులకు మిఠాయిలు పంచిపెట్టారు. సంస్థ ఆర్ఐ డాక్టర్ ఆవి ప్రభాకరరావు, సిఇఒ డాక్టర్ టిఎస్ రావు, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కల్పనా రఘునాథ్, అసోసియేట్ డైరెక్టర్, యాడ్ లైఫ్, అకడమిక్స్ డాక్టర్ ఫణికోటేశ్వరరావు, మెడికల్ సూపరింటెండెంట్‌ల తోపాటు పలువురు మెడికల్ విభాగాధిపతులు, వైద్యులు, వైద్యేతర సిబ్బంది, నర్సింగ్, విద్యార్థినులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు



**విజయవాడ,ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:** బిజెపి రాష్ట్ర కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ జెండాను బిజెపి రాష్ట్ర అధ్యక్షు రాలు దగ్గుబాటి పురంద్రేశ్వరి ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమ లక్ష్యాలకు అనుగుణంగా దేశాన్ని ప్రగతి పథంలో ప్రధాని నరేంద్ర మోడీ నడిపిస్తున్నారన్నారు.అన్ని వర్గాల సంక్షేమానికి ఆయన చేపట్టిన కార్యక్రమాలు మంచి ఫలి తాలు ఇస్తున్నాయన్నారు.ప్రపంచంలో ఆర్థికంగా సుస్థిరమైన దేశంగా భారత్ నిలిచిందన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయరంగాల్లో దేశం అనుహ్య ప్రగతిని సాధించిందన్నారు.ప్రపంచంలో అగ్రదేశాల సరసన భారత్ నిలించిందన్నారు. సామాజికంగా ప్రజల మనోభావాలకు అనుగుణంగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వ విధానాలు ఉన్నాయన్నారు. భిన్నత్వంలో ఏకత్వం అన్న భారతీయ మూల సంస్కృతిని మనం గౌరవించాలన్నారు.కేంద్రం అందిస్తున్న సంక్షేమం పేదరిక నిర్మూలనదిశలో ముందుకు సాగుతుం దన్నారు. దేశం మరింత ప్రగతిని సాధించ డానికి వీలుగా ప్రజలు ప్రధాని మోడీకి అండగా నిలవాలన్నారు.

**కాంగ్రెస్ కార్యాలయంలో..** విజయవాడలోని ఏపీ కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు,వర్కింగ్ ప్రెసి డెంట్ సుంకర పద్మావతి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు తదితరులు ఈ సందర్భంగా దేశంలో రాహుల్‌గాంధీ నాయకత్వంలో సుస్థిర ప్రజాస్వామ్య, లౌకిక రాజ్యం రానున్నదన్నారు.స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా లౌకికరాజ్య పరిరక్షణ కోసం నగరంలో కాంగ్రెస్‌శాంతి ప్రదర్శన నిర్వహించింది. కొత్తపేట,చిట్టినగర్ ప్రాంతాల్లో కాంగ్రెస్ ఆధ్వ ర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి.

# చంద్రునితో పాటు సూర్య పరిశోధనలకూ సిద్ధం

### షార్ డైరెక్టర్ ఎ.రాజరాజన్

### షార్‌లో ఘనంగా 77వ స్వాతంత్ర్య వేడుకలు

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 15 ప్రభాతవార్త:** శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి ఇటీవల చంద్రయాన్-3ని ప్రయోగించామని, వచ్చే నెల మొదటి వారంలోనే ఆదిత్య ఎల్1ను ప్రయోగిస్తున్నామని షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ పేర్కొన్నారు. మంగళవారం శ్రీహరికోటలోని కేంద్రీయ పాఠశాల ఆవరణలో ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని అమృత్ మహోత్సవంలో భాగంగా జరుపుకుంటున్నట్లు డైరెక్టర్ చెప్పారు. ఎంతో మంది త్యాగాలకు గుర్తుగా స్వాతంత్ర్యం వచ్చిందని, అయితే మనం ఎంతో గర్వపడేలా అన్ని రంగాల్లోనూ మన దేశం దూసుకుపోతోందని ఆయన అన్నారు. అంతరిక్ష రంగంలో కూడా ఎన్నో గర్వపడే రాకెట్ ప్రయోగాలను శ్రీహరికోట నుంచి చేపట్టామని గుర్తు చేశారు. గత స్వాతంత్ర్య దినోత్సవం నుంచి ఈ ఆగస్టు 15దాకా 8 రాకెట్ ప్రయోగాలను శ్రీహరికోటలోని ప్రయోగ వేదికల నుంచి అంతరిక్షంలోకి ప్రయోగించినట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం చంద్రయాన్-3 ఉపగ్రహం చంద్రుని చుట్టూ పరిభ్రమిస్తూ జాబిల్లిపై దిగడానికి సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా సూర్య పరిశోధనల కోసం ఆదిత్య ఎల్1 పేరుతో వచ్చే నెల మొదటి వారం శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్నామన్నారు. అంతరిక్ష ప్రయోగాలు ఎప్పటికప్పుడు విజయవంతం కావడానికి శ్రీహరికోటలోని షార్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు కారణమని ఆయన కొనియాడారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీరంతా ఒక ప్రతిజ్ఞ చేయాల్సి వస్తుందని, సమాజానికి ఉపయోగపడేలా మీ భవిష్యత్ ఉండాలని ఆయన చెప్పారు. సిఐఎస్ఎఫ్ కమాండెంట్ రేఖానంబియార్, షార్ కంట్రోలర్ శ్రీనివాసులురెడ్డి, ఎంఎస్ఎ గ్రూప్ డైరెక్టర్ గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



శ్రీహరికోటలో మాట్లాడుతున్న షార్ డైరెక్టర్ ఎ.రాజరాజన్

# భక్తుడు మధురస్మృతులతో వెళ్లేలా సేవలు

### సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే ధ్యేయం

### స్వాతంత్ర్య వేడుకల్లో టిటిడి ఇఒ ధర్మారెడ్డి



**తిరుమల,ఆగస్టు 15ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న భక్తులు మధురస్మృతులతో తిరిగి వెళ్లేలా తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగులు సేవలందించాలని టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. భక్తులకు టిటిడి ఉద్యోగులు అంకితభావంతో మరింత మెరుగైన,సౌకర్యవంతమైన సేవలందించాలని ఇఒ ఉద్బోధించారు. 77వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో మంగళవారం ఉదయం తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనం ఆవరణలో మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఇఒ ధర్మారెడ్డి భద్రత సిబ్బంది నుంచి గౌరవందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తులే మా ఆరాధ్యదైవంగా భావించి ఉద్యోగులు సేవలందించాలన్నారు. భక్తులకు వీలైనంత వరకు స్వామివారి దర్శనం సులభతరంగా అందించే దిశగా చూస్తున్నామన్నారు. శ్రీవారి భక్తుల సమర్పించిన హుండీ కానుకలు లెక్కింపుకు ఆలయం వెలుపల నూతన పరకామణి భవనాన్ని అత్యాధునిక భద్రతతో ఏర్పాటుచేసినట్లు తెలిపారు.దేవుని అనుగ్రహంతో హుండీలను సులభంగా పరకామణి భవనంలోనికి తరలిస్తున్నట్లు చెప్పారు. దీంతో ఆలయంలోపల ఇదివరకు పరకామణి నిర్వహిస్తున్న మండపంలో వేలాది మంది భక్తులు కూర్చుని స్వామివారిని ప్రార్థిస్తున్నారన్నారు. పరకామణిని మరింత సులభతరం చేసేందుకు కాయిన్స్‌వేరు చేసే మిషన్, కరెన్సీ లెక్కింపు, ప్యాకింగ్ యంత్రాలను తీసుకువస్తున్నామని, త్వరలోనే ఏర్పాటుచేస్తామని టిటిడి అన్నప్రసాదం ద్వారా ప్రతిరోజూ 2లక్షలమంది వరకు భక్తులకు రుచికరమైన అన్నప్రసాదాలు స్వీకరిస్తున్నారని ఇఒ తెలిపారు. 1985లో రెండు వేలమందితో ఈ కార్యక్రమం ప్రారంభించి నేడు ఎంతమంది భక్తులకైనా అన్నప్రసాదాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. తిరుమలలో భక్తులకు వసతి కల్పించే విషయంలో ఐదు అతిథిగృహాల నిర్మాణం పూర్తిచేసి భక్తులకు అందుబాటులోనికి తీసుకువచ్చినట్లు తెలిపారు. తిరుమలలోని వసతి గదులు నిర్మించి దాదాపు 40 సంవత్సరాలు అయ్యిందని, 120కోట్ల రూపాయలతో భక్తులకు ఆధునికమైన అత్యాధునిక సౌకర్యాలతో వీటిని ఆధునీకరించినట్లు చెప్పారు. తిరుమలలో మరో 10వేలమందిభక్తులకు వసతి సౌకర్యాన్ని కల్పించేందుకు 100కోట్లరూపాయలతో పిఎసి 5 నిర్మాణం ప్రారంభించినట్లు ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుండి అలిపిరి,శ్రీవారిమెట్టుమార్గాల్లో దివ్యదర్శనం టోకెన్లు జారీచేసే ప్రక్రియ ప్రారంభించామన్నారు. నడకమార్గాల్లో క్రూరమృగాల వల్ల భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా గట్టి భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తిరుమలలోయాత్రికుల రద్దీ కొనసాగుతున్నా అన్నప్రసాదం, ఆరోగ్యం, విజిలెన్స్, కల్యాణకట్ట,వసతి కల్పన,ఆలయ విభాగాల ఉద్యోగులు అద్భుతంగా సేవలందిస్తున్నారని ఇఒ ధర్మారెడ్డి కితాబిచ్చారు. అనంతరం పిల్లలకు,ఉపాధ్యాయులకు స్వీట్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ2 జగదీశ్వర్‌రెడ్డి, విజిఒలు బాలిరెడ్డి, గిరిధర్, డిప్యూటీ ఇఒలు లోకనాథమ్, భాస్కర్,సెల్వం, రాజేంద్ర, ఇఇ సురేంద్రరెడ్డి, డిఇ ఎలక్ట్రికల్ రవిశంకర్‌రెడ్డి, ఏవిఎస్‌ఒలు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇండిపెండెన్స్‌డే రోజున విషాదం: నిండు ప్రాణాన్ని బలగొన్న అధికారుల నిర్లక్ష్యం



ప్రమాదానికి కారణమైన దిమ్మె వద్ద కేంద్ర బృందం(ఫైల్)

**ఓబుళదేవరచెరువు, ఆగస్టు 15, ప్రభాతవార్త :** దేశ వ్యాప్తంగా పండుగ జరుపుకునే స్వాతంత్ర దినోత్సవం రోజున ఆ ఇంట విషాదం నెలకొంది. ఎంతో సంబరంగా ఉత్సాహంగా జెండా పండుగను జరుపుకుందామన్న ఆత్రుతతో ఉపాధి హామీ కూలీ తన ప్రాణాల మీదకు తెచ్చుకున్న సంఘటన శ్రీ సత్యసాయిజిల్లా ఓడీచెరువు మండలం వెంకటాపురం గ్రామం నల్లగుట్లపల్లిలో మంగళవారం చోటుచేసుకుంది. ఉపాధి హామీ పథకం అధికారుల నిర్లక్ష్య ఫలితంగా బోయ ఆంజనేయులు(38) అనే వ్యక్తి నిండుప్రాణాలు గాలిలో కలిసి పోయాయి. వెరసీ ఆ కుటుంబం స్వాతంత్ర దినోత్సవం రోజున యజమానిని కోల్పోవాల్సిన స్థితికి అధికారులు కారణ భూతంగా నిలిచారంటే అతియశోక్తి కాదేమో. ఇందుకు సంబంధించిన వివరాలు. ఎంతో అట్టహాసంగా ఉదయం 8 గంటల ప్రాంతంలో ఉపాధి హామీ పథకం కూలీలు, అధికారులు మువ్వన్నెల జెండా ఎగురవేయడానికి సిద్ధమయ్యారు. ఈ సందర్భంలో గ్రామసమీపంలోని చెరువులో జెండా ఎగురవేయడానికి మృతి చెందిన దొన్నికోటవారిపల్లికి చెందిన ఆంజనేయులు, బోగానిపల్లికి చెందిన శకంర్‌రెడ్డిలు తమ వంతు సహాయంగా భాగంగా దిమ్మెకు జెండా అమర్చేందుకు ఇనుప పైపును సిద్ధంచేశారు. జెండా దిమ్మెకు అమర్చిన ఆ ఇనుపపైపు గాలికి వరిగి అత్యంత సమీపంలో ఉన్న 11కేవి విద్యుత్ తీగలపై వాలడంతో ఇనుపపైపుకు విద్యుత్ ప్రవహించి కరెంట్‌షాక్‌కు గురై శంకర్‌రెడ్డి స్వల్ప గాయాలతో బయట పడగా ఆంజనేయులు అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. జెండా దిమ్మె 11కేవి విద్యుత్ లైన్ అత్యంత సమీపంలో అమర్చడంతోనే ఈ ప్రమాదం జరిగిందని ఎన్ఆర్ ఈజిఎస్ అధికారులు జెండా దిమ్మెను మరో చోట నిర్మించి ఉంటే ప్రమాదం జరిగి ఉండేది కాదన్నారు. మే 1న కేంద్ర బృందం పర్యటించినా జెండా దిమ్మె 11కేవి విద్యుత్‌లైన్‌ను గమనించకపోడం కొసమెరుపు. ఎస్సై గోపి సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి కల కారణాలను తెలుకు న్నారు. మృతుడు భార్య లీలావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



## స్వాతంత్ర్యదినోత్సవాన కరీంనగర్‌వాసి ఆత్మహత్యాయత్నం

**తిరుమల,ఆగస్టు 15ప్రభాతవార్తప్రతినిధి:** దేవుని దర్శనానికి వచ్చిన ఓ భక్తుడు కుటుంబకలహాల కారణంగా బ్లేడుతో గొంతుకోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన మంగళవారం సాయంత్రం తిరుమలలోని రింగురోడ్డు వద్ద జరిగింది, స్వాతంత్ర్యదినోత్సవాన ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. కరీంనగర్‌కు చెందిన తులసీరామ్(45) మద్యానికి బానిసయ్యాడు. కుటుంబకలహాలతో బాధపడుతూ దేవుని దర్శనానికి మంగళవారం ఉదయం తిరుమలకు వచ్చాడు. తిరుమలలోని రింగురోడ్డుప్రాంతంలో మంగళవారం సాయంత్రం బ్లేడుతో గొంతుకోసుకున్నాడు. తీవ్రరక్తపుమడుగులో పడిన అతనిని స్థానికులు 108 లో అశ్వనీకి తరలించారు. ఇక్కడ వైద్యులు ప్రథమచికిత్స చేసి తిరుపతి స్విమ్స్‌కు తరలించారు. కాగా స్విమ్స్‌లో ఉన్న అతను మద్యానికి బానిసై మద్యం లేకపోవడంతోనే ఇలా జరిగిందని,కుటుంబకలహాలు కారణమని చెబుతున్నాడు. మొత్తంమీద ప్రాణాపాయంనుంచి బయటపడ్డాడని వైద్యులు తెలిపారు. తిరుమల 2టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఎఎన్‌యులో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

### యువత భుజస్కంధాలపైనే దేశాభివృద్ధి: విసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్



అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేస్తున్న విసి ఆచార్య రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్టు 15, ప్రభాతవార్త :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు యూనివర్సిటీలో మంగళవారం ఘనంగా జరిగాయి.ఈ వేడుకల్లో విశ్వవిద్యాల యంలో జాతీయ నాయకుల, స్వాతంత్ర్య పోరాటయోధుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్ మాట్లాడుతూ ఎందరో మహనీయుల జీవితాల త్యాగఫలం నేటి స్వతంత్ర్య భారతం అని ప్రపంచాన భిన్నత్వంలో ఏకత్వం చాటే ఏకైక దేశం మన భారతదేశం అని పేర్కొన్నారు.ప్రపంచ అగ్రపధాన భారతదేశం ఉండాలని ఆకాంక్షించారు. యువశక్తే భారతదేశ అసలైన 'ఆస్తి' అని యువత భుజస్కంధాల పైనే దేశ అభివృద్ధి ఆధారపడి ఉందని తెలిపారు.విద్య ఏ వర్గానికిపరిమితం కాదని విద్యార్థులంతా విద్యావేత్తలుగా ఎదగాలని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాసంక్షేమం కోసం దేశాభివృద్ధి కోసం విద్యారంగాన్ని బలోపేతం చేస్తున్నాయని,విద్యార్థులు సద్విని యోగం చేసుకోవాలని విసి సూచించారు.ప్రత్యేక అతిథిగా పాల్గొన్న డాక్టర్ పి.అశోక్‌రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో ఆనాడు ఎంతోమంది తమ జీవితాలను ఫణంగా పెట్టి నేడు మనకు స్వేచ్ఛా స్వాతంత్రాలను ఫలాలుగా అందించారని వారి స్ఫూర్తితో నేటి యువత దేశ ప్రగతికైకృషి చేయాలని సూచించారు.మన భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆజాదీకా అమృత్ మహోత్సవ్ లో భాగంగా 'నా భూమినా దేశం"అనే మంచి కార్యక్రమాన్ని ఇందులో సమ్మిళతం చేయడం శుభపరిణామం అని తెలిపారు.ఈ వేడుకల్లో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాద్‌మూర్తి,రిజిస్ట్రార్ ఆచార్య కరుణ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తదనంతరం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు.కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ డాక్టర్ డి.రవిశంకర్‌రెడ్డి సభాధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ కో-ఆర్డినేటర్లు,విభాగాధిపతులు,ఆచార్యులు, విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఆలయాలు,మసీదుల వద్ద రెపరెపలాడిన 'తిరంగా జెండా'

### సైకిల్ ర్యాలీ నిర్వహించిన ఎంఎల్ఏ

**శ్రీకాళహస్తి,ఆగస్టు 15 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం మంగళవారం ఆలయాలు, మసీదుల వద్ద తిరంగాఝండా ఊంచా రహే హమారా'అన్నట్లు మువ్వన్నెల జెండా రెప రెప లాడింది. అలాగే పుణ్యక్షేత్రంలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసుల సారధ్యంలో మోటార్‌సైకిల్ ర్యాలి కార్యకర్తలతో కలసి ఆనందోత్సాహాలతో నిర్వహించారు.గతంలో ఎన్నడూ లేని విధంగా మసీదుల వద్ద జమియతుల్ ఉలమ సారధ్యంలో స్వాతంత్ర్యదినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఉలమనాయకుడు ముఫ్తీనయిం సాహెబ్ వారం రోజులుగా విద్యావంతులతో సమావేశాలు జరిపికార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ మేరకు పట్టణంలోని 15 మసీదుల వద్ద జాతీయ జెండా రెప రెప లాడింది. వారం రోజుల పాటు జమియతుల ఉలమ సేవా సమాజం తరఫున నిర్వాహకులు ముఫ్తీనయిం సాహెబ్ ప్రతి మసీదు వద్ద జాతీయ జెండాను ఎగురవేయాలని సూచించారు. సమయం సూచించారు. తరువాత జామియా మస్‌జిద్ వద్ద కార్యక్రమాలు భారీ ఎత్తున నిర్వహిస్తామని అక్కడకు అన్ని మసీదుల ముస్లింలు హాజరు కావాలని సూచించారు.ఈ మేరకు పట్టణంలోని గాంధీవీధిలో వెలసిన నూర్ మసీదు వద్ద ఎస్ ఆర్ రఫీ,మున్నాల సారధ్యంలో జాతీయ జెండాను ఎగురవేసారు. రామచంద్రాపురంలోని మదరసాలో నిర్వాహకులు హాఫీజే ఖుర్ ఆన్ నసీం అఖ్తర్ సారధ్యంలో జాతీయ జెండాను ఎగురు వేసి వందన స్వీకారం చేసారు. ఈ కార్యక్రమాలకు జిల్లా సదర్ మౌలానా హుసేన్ అహమ్మద్ సాహెబ్,ముఫ్తీ నయిం సాహెబ్‌లు పర్యవేక్షణలో జెండా ఎగురవేసారు.ఈ ప్రాంతం మువ్వన్నెల జెండాలతో,బెలూన్‌లతో రెప రెప లాడించారు.ఈ కార్యక్రమాల్లో మౌలాన ఖైజర్‌ముహమ్మద్‌సాహెబ్, జామియా మస్‌జిద్ అధ్యక్షులు బిఎస్ అక్రమ్‌సాహెబ్,శ్రీకాళహస్తి ఖాజీ సాహెబ్ మొహిద్దీన్ షరీఫ్ మౌలానా రైహాన్‌సాహెబ్ మౌలాన మహబూబ్‌బాషాసాహెబ్ మౌలానముహమ్మద్ అలి,అంజద్‌సాహెబ్,అబ్దుల్ కలాంల సారధ్యంలో కార్య క్రమాలను నిర్వహించారు.

**శ్రీకాళహస్తీశ్వరాలయంలో . . .** పుణ్యక్షేత్రంలో వెలసిన వాయులింగేశ్వరుని పరిపాలనా భవనాల వద్ద ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్యఅతిధిగా పాల్గొనగా ఆలయ ఇఒ కెవి సాగర్‌బాబు సారధ్యంలో జాతీయ జెండాను ఎగురవేసి వందన స్వీకారం చేసారు.ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఏర్పాటు చేసారు. ఇఒ వికె సాగర్‌బాబు ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి పూజలతో కార్యక్రమాల్ని ఏర్పాటు చేసారు. స్వాతంత్ర్యం సాధించి 76 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రపంచానికి చాటిచెప్పటానికి హార్ ఘర్‌పే తిరంగా కార్యక్రమం రూపొందించంటం ఆయన దేశ భక్తికి నిదర్శనం అన్నారు.ఈనేపధ్యంలో రాష్ట్రంలో కార్యక్రమాల నిర్వహణకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపు నివ్వటం మహానేతలకు ఇస్తున్న గౌరవం అన్నారు.నేడు దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందంటే మనం పరాయి పాలన నుంచి విముక్తి పొందటమే అన్నారు.ఈ సందర్భంగా ఆయన ఉద్వేగ భరిత ప్రసంగాన్ని చేసారు.కాగా శ్రీకాళహస్తి ఆర్‌డిఓ కార్యాలయం వద్ద ఆర్‌డిఓ కె.యస్ రామారావు సారధ్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ముఖ్యఅతిధిగా శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి హాజరై పలు శాఖల్లో సేవలందించిన వారికి ప్రసంసా పత్రాలను అందించారు. శ్రీకాళహస్తి మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ రమేష్‌బాబు సారధ్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు.



# మానసికవికలాంగ విద్యార్థులకు అందిస్తున్న సేవలు అభినందనీయం: రాష్ట్ర బాలల హక్కు పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బి పద్మావతి

**ఒంగోలు, ప్రభాతవార్త:** ఇండియన్ క్రిస్టియన్ మినిస్ట్రీస్ ఎక్స్పోజర్ ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కేర్ లెవెల్ గ్రాడ్యుయేషన్ అత్యంత వైభంగా జరిగింది. హేనా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఐసియం ప్రెసిడెంట్ రెబ్బవరపు జెస్సిపాల్, విశిష్ట అధితిగా రాష్ట్రబాలల హక్కు పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బి పద్మావతిలు పాల్గొన్నారు. కార్యక్రమంలో బి పద్మావతి మాట్లాడుతూ సారా కవనెంట్ హోమ్స్ వ్యవస్థాపకులు దెబ్బవరపు శారాను వారి సేవలను కొనియాడారు. శారా హోమ్‌తో తనకు అనుబంధం ఎన్నో ఏళ్ళనాటిదని, శారా హోమ్‌ను సందర్శించినప్పుడు తనకు కలిగే అనుభూతి వర్ణించలేదన్నారు. తల్లి ప్రేమ కంటేమించిన ప్రేమను శారాహోమ్‌లో పిల్లలకు అందిస్తున్నారన్నారు. శారా హోమ్‌లో చిన్న వయసు నుండి పునరావాసం పొందుతున్న భాస్కర్, నవీన్ అనే 23 ఏళ్ళ యువకులు వివిధ రకాల వైకల్యాలతో శారా హోమ్‌లో పెరిగి చదువు పూర్తిచేసుకుని బెంగుళూరు ఏపిపి నందు వృత్తి విద్యా శిక్షణా పూర్తి చేసుకున్నారని శారా హోమ్ సభ్యులు తెలిపారు. ప్రస్తుతం ఈ యువకులు ఒంగోలు ట్రెండ్స్, కళానికేతన్ షాపింగ్ మాల్స్‌లో పనిచేస్తు వేతనం పొందుతూ వారికాళ్ళపై వారు నిబలబడుతున్నందుకు హోమ్ నిర్వాహకులు సంతోషాన్ని వ్యక్తంచేశారు. 18 సంవత్సరాలు నిండిన యువకులు కనుక బాలల సంరక్షణ పరిరక్షణ సిహెచ్‌ఐసి సూచనల మేరకు వారిని సూర్య దివ్యాంగుల చారిటబుల్ ట్రస్టు నిర్వాహకురాలు సయ్యద్ షాహనాజ్‌కు అప్పగించారు. అనంతరం శారా హోం నిర్వాహకులు అతిధులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సిపిసి ఛైర్పర్సన్ బాలల సంక్షేమశాఖరామాంజ నేయులు, నీలిమవంశీ, ఐసిఎం హెూప్ ప్రాజెక్ట్ మేనేజర్ కొడవటికంటి జోనతాన్ సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ సైయ్యద్ షాహనాజ్ సలహాదారులు మారెళ్ళ సుబ్బారావు పాల్గొన్నారు.



16-8Pg4 :Layout 1 1/1/02 5:53 AM Page 1



వార్త

ప్రముఖ రాజకీయపక్షాలు ఫలితాలకుగాక, విధానాలకు ప్రాధాన్యమిస్తాయి.

-డి. టోక్వెవిల్లి

# ఆరోగ్యాన్ని కాటేస్తున్న కల్తీపాలు

మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. దేశంలో రానురాను కల్తీ పెరుగుతున్నది. తాగేనీటిలో కల్తీ, పప్పులో కల్తీ, ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ, చివరకు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ. ఇదీ అది అని తేడా లేకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా పాలల్లో కల్తీ రానురాను ప్రమాదకరంగా మారుతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకంగా చేసే సూచనలు కన్పిస్తున్నాయి. ఇంత ప్రమాదకరంగా మారుతున్నా, పొగమంచులా అంతటా విస్తరిస్తున్నా అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోతున్నారు. ఒక రకంగా చెప్పాలంటే అవినీతికి,కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. పెరుగుతున్న అవినీతికి రెట్టింపు స్థాయిలో కల్తీ జరుగుతున్నది. దీనిని అరికట్టేందుకు చట్టాలున్నాయి. ఆ చట్టాలు అమలు చేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. కానీ కల్తీని సమగ్రంగా, సమర్థవంతంగా అడ్డుకోలేకపోతున్నారు. భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఈ కల్తీ మానవ జీవనానికి సవాల్‌గా మారుతున్నా భారత్‌లో అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నదన్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఇదేమీ మూడోకంటికి తెలియకుండా జరగడం లేదు. బహిరంగ వ్యాపారమే. యూరియా లాంటి రసాయనిక ఎరువులను కలిపి తయారు చేసి పాలను అమ్ముకుంటున్నారు. అసలు స్వచ్ఛమైన పాల లభ్యత అనేది సమస్యగా మారిపోయింది. విచ్చలవిడిగా సాగుతున్న పాలకల్తీ ప్రజారోగ్యానికి సవాల్‌గా పరిణమిస్తున్నది. ప్రపంచంలో అనేక దేశాల్లో పాల కల్తీలు ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయనే చెప్పొచ్చు. భారతదేశానికి సంబంధించి కూడా ఎన్నో సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకోవాల్సిన పరిస్థితులు కూడా వచ్చాయి. దేశ ప్రజలకు విక్రయించే పాలల్లో అరవై శాతంపైగా కల్తీయేనన్న వాస్తవాన్ని సాక్ష్యాత్తు జాతీయ ఆహార భద్రతా ప్రమాణాల మండలి ఏనాడో వెల్లడించింది. అప్పట్లో దేశంలో వివిధ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తే అధికశాతం శాంపిల్స్‌లో కల్తీ బయటపడింది. ఇలాంటి సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకొని ఇంతపెద్ద సమస్యపై పాలకులు ఏం చేస్తున్నారో చెప్పాలంటూ నిగ్గుతీసి అడిగింది. దీనిని నిలువరించడంలో విఫలమవుతున్న అధికారగణంపై ఎలాంటి చర్యలు తీసుకున్నారంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీం కోర్టు ప్రశ్నించిన సందర్భాలున్నాయి. యేడాది యేడాదికి పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పాల వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నది. కానీ ఉత్పత్తులు ఆ స్థాయిలో జరగడం లేదు. ప్రస్తుతం లెక్కల ప్రకారం దాదాపు ముప్ఫైశాతంపైగా లోటు ఉన్నట్లు అధికార వర్గాలే అంగీకరిస్తున్నాయి. హోటళ్లల్లో విక్రయించే పన్నీర్ బటర్ మసాల వంటి కూరల్లో సింథటిక్ పాలను అధికంగా వాడుతున్నట్లు బయటపడింది. బీహార్, ఒడిశా, ఉత్తర ప్రదేశ్, జార్ఖండ్ లాంటి రాష్ట్రాల్లో భారీ ఎత్తున కల్తీ జరుగుతున్నట్లు వెలుగు చూసింది. తెలుగు రాష్ట్రాల్లో కూడా కల్తీ చేస్తున్న వ్యాపారులు ఎన్నోసార్లు పట్టుబడ్డారు. ఒక పాల వ్యాపారి ఇంటిపై దాడిచేసి యూరియా, డిటర్జెంట్ వంటి రసాయనికాలతో తయారు చేసినకృత్రిమ పాలను గతంలో కనుగొన్నారు. గ్రామాల నుంచి వచ్చే పాల అమ్మకందార్లు ఎక్కడపడితే అక్కడ ఏ నీళ్లంటే ఆ నీళ్లను పాలల్లో కలుపుతున్నారు. ఫ్లోరైడ్ తదితర రసాయనికాలు ఉన్న నీళ్లను కలపడంతో ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. పాల ఉత్పత్తిని పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు అంతగా సఫలీకృతం కావడం లేదు. భారీ ఎత్తు చిన్న,సన్నకారురైతులకు సమృద్ధిగా పాలిచ్చే సంకరజాతి ఆవులను, గేదెలను సరఫరా చేశారు. కానీ అందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించకపోవడంతో గిట్టుబాటుకాక అధికశాతం మంది రైతులు పాడిపశువులను అమ్ముకున్నారు. ముఖ్యంగా గతంలో ఉన్న ఖాళీ భూములు, మైదానాలు లేకపోవడం, ఉన్న భూములను ఎవరికివారు కంచెలు ఏర్పాటు చేసుకోవడంతో పశువులను మేపడం భూమిలేని వారికి కష్టతరంగా మారిపోయింది. దీంతో గిట్టుబాటుకాక సన్నకారు, చిన్నకారురైతులు పాలవ్యాపారానికి మంగళం పాడారు. గ్రామాల నుంచి కాకుండా పట్టణాలు, నగరాల నుంచి పాలు గ్రామాలకు వచ్చే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న డయిరీలు నష్టాలబాటలో మూసివేతకు దగ్గరవుతున్నాయి. పాలకుల వద్ద నిర్దిష్టమైన ప్రణాళిక లేకపోవడం, పాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోకపోవడం వల్ల ఈపరిస్థితులు ఏర్పడుతున్నాయి. మహాత్ముడు కూడా వ్యవసాయ అనుబంధ రాబడి పెంచితే తప్ప కోట్లాది గ్రామీణ పేదలపరిస్థితి మెరుగుపడదని ఎన్నోసార్లు వక్కాణించారు. పాల ఉత్పత్తి అందుకు ఒక మార్గం. కానీ ఆ కోణంలో పాలకులు ఆలోచించి పథకాలు ప్రవేశపెడుతున్నారు కానీ అవి ఏ మేరకు ఆచరణయోగ్యమో రైతులకు ఎంతవరకు ప్రయోజనకరంగా ఉంటాయో ఆచరణలో చూపించలేకపోతున్నారు. ఫలితంగా రానురాను చిన్నసన్న కారు రైతులు పాడిపశువుల పెంపకానికి ఇష్టపడకపోవడంతో పాలఉత్పత్తులు గణనీయంగా తగ్గిపోతున్నాయి. వర్షాకాలంలోనే ఈ పరిస్థితులు ఉంటే వేసవిలో పాల కొరత మరింత పెరిగే అవకాశంఉంది. ఆ కొరతను భర్తీ చేసేందుకు కొందరు దళారులు పెద్దఎత్తున కల్తీపాలను ప్రవేశపెడతారు. ఈ కల్తీ పాలు ప్రజారోగ్యాన్ని కాటువేయక మానవు.


# రాజకీయాలు తారుమారవుతాయా?

***కేంద్రంతో ఢీకొట్టే ఢిల్లీ ఆప్‌పార్టీ కేజ్రీవాల్, వెస్ట్‌బెంగాల్ మమతా బెనర్జీలను రాజకీయంగా అణగద్రొక్కటమే ఏకైకలక్ష్యంగా భావిస్తున్న బిజెపి 2024లో వారిని కోలుకోలేని దెబ్బకొట్టి 2029లో ఒడిశా, ఎపి తెలంగాణా అధికారపార్టీలోని నాయకుల పనిపట్టే వ్యూహం అమలుపర్చే అవకాశాన్ని కాదనలేం. ఇండియా కూటమి పురోగతి ఇప్పట్లో అంచనా వేయడం కష్టం. ఎదురుగాలి వీస్తున్నా ఎన్డీయే అధికారం నుంచి కొట్టుకొనిపోయే ప్రమాదం కనపడటం లేదు. రాజకీయాల్లో ఒక గంటచాలు పూర్తి చిత్రపటం చిన్నాభిన్నం అవడానికి. అంచనాలకు అందరి ఫలితాలు రావడానికి.***




రావులపాటి సీతారాంరావు

బిజెపి, సార్వత్రిక ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ కొత్త రాజకీయానికి తెరదీసింది. సగటు మనిషి ఎంతగా రాజకీయం అర్థం చేసుకున్నా పొర వెనుక పొర, తెర వెనుక తెర తొలగించే ప్రయత్నం చేయడానికి ఓటరుకు సమయమూ, సందర్భమూ అర్థం కావడం లేదు. పాత కాలంలో దాదాపు ఏకపక్షంగా కాంగ్రెసు దేశాన్ని పాలించింది. ఆ పాలనతో అట్టడుగు పేదవాడు ఎంతవరకు పేదరికాన్నించి బయటపడ్డాడో చెప్పడం కష్టం కానీ ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా 'గరీబీ హటావ్' అన్న నినాదంతో పేదరిక నిర్మూలన మీదకు దేశ ప్రజల దృష్టిని మరల్చడంలో కృతకృత్యురాలైంది. జవహర్‌లాల్ నెహ్రూ విదేశాంగ విధానం సరైన బాటలో ఉండే రీతిలో అలీన విధానాన్ని ప్రవేశపెట్టి అంతర్జాతీయంగా భారతదేశం ఒక ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకునే తీరులో వ్యవహరించడంతో ఆయన వేసిన బాటలోనే చాలా సంవత్సరాలు పాలకులు మారినా నడవక తప్పలేదు. మధ్యలో వచ్చిన ప్రధాన మంత్రులు కాలపరిమితుల వల్ల నిర్దిష్టమైన ముద్ర అటు ప్రణాళిక బద్ధపాలనలో కానీ ఇటు రాజకీయంగా దేశాన్ని బలంగా తీర్చిదిద్దడంలో కానీ వేయలేకపోయారు. ఆర్థికంగా బలహీనపడిన దేశానికి ప్రధాన మంత్రి పి.వి నరసింహారావు సంస్కరణలతో ఒక దశ, దిశను కల్పించడంతో దేశం తెప్పరిల్లింది. రాజకీయంగా పార్టీకి బలమైన నాయకత్వాన్ని అనేక కారణాల వల్ల ఇవ్వలేకపోయినాఆయన తలపెట్టిన ఆర్థిక సంస్కరణల వల్ల కాంగ్రెస్ పార్టీ ఒక విధంగా పుంజుకొని తర్వాత కాలంలో సోనియా నాయకత్వంలో దాదాపు పదేళ్ల యు.డి.ఏ పేరుతో దేశాన్ని పాలించింది. అంతకు మునుపు బిజెపి ప్రధాన మంత్రి వాజ్‌పాయి ఎన్డీయే కూటమితో సామరస్య ధోరణిలో, రాష్ట్రాలను సమన్వయపరుస్తూ అభివృద్ధి మీద దృష్టి పెట్టి వ్యక్తిగత ఆర్భాటాలకూ, తానే అన్నీ చేసానని చెప్పుకొనే ప్రచారానికి అతీతంగా పాలనను అందివ్వటంలో విజయాన్ని సాధించారు. కానీ ఎన్నికల్లో విజయం ఆ సమయంలో బిజెపిని వరించలేదు. రెండు సార్వత్రిక ఎన్నికలలో (2014, 2019) వరుసగా విజయాలను సాధించిన బిజెపి ఈసారి హ్యాట్రిక్‌ను వదులుకోదల్చుకోలేదు. అందుకే సామ, దాన, భేద దండోపాయాలను ప్రయోగించడానికి సిద్ధపడింది. మోడీ ఏకైక లక్ష్యం ఈ ఎన్నికలలో గెలుపే! అందుకోసం అనవసరపు ప్రణాళికలను, సిద్ధాంతాలనూ ప్రజల దృష్టికి తేకుండా అత్యంత లాఘవంగా రాజకీయ పార్టీలలో విభేదాలు సృష్టించి బయట ఒక తీరుగా, అంతర్గతంగా మీరో తీరుగా పార్టీలను వశపర్చుకొని విజయాన్ని సాధ్యం చేసుకోవడం ధ్యేయంగా పెట్టుకొని అమిత్ షాతో కలిసి పావులు కదిపే రీతిలో వ్యవహరించడం రాజకీయ పండితులు గమనించారు. మీడియాకు కూడా కేంద్రం,రాష్ట్రాల స్థాయిలో ఏమి జరుగుతున్నదో తెలుసుకునీ, మీడియా అనేక కారణాల వల్ల పార్టీలను, వ్యక్తులను సమర్థించడం సాగిస్తూ, ఏది హితవు, ప్రజలకు ఏది నష్టం చేకూరుస్తుంది అన్న అంశాలను పక్కన పెట్టి, రాజకీయ పార్టీల కొమ్ముకాస్తున్నదేమో అన్న అభిప్రాయం ప్రజలలో కలుగుతున్నది. సర్వేలు, ఎగ్జిట్‌పోల్స్, ఫార్స్‌గా మారాయి. బలమైన ప్రజాభిప్రాయాన్నితమకు అనుకూలంగా మార్చుకొనే పార్టీలు పి.కె. లాంటి వ్యక్తుల ఎన్నికల వ్యూహాలమీద ఆధారపడటం 2014 సంవత్సరం నుంచి బలంగా జరుగుతున్న సంగతిని ఎవరూ కాదనలేకపోతున్నారు. సోషల్ మీడియా కూడా రాజకీయాల తీరుతెన్నులను ప్రభావితం చేసే స్థాయికి ఎదిగింది. ఎవరు సమర్థులు, ఎవరు కాదు అన్నది కాదు. ఎవరు ఏ విధంగా గెలవగలరు అన్నదే గీటురాయిగా మారింది. తమ పార్టీని బలపర్చుకొని ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో పాగా వేయడమే కాకుండా తమపార్టీ అధికారంలోకి తెచ్చుకోవాలని ఈ మధ్యకాలంలో బిజెపి వేసిన ఎత్తుగడ ఫలిస్తున్న సంకేతాలు కనపడకపోవడంతో స్ట్రాటజీ మార్చి కొత్త ప్రయోగాన్ని తలపెట్టడం విశేషంగా భావించక తప్పదు. ఇండియా అన్న పేరుతో చాలా రాజకీయ పార్టీలతో కూడుకున్న ప్రతిపక్షాలు గట్టిపోటీని మోడీ నాయకత్వానికి ఇవ్వడానికి సిద్ధపడ్డాయి. ప్రతి పక్ష పార్టీలు ఒక కూటమిగా ఏర్పడలేవని, ఎవరిని ప్రధానమంత్రి




గా ప్రతిపాదించాలో వారుతేల్చుకోలేని విషయమని, కలగూరగంప లాంటి విపక్షాలు తనను,తన పార్టీని ఓడించలేవని ప్రధాన మంత్రి అప్పటి పరిస్థితులను అంచనా వేసుకోవడంలో తప్పలేదు. నిజానికి నెలక్రితం పరిస్థితి ఆ విధంగానే ఉంది. ఇంటాబయటా ప్రధానికి ఎదురే లేదు అన్న రీతిలో పరిస్థితులు కనపడ్డాయి. మమతా బెనర్జీ, నితీష్‌కుమార్, శరద్‌పవార్ లాంటి నాయకులు కాంగ్రెస్‌తో జతకట్టే పరిస్థితే లేదని అప్పుడు విశ్లేషకులు కూడా భావించారు. కానీ రాహుల్ పాదయాత్ర ఏర్పరిచిన సానుకూల వాతావరణంతో పాటు రాహుల్‌కు రెండేళ్లశిక్ష, పరువు నష్టంకేసులో ఇవ్వడంతో పాటు లోక్‌సభ నుంచి అతడిని తొలగించడం, ఉంటున్న అధికార నివాసాన్ని ఖాళీ చేయించడం వంటి సంఘటనలు మోడీ ప్రభుత్వానికి ఎదురుగాలి వీచేటట్లు చేశాయి. అంతేగాదు మణిపూర్, హర్యానా సంఘటనలు, మణిపూర్‌లో కాంగ్రెస్ నేతృత్వంలో సంఘటనా స్థలాలను దర్శించడం,ప్రధానమంత్రి అంత దారుణమైన సంఘటనలో చాలా రోజులు స్పందించలేదని, స్పందించినా కొన్ని సెకండ్లు మాత్రమేనని, పార్లమెంటు సమావేశాల్లో పాల్గొనకుండా, ఇతర నాయకులతో ప్రకటనలు ఇప్పిస్తూ సమావేశాలను కావల్సినంత సీరియస్‌నెస్‌తో ఆ స్థాయిలో తీసుకోకపోవడం ప్రజలకు మింగుడుపడటం లేదని ఇండియా కూటమి దాడికి దిగటంతో బిజెపి సెల్ఫ్ డిఫెన్సులో పడిపోయింది. దీనికి విరుగుడుగా రాబోయే ఎన్నికలలో ఏదో విధంగా అధికారం పోగొట్టుకోకుండా, మరింతగా బలాన్ని పెంచుకోవాలనే తపనతో ప్రధానమంత్రి పని చేయసాగారు. వ్యూహంలో మొదటి భాగంగా ప్రెసిడెన్షియల్ ఫామ్ ఆఫ్ గవర్నమెంట్ అని బయటకు చెప్పకుండా మోడీని ఏకైక నాయకుడిగా హైలైట్ చేస్తూ, రాష్ట్రాలలోని ప్రభుత్వాల ఉనికిని కోల్పోయే విధంగా పార్టీలను తమ చేతులలోకి తీసుకొని గట్టి ప్రభుత్వం దిశగా వచ్చే ఎన్నికలు తర్వాత అధికారాన్ని చెలాయించాలనే ధ్యాసలో ఉన్నట్లు విమర్శనాత్మకంగా రాజకీయాలను చూసేవారు భావిస్తున్నారు. ఎన్డీయేలో చిన్నాచితకా పార్టీలతోపాటు అటు మహారాష్ట్రలో శివసేన పార్టీని, శరద్‌పవార్ పార్టీని చీల్చి కొంతవరకు అనుకున్న రీతిలో బలాన్ని చేకూర్చుకొనే దిశలో బిజెపి విజయవంతం అయిందని భావిస్తున్నారు. అయితే కొన్ని రాష్ట్రాలలో అధికారంలో ఉండటమే కాకుండా కాంగ్రెస్ పెద్దపార్టీగా మిగతా పార్టీలు అంటే నితీష్ కుమార్ పార్టీ, లాలూప్రసాద్, ములాయం సింగ్ యాదవ్ కుమారునిపార్టీ ఇలా అసలైనవారి పార్టీలు బలహీనపడ్డా, బలమైన నాయకులను మళ్లీ అధికారంలోకి తీసుకొని రావడానికి కాంగ్రెస్‌పార్టీ అవసరమైతే నాయకత్వాన్ని వదులుకోనైనా సరే ఇండియానువచ్చే ఎన్నికలలో విజయం సాధించే దిశగా అన్ని ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్న మాటనిజం. తెలంగాణలో బి.ఆర్.యస్, ఆంధ్రప్రదేశ్‌లో వైయస్ఆర్‌పార్టీ, ఒడిశాలో పట్నాయక్ పార్టీలను చాకచక్యంగా న్యూట్రల్‌గా ఉండేట్లు చేసి ఎన్నికల తర్వాత లబ్ధిపొందాలని బిజెపి బయటకు చెప్పకుండా ప్రయత్నాలు చేస్తుందని వదంతులు వ్యాపించిన ఈ తరుణంలో ఎంతవరకు ఇలాంటి వ్యూహం బిజెపికి మేలు చేకూరుస్తుందని ఆలోచించినప్పుడు నిజమేనేమో అనేఅనుమానం కలగటంసహజం. కానీ బిజెపి కానీ,ఎన్డీయే కానీ అలాంటి సంకేతాలు ఎక్కడా బయటపెట్టిన దాఖలాలు లేవు. ఒకవేళ అది పథకం ప్రకారం జరుగుతున్న రాజకీయ కార్యక్రమమైతే నిజంగానే విపక్షాలకు ఇబ్బందిగానే మారుతుంది. రాజకీయ ఎత్తుగడలు కనుక్కోవటం కేవలం అస్పష్టంగా నాయకులు ఇచ్చేసంకేతాలను ఆధారం చేసుకొని నిపుణులు అంచనాలకు వస్తారు. తెలంగాణలో లిక్కర్ వ్యవహారం సెన్సేషనల్‌గా మారటం మాత్రమే జరిగింది. కానీ ముఖ్యులు అరెస్టుల పర్వం దాకా వెళ్లిన దాఖలాలు లేవు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా అరెస్టులు జరిగినా, అప్రూవర్ వ్యవహారం నడుస్తున్నది. కాంగ్రెస్ ఓటు బ్యాంకులను ఈ రాష్ట్రాలలో చాలావరకు హస్తగతం చేసుకున్న అధికారంలోని పార్టీలు వారిఅవసరాల మేర కేంద్ర ప్రభుత్వాన్ని అంటే మోడీకి ఎన్నికలలో పరోక్షంగా సహరిస్తూ, బయటకు మాత్రం సమదూరం పాటిస్తున్నట్లు వ్యవహరించేసూచనలు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ పుంజుకోకుండా నిర్వీర్యం చేయడం ఒక ఎత్తుగడ. అయితే బిజెపికి చాపకింద నీరులా సహకరించడం మరొక ఎత్తుగడ. ఫలితాలు ఇలా ఉంటాయి అనిచెప్పే అవకాశాలు కొంచెంతక్కువగా కనపడుతున్నాయి. కేంద్రంతో ఢీకొట్టే ఢిల్లీఆప్‌పార్టీ కేజ్రీవాల్,వెస్ట్‌బెంగాల్ మమతా బెనర్జీలను రాజకీయంగా అణగద్రొక్కటమే ఏకైకలక్ష్యంగా భావిస్తున్న బిజెపి2024లోవారిని కోలుకోలేని దెబ్బకొట్టి 2029లోఒడిశా, ఎపి తెలంగాణా అధికారపార్టీలోని నాయకుల పనిపట్టే వ్యూహం అమలుపర్చే అవకాశాన్ని కాదనలేం. ఇండియా కూటమి పురోగతి ఇప్పట్లో అంచనా వేయడం కష్టం. ఎదురుగాలి వీస్తున్నా ఎన్డీయే అధికారం నుంచి కొట్టుకొని పోయే ప్రమాదం కనపడటం లేదు. రాజకీయాల్లో ఒక గంటచాలు పూర్తి చిత్రపటం చిన్నాభిన్నం అవ డానికి. అంచనాలకు అందరి ఫలితాలు రావడానికి. ●

గొప్పగొప్ప వివాదాలను పరిష్కరించగలిగేది సమర్థులు లేదా వ్యతిరేకులు మాత్రమే. తటస్థులు కాదు.



సిసిరో

మనలో లోపాలే లేవనుకోవడానికి మించిన తప్పిదం మరొకటి లేదు.



కార్లైల్

# ప్రజావాక్కు



## సంస్కృతానికి తిలోదకాలు

భారతదేశానికి గుర్తింపును,ఉనికిని ప్రపంచదేశాలకు చాటి చెప్పింది సంస్కృత భాష అటువంటి అతి ప్రాచీన భాష అయిన సంస్కృతానికి రాష్ట్ర ప్రభుత్వం తిలోదకాలు ఇస్తూ అమల్లోకి తీసుకురానున్న నిర్ణయం తీవ్ర విమర్శలకు, వ్యతిరేకతకు దారి తీస్తోంది. కాగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తోన్న దాదాపు ఐదువేల మంది సంస్కృత భాషోపాధ్యాయులకు ఉద్యోగభద్రతకుగండిపడుతోంది. ప్రస్తుత విద్యాసంవత్సరంలో పదో తరగతి చదువుతూ వచ్చే యేడాది మార్చి నెలల్లో పబ్లిక్ పరీక్షలురాయనున్న విద్యార్థులకు కాంపోజిట్ సంస్కృతం పరీక్షను ఎత్తివేయనున్నట్లు ప్రభుత్వం కొద్ది రోజుల క్రితం సంకేతాలు ఇచ్చింది. దానితో అటు విద్యార్థుల్లోను, ఇటు సంస్కృతం బోధించే ఉపాధ్యాయుల్లో తీవ్ర ఆందోళన ప్రారంభమైంది. ఇక సంస్కృతం బోధించే టీచర్ల అవసరం లేకపోవడంతో వీరందరి ఉపాధి రోడ్డునపడే ప్రమాదం ఏర్పడింది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## బకాయిలు చెల్లించాలి

నిత్యవసర, విద్యుత్, రవాణా, గ్యాస్ వంటి మానవ వినియోగ వస్తువుల ధరలు గత రెండేళ్లలో విపరీతంగా పెరిగాయి. ప్రభుత్వ ఉద్యోగ, పింఛన్‌దారులకు చెల్లించవలసిన కరవు భత్యం (డిఎ) చెల్లించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుంది. వేతన సవరణ బకాయిలు, సరెండర్ లీవ్, జిపిఎఫ్, ఎపిజిఎల్ ఐ రుణాలు, రవాణా ఛార్జీలు, అలాగే మరణించిన ఉద్యోగులకు చెల్లించవలసిన రాయితీలు గత మూడేళ్లగా చెల్లించకపోవడంతో తీసుకునే వేతనానికి ఖర్చులకు పొంతన లేక దర్జాగా బతికిన ఉద్యోగులు అప్పుల పాలైఅవహేళనకు గురై మానసిక వేదనను అనుభవిస్తున్నారు.

-ఎం.ధర్మరాజు, ధవళేశ్వరం

## పెట్రోల్ బంకుల్లో తనిఖీలు చేపట్టాలి

కొన్ని పెట్రోలు బంకులు వాహన వినియోగదారులను వివిధ రకాలుగా మోసంచేస్తున్నాయి. పెట్రోల్‌లోనాప్తా అనే రసాయన మిశ్రమం కలపడం ద్వారా కల్తీకి పాల్పడుతున్నారు. అలాగే ఇంధనం సాంద్రతను చూపకపోవడం, వాస్తవం కంటే ఎక్కువ రీడింగ్ చూపించేటట్లుగా మీటర్‌లను అమర్చడం, పొడవైన పైపుల ద్వారా వాహనాలలోనికి ఇంధనాన్ని నింపడం ద్వారాను, ఇంధనం కొలత సరిచూడటానికి తగిన కొలత పాత్రలను అందుబాటులోఉంచకపోవడం, ఇంధనం నింపేటప్పుడు మీటర్‌ను జీరో చేయకపోవడం వంటిచర్యలతోమోసం చేస్తున్నారు.

-డి.మోహన్, శ్రీకాకుళంజిల్లా

## స్థలాల పంపిణీలో మోసాలు

రాష్ట్ర రాజధానిలో ఇళ్ల స్థలాల పంపిణీకి రాష్ట్రపాలకులు కుటీల ఆలోచనలతో ప్రజాధనం వృధా తప్ప ఎటువంటి ప్రయోజనం లేదు. రాజధాని విశాఖ అంటారు. అమరావతిలో ఎటువంటి మౌలిక వసతులు లేకుండా ఉపాధి లేకుండా సెంటు స్థలం ఇచ్చి ఎవరిని మోసం చేస్తున్నారు. భూములు ఇచ్చిన రైతులకు కౌలు డబ్బులు కూడా ఇవ్వలేని దౌర్భాగ్యస్థితికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీసుకొచ్చారు. రాష్ట్ర హైకోర్టుకు వెళ్లే మార్గంలో వీధి దీపాలు కూడా ఏర్పాటుచేయని పాలకులు పేదలకు స్థలం ఇవ్వడం వలన ఎటువంటి ఉపయోగం ఉండదు. నాలుగు సంవత్సరాలుగా దురాలోచనలతోపాలన సాగిస్తున్నారు. ప్రజావేదిక కూలగొట్టారు. కనీసం ఆ వ్యర్థాలనుకూడా తొలగించలేదు. పాలకుల విధ్వంసాన్ని రాష్ట్ర ప్రజలంతా అసహ్యించుకుంటున్నారు.

-కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

## అధికార మార్పిడి జరిగేనా?

వరుస ఓటములతో కృంగికృశించిపోయిన కాంగ్రెస్ పార్టీకి కర్ణాటక గెలుపు వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చి ఉంటుంది. ఆ పార్టీ నాయకులలో కొండంత విశ్వాసాన్ని నింపి ఉంటుంది. అయితే ఈ విజయం ఆ పార్టీకి అంత సులభంగా దక్కలేదు. నాయకులు,కార్యకర్తలు ఏకమై ఐకమత్యంతో పనిచేయడం వల్లనే కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించగలిగింది. కర్ణాటకఅనేకాదు గత సంవత్సరం చివరిలో జరిగిన హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల్లోనూ గెలిచి కాంగ్రెస్ పార్టీ ఆరాష్ట్రంలోనే అధికారంలోకి రాగలిగింది. రెండు రాష్ట్రాలలో అధికారంలో ఉన్న బిజెపిని మట్టికరిపించగలిగింది. తెలంగాణలోనూ అలాంటి ఘటనే సాధించగలుగుతుందా? అధికార టిఆర్‌ఎస్‌కి చెక్‌పెట్టి ఇంటికి పంపగలుగుతుందా? ఆపార్టీ హాట్రిక్ ఆశలపై నీళ్ల చల్లగలుగుతుందా? బిజెపిని మరోమారు మూడోస్థానానికి పరిమితం చేయగలుగుతుందా? తెలంగాణలో ఏం జరగబోతోంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## అక్రమ కట్టడాలను నిరోధించాలి

తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని పోలీసు స్టేషన్‌లలో ఇంటి స్థలాల పెండింగ్ కేసులలో అక్రమ నిర్మాణాలు ఇంటి స్థలాల కబ్జాలకు సంబంధించిన కేసులు కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉండి దరఖాస్తుదారులు న్యాయం జరగాలని చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇంటిస్థలాల ఆక్రమణ కబ్జాదారుల కట్టడాలను నిర్మూలించాలి. మహిళలకు వికలాంగులకు తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ న్యాయం చేయాలి.

- రాపాక రవీందర్, జనగాం

# పౌష్టికాహార లోపాన్ని అధిగమించేదెలా?

యం. సురేష్‌బాబు

రెండువేల పదమూడు నుండి భారతదేశం జిడిపిలో యాభై శాతం పెరుగుదల ఉన్నప్పటికీ ప్రపంచంలోని పోషకాహార లోపం ఉన్న పిల్లల్లో మూడింట ఒక వంతు కంటే ఎక్కువ మంది భారతదేశంలో నివసిస్తున్నారు. వీరిలో మూడేళ్లలోపు పిల్లల్లో సగం మంది తక్కువ బరువుతో ఉన్నారు. భారతదేశంలో పోషకాహార లోపానికిప్రధాన కారణాలలో ఆర్థిక అసమానత ఒకటి. జనాభాలోని కొన్ని ప్రాంతాల్లో తక్కువ ఆర్థికస్థితి కారణంగా వారి ఆహారం తరచుగా నాణ్యత, పరిమాణం రెండింలోనూ ఉండదు. పోషకాహార లోపం ఉన్న స్త్రీలకు ఆరోగ్యకరమైన పిల్లలు పుట్టే అవకాశం తక్కువ. పోషకాహార లోపం ఉన్న వ్యక్తులు సమాజానికి దీర్ఘకాలిక నష్టాన్నికలిగిస్తారు. మంచి ఆహారం తీసుకునే వారితో పోలిస్తే పోషకాహార లోపం ఉన్న వ్యక్తులు న్యుమోనియా క్షయ వంటి అంటు వ్యాధులను కలిగి ఉంటారు. ఇది అధికమరణాల రేటుకు దారితీస్తుంది. అంతేకాకుండా పోషకాహార లోపం ఉన్నవ్యక్తులు పనిలో తక్కువ ఉత్పాదకతను కలిగి ఉంటారు. తక్కువ ఉత్పాదకత వారికి తక్కువ వేతనాన్ని అందించడమే కాకుండా వారిని పోషకాహార లోపం అనే విష వలయంలో బంధిస్తుంది. కానీ సమాజానికి అసమర్థతను తెస్తుంది. ముఖ్యంగా ఆర్థిక ఉత్పత్తికి శ్రమ ప్రధాన ఇన్‌పుట్ కారకంగా ఉన్న భారతదేశంలో మరోవైపు అధిక పోషకాహారం కూడా తీవ్రమైన పరిణామాలను కలిగి ఉంటుంది. భారతదేశంలో 2021లో జాతీయ స్థూలకాయం రేట్లు స్త్రీలలో 15 శాతం పురుషులలో 19 శాతంగా ఉన్నాయి. కొన్ని పట్టణ ప్రాంతాల్లో 40 శాతం కంటే ఎక్కువగా ఉన్నాయి. 2019, 2021 మధ్య నిర్వహించిన ఎన్‌హెచ్‌ఎస్ ఐదవ రౌండ్ ప్రకారం 15-49సంవత్సరాల వయస్సుగల స్త్రీలలో 6.4శాతం పురుషులు 4.0శాతం ఉబకాయంతో ఉన్నారు. అదే వయసులో 17.6 శాతం స్త్రీలు, 18.9 శాతం పురుషులు అధిక బరువు కలిగి ఉన్నారు. కానీ అది ఉబకాయం కాదు. ఉబకాయం హృదయ సంబంధ వ్యాధులు, మధుమేహం, కేన్సర్లు దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు వంటి అనేక నాన్-కమ్యూనికేబుల్ వ్యాధులకు కారణ మవుతుంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు ముగ్గురిలో ఒకరికి పోషకాహార లోపం ఉందని అంచనా వేయబడింది. పొట్ట తగ్గడం, విటమిన్ లేదా ఖనిజాల లోపం, అధిక బరువు ఉబకాయం లేదా ఆహార సంబంధిత నాన్ కమ్యూనికేబుల్ వ్యాధులు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో పోషకాహార లోపం సర్వసాధారణం. గ్రామీణ ప్రాంతాలలో కంటే పట్టణ మురికివాడలలో నివసిస్తున్న వారిలో ఈ లోపం ఎక్కువగా ఉంది. పోషకాహార లోపంపై అధ్యయనాలు జనాభాను శిశువులు, ఐదేళ్లలోపు పిల్లలు, కౌమారదశలు, గర్భిణీ స్త్రీలు, పెద్దలు, వృద్ధ జనాభాతో సహా వివిధ సమూహాలుగా వర్గీకరించారు. పోషకాహార లోపం అనేది పోషకాల కొరత. దీని ఫలితంగా ఎదుగుదల కుంటుపడుతుంది. దీనికి ఉపవాసాలు చేయడం, అనారోగ్య పరిస్థితులు, పేదరికం, మూఢనమ్మకాలు, అవగాహన రాహిత్యం, సాంఘిక, ఆర్థిక కారణాలు, అపరిశుభ్రత ముఖ్యకారకాలు. దీర్ఘకాలంగా పోషకాహారం లోపిస్తే పెరుగుతున్న పిల్లల్లో ఫలితాలు తీవ్రంగా ఉంటాయి. వీరిలో జీవక్రియా రేటు అధికంగా ఉండి తగినంత కార్బోహైడ్రేట్లు, కొవ్వులు నిల్వ ఉండవు. కాబట్టి కొద్ది కాలలంలోనే ఈ నిల్వలు కరిగిపోయి పిల్లలు తమ శరీర ద్రవ్యపదార్థాన్ని కోల్పోతారు. దీనివల్ల వ్యాధి నిరోధక శక్తి తగ్గి అనారోగ్యానికి గురవుతారు. కాలరీ పోషకాహార లోపం శక్తిజనకాలైన కార్బోహైట్రేట్లు, కొవ్వులు తగిన మోతాదులో తీసుకుంటేనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారు. దీనిని శక్తి పోషకాహార లోపంకూడా అంటారు. ప్రోటీన్ పోషకాహార లోపం అంటే ప్రోటీన్లు అమైనో ఆమ్లాలు తక్కువగా ఉన్న ఆహారం తీసుకునే పిల్లల్లో ఈ లోపం కనిపిస్తుంది. ●

# అంతర్జాల చెరలో చిక్కిన యువత

బి. మధుపాళి

డిజిటల్ ఇండియాలో 1.2 బిలియన్ మొబైల్ ఫోన్ వినియోగదారులు, 600 మిలియన్లకుపైగా స్మార్ట్ ఫోన్ ఉపయోగించే ప్రజలున్నారు. డెలాయిట్ అధ్యయనం ప్రకారం 2030 నాటికి స్మార్ట్‌ఫోన్ వినియోగదారుల సంఖ్య ఒక బిలియన్ దాటవచ్చని, రాబోయే రోజుల్లో మానవాళి అనుదిన భవిత చరవాణివలలో చిక్కవచ్చని అంచనా వేస్తున్నారు. నేడు స్మార్ట్‌ఫోన్ దూరని ఆవాసంలేదు. చేరనిప్రదేశంలేదు. మనిషికి మరోఅంగమై, నరున్ని బానిసను చేసి ఆడిస్తున్న స్మార్ట్‌ఫోన్ వినియోగం పాఠశాల విద్యార్థుల చేతుల్లోకి చేరి వారిని బందీలుగా మార్చి లేత మనసులపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నదని యునెస్కోతాజా నివేదిక స్పష్టం చేస్తున్నది. వాహనం నడపడానికి డ్రైవింగ్‌లైసెన్స్, ఓటు వేయడానికి కనీస వయసు, బస్సులో టిక్కెట్టు తీసుకోవడానికి వయసు,పెళ్లి చేసుకోవడానికి నిర్దిష్ట వయస్సు ఉండాలని చట్టం స్పష్టం చేస్తున్నప్పటికీ సెల్‌ఫోన్ వాడడానికి ఏ వయోపరిమితులు లేకపోవడమే అసాధారణంగా అసంబద్ధంగా తోస్తున్నది. పాఠశాల ఆవరణల్లో స్మార్ట్‌ఫోన్ల వినియోగాన్ని సార్వత్రికంగా నిషేధించాల్సిన సమయం ఆసన్నమైందని యునెస్కో ఇటీవల వెల్లడించింది. చిన్నారుల ఏకాగ్రతను భంగం చేస్తూ చదువులపై తీవ్ర ప్రభావాన్ని చూపుతూ, సైబర్ బెదిరింపులకు దారి తీస్తూ లేత చిన్నారుల శారీరక మానసిక వికాసాన్ని దెబ్బతీస్తున్నదని తెలుస్తుంది. ఇటీవల ఢిల్లీ ప్రైవేట్ పాఠశాలల విభాగం ప్రకటన ప్రకారం పాఠశాల ఆవరణల్లో స్మార్ట్‌ఫోన్ల వినియోగాన్ని కట్టడిచేస్తూ టీచింగ్ లెర్నింగ్ విధానానికి ఊపిరి పోయాలని, ఈ మహాయజ్ఞంలో సంబంధిత విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల నిర్వాహకులు ఒక నిర్ణయానికి రావాలని కోరుతున్నారు. డిజిటల్ టెక్నాలజీ పాఠశాలల్లో కొంత సకారాత్మక మార్పు దారి తీసినా, స్మార్ట్‌ఫోన్ వినియోగంతో దుష్ప్రభావాలే అధికంగా కనిపిస్తున్నాయని చిన్నారులు పెడతోవ పడుతున్నారని మన అనుభవం తెలుపుతున్నది. పిల్లల ఏకాగ్రతకు భంగం కలిగిస్తున్న స్మార్ట్‌ఫోన్లను పాఠశాల ఆవరణలోకి అనుమతించారదని మెజారిటీ ప్రజలు కూడా అభిప్రాయపడుతున్నారు. స్మార్ట్‌ఫోన్ స్కూల్ బ్యాగులో ఉన్నట్లయితే పిల్లల ఏకాగ్రత దెబ్బతిని,వారి ఆలోచనలు సామాజిక మాధ్యమాలు, నోటిఫికేషన్లు, వీడియో గేమ్స్‌వైపు మళ్లడం జరుగుతున్నది. దీనితో చదువులపై శ్రద్ధతగ్గుతూ, మానసికంగా బానిసలవుతూ, ప్రేమ పేరుతో తమపిల్లల భవితను తమ తల్లిదండ్రులే నాశనం చేస్తున్నారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారత పాఠశాలల్లో ఫోన్ వినియోగాన్ని నిషేధించినా, అవి క్లాసు రూమ్‌లోకి రాకుండా జాగ్రత్త పడడానికి యాజమాన్యాలు చెమటోడ్చాల్సి



వస్తుందని మరువరాదు. అతిగా స్మార్ట్‌ఫోన్లు వాడితే చదువుల్లో వెనుకబడడం,వ్యసనంగా మారడం,ఏకాగ్రతను ప్రభావితం చేయడం, సామాజిక సంబంధాల్లో ప్రతికూలతలు, మానసికరుగ్మతలు, ఆందోళనలకు దారి తీయడం, భావోద్వేగ సమస్యలు, విచిత్ర ప్రవర్తనలు, నిద్రలేమి లాంటి సమస్యలు జరుగుతున్నాయని మనస్తత్వవేత్తలు వెల్లడిస్తున్నారు. పాఠశాలలు స్మార్ట్‌ఫోన్ నిషేధిత ప్రదేశాలు కావాలి లేదా ఏఐ యుగంలో వాటి వినియోగానికి స్పష్టమైన పరిమితులు విధించాలి. స్మార్ట్‌ఫోన్లను పిల్లల చేతుల్లో పెడితే అశ్లీల నీలివీడియోల ఉప్పెనలో బాల్యం ఛిద్రం కావచ్చు. పాఠశాలలు సెల్‌ఫోన్లను అనుమతిస్తే పిల్లల మధ్య ఆర్థిక అసమానతలు బయటపడి స్మార్ట్‌ఫోన్ దొంగతనాలు కూడా జరిగే అవకాశం లేకపోలేదు. పిల్లలకు ఫోన్లు,లాప్‌టాప్‌లు, ట్యాబ్ లాంటి ఉపకరణాలు అనుమతించినప్పుడు వారిని క్షుణ్ణంగా పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పెద్దల మీద పడుతుందని మరువరాదు. విశ్వాన్ని కుగ్రామంగా మార్చిన స్మార్ట్ ఫోన్ మన జీవితాలను సుఖమయం సౌకర్యవంతం చేసింది. ఆట విడుపుగా పిల్లలచేతికొచ్చిన స్మార్ట్‌ఫోన్ ఆసాంతం లేత మనసులను తనకు బానిసగా మార్చేసుకుంది. ఓటిటిలు, యూట్యూబ్ వీడియోలు, ముఖపుస్తక లైక్‌లు,ఆన్‌లైన్ క్రీడలు,అశ్లీల ఫోర్న్ సమాచారాలు, వాట్సాప్ చాట్‌లు, యువతీయువకులు శారీరక, మానసిక అనారోగ్యాలకు దారి తీస్తున్నాయి. మన దేశీయ పల్లెల్లో సైతం 49 శాతం పిల్లలు స్మార్ట్‌ఫోన్లతో సహవాసం చేస్తున్నారనే చేదు వార్త మనల్ని భయకంపితులను చేస్తున్నది. అంతర్జాల మత్తులో పడిన పిల్లలు ఆత్మహత్యలు, నేరాలకుసైతం వెనుకాడడం లేదు. నట్టింట్లోకి దూరిన అంతర్జాల సౌకర్యంతో బాలలు, కౌమార యువత నెట్టింటి విషవలలో చిక్కిఛిద్రం అవుతున్నారు. కరోనా విపత్తుకు ముందు స్మార్ట్‌ఫోన్లను పిల్లలకు దూరంగా ఉంచినతల్లిదండ్రులే ఆన్‌లైన్ క్లాసుల కారణంగా బతిమిలాడి వారిచేతికి ఫోన్లు ఇవ్వాల్సిన గతి పట్టడం చూశాం. అభివృద్ధి చెందిన ఫిన్‌లాండ్, ఆస్ట్రేలియా, యూకె లాంటి దేశాల్లో పిల్లలు విరివిగా ఫోన్లను ముందు నుంచే వాడుతున్నారు. విద్యాబోధనలో సాంకేతికతకు పెద్దపీట వేస్తున్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులకు మధ్య అంతర్జాల మాయాజాలం అనివార్యంగా తిష్టవేస్తున్నది. క్యూఆర్‌కోడ్ ఆధారిత ఆధునిక చదువులు వస్తున్నాయి. ఆన్‌లైన్ క్లాసులు విద్యారంగంతో విడదీయరాని బంధాన్నిఏర్పర్చుకుంటున్నాయి. నేడు విద్యారంగంలో ఏఐ (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్)పాత్ర అనిర్వచనీయం కానున్నది. పాఠశాల విద్యనభ్యసిస్తున్న 16ఏళ్ల దాటిన యువతకు స్మార్ట్‌ఫోన్ ఇవ్వవచ్చని నిపుణులు తెలుపుతున్నారు. నేడు ఫిన్‌లాండ్‌లో 12యేళ్ల దాటిన పిల్లలకు స్మార్ట్‌ఫోన్లు అనుమతిస్తున్నారని గమనించాలి. స్మార్ట్‌ఫోన్ వినియోగాన్ని నియంత్రిస్తూ,నైతిక విలువల చదువులకు పురుడుపోస్తూ, వ్యక్తిత్వ వికాసానికి ఎరువు వేస్తూ ఇతర ఆరోగ్యకర వ్యాపకాల వైపుమనసుల్ని మళ్లిస్తూ, క్రీడల పట్ల అభిరుచుల్ని పెంచుతూ, నేటిపిల్లలే రేపటి నైపుణ్య నాయకులని చాటాల్సిన సమయం రానే వచ్చింది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

16-08Pg5:Layout 1 1/1/02 5:52 AM Page 1



# భారత్‌కు ప్రపంచ దేశాధినేతల శుభాకాంక్షలు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** భారత్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రపంచ దేశాల నుంచి శుభాకాంక్షల సందేశాలు వెల్లువెత్తుతున్నాయి. ఫ్రాన్స్, శ్రీలంక, నేపాల్, ఆస్ట్రేలియా, ఇరాన్, భూటాన్ దేశాల నుంచి సందేశాలు అందాయి. భారత్‌తో బంధాన్ని మరింత బలోపేతం చేసుకొంటామని ఈ సందర్భంగా ఆయా దేశాధినేతలు, మంత్రులు పేర్కొన్నారు. కొన్ని సందేశాలకు విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ధన్యవాదాలు తెలిపారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్



బాస్టిల్ డే సందర్భంగా ప్రధాని మోడీ పాల్గొన్న కీలక కార్యక్రమాల వీడియోను కూడా షేర్ చేశారు. ' భారత ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. 2047 నాటికి భారత్ 100వ స్వాతంత్ర్య దినోత్సవం చేసుకుంటుంది. భారత్-ఫ్రాన్స్ బంధాన్ని అప్పటికి మరింత పై స్థాయికి తీసుకెళ్లాలని గత నెల నేను, నా మిత్రుడు మోడీ నిర్ణయించాం. నమ్మకమైన మిత్రుడు, భాగస్వామిగా ఫ్రాన్స్‌ను భారత్ భావించవచ్చు' ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానియేల్ మేక్రాన్. భారత్‌కు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు, రానున్న కొన్నేళ్లలో ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడతాయని విశ్వసిస్తున్నాను' శ్రీలంక విదేశాంగశాఖ మంత్రి అలీ సబ్రీ. భారత్‌కు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు' నేపాల్ విదేశాంగశాఖ మంత్రి ఎన్‌పి సౌద్ మా సోదర దేశమైన భారత్‌కు స్వాతంత్ర్య దినోత్స శుభాకాంక్షలు. భారత్-ఇరాన్ వ్యూహాత్మక వ్యవహారాలను నిర్ణయించడంలో స్వాతంత్ర్యం కీలకం' ఇరాన్ విదేశాంగ శాఖ మీర్‌అబ్దుల్లాహియాన్ భారత్ ప్రజలతోపాటు ఆస్ట్రేలియా-ఇండియా కమ్యూనిటీకి కూడా స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. భారత్- ఆస్ట్రేలియా బంధానికి డెమోక్రసీ, డయాస్‌పోర, దోస్తీ అనే మూడు ' డీ'లు పునాది' ఆస్ట్రేలియా విదేశాంగశాఖ మంత్రి పోనీ వాంగ్.



# ఏకధాటిగా 90 నిమిషాలు
# ప్రసంగంలో మోడీ సరికొత్త రికార్డ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చారిత్రక ఎర్రకోట నుంచి వరుసగా పదేళ్లు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించిన తొలి కాంగ్రెస్సేతర ప్రధానిగా నరేంద్రమోడీ నిలిచారు. మంగళవారం ఉదయం ఎర్రకోటపై జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ప్రధాని మోడీ జాతినుద్దేశించి సుదీర్ఘ ప్రసంగం చేశారు. 90 నిమిషాల పాటు ఏకధాటిగా మాట్లాడిన ఆయన, పంద్రాగస్టు ప్రసంగంలో సరికొత్త రికార్డు సృష్టించారు. ఇప్పటివరకు 10 సార్లు మోడీ ప్రసంగించగా, సగటు సమయం 82 నిమిషాలుగా ఉంది. దేశ చరిత్రలో ఇతర ప్రధానులు మాట్లాడిన సగటు ప్రసంగ సమయం కంటే ఇది ఎక్కువ కావడం విశేషం. 2014లో ప్రధానమంత్రిగా ఎర్రకోట నుంచి మోడీ తొలి ప్రసంగం చేసిన విషయం విదితమే. ఆ యేడాది 65 నిమిషాల పాటు ఆయన మాట్లాడారు. ఆ తర్వాత వరుసగా 86 నిమిషాలు 2015, 96 నిమిషాలు 2016, 56 నిమిషాలు 2017, 83 నిమిషాలు 2018, 92 నిమిషాలు 2019, 90 నిమిషాలు 2020, 88 నిమిషాలు 2021, 74 నిమిషాలు 2022లో ప్రసంగించారు. ఈ యేడాది కూడా 90 నిమిషాల పాటు సుదీర్ఘ ప్రసంగం చేశారు. మొత్తంగా ప్రధాని సగటు ప్రసంగం నివిడి 82 నిమిషాలు కాగా, ఇప్పటి వరకు ఏ ప్రధాని సగటుగా ఇంత సమయం ప్రసంగించలేదు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మొట్టమొదటి ప్రసంగం చేశారు. 24 నిమిషాల పాఉ ఆయన మాట్లాడారు. ప్రధానిగా ఇప్పటి వరకు అత్యధిక పంద్రాగస్టు ప్రసంగాలు చేసింది కూడా నెహ్రూనే. మొత్తంగా 17 సార్లు ఆయన స్వాతంత్ర్య దినోత్సవం నాటు జాతినుద్దేశించి ప్రసంగించారు. ఆ తర్వాత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 16 సార్లు పంద్రాగస్టు నాటు మాట్లాడారు. 1972లో సుదీర్ఘంగా 54 నిమిషాలు ప్రసంగించారు. ఇక మాజీ ప్రధాని ఐకే గుజ్రాల్ కేవలం ఒకే ఒక్కసారి ఎర్రకోట నుంచి ప్రసంగించారు. 1997లో ఆయన 71 నిమిషాల పాటు మాట్లాడారు. ప్రధాని మోడీ తర్వాత రెండో అత్యధిక సగటు ప్రసంగ సమయం ఈయదే. మాజీ ప్రధానులు, మన్మోహన్ సింగ్, అటల్ బిహారీ వాజ్‌పేయీ స్వల్ప ప్రసంగాలు చేశారు. 2012లో మన్మోహన్ సింగ్ 32 నిమిషాలు, 2013లో 35 నిమిషాలు మాట్లాడారు. వాజ్‌పేయీ 2002లో 25 నిమిషాలు, 2003లో మన్మోహన్ సింగ్ 32 నిమిషాలు, 2013లో 35 నిమిషాలు మాట్లాడారు. వాజ్‌పేయీ 2002లో 25 నిమిషాలు, 2003లో 30 నిమిషాల పాటు ప్రసంగించారు.

# పెట్రోలు స్టేషన్‌లో పేలుడు: 276 మంది మృతి

**మాస్కో, ఆగస్టు 15:** రకష్యాలోని డాగేస్తాన్‌లో భారీ పేలుడు సంభవించింది.పెట్రోలు స్టేషన్‌కు మంటలు వ్యాపించి పెద్దపేలుడు జరిగింది. ఈ ఘటనలో 27 మంది మృతిచెందగా లెక్కలేనంతమంది గాయపడినట్లు తేలింది. మృతుల్లో 13 మంది చిన్నారులున్నారు. డాగేస్తాన్ రాజధాని మఖచ్కల నగరంలోని ఒక ఫిల్లింగ్ స్టేషన్‌లో అర్థరాత్రి దాటినతర్వాత ఈప్రమాదం జరిగింది. కాస్పియన్ సముద్రం ఒడ్డున ఉన్న ఈ నగరంలో హైవే పక్కన ఉన్న కార్ల సర్వీసింగ్ సెంటర్‌లో తొలుత మంటలు చెలరేగాయి. అనంతరం అవి పక్కనేఉన్న గ్యాస్‌స్టేషన్‌కు వ్యాపించాయి. దీనితోపెద్ద ఎత్తున పేలుడు సంభవించినట్లు స్థానిక మీడియా తెలిపింది. మంటల తీవ్రత అధికంగా రావడంతో పరిసర ప్రాంతాలకు వ్యాపించాయి.



సుమారు 260కిపైగా ఫైరింజన్ల సాయంతో అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. పలు కార్లు మంటల్లో చిక్కుకున్నాయి. గాయపడిన వారిలో 13 మంది చిన్నారులున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

# భద్రతా దళాల చేతికి మరో కొత్త ఆయుధం

**కాన్పూర్, ఆగస్టు 15:** దేశంలోని భద్రతా బలగాల చేతికి మరో కొత్త ఆయుధం అందుబాటులోకి రానుంది. దేశీయంగా రూపొందించిన తొలి లాంగ్ రేంజ్ రివాల్వర్ ప్రబల్‌ను ఆగస్టు 18న విడుదల కానుంది. కాన్పూర్‌లో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పనిచేసే అడ్వాన్స్‌డ్ వెపన్స్ అంగ్ ఎక్విప్‌మెంట్ ఇండియా లిమిటెడ్ సంస్థ ఈ రివాల్వర్‌ను రూపొందించింది. తక్కువ బరువుండే ఈ రివాల్వర్‌తో 50 మీటర్ల దూరంలోని లక్ష్యాలను గురిపెట్టవచ్చు. గతంలో తయారుచేసిన రివాల్వర్‌ల కంటే దీని రేంజ్ రెండు రెట్లు ఎక్కువని ఎడబ్ల్యుఇఐఎల్ తెలిపింది. ప్రబల్ రివాల్వర్ తక్కువ బరువు, స్వింగ్ సైడ్ సిలిండర్‌తో 50 మీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేధిస్తుంది. గతంలో దేశీయంగా తయారైన రివాల్వర్ల రేంజ్ కేవలం 20 మీటర్లు. ప్రబల్ 76 మి.మీ బ్యారెల్‌తో 700 గ్రాముల బరువు ఉంటుంది. స్వీయ భద్రత కోసం మహిళలు సైతం దీన్ని సులభంగా తమతో తీసుకెళ్లవచ్చు. ప్రబల్ బుకింగ్స్ ఆగస్టు 18 నుంచి ప్రారంభమవుతాయి. లైసెన్స్ కలిగిన సామాన్యులు సైతం దీన్ని కొనుగోలు చేయవచ్చని ఎడబ్ల్యుఇఐఎల్ డైరెక్టర్ ఎకెమౌర్య తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బోర్డ్ పునర్నిర్మాణంలో భాగంగా ఏడు పిఎస్‌యూలను 2021లో ఏర్పాటు చేసింది. వాటిలో ఎడబ్ల్యుఇఐఎల్ కూడా ఒకటి. ఈ సంస్థ భద్రతా దళాల కోసం ఆయుధాలను తయారు చేస్తుంది. ఈ ఒక్కఏడాదే సంస్థ రూ.6వేల కోట్ల విలువైన రక్షణ ఉత్పత్తుల తయారీకి సంబంధించిన ఆర్డర్లను సొంతం చేసుకుంది. వీటిలో భారత సైన్యం కోసం 300 సారంగ్ ఫిరంగుల తయారీతోపాటు, యూరోపియన్ దేశాలకు సంబంధించి రూ.450 కోట్ల విలువైన రక్షణ ఉత్పత్తుల తయారీ ఆర్డర్‌లు ఉన్నాయి.

# సులభ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు బిందేశ్వర్ పాఠక్ కన్నుమూత

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** ప్రముఖ సామాజిక కార్యకర్త, సులభ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు బిందేశ్వర్ పాఠక్ తుదిశ్వాస విడిచారు. గుండెపోటు కారణంగా ఢిల్లీలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఆయన కన్నుమూసారు. ప్రస్తుతం ఆయన వయసు 80 సంవత్సరాలు. ఆయన పరిశుభ్రత, సామాజిక సంస్కరణోద్యమ వ్యవస్థాపకుడు. బహిరంగ మల విసర్జనకు వ్యతిరేకంగా పోరాడిన ఆయన కమ్యూనిటీ పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణానికి కృషి చేశారు.



బిందేశ్వర్ పాఠక్ 1943లో బీహార్‌లోని హాజీపుర్‌లో జన్మించారు. సఫాయీ కర్మచారీ కుటుంబాలతో కలిసి ఉండి, వారి కష్టాలను తెలుసుకున్న ఆయన 1970లో సులభ్ ఇంటర్నేషనల్‌ను స్థాపించారు. సాంకేతిక ఆవిష్కరణ, మానవతా సూత్రాల సమ్మిళితంగా పనిచేయడమే దాని ఉద్దేశం. ఈ సంస్థ మానవ హక్కులు, పర్యావరణ పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ వంటి వాటిని ప్రోత్సహిస్తుంది. ఈ సులభ్ ఇంటర్నేషనల్ కింద ఇళ్లల్లో 13 లక్షల టాయిలెట్లు, 5.4 కోట్ల ప్రభుత్వ టాయిలెట్లను నిర్మించారు. దీనికోసం అత్యంత చవకైన టుపిట్ సాంకేతికతను వాడారు. మానవ వ్యర్థాలను మాన్యువల్‌గా శుభ్రపరచడాన్ని ఈ సంస్థ వ్యతిరేకించింది. దీనిని రద్దు చేసేందుకు ఉద్యమాన్ని నడిపింది. ఈ క్రమంలో ఏళ్ల తరబడి సమాజంలో నాటుకుపోయిన ఈ విధానాన్ని రూపుమాపేందుకు ప్రభుత్వం అనేక చట్టాలను తీసుకువచ్చింది. మాన్యువల్ స్కావెంజర్ ఎలాంటి రక్షణ తొడుగులు లేకుండా వ్యర్థాలను తమ చేతులతోనే తొలగిస్తారు. ఈ విధానాన్ని పాథక్ తీవ్రంగా ఖండించారు. ఇది కించపరిచే చర్య అని ఖండించారు. సఫాయీ కర్మచారి జీవితాల్లో ఆయన తీసుకువచ్చిన మార్పుకు, పర్యావరణ పరిశుభ్రత, సాంప్రదాయేతర ఇంధన వనరుల వాడకం వంటి విషయాల్లో ఆయన చేసిన కృషిగానూ ఎన్నో అవార్డులు అందుకున్నారు. 1991లో కేంద్ర ప్రభుత్వం మూడో అత్యున్నత పౌర పురస్కారమైన పద్మభూషన్‌తో సత్కరించింది. ఆయన భారత్ రైల్వేకు చెందిన స్వచ్ఛ రైల్ మిషన్ బ్రాండ్ అంబాసిడర్‌గా పనిచేశారు. కాంగ్రెస్ పార్టీ తరఫున భాగల్‌పుర నుంచి పార్లమెంట్‌కు ప్రాతినిథ్యం వహించారు. అలాగే పలు పుస్తకాలను రచించారు. బిందేశ్వర్ పాఠక్ మృతిపై ప్రధాని మోడీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన మరణం ఈ దేశానికి తీరని లోటు. సమాజం, అణగారిన వర్గాల పురోగతి కోసం అహర్నిశలు కృషి చేశారు. ఆయన స్వచ్ఛభారత్ మిషన్‌కు అనిర్వచనీయమైన సహకారం అందించారు అని ప్రధాని మోడీ ట్వీట్ చేశారు.





# పాఠశాల కింద 2 వేలకు పైగా బాంబులు!
## కంబోడియాలో కలకలం రేపిన ఘటన

**ఫానోమ్‌పెంచ్, ఆగస్టు 15:** ఓ పాఠశాల కింద వేల కొద్ది బాంబులు లభ్యం కావడం కలకలం రేపింది. ఆయుధాలు, మందుపాతరలు, రాకెట్ లాంచర్లు కలిపి సుమారు ఇవి 2 వేలకు పైగా లభ్యమయ్యాయి. కొత్త భవనం నిర్మించేందుకు తవ్విన సమయంలో ఇవి బయటపడటం భయాందోళనలకు గురి చేసింది. వెంటనే అప్రమత్తమైన అధికారులు అక్కడ మరిన్ని తవ్వకాలు చేపట్టరు. పాఠశాలలో వెలుగుచూసిన ఆ బాంబులు, గతంలో అక్కడి అంతర్యుద్ధం సమయంలో పాతిపెట్టినవిగా గుర్తించారు. కంబోడియా ఈశాన్య ప్రాంతంలోని ఓ ఉన్నత పాఠశాలలో ఈ ఘటన చోటు చేసుకుంది. కంబోడియా ఈశాన్య ప్రాంతంలోని క్రాంటీ ప్రావిన్సులో క్వీన్ కొసామక్ హైస్కూల్ ఉంది. వెయ్యి మంది విద్యార్థులున్న ఆ పాఠశాలలో వెలుగుచూసిన ఆ బాంబులు, గతంలో అక్కడి అంతర్యుద్ధం సమయంలో పాతిపెట్టినవిగా గుర్తించారు. కంబోడియా ఈశాన్య ప్రాంతంలోని ఓ ఉన్నత పాఠశాలలో ఈ ఘటన చోటుచేసుకుంది. కంబోడియా ఈశాన్య ప్రాంతంలోని క్రాంటీ ప్రావిన్సులో క్వీన్ కొసామక్ హైస్కూల్ ఉంది. వెయ్యి మంది విద్యార్థులున్న ఆ పాఠశాలలో కొత్త భవనం నిర్మించేందుకు గోతులు తవ్వగా ఆయుధాలు బయటపడుతుండటం కనిపించింది. దీంతో ఆ ప్రదేశంలో కంబోడియన్ మైన్ యాక్షన్ సెంటర్ తవ్వకాలు జరిపింది. పాఠశాల కింద 2116 పేలని బాంబులు లభించాయి. వాటిలో ఎం70 గ్రెనేడ్లు, ఫ్యూజ్‌ఎం48 బాంబులు, బి40 రాకెట్ లాంచర్లు లభ్యమయ్యాయి. అక్కడ మరిన్ని ఆయుధాలు ఉండవచ్చని సిఎంఎసి భావిస్తోంది. ఈ క్రమంలో కొన్నిరోజులపాటు పాఠశాలను మూసివేస్తున్నట్లు ప్రకటించారు. అంతర్యుద్ధం సమయంలో ఈ పాఠశాల ఉన్న ప్రాంతాన్ని ఆయుధ కేంద్రంగా ఉపయోగించిన విషయం తనకు తెలుసని, సిఎంఎసి డైరెక్టర్ జనరల్ హేంగ్ రతానా వెల్లడించారు. కానీ ఈ స్థాయిలో బాంబులను భూమిలో దాచిపెట్టడం నమ్మలేకపోతున్నానని అన్నారు. ఒకవేళ వాటిని ఏదైనా బలంగా తాకితే అవి పేలిపోయే అకాశం ఉందని ముందస్తుగా గుర్తించడంతో భారీ ప్రమాదం తప్పిందన్నారు. ఆయుధాలన్నింటిని అక్కడి నుంచి తరలించామన్నారు. మరోవైపు 2025 నాటికి ఇటువంటి ల్యాండ్ మైన్స్, పేలని బాంబులను గుర్తించి నిర్వీర్యం చేయాలని అక్కడి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కంబోడియా 1970ల్లో భయంకరమైన అంతుర్యుద్ధాన్ని ఎదుర్కొంది. ఘర్షణల తదనంతరం పరిణామాల్లో ఆకలి, అనారోగ్యం కారణంగా 17 లక్షల మంది ప్రాణాలు కోల్పోయినట్లు నివేదికలు చెబుతున్నాయి. మూడు దశాబ్దాలపాటు సాగిన ఘర్షణల సమయంలో భారీ స్థాయిలో మందు పాతరలు, ఇతర పేలుడు పదార్థాలను వినియోగించారు. 1970ల నుంచి ఈ దేశంలో 40,60 లక్షల వరకు మందుపాతరలను అమర్చి ఉంటారని అంచనా. అందులో దాదాపు 30 లక్షల మందుపాతరల జాడను ఇంకా గుర్తించాల్సి ఉంది. వీటి బారిన పడి దేశవ్యాప్తంగా 64 వేల మంది బలయ్యారు. దాదాపు 40 వేల మంది కాళ్లు, చేతులు పోగొట్టుకున్నారు. 2025 నాటికి దేశవ్యాప్తంగా ఉన్న ఇటువంటి ఆయుధాలను గుర్తించి నిర్వీర్యం చేయాలని అక్కడి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# అందరూ భారతమాత బిడ్డలే





## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్

**లక్నో, ఆగస్టు 15:** శతాబ్దాల దాస్య సంకెళ్లను తెంచుకుని భారతదేశానికి ఆగస్టు 15న విముక్తి లభించిందని, నిజమైన స్వాతంత్ర్య అంటే ఏంటో ప్రస్తుతం మనందరికీ కనిపిస్తోందంటూ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ చెప్పారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం విధాన్ భవన్‌లో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులు, వారి కుటుంబాలను సిఎం యోగి సత్కరించారు. ఆజాదీ కా అమృత మహోత్సవ్‌లో ఇది కీలక ఘట్టమని, అభివృద్ధి చెందిన భారతదేశం యుపి మీదుగా పయనిస్తుందంటూ సిఎం యోగి ఆదిత్యనాథ్ అన్నారు. సిఎం యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ సాంస్కృతిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, యుపిలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు, దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు పలు కళలను ప్రదర్శించారని వివరించారు. పంచప్రాణ సంకల్పంతో భారతమాత పుత్రులు ప్రాణత్యాగం చేశారని, ఆ వీర కుటుంబాలను సన్మానించామన్నారు. దేశ భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కుటుంబాలను సన్మానించే ఈ కార్యక్రమాన్ని యుపిలోనూ నిర్వహిస్తున్నామని యోగి వివరించారు. దేశంలో 75 జిల్లాలు, 58 వేల గ్రామ పంచాయతీలు, 762 మున్సిపల్ బాడీలలో ఇది జరుగుతుందని తెలిపారు. మనమందరం ప్రస్తుతం నవ భారతాన్ని చూస్తున్నామని, మన విలువలు ఎల్లప్పుడూ వీర పుత్రులతో అనుసంధానం చేస్తున్నాయని, భూమిని మనం ఎప్పుడూ భూమిగా గౌరవించలేదని, ఒక తల్లిగా ప్రతి భారతీయుడు గౌరవిస్తారని సిఎం యోగి ఆదిత్యనాథ్ అన్నారు. భూమాతను తల్లిగా గౌరవించడం, ఆకాంక్షను నెరవేర్చాలన్న కోరికను వేల సంవత్సరాల వారసత్వాన్ని అనుసరిస్తున్నందుకు గర్విస్తున్నామన్నారు. శాంతిభద్రతలు మెరుగ్గా ఉన్నందున, పెట్టుబడులకు ఉత్తమ గమ్యస్థానంగా యుపిని తీర్చిదిద్దామని ఫిబ్రవరి 10 నుంచి 12 వరకు జరిగిన జిఐఎస్‌లో రూ.36 లక్షల కోట్ల పెట్టుబడి ప్రతిపానలు వచ్చాయని సిఎం యోగి వివరించారు. రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని సిఎం చెప్పారు. యువత కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. యుపి పోలీస్‌లోని వీర జవాన్లకు ముఖ్యమంత్రి ఎక్స్‌లెన్స్ సర్వీస్ మెడల్‌ను సిఎం యోగి ఆదిత్యనాథ్ ప్రకటించారు. మధుర సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శైలేష్ పాండే, ఎస్‌టిఎఫ్ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విశాల్ విక్రమ్ సింగ్, ఇన్స్‌పెక్టర్ ఇన్ఫర్మేషన్ హెడ్‌క్వార్టర్స్ లక్నో విశాల్ సంగ్రి, ఎస్‌టిఎఫ్ లక్నోకు చెందిన మనోజ్ కుమార్, కమిషనరేట్ గౌతమ్ బుద్ నగర్‌కు చెందిన కానిస్టేబుల్ శైలైష్ కుంతల్ ప్రకటించారు. వీర కుమారులను సిఎం సత్కరించారు.. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ భారత సైన్యానికి చెందిన మేజర్ అశోక్ కుమార్ సింగ్, కల్నల్ భరత్ సింగ్‌కు శౌర్య చక్ర అవార్డు, హవల్దార్ కున్వర్ సింగ్ మరణానంతరం వీర చక్ర కుమారుడు మేజర్ అరుణ్ కుమార్ పాండే శౌర్య చక్ర పురస్కారంలను సత్కరించారు. దీనితో పాటు నాయక్ రాజాసింగ్ భార్య, కోడలు మరణానంతరం వీర చక్ర పురస్కారం గౌరవాన్ని అందుకున్నారరు. లెఫ్టినెంట్ కల్నల్ అమిత్ మోహింద్రా శౌర్య చక్ర తండ్రి ఈ గౌరవాన్ని అందుకున్నారు. కల్నల్ మోనీంద్ర రాయ్ భార్య మరణానంతర శౌర్య చక్ర గౌరవాన్ని అందుకుంది. లెఫ్టినెంట్ హరి సింగ్ బిష్త్ తల్లి మరణానంతరం శౌర్య చక్ర గౌరవాన్ని అందుకుంది. బ్రిగేడియర్ సయ్యద్ అలీ ఉస్మాన్ తల్లి శౌర్యచక్ర పురస్కారం ఈ గౌరవాన్ని అందుకున్నారు. అమరవీరుడు ఉటాలి మేనల్లుడు కూడా సిఎం యోగి నుంచి సన్మానం పొందారు.




## ఆ నిశ్శబ్ద శక్తే నడిపించింది: రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్వాతంత్ర్య దినోత్సవం వేళ నెట్టింట్లో పోస్టు పెట్టారు. భరతమాత ప్రతిఒక్కరి స్వరమని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా భారత్ జోడో యాత్ర అనుభవాలను పంచుకున్నారు. ప్రజల ఆదరణతో అందిన నిశ్శబ్ద శక్తి తనకెంతో సహకరించిందన్నారు. ' బలం, బలహీనతతో సంబంధం లేకుండా భారత మాత..ప్రతి భారతీయకుడి గళం. ఆ గళంలో ఆనందం, భయం, బాధ అంతర్గతంగా దాగి ఉంటుంది. ఈ భరత మాత గళం వినేప్పుడు నా సొంత గళం, నా సొంత ఆకాంక్షలను నిశ్శబంగా ఉంచాను. వినయంగా, నిశ్శబ్దంగా ఉన్నప్పుడు మాత్రమే ఆ గళం వినిపిస్తుంది' అని అన్నారు. ' జోడో యాత్ర ప్రారంభంలో నా పాత గాయం తిరగబెట్టింది. మోకలి నొప్పి ప్రారంభమైంది. కానీ నాతో కలిసి ప్రయాణించే వారి సంఖ్య పెరుగుతూ వచ్చింది. వారు అందించిన ఆదరణతో ఆ నొప్పి మటుమాయం అయింది. ప్రతి సారి ఆ యాత్రను ఆపేద్దామనుకున్నప్పుడల్లా, ఎవరో ఒకరు వచ్చి నాలో కొత్త శక్తిని నింపేవారు. అలా నిశ్శబ్ద శక్తి నాకు సహకరించింది. చిమ్మచీకట్లు అలుముకున్న అడవిలో కాంతిని నింపే మిణుగురులవలే నాకు దోహదం చేసింది. ఈ క్రమంలో ఒకరోజు అంతులేని నిశ్శబ్దాన్ని అనుభవించాను. నా చేయి పట్టుకొని నడుస్తున్న వ్యక్తి మాట తప్ప నాకు మరో శబ్దం వినిపించలేదు' అని యాత్ర అనుభవాలను గుర్తు చేసుకున్నారు. గత యేడాది సెప్టెంబర్‌లో కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు జోడో యాత్ర జరిగింది. అయితే ఈ యాత్ర ముగియలేదని, మళ్లీ మొదలవుతుందని కాంగ్రెస్ నేతలు వెల్లడించారు. ఈ సారి గుజరాజ్ నుంచి మేఘాలయ వరకు ఉంటుందని చెప్పారు. ఇదిలా ఉండగా, ఇటీవల పార్లమెంట్‌లో భరతమాత పదాన్ని వాడుతూ రాహుల్ చేసిన వ్యాఖ్యలు విమర్శలకు దారితీసిన విషయం విదితమే. ఈ విమర్శలను తిప్పికొట్టేలా ఈ రోజున రాహుల్ సుదీర్ఘ సందేశాన్ని ఇచ్చారు.

# ట్రంప్‌పై అత్యంత తీవ్రమైన రికో ఉల్లంఘన అభియోగాలు నమోదు

**వాషింగ్టన్, ఆగస్టు 15:** 2020 ఎన్నికల సందర్భంగా జార్జియాలో ఫలితాలను తారుమారు చేయడానికి అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రయత్నించినట్లు అభియోగాలు నమోదయ్యాయి. 2024లో అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వ రేసులో ముందున్న ట్రంప్ పై ఈ అభియోగాలు నమోదు కావడం గమనార్హం. ఫుల్టన్ కౌంటీ గ్రాండ్ జ్యూరీ జారీ చేసిన 41 ఛార్జి డాక్యుమెంట్‌లో ట్రంప్ సహా 18 మందిపై వీటిని మోపారు. వీరిలో ట్రంప్ మాజీ లాయర్ రూడీ గులియానీ, మాజీ శ్వేతసౌధం చీఫ్ మార్క్ మెడోస్, వైట్‌హౌస్ టాయర్ జాన్ ఈస్ట్‌మన్, మాజీ జస్టిస్ డిపార్ట్‌మెంట్ జెఫ్రీ క్లార్క్ తదితరులు ఉన్నారు. దీంతో ఈ యేడాది నాలుగోసారి ట్రంప్ క్రిమినల్ అభియోగాలను ఎదుర్కొన్నట్లు అయింది. ఎన్నికల్లో జోక్యంపై ఫుల్టన్ కౌంటీ డిస్ట్రిక్ట్ అటార్నీ వాస్తవానికి 2021 ఫిబ్రవరిలో దీనిపై దర్యాప్తు ప్రారంభించారు. ట్రంప్‌కు అనుకూలంగా ఎన్నికల ఫలితాలను మార్చాలనే ఉద్దేశంతోనే సహ కుట్రదారులు దీనిలో భాగస్వాములయ్యారన్నారు. వ్యవస్థీకృత నేరగాళ్లతో వీరిని అభియోగపత్రంతో పోల్చారు. తప్పుడు వాంగ్మూలాలు, పత్రాలు సృష్టించడం, ఫోర్జరీ, తప్పుడు సమాచారంతో పత్రాలు పూర్తిచేయడం, సాక్షులను ప్రభావితం చేయడం, దొంగతనం, చట్టఉల్లంఘన వంటి నేరాలను వీరిపై మోపారు. ఈ మొత్తం ఆరోపణల్లో ది రాకెటీర్ ఇన్‌ఫ్లూయెన్స్ అండ్ కరప్ట్ ఆర్గనైజేషన్స్ యాక్ట్ ఉల్లంఘన అభియోగాలు అత్యంత తీవ్రమైనవి. ట్రంప్ బృందంపై ఈ ఆరోపణలు కూడా నమోదయ్యాయి. క్రిమినల్ సిండికేట్లను రూపుమాపేందుకు ఈ చట్టాన్ని తీసుకొచ్చారు. వేర్వేరు అంశాలను కలిపి కుట్రలను వెలికితీసే వెసులుబాటు ప్రాసిక్యూటర్‌లకు లభిస్తుంది. మరోవైపు ట్రంప్ బృందం ఈ ఆరోపణలపై స్పందించింది. ప్రాసిక్యూటర్‌ను ఆవేశపూరిత పక్షపాతిగా అభివర్ణించింది.



# బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్‌కు భారతీయ పౌరసత్వం

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** పౌరసత్వం విషయంలో తరచూ విమర్శలు ఎదుర్కొనే బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్‌కు ఎట్టకేలకు భారతీయ పౌరసత్వం లభించింది. ఈ విషయాన్ని ఆయన ట్విట్టర్ వేదికగా వెల్లడించారు.' నా హృదయం..పౌరసత్వం..రెండూ హిందుస్థానీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు' అని ఆయన పేర్కొన్నారు. తనకు కెనడా పౌరసత్వం ఉందన్న విషయాన్ని అక్షయ్ గతంలో వెల్లడించిన విషయం విదితమే. 2019 ఎన్నికలకు ముందు ప్రధాని నరేంద్ర మోడీని అక్షయ్ ఇంటర్వ్యూ చేసిన సమయంలో పౌరసత్వం విషయంలో అక్షయ్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. భారతీయులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన అప్పట్లో కోరారు. అయితే ఓటు హక్కు లేని వ్యక్తి భారత పౌరులకు ఓటింగ్ కోసం పిలుపునివ్వడంపై విమర్శలు వెల్లువెత్తాయి. దీనిపై ఆయన అప్పట్లోనే వివరణ ఇచ్చారు. భారత్ పౌరసత్వాన్ని తిరిగి పొందాలని అనుకుంటున్నానని, పాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు పలుమార్లు చెప్పారు. ఈ క్రమంలోనే ఆయనకు భారత పౌరసత్వం లభించింది. తాను కెనడా పౌరసత్వం తీసుకోవడానికి గల కారణాన్ని అక్షయ్ కుమార్ గతంలో ఓ ఇంటర్వ్యూలో వివరించారు. ' 1990ల్లో గడ్డు పరిస్థితులు ఎదుర్కొన్నా, వరుసగా 15 సినిమాలు పరాజయం పాలయ్యాయి. కెనడాలో ఉన్న స్నేహితుడి సలహా మేరకు అక్కడికి వెళ్లి పనిచేయాలని నిర్ణయించు కున్నా. అందుకోసమే పాస్‌పోర్ట్‌కు అప్లయ్ చేశా. కెనడా పాస్‌పోర్ట్‌వచ్చింది. అప్పటికే నటించిన రెండు సినిమాలు భారత్‌లో ఘన విజయం సాధించడంతో అక్కడికి వెళ్లాల్సిన అవసరం రాలేదన్నారు.

# హిమాచల్‌లో వరదలకు 54 మంది మృతి



**సిమ్లా, ఆగస్టు 15:** హిమాచల్‌ప్రదేశ్‌లో సంభవించిన ప్రకృతి వైపరీత్యాలకారణంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నామమాత్రంగానే నిర్వహించారు. మనాలిలో నిర్వహించే ఈ వేడుకలను ఈసారి సిమ్లాకు బదలాయించారు. భారీ వర్షాలు, వరదలతో రాష్ట్రం అతలాకుతలం అవుతున్నందున ఈ సాంప్రదాయాన్ని క్లుప్తంగా మాత్రమే నిర్వహించారు. ఇదిలా ఉంటే రాష్ట్రంలో సంభవించిన వరదలకు ఇప్పటివరకూ 54 మందిచనిపోయినట్లు తేలింది. హిమాచల్‌తోపాటు, ఉత్తరాఖండ్‌లో కురుస్తున్న భారీ వర్షాలకు నదులన్నీ ప్రమాదకర స్థాయిని పొంగిప్రవహిస్తున్నాయి. కొండచరియలు విరిగిపడుతుండటంతో శిధిలాలకింద అనేకమంది చిక్కుకుని చనిపోతున్నారు. మొత్తం 54 మృతుల్లో 51 మంది వర్షం సంబంధిత సంఘటనల్లోఒక్క హిమాచల్‌ప్రదేశ్‌లోనే చనిపోయారు. సిమ్లాలో రెండుచోట్ల పడిన కొండచరియల కారణంగా 14 మృతదేహాలను శిధిలాలనుంచి వెలికితీసారు. మరికొంతమంది ఈ శిథిలాల కింద చిక్కుకుని ఉండవచ్చని చెపుతున్నారు. సమ్మర్‌హిల్‌ప్రాంతంలో శివాలయం వరదల్లో చిక్కుకుని కూలిపోవడంతో శిథిలాలకింద చిక్కుకుని భక్తులు చనిపోయినట్లు ప్రభుత్వంప్రకటించింది. సావన్‌మాసం సందర్భంగా హిమాచల్‌లోని శివాలయంలో భక్తులు వేలాదిగా తరలివచ్చి పూజలునిర్వహిస్తుంటారు. శ్రావణ మాసం సందర్భంగాజరిగే ప్రార్థనలు వారిపాలిట శాపంగా మారాయి. రాష్ట్రంలోని మండిజిల్లాలోనే 19 మంది భారీ వర్షాలకు చనిపోయినట్లు ప్యూడి కమిషనర్ అరిందమ్ చౌదరి తెలిపారు. సోలన్‌జిల్లాలో 11 మంది చనిపోయారు. ఒకే కుటుంబంలో ఏడుగురుచనిపోయినట్లు తేలింది. మొత్తం 12 జిల్లాలున్న రాష్ట్రంలో తొమ్మిదిజిల్లాలు భారీ వర్షాలు వరదలకు లోనయ్యాయి. కులు, కిన్నౌర్, లాహౌల్; స్పితి జిల్లాల్లో కూడా యెల్లో హెచ్చరికలు జారీచేసారు. సిమ్లాలో భారీ వర్షాలకారణంగానే విద్యుత్‌సరఫరాకు అంతరాయం కలిగిందన్నారు. యునెస్కో వారసత్వ చిహ్నంగా నిలిచిన సిమ్లా కల్కా రైల్వేలైన్ సమ్మర్‌హిల్స్‌ఆంతంలో దెబ్బతిన్నది. 50 మీటర్ల వంతెన కూడా కొంతభాగం కొట్టుకునిపోయింది. ట్రాక్ గాలిలో వేలాడుతూ కనిపించింది. ఈనెల 18వ తేదీ వరకూ వర్షాలు భారీస్థాయిలో కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. గతజూన్ 24వ తేదీ నుంచవ ఇచ్చిన వర్షాలకుగాను 7171 కోట్లనష్టం చవిచూసిందని ముఖ్యమంత్రిప్రకటించారు.

16-08Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:20 AM Page 1



# దేశసమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడటంలో వైఎస్సార్సీ ముందుంటుంది

## - పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్, ఎంపి విజయసాయిరెడ్డి



**అమరావతి, ఆగస్టు 15, ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా కేంద్ర కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈసందర్భంగా స్వాతంత్ర్య యోధులను స్మరించుకుని వారి చిత్రపటాలకు పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్,ఎంపి వి.విజయసాయిరెడ్డి, డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, పార్టీ ముఖ్యనేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎంపి విజయసాయిరెడ్డి మాట్లాడుతూ, ఎందరో మహానుభావుల త్యాగల ఫలితమే ఇవాళ మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, ప్రజాసామ్యం అన్నారు. ఆ త్యాగధనులను ఎప్పటికీ మర్చి పోకూడదన్నారు. మనకు సిద్ధించిన స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతిపౌరుడిపై ఉందన్నారు.. ప్రతి రాజకీయ పార్టీపై ఉందన్నారు. దేశసమగ్రత, దేశ సార్వభైమత్వాన్ని కాపాడాలని అందుకు వైకాపా ముందుంటుందని అన్నారు. దేశంలోని కొన్ని రాజకీయ పార్టీలు, అలాగే రాష్ట్రంలోని ప్రధాన విపక్షం కూడ వేర్పాటు వాదాన్ని ప్రోత్సహిస్తూ కొన్ని వేర్పాటువాద శక్తులను బల పర్చటం చాలా శోచనీ యమని విషయం అన్నారు.. అలాంటి విపక్షాల కుయుక్తులను, కుతంత్రాలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి దేశ సమగ్రతను, సార్వభౌమత్యాన్ని కాపాడేందుకు అహర్నిశలు కృషిచేస్తారన్నారు. వైకాపా దేశభక్తి కలిగిన పార్టీ అన్నారు. దేశం కోసం ఏదైనా చేయటానికి వైకాపా ముందుంటుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపి నందిగం సురేష్, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, పోతుల ఉనీత,కుంభా రవిబాబు, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లోవ కొత్తూరులో విషాదం - నాటు తుపాకీ పేలి చిన్నారి మృతి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, తుని, ఆగస్టు 15, ప్రభాతవార్త:** భారత స్వాతంత్ర్య దినోత్సవ వేళ తుని మండలంలో లోవ కొత్తూరు గ్రామంలో మంగళవారం విషాద సంఘటన చోటుచేసుకుంది. నాటు తుపాకీ పేలి చిన్నారి మృతి చెందిన సంఘటనలో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వెలమ కొత్తూరు గ్రామానికి చెందిన సిద్దాంతపు దుర్గాప్రసాద్ అనే యువకుడు ఊర పందిని నాటు తుపాకీతో వేటాడే ప్రయత్నం చేస్తున్న సమయంలో అది కాస్త మిస్ ఫైర్ అయ్యి అదే గ్రామానికి చెందిన పలివెల ధన్యశ్రీ (4) అనే చిన్నారి ఛాతిలోకి తుపాకీ గుండు దూసుకెళ్ళడంతో చిన్నారి సంఘటనా స్థలంలోనే కుప్పకూలి పోయిందన్నారు. స్థానికులు, కుటుంబ సభ్యులు హుటాహుటిన తుని పట్టణంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే ఆ చిన్నారి మృత్యువాత పడినట్లు వైద్యులు ధృవీకరించారన్నారు. ఈ సంఘటనపై తుని రూరల్ సిఐ సన్యాసిరావు, ఆధ్వర్యంలో ఎస్సై విజయబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందన్నారు.

# అందరూ దేశాభివృద్ధిలో భాగం కావాలి : మంత్రి విశ్వరూప్

## ఏలూరులో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**ప్రభాతవార్త- ఏలూరు** దేశ స్వాతంత్ర్యం కోసం సర్వస్వం త్యాగం చేసిన ఆనాటి స్వాతంత్ర్య సమరయోధుల కలలను సాకారం చేసేందుకు మనమంతా దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని రాష్ట్ర రవాణా శాఖ మరియు జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు పినిపే విశ్వరూప్ పిలుపునిచ్చారు.ఏలూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో మంగళవారం 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.వేడుకల్లో జిల్లా ఇంచార్జి మంత్రి పినిపే విశ్వరూప్ ముఖ్య అతిధిగా పాల్గొని జాతీయ జెండాను అవిష్కరించారు.అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా మంత్రి ప్రసంగిస్తూ నవరత్నాల కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అర్హులైన నూరుశాతం లబ్ధిదారులకు అందిస్తున్నారు.ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చడంతో పాటు,మేనిఫెస్టోలో చెప్పని అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ నిరుపేదల జీవన ప్రమాణ స్థాయిని పెంచే విధంగా సంక్షేమ పాలనను ప్రజలకు అందిస్తున్నాంమన్నారు.గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా పాలనలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చామన్నారు.విద్య,వైద్య రంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామన్నారు.ఎసీస్,ఎస్టీ,బిసీ మైనారిటీలకు సామాజిక న్యాయం కల్పించామని సంక్షేమ పధాకాలను మహిళల పేరుమీద మంజూరు చేశామన్నారు.సంక్షమ ఫలాలు నూరుశాతం అర్హులకు అందిచాలన్న లక్ష్యంతో చిన్న కారణాలతో సంక్షేమ పథకాలు అభించని వారిని గుర్తించి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 3 లక్షల 90 వేల ధృవ పత్రాలు అందించి సంక్షేమ పథకాలు అందించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు.గ్రామ,వార్డు సచివాలయాలు ద్వారా 16.65 లక్షల పౌర సేవలు ప్రజలకు అందించామన్నారు.ప్రజా సమస్యలకు మరింత నాణ్యమైన పరిష్కారాన్ని అందించేందుకు గాను జగనన్న చెబుదాం కార్యక్రమం ద్వారా 33 వేల 566 ఫిర్యాదులు ఉండగా 96 శాతం పరిష్కరించామన్నారు.నవరత్నాల కార్యక్రమం ద్వారా పేదలందరికి ఇళ్ల పథకంలో లక్షా 15 వేల 488 మంది లబ్దిదారులకు ఇళ్ల స్థలాలు అందించామని,ఇళ్ల స్థలాలు కోసం 524 కోట్ల రూపాయలతో 1221 ఎకరాల భూమిని కొనుగోలు చేశామన్నారు.వీరిలో 98 వేల 874 మంది లబ్ధిదారులకు ఇళ్ళు మంజూరు చేయగా 23 వేల 181 గృహాలు పూర్తి అయ్యాయని,మిగిలిన గృహాలు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు.ఈ పథకం కింద ఇంతవరుకు 633 కోట్ల రూపాయలు ఖర్చు చేశామన్నారు.వై ఎస్ ఆర్ పథకం కింద జిల్లాలో 2 లక్షల 66 వేల 295 మందికి ప్రతీ నెల 63 కోట్ల 85 లక్షల రూపాయలు సామాజిక పెన్షన్లుగా చెల్లించామన్నారు.మహిళల అబివృద్ధికి 32 వేల డ్వాక్రా సంఘాలకు 1952 కోట్ల రూపాయలు రుణాలుగా అందించామన్నారు.వైఎస్ ఆర్ ఆసరా పథకం కింద 35 వేల 748 పప్పయం సహాయక సంఘాలకు 1641 కోట్ల రూపాయలు మంజూరు చేశామన్నారు.జగనన్న విద్యా దీవెన 39 వేల 125 మందికి 339 కోట్ల,జగనన్న వసతి దీవెన 37 వేల 750 మంది విద్యార్ధుల తల్లుల ఖాతాలకు 143 కోట్ల రూపాయలు జమ చేశారు.జగనన్న అమ్మబడి కింద జిల్లాలో లక్షా 73 వేల విద్యార్ధుల తల్లుల ఖాతాలో 259 కోట్ల రూపాయలు,జగనన్న విద్యా కానుక కింద 56 వేల విద్యార్ధులకు 39 కోట్లు రూపాయల విలువైన విద్యా సామాగ్రి అందించామన్నారు.మనబడి నాడు-నేడు 1531 పాఠశాలల్లో 429 కోట్ల రూపాయలతో మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు.



చిన్న తరహా పరిశ్రామిక వేతలకు 34 కోట్ల రూపాయలు ప్రోత్సాహకాలకు అందించామన్నారు.ఎసీ,ఎస్టీ లకు 244 క్లైములు 19 కోట్ల రూపాయలు ప్రోత్సాహకాలుగా అందించామన్నారు.గ్రామీన వైద్య సేవలకు 434 ప్రభుత్వ ఆసుపత్రులలో నాడు-నేడు 13 కోట్లు రూపాయలతో 54 ప్రధమిక ఆరోగ్య కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు.పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు 1523 కోట్ల రూపాయలతో 32 కాలనీలు నిర్మిస్తున్నాంమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్,జిల్లా జడ్జి సి పురుషోత్తమ కుమార్,జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి,జాయింట్ కలెక్టర్ బి లావణ్య వేణి,సబ్ కలెక్టర్ ఆదర్ద రాజేంధ్రన్,ట్రైనీ కలెక్టర్ శ్రీపూజ ఉన్నారు.

# ఇంద్రకీలాద్రిపై 77వ స్వాతంత్ర్య వేడుకలు

## ఆలయ ఇఒకు సర్టిఫికెట్ ఆఫ్ మెరిట్ ప్రదానం

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 15, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానము ఘాట్‌రోడ్డులోని ఓంకారం టర్నింగ్‌లో ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు అధ్యక్షతన దుర్గమ్మకు, భారతమాత, జాతిపిత మహాత్మాగాంధీ చిత్ర పటాలను పుష్పాలంకృతము చేసి ఫలములు సమర్పించి వేదపండితులు ఆశీర్వచన మంత్ర పఠనాలలో అమ్మవార్లను స్తుతించగా, ఎస్‌పిఎఫ్ సిబ్బంది, హోంగార్డ్స్ మరియు దేవస్థాన రక్షణ సిబ్బంది సమక్షములో ఆలయ ఈవో జాతీయ త్రివర్ణ పతాకమును ఆవిష్కరించి, జాతీయ గీతమును ఆలపించారు. స్వాతంత్ర్య దినోత్సవ విశిష్టత, ఉద్యమ నాయకుల గొప్పదనం గురించి చైర్మన్ కర్నాటి రాంబాబు,ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ ప్రసంగించారు. అనంతరం భక్తులకు, చిన్నారులకు ఆలయ సిబ్బందికి ఎస్‌పిఎఫ్‌కు లడ్డు ప్రసాదం,చాక్లెట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఆలయట్రస్ట్ బోర్డు సభ్యులు, వైదిక సిబ్బంది, వేదపండితులు, ఆలయ కార్యనిర్వాహక ఇంజనీర్లు మరియు సిబ్బంది, అసిస్టెంట్ ఈవోలు, పోలీస్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, తదితర దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు. ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానము ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ'కు 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆజాదీకా అమృత్ మహోత్సవాల్లో భాగంగా విధి నిర్వాహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం సన్మానించే క్రమంలో శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆలయ ఈవోను రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ అధికారిణిగా గుర్తించి పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జిల్లా



కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు చేతుల మీదుగా సర్టిఫికెట్ ఆఫ్ మెరిట్ ప్రశంసా పత్రమును అందచేశారు. గత 2 సంవత్సరాల నుండి ఉత్తమ అధికారిణిగా దర్భముళ్ల భ్రమరాంబ గుర్తింపు పొందడం 3వ సారి కావడం విశేషం. ఆ క్రమంలో ఆలయాధికారులు మరియు సిబ్బంది వారిని అభినందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేశారు. ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో నిర్వహించే నిరతాన్నదాన పథకమునకు తాడేపల్లికి చెందిన గుడివాక జయదేవ్ సూర్య, జయసూర్య ఆర్యన్'లు రూ.1,00,116/-లు విరాళమును ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబకు అందచేశారు. దాతలకు స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేద పండితుల ఆశీర్వచనం చేసి అమ్మవారి శేషవస్త్రం ప్రసాదము అందచేశారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్‌బోర్డు సభ్యులు కట్టా సత్తయ్య, చింతా సింహాచలం పాల్గొన్నారు.

# ఆలయాలలో భక్తుల సందడి ఏడు వేలు దాటిన రాహుకేతు పూజలు



**శ్రీకాళహస్తి,ఆగస్టు 15 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని శైవక్షేత్రం శ్రీకాళహస్తి,వైష్ణవాలయం తిరుమలేశుని సన్నిధి, తిరుచానూరులోని అమ్మవారి ఆలయం,శ్రీనివాసమంగాపురం దివ్యక్షేత్రాలు భక్తులతోకిట కిట లాడాయి. ముఖ్యంగా శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో ఇసుకేస్తే రాలనంతరద్దీ ఏర్పడింది. వరుస సెలవులు,అమావాస్య ఘడియలు రావటంతో జాతరేజాతరగా మారింది. మంగళవారం వేకువ జాము నుంచి పూజలు జరిపించుకొనుటకు భక్తులు పడ్డ తిప్పలు వర్ణనాతీతం.అధికారులు అందించిన సమాచారం మేరకు రాహుకేతుదోష నివారణ పూజలు 7500 దాటాయి. ఇక మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 47 జరగగా స్వామి అమ్మవారి అభిషేకాలు 125 జరిగాయి.శనీశ్వరాభిషేకాలు 24చండీ,రుద్రహోమాలు విశేష సంఖ్యలో జరిగాయి. ప్రత్యేక దర్శనం టిక్కెట్లు కూడా నాలుగువేలు దాటాయి. సోమవారం రాత్రియే భక్తులు శ్రీకాళహస్తి చేరారు.అయితే ఇక్కడ బస సదుపాయం కోసం పడ్డ పాట్లు వర్ణనాతీతం. కొందరు లాడ్జిల మేనేజర్లు రూంలు బ్లాక్ చేసి భక్తుల నుంచి గుంజుకున్నారు. ఇక అంచనాలకు మించి భక్తులు రావటంతో ఎక్కడా తినటానికి తిండి దొరక్క పస్తులు గడిపారు. మంగళవారం ఉదయం నుంచి ఆలయంలో పూజల కోసం తిప్పలు పడ్డారు.పూజల మండపాలు చాలక పక్కన ఉన్న మండపాల్లో పూజలు జరిపించుటకు అధికారి వికె సాగర్‌బాబు నిర్ణయం తీసుకున్నారు. అధికారులు వివిపిల సేవల్లో తరిస్తుండగా మండుటెండల్లో భక్తులు పూజల కోసం శివయ్య దర్శనం కోసం గంటల కొద్ది నిరీక్షించారు.ఆలయ చరిత్రలో రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు 7500లు జరుగుటయానికి ఇక రద్దీ గురించి అంచనా వేయటమే కష్టం గా మారింది. శ్రీకాళహస్తీశ్వరాలయానికి సామాన్య భక్తుల తాకిడి పెరుగుతుంది. దాంతో వివిఐపి ఏర్పాటుకు అధికారులు సిబ్బందికి సంకట పరిస్థితి చోటు చేసుకుంది.ఇదే పరిస్థితి మంగళవారం చోటు చేసుకుంది.శనివారం నుంచి వరుస సెలవులు కావటంతో కర్నాటక,తమిళనాడు రాష్ట్రాల నుంచి జనం తరలి వచ్చారు. మూడు రోజుల నుంచి ఆలయం భక్త జనులతో కిట కిట లాడింది. మూడు రోజుల నుంచి సిబ్బంది,ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, వారి సహచరులు ఇఒ సాగర్‌బాబు పర్యవేక్షించారు. గతానుభవవాల దృష్ట్యా మొదటి ప్రాధాన్యత నాగపడగల కొరత లేకుండా చూసుకోవటానికి కల్పించారు.తరువాత ప్రసాదాల కొరత లేకుండా పర్య వేక్షించారు. ఆయనే స్వయంగా మింట్, ప్రసాదాల తయారి పోటులో వెళ్ళి పరిశీలించారు. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్త జన సందడి చోటు చేసుకుంది.అయితే అంచనాలకు మించి భక్తులు హాజరు కావటంతో పూజలకు ఆలస్యం జరిగింది.క్యూలైన్లలో గంటల తరబడి నిరీక్షించుటకు భక్తుల ఓర్పు నశించింది. మంగళవారం ఒక్కరోజే సుమారు 40వేల మంది భక్తుల వరకు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నట్లు సమాచారం. దర్శనం కోసం సామాన్య భక్తులను సుమారు రెండు గంటల పాటు క్యూలైన్లలో నిరీక్షించారు.ఓ వైపు దర్శనం కోసం మరో వైపు రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్న భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది.అయితే భక్తులకు ఇబ్బంది లేకుండా ఇఒ సాగర్‌బాబు ఆదేశాలతో వారి సిబ్బందిఆలయ డెప్యూటీ ఇఒ కెవి సాగర్‌బాబు, డెప్యూటీ ఇఒ వెంకటసుబ్బయ్య,టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు హరియాదవ్,సుదర్శనం నాయుడు వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు స్వయంగా సిబ్బందితో కలసి కంచుగడప వద్ద, రాహుకేతుదోష నివారణ పూజలు జరిగే చోట ప్రత్యేకంగా తిరుగుతూ పర్యవేక్షించగా గేట్ల వద్ద సిబ్బంది అప్రమత్తమయ్యారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల వాహనాలు పార్కింగ్ చేయటానికి సరైన సదుపాయం లేదు. సన్నిధివీధిలో ఎక్కడ బడితే అక్కడ పార్కింగ్ సదుపాయం కల్పించారు. కానీ ఎక్కడా నిలువ నీడ లేదు. ఎండలైతే తల మాడు పగలాల్సిందే. ఇక వర్షకాలం అయితే తడవాల్సిందే.ఇలా భద్రత కరువై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దేవస్థానం ఒక చోట కార్‌పార్కింగ్ వసూలు చేయగా వీధిలో అనధికారికంగా సన్నిధివీధి అంతా కార్‌పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారు తప్ప వారికి కనీస సదుపాయాలే కల్పించాలనే ధ్యాస లేకపోవటం శోచనీయం. ఉదయం నుంచి ఆలయానికి వచ్చిన ఇతర రాష్ట్రాల భక్తులు పడ్డ తిప్పలు వర్ణనాతీతం.ఒక దశలో ట్రాఫిక్‌ను క్రమబద్దీకరించుటకు ట్రాపిక్ ఎస్ఐ రియాజ్ స్వర్ణముఃః నదిలోకి కొన్ని వాహనాలను పంపారు. ట్రాపిక్ క్రమబద్దీకరణే లక్ష్యంగా పోలీసులను సిఐ అంజూయాదవ్ దిశ దెశ నిర్దేశం చేసారు.

# ప్రభుత్వాలు పెత్తనం చెలాయించే ధోరణి మానుకోవాలి

## టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

**అమరావతి, ఆగస్టు 15, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా జాతీయ కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, ఎమ్మెల్సీ అశోక్‌బాబు, జాతీయజెండా వందం గావించారు.. ఈసందర్భంగా వర్ల రామయ్య మాట్లాడారు. తమఅధినేత కొన్ని కారణాల వల్ల రాలేకపోయి ఆ అవకాశాన్ని తనకిచ్చినందుకు కృతజ్ఞతలు అని అన్నారు. దాదాపు 200 సంవత్సరాలపాటు బ్రిటీష్ ముష్కరులు దేశాన్ని పాలించారని, వారందరూ భారతీయులను బానిసలుగా చూశారన్నారు. స్వాతంత్ర్యం కావాలని ఎందరో మహానుభావులు ప్రతిఘటించారని, భారతదేశాన్ని వదిలివెళ్లే ప్రసక్తే లేదని పదేపదే బ్రిటీషు ముష్కరులు చెప్పారన్నారు. గాంధీ అహింసా సిద్ధాంతంతో ఒక చిన్నబొట్టు రక్తం కూడ కింద రాలకుండా బ్రిటీషు ముష్కరులను తరిమికొట్టారన్నారు. ఆనాడు దేశమంతా ఒక్కమాటమీద నడిచిందని, ఒక్క బాటలో నడిచిందన్నారు. నేడు దేశం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోందని, దళిత వర్గాలకు స్వతంత్ర్యం లభించలేదని అన్పిస్తోందన్నారు.. ప్రభుత్వ విధానాలు మారాలని, ప్రభుత్వాలు పెత్తనం చెలాయించే విధానం మారాలన్నారు.. ప్రజాస్వామ్యప్రభుత్వం కావాలన్నారు. ప్రజల ఇష్టానుసారంగా నడిచే ప్రభుత్వం కావాలన్నారు. కొన్ని కులాలు, మతాలు, జాతులను ఇబ్బందులును పెట్టాల్సిన అవసరం లేదన్నారు. అన్నిపార్టీలు ప్రజాస్వామ్యానికి మద్దతు పలకాలన్నారు. తెదేపా అధినేత చంద్రబాబు విశాఖలో విజన్ డాక్యుమెంట్‌ని రిలీజ్ చేయబోతున్నారని, ఆయన ఆలోచనలకు అనుగుణంగా మనందరం నడుచుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు స్వామిదాసు, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నాదెండ్ల బ్రహ్మం చౌదరి, లక్ష్మీపతినాయుడు, తెదేపా మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు, ఆహ్వానకమిటీ కన్వీనర్ హాజి షేక్ హసన్ బాష, తెదేపా న్యాయవిభాగం పారం కిశోర్, కృష్ణ, రేవతి, నీరు-చెట్లు విభాగాధిపతి పీరయ్య, ఎస్సీసెల్ అఃల్ హెడ్ఆర్‌డిపి మెంబర్ ఎస్‌పి సాహెబ్, పార్టీ నేతలు పులి చిన్నా, హుస్సేన్, చిన్న బాజీ, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.



# పాలారు నదిలో నీట మునిగి ఇద్దరు యువకులు మృతి - మృతులు తమిళనాడు పేర్నంబట్ వాసులు

**కుప్పం, ఆగస్టు 15 ప్రభాతవార్త** కుప్పం మండలం పెద్దవంక శ్రీ కనకనాశమ్మ ఆలయం వద్దగల పాలారు చెక్‌డ్యామ్ వద్ద నీట మునిగి ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి పోలీసుల కథనం మేరకు వివరాలిలా.. తమిళనాడు రాష్ట్రం పేర్నంబట్ తాలూకా మశిక ం గ్రామానికి చెందిన జనార్ధన్‌కుమారుడు జీవా (27), ఎరుకంబట్టుకు చెందిన మనోహరన్ (18)లు తమ కుటుంబ సభ్యులతో మంగళవారం పెద్దవంక కనకనాశమ్మ ఆలయం వద్దకు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో సమీపంలోని పాలారు నదిలో జీవా, మనోహరన్‌లు ఈతకు దిగారన్నారు. ఈ నేపథ్యంలో ప్రమాదవశాత్తు ఇద్దరూ నీట మునిగి చనిపోయారు. స్థానికులు గుర్తించి మృతదేహాలను వెలికి తీశారు. ఇద్దరు యువకులు మృత్యువాత పడడంతో ఆ కుటుంబాలు విషాదంలో నిండిపోయాయి. మృతదేహాలను పంచనామా నిమిత్తం తమిళనాడులలోని వాణియంబాడికి తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# గర్భిణులు, పాలిచ్చే తల్లుల కోసం కొత్త పథకం ' మాతృత్వ వందన యోజన'

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగాప్రధానిమోడీ గర్భిణీలు, పాలిచ్చే తల్లులకోసం కొత్తపథకాన్ని ప్రకటించారు. ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన పథకం కింద గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు ఐదువేల రూపాయలు ఆర్థికసాయం వారికి అందుతుంది. ఈ మొత్తం నేరుగా వారి బ్యాంకు ఖాతాలు, లేదా పోస్టాఫీసు ఖాతాలకు జమచేస్తారు. గర్భిణీలు, పాలిచ్చే తల్లుల మొదటి బిడ్డ ఆరోగ్య సంరక్షణకు ఈ నిధులను ఉపయోగించుకునేందుకు వీలవుతుందని ప్రధానిమోడీ తెలిపారు. ఈపథకాన్ని అంగన్‌వాడీ సేవల పథకం పరిధిలోనే అమలుచేస్తారు. కేంద్ర మహిళా శిశుసంక్షేమశాఖ పరిధిలోని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతుంది. రాష్ట్రాల్లోకూడా స్త్రీశిశుసంక్షేమశాఖలు ఈ పథకానికి నోడల్‌ఏజెన్సీలుగా ఉంటాయి. మరికొన్ని చోట్ల రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల్లోని ఆరోగ్య కుటుంబసంక్షేమశాఖలపరిదిలో అమలవుతుందని మోడీ తెలిపారు. కేంద్రీకృత వెబ్ ఆధారిత ఎంఎఐఎస్ సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌సాయంతోనే ఈపథకం అమలుకువస్తుంది. అంగన్‌వాడీ సెంటర్‌లోని ఆశా, ఎఎన్‌ఎం కార్యకర్తలు ఈపథకం అమలుపై శిక్షణ పొందుతారని, సత్వరమే ఈ పథకం అమలుకు తెస్తున్నట్లు మోడీ ప్రకటించారు. ఈపథకం కింద దేశం మొత్తమీద 13 వేల కోట్లు కేటాయించినట్లు ఆయన ప్రకటించారు. అదేవిధంగా దేశంలో మారుమూల గ్రామాలకు సైతం సంక్షేమ పథకాలు అమలుచేస్తామని, దేశంలోని మారుమూలప్రాంతాల్లోని రెండుకోట్లమంది స్వయం సహాయక బృందాల మహిళలకు ఆర్థిక స్వయంసమృద్ధిని తెచ్చేందుకు కొత్తకార్యాచరణ అమలుచేస్తున్నట్లు తెలిపారు. కేవలం పట్టణప్రాంతాలేకాకుండా మారుమూల గిరిజన ప్రాంతాలు ఇతర ఆవాసాలకు సైతం ఈపథకం అమలుచేస్తామని ఆయన ప్రకటించారు.

# సంప్రదాయ వృత్తులకు ఇతోధిక ప్రోత్సాహం - రూ.15వేల కోట్లతో విశ్వకర్మ యోజన

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** దేశంలో విశ్వకర్మల సర్వతోముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి సంక్షేమం కోసం సాంప్రదాయ వృత్తుల్లో మరింత నైపుణ్యం తెచ్చేందుకువీలుగా విశ్వకర్మ యోజన పథకం అమలుకు తెస్తున్నట్లు ప్రధానిమోడీప్రకటించారు. రూ.15వేల కోట్లను ఈపథకం కోసం కేటాయించామని చెప్పారు. క్షురకులు, సాంప్రదాయ స్వర్ణకారులు, రజకులు ఇతర చేతివృత్తుల కుటుంబాల్లో ఆర్థిక స్వయం సమృద్ధిని కల్పించడమే ఈపథకం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పట్టణప్రాంత నిరుపేదలను ఆర్థిక అసమానతలనుంచి విముక్తుల్ని చేయడమే తమ పథకం ప్రధాన లక్ష్యమన్నారు. స్థానిక ఉత్పత్తులను మెరుగుపరచడంలో చిన్నస్థాయి చేతివృత్తుల కార్మికులే కీలకమని వారిలో సాధికారత తెచ్చేందుకే పిఎం విశ్వకర్మ యోజన ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. గ్రామాలు,పట్టణాల్లో నిపుణులైన చేతివృత్తులవారికి ఆర్థిక సాధికారత చేకూర్చడమే లక్ష్యంగా అమలు అవుతుందన్నారు. వీరికి సులభతర రుణపరపతి, వృత్తినైపుణ్యం, సాంకేతిక మద్దతు, డిజిటల్ సాధికారత, బ్రాండ్‌ప్రమోషన్; మార్కెటింగ్, ముడిసరుకులు అందుబాటులో ఉంచడం వంటివి వారికి చేరువచేస్తే వారినుంచి మెరికల్లాంటి కళాకారులు ఉద్భవిస్తారన్నారు. అంతేకాకుండా ప్రాచీనకాలం నుంచి వస్తున్న సాంప్రదాయ వృత్తులను ప్రోత్సహించి నట్లవుతుందని మోడీ పేర్కొన్నారు.

# రైతులకు నాణ్యమైన విద్యుత్‌తోపాటు పరిశ్రమలకు సహకారం అందిస్తాం

**మంగళగిరి, ఆగస్టు 15, ప్రభాతవార్త :** పసుపు రైతులకు నాణ్యమైన విద్యుత్‌పాటు పరిశ్రమలకు సహకారం అందిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దుగ్గిరాల పసుపు రైతులకు యువగళం పాద యాత్ర సందర్భంగా హామీ ఇచ్చారు. మంగళ వారం మంగళగిరి నియోజకవర్గంలో నారా లోకేష్ చేపట్టిన యువగళం 185వ రోజు పాదయాత్రలో భాగంగా నిడమర్రు సెంటర్‌లో దుగ్గి రాలకు చెందిన పసుపు రైతులు నారా లోకేష్‌ను కలసి వినతిపత్రం అందించారు.గతంలో దేశవాళీ టేకూరిపేట రకం విత్తన పంటకు ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉండి,రైతులు,వ్యాపారులకు లాభదాయకంగా ఉండేదని, కాలక్రమంలో ఆ రకం పంట అంతరించి, పసుపుపంట విస్తీర్ణం కూడా తగ్గిపోయిందని లోకేష్ దృష్టికి తీసుకొని వచ్చారు.సేలం రకం పసుపు విత్తనాలు తమకు అందుబాటులోనికి తెచ్చినట్లయితే ఇతర రాష్ట్రాల మాదిరిగా మాకు గిట్టుబాటు ధరలు లభించే అవకాశం ఉందని తెలిపారు.గతంలో హార్టికల్చర్ శాఖ తరపున హెక్టారుకు రూ.12500లు సబ్సిడీ అందించేవారని,2020లో తర్వాత ఎటువంటి రాయితీలు రావడం లేదని అన్నారు.ఆర్బీకేల్లో వైసీపీకి అనుకూలంగా ఉన్నవారి పంటలు మాత్రమే నమోదు చేస్తున్నారని రైతులు ఆరోపించారు.ఓపెన్ ఆప్షన్ లేకపోవడంతో దళారుల ప్రమేయంతో పసుపు రైతులు ఇబ్బందులు పడుతున్నారని లోకేష్ ఎదుట ఆవేదన వ్యక్తంచేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని నారా లోకేష్‌ని కోరారు. నారా లోకేష్ స్పందిస్తూ... వ్యవసాయంపై అవగాహన లేని ముఖ్యమంత్రి కారణంగా రాష్ట్రంలో రైతాంగం నానా అగచాట్లు పడుతున్నారని అన్నారు.రైతులకు అవసరమైన విత్తనాలను కూడా సరఫరా చేయకపోవడం ఈ ప్రభుత్వ దివాలాకోరు తనానికి అద్దం పడుతోందని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.టిడిపి అధికారంలోనికి వచ్చాక పసుపు పంటకు హార్టికల్చర్ సబ్సిడీలను అందిస్తామన్నారు.రైతులు కోరుకుంటున్న విధంగా సేలం రకం విత్తనాలను అందుబాటులోనికి తెస్తామని హామీ ఇచ్చారు.నాణ్యమైన విద్యుత్ తోపాటు పసుపు పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు.మెరుగైన మార్కెటింగ్ వ్యవస్థను ఏర్పాటుచేసి రైతులకు గిట్టుబాటు ధరలు లభించేలా చర్యలు తీసుకుంటామని నారా లోకేష్ దుగ్గిరాల పసుపు రైతులకు హామీ ఇచ్చారు.

**నారా లోకేష్**



# అంకితభావంతో కూడిన దేశభక్తే స్వాతంత్ర్యం

## - డాక్టర్ అబ్దుల్‌కలాం అంతర్జాతీయ పురస్కార గ్రహీత గెంటేల వెంకటరమణ

**జగ్గయ్యపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త :** దేశభక్తే నిజమైన స్వాతంత్ర్యమని ప్రముఖ తాత్వికులు, డాక్టర్ అబ్దుల్‌కలాం అంతర్జాతీయ పురస్కార గ్రహీత గెంటేల వెంకటరమణ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బలుసుపాడు శ్రీగురుధామ్‌లో మంగళ వారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిధిగా పాల్గొన్న శ్రీగురుధామ్ వ్యవస్థాపకులు, ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి గురు దంపతులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీశివా నందగురు ఎడ్యుకేషనల్, కల్చరల్ ట్రస్టు ఏర్పాటుచేసిన ఈకార్యక్రమంలో వెంకటరమణ మాట్లాడుతూ అనేక సమస్యలను నేడు ప్రజలు ఎదుర్కొనటానికి కారణం ఏమిటనేది అధ్యయనం చెయ్యాలన్నారు. స్వచ్ఛమైన మనసుతో కదలటమే స్వాతంత్ర్యమని, కలుషిత మనసుతో ప్రవర్తించటం స్వాతంత్ర్యం కాదన్నారు. నేడు ఎదుర్కొంటున్న సమస్యలకు కారణం దేశభక్తి లేకపోవటమేనన్నారు. భార్యాభర్తలు విడిపోవటం, తలిదండ్రులు వృద్ధాశ్రమాల్లో ఉండటం, కల్తీ, అవినీతి, అక్రమాలు, పేదరికం పెరిగిపోవటం, స్వచ్ఛత లోపించటం ఇలాంటి సమస్యలన్నీ దేశభక్తి లోపించటంలో భాగమే నన్నారు. కుటుంబం, సమాజం, దేశం పట్ల బాధ్యత లేకుంటే అది ఏవిధంగా స్వాతంత్ర్యం అవుతుందన్నారు. భారతీయతను శిరోధార్యం చేసుకోవాలని, దైవభక్తి లేకపోయినా నష్టం లేదుగాని దేశభక్తి లోపించటం, నీతి-నియమం లేకుండా జీవించటం స్వేచ్ఛ కాదన్నారు. హక్కును వాడుకోవటం స్వేచ్ఛకాదని, పూర్ణ ఆనందాన్ని-సత్యాన్ని తెలుసుకోగలగటమే దేశభక్తి అవుతుందన్నారు. కాగా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పలు ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు.



**బలుసుపాడు శ్రీగురుధామ్‌లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి గురుదంపతులు**






## వైఎస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

-దేశ సమగ్రత సార్వభౌమత్వాన్ని కాపాడడంలో వైఎస్ఆర్సీపీ ముందుంటుంది : పార్టీ కేంద్ర కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసిన విజయసాయిరెడ్డి



# ఐదు వ్యూహాలు అవలంబిస్తే ప్రపంచాన్ని భారతదేశం ముందుండి నడిపించగలదు



ఆర్‌కెబీచ్‌లోని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు



ఆర్‌కెబీచ్‌లో ర్యాలీగా వస్తున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు



### మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు



జగదాంబ, ఆగస్టు15, ప్రభాతవార్త

ఐదు వ్యూహాలు అవలంభిస్తే ప్రపంచాన్ని భారతదేశం ముందుండి నడిపించగలదని, ప్రపంచాభివృద్ధిలో తెలుగువారు ప్రధానపాత్ర పోషిస్తారని మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు బలంగా విశ్వసించారు. స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖపట్నం పోర్టు సిటీలోని ఎంజిఎం పార్క్‌లో యువత, మేధావులు, మహాసభల సమక్షంలో తనకు ఇష్టమైన విన్-2047 డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిన చంద్రబాబు... భారతదేశం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశంగా అవతరించనుందని అభిప్రాయడ్డారు. ఆర్థిక వృద్ధిలో ఇతర రంగాలలో దేశ దశాబ్దమని నిపుణులు అంటున్నారు. మనం దానిని భారతదేశ శతాబ్దంగా మార్చాలి' అని చంద్రబాబునాయుడు డాక్యుమెంట్‌లో అభిప్రాయపడ్డారు. 2047 వృద్ధికోసం భారతదేశం, భారతీయులు, ఆంధ్రప్రదేశ్, తెలుగువారికోసం మరో ఐదు ముఖ్యమైన వ్యూహాలను అవలంబిచాల్సిన అవసరం ఉందనీ, ఇందులో పి-4 మోడల్‌తో పాటు విజన్‌ఉన్న నాయకుడిగా దేశవ్యాప్తంగా పేరున్న మాజీ ముఖ్యమంత్రి అన్నారు. మంగళవారం ఆయన ఆవిష్కరించిన విజన్-2047 డాక్యుమెంట్‌లో ఈ ఐదు వ్యూహాల గురింఇ వివరిస్తూ, మొదటి వ్యూహం శక్తిపై ఉందని, ఇది గేమ్ చేంజర్‌గా భావిస్తున్నానని చంద్రబాబు అన్నారు. వివరంగా వివరిస్తూ, 90వ దేశకం చివరలో విద్యుత్ రంగ సంస్కరణలను అవలంబించడంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉందన్నారు. రాష్ట్రం అనుసరించిన సోలార్ విండ్, పంప్డ్ ఎనర్జీ ఉత్పాదక వ్యవస్థతో సౌర విద్యుత్ ధర యూనిట్‌కు రూ.8 నుండి రూ.2కి పడిపోయింది. ఇప్పుడుకూడా రాష్ట్రంలోని పలుప్రాంతాల్లో పరిశోధనా కేంద్రాలతోపాటు హైడ్రోజన్, అమ్మోనియా హబ్‌లను ఏర్పాటుచేసి విద్యుత్ చార్జీలను 30 శాతం తగ్గించేందుకు ప్రయత్నిస్తాం..అని టిడిపి అధిష్టానం చంద్రబాబునాయుడు వివరించారు.నీటి సురక్షిత భారత్‌ను సాధించడం రెండోవ్యూహామని ఆయన అన్నారు. జనాభా విపరీతంగా పెరుగుతోందని, పారిశ్రామికీకరణతోపాటు పట్టణీకరణ కూడా శరవేగంగా ముందుకు సాగుతున్నందున నీటికి ఎక్కువ డిమాండ్ ఉందని అంచనా వేసిన చంద్రబాబు, నదుల అనుసంధానంతో ఈ మిగతా 11లో

## సమరయోధుల ప్రాణత్యాగం స్వాతంత్ర్య దినోత్సవం అంటున్న అవంతి




## గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా జగన్ పరిపాలన

- స్వాతంత్ర సమరయోధుల త్యాగాల మరువలేనివి - రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య, విద్య శాఖ మంత్రి విడదల రజిని

- విశాఖలో ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు









## చిన్నతనం నుంచే స్వాతంత్ర్య దినోత్సవం ప్రాముఖ్యతను తెలుసుకోవాలి

### నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి



ఆరిలోవ, ఆగస్టు 15, ప్రభాతవార్త

200 ఏళ్ల బ్రిటిష్ పాలనలో కష్టాలు అనుభవించి, ఎంతో మంది తమ జీవితాల్ని త్యాగం చేస్తేనే మనమందరం సుఖ సంతోషాలతో జీవిస్తున్నామని, ప్రతి ఒక్కరు చిన్నతనం నుండే స్వాతంత్ర్య దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవాలని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి అన్నారు. ఈమేరకు మిగతా 9లో

## 250 అడుగుల పొడవైన జాతీయ జెండాను ఆవిష్కరించి, ర్యాలీని చేపట్టిన ఆడారి ఆనంద్‌కుమార్



విశాఖపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త

77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా 60వ వార్డు సీనియర్ నాయకులు బిల్డర్ శ్రీను ఆధ్వర్యంలో కోరమండల్ గేటు బజాజ్ షోరూం వద్ద 250 అడుగుల పొడవైన జాతీయ జెండాను పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆవిష్కరించి దుర్గా జిమ్ నుంచి ఆంజజనేయస్వామి గుడి వరకు జరిగిన ఈ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర కోసం ప్రాణాలర్పించిన ఎంతోమంది అమరవీరుల స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను మనం ఎల్లప్పుడు జాతీయ జెండాను ఆవిష్కరించడం ఈ ర్యాలీలో పాల్గొనడం ఎంతో సంతోషదాయకం దేశం పట్ల ప్రతి ఒక్కరు అభిమానంతో పాటు గౌవరం చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బద్రీనాథ్ అంగవర్మ, జి ఎల్వి నరేష్, కొల్లి నూకరెడ్డి, ఆడాఇర హరీష్, పూండి మల్వేశ్వరరావు సోమదళ సురేష్, కోరాడ రాంబాబు ఇసుకరెడ్డి యువత నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయంలో జెండా వందనం చేసిన మాజీ మంత్రి గంటా



### పార్టీ ప్రముఖుల సమక్షంలో స్వాతంత్ర్య వేడుకలు

జ్ఞానాపురం, ఆగస్టు 15, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు రంగరంగ వైభవంగా నిర్వహించారు. పార్లమెంటరీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన వేడుకలో మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గంటా మాట్లాడుతూ మిగతా 11లో

## రక్తదానంపై అపోహాలు తొలగిపోవాలి

### టీడీపీ పార్లమెంటరీ ఇంచార్జి శ్రీభరత్





విశాఖపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళ వారం విశాఖలో రాజావారి వీధి ఎంవిడిఎం ప్రైమరీ స్కూల్ వద్ద ఏ ఎస్ బ్లడ్ బ్యాంక్, గీతం రొట్రాక్ ట్లబ్ సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో టీడీపీ విశాఖపట్నం పార్లమెంటరీ ఇంచార్జి శ్రీభరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానం కన్నా విలువైనది అని కానీ ఇప్పటికీ దానిపైన సరైన అవగాహన లేక ఎంతో పల్లెల్లో ప్రభుత్వాలు తీసుకువెళ్ళాలి అని ఆ విధంగా ఎంతోమందికి అవసరమైన సమయంలో ప్రాణదాతలు అవుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం ఇంచార్జి గండి బాబ్జీ ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైజాగ్ ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి




## స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన దేవన్‌రెడ్డి



విశాఖపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త

సెలేస్ట్ అపార్మెంట్స్ ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా గాజువాక వైసీపీ ఇన్‌చార్జి తిప్పల దేవన్‌రెడ్డి పాల్గొన్నరు ముందుగా ఆయన తిరంగా జెండా ఎగురవేసి వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగ మూర్తులు, మన భారతదేశ స్వాతంత్ర్య కోసం ప్రాణాల సైతం లెక్కచేయకుండా మన దేశ స్వాతంత్రం మిగతా 9లో

## విశాఖలో దారుణ హత్య

### ఇద్దరు యువకుల మధ్య కొట్లాట హత్యకు దారితీసిన వైనం



13లో

## స్వాతంత్రం వచ్చి 77 ఏళ్ళ గడుస్తున్నా ఇంకా పూర్తి ఫలాలు అందలేదు - తాళ్ళూరి విజయకుమార్

పాయకరావుపేట, ఆగష్టు 15 ప్రభాతవార్త



పాయకరావుపేట పట్టణ లింగాలకాలనీ ప్రాంతం పూజ్యబాపూజీ విగ్రహం వద్ద మంగళవారం 77వ స్వాతంత్రదినోత్సవ వేడుకలు పేటనియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి తాళ్ళూరి విజయకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పట్టణ ఎంపిటిసి అభ్యర్థి తోటవిజయలక్ష్మి ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి వందన సమర్పణ గావించారు. త్రివర్ణపతాకం ఆవిష్కరించి జెండాకు అంతా సెల్యూట్ చేసారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ళూరి విజయకుమార్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతం త్రం అందించడంలో పూజ్యబాపూజీ, అలాగే కాంగ్రెస్ పాత్ర ఎనలేనిదన్నారు. స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు గడుస్తున్నా స్వాతంత్రఫలాలు పూర్తిగా అందలేదన్నారు. దేశాన్ని, రాష్ట్రాన్ని రక్షించుకోవాలంటే ప్రజలు ఆలోచించాల్సిన పరిస్థితులు ఉన్నట్లు తెలిపారు. మణిపూర్‌లో జాతుల ప్రాంతాల మధ్య విభేదాలతో రెచ్చగొడుతున్న పాలకులు శాంతియుత వాతావరణాన్ని తీసుకురావడంలో పూర్తిగా విఫలం చెందారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పట్టణ నాయకులు పెరుమాళ్ళవెంకటరమణ, గారా సూర్యారావు, తోటగణేష్, మహిళాకాంగ్రెస్‌నాయకురాలు జిపావని, దగ్గుపల్లిబాలరాజు, డాక్టర్‌మహేష్, నాగం రాజన్నదొర, ఎనూకరాజు, నాగేశ్వరరావు, రామకృష్ణ, రెడ్డితాతారావు, గారా అర్జున్ పాల్గొన్నారు.

## ఎండీఓ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే బాబూరావు



పాయకరావుపేట రూరల్, ఆగష్టు 15 ప్రభాతవార్త

పాయకరావుపేట ఎండీఓ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే గొల్లబాబూరావు 77వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం పతాకావిష్కరణ గావించారు. జాతీయజెండాకు గౌరవవందనం సమర్పించారు. దేశానికిస్వాతంత్రం అందించిన అమరవీరులత్యాగాలను ఎమ్మెల్యే గొల్లబాబూరావు గుర్తుచేసారు. కార్యక్రమంలో ఎండీఓ సాంభశివరావు, తహసిల్దార్ జయప్రకాష్, ఎంఈఓ గాంధీ, ఎంపిపి ఇసరపుపార్వతి, వైస్‌ఎంపిపి ధనిశెట్టిమాధవి, జిల్లాపబ్లిక్‌వింగ్ అధ్యక్షులు దగ్గుపల్లిసాయిబాబా, మండలపార్టీఅధ్యక్షులు ధనిశెట్టిబాబూరావు, మార్కెట్‌యార్డుచైర్మన్ గూటూరుశ్రీను, కాదాకామకృష్ణ, గారా ప్రసాద్, జగతాశ్రీను, ఇసరపు తాతారావు, ధనిశెట్టి తిరుమలేశ్వరరావు, కేశనకుర్తి సత్తిబాబు, పులిసీతారత్నం, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

## పెంటకోటలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

పాయకరావుపేట రూరల్, ఆగష్టు 15 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం పెంటకోట గ్రామసచివాలయం వద్ద మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లావ్యవసాయ సలహాయ మండలిచైర్మన్ చిక్కాలరామారావు పలుగ్రామాలలో జరిగిన ఈ వేడుకలలో పాల్గొన్నారు. పలుచోట్ల త్రివర్ణపతాకాలను ఆవిష్కరించి జాతీయజెండాకు సెల్యూట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాపబ్లిక్‌వింగ్ అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, సర్పంచ్ చేపల నాగమణి, ఉపసర్పంచ్ చిక్కాల సూర్యనారాయణ, వార్డుసభ్యులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



పాయకరావుపేట, ఆగష్టు 15 ప్రభాతవార్త

కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పిసిసి డెలిగేట్ జగతాశ్రీను కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జాతీయజెండా ఎగువేసి పిల్లలకు మిఠాయిలు పంచారు. పుస్తకాలను పంపిణీచేశారు. జిల్లాపరిషత్ బాలికల హైస్కూలు వద్ద 600 మంది పిల్లలకు పెన్నులు పుస్తకాలు పంపిణీచేశారు. స్వాతంత్ర సమరయోదుడు గాంధీ అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడవాలన్నారు. కార్యక్రమంలో పార్టీనాయకులు చెంచలపుసత్యనారాయణ, మోర్తసింహాచలం, నడింపల్లినూకరాజు, పోలవరపు అప్పలరాజు, కక్కలబుజ్జి, గారాసూర్యారావు, జగన్నాధం పాల్గొన్నారు.

## చంద్రబాబు పాదయాత్రకు పేట టిడిపి నాయకులు

పాయకరావుపేట, ఆగష్టు 15 ప్రభాతవార్త



ఆగష్టు 15వ తేదీ విశాఖపట్నం బీచ్‌వద్ద విజన్ 2047 పోస్టర్ ఆవిష్కరణ అలాగే పాదయాత్ర చేపడుతున్న టిడిపి మాజీముఖ్య మంత్రి చంద్రబాబు యాత్రకు టిడిపిరాష్ట్ర మహిళాఅధ్యక్షురాలు వంగలపూడి అనిత పిలుపుమేరకు పేట మండలపార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు ఆధ్వర్యంలో అనేకమంది పార్టీనాయకులు కార్యకర్తలు అభిమానులు మంగళవారం ఉదయం తరలివెళ్ళారు. కార్యక్రమంలో టిడిపిపేట పట్టణ అధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను, పల్లావిలియంకేరి, చిరుకూరిపేర్రాజు, కంకిపాటివెంకటేశ్వరరావు, జూరెడ్డిప్రసాద్, పెదిరెడ్డిపండు, వేములపూడిఅప్పారావు, పెన్నింటిసూరిబాబు, గిరిధర్, కట్టాశ్రీను, దువ్విశ్రీను, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## 98వ వార్డులో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



సింహచలం, ప్రభాతవార్త

ఆగష్టు 15 పురస్కరించుకొని భారత స్వతంత్ర దినోత్సవం వేడుకలను అత్యంతవైభవంగా జరిగాయి. స్వామివారి ఆలయం కొండ దిగువన గల పరిపాలన భవనం వద్ద, అడవివరం సచివాలయం, జిల్లాపరిషత్ పాఠశాల ఎమ్.పి.పి స్కూల్ వద్ద 98వ వార్డు కార్పొరేటర్ పి.వి.నరసింహం జెండా ఆవిష్కరణ చేశారు. కో-ఆప్-బ్యాంకు వద్ద అధ్యక్షులు కర్రి అప్పలస్వామి జెండా ఆవిష్కరణ చేశారు. గురుకుల పాఠశాల వద ప్రిన్సిపాల్ దాసరి. సత్యారావు జెండా ఆవిష్కరణ చేశారు. 77వ స్వాతంత్రదినోత్సవం సందర్భంగా ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు జండా ఆవిష్కరణ చేశారు. స్వామివారి సంస్కృతోన్నత పాఠశాల విద్యార్థులు నృత్య ప్రదర్శన చేశారు. స్వతంత్ర దినోత్సవం వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసారాజు మాట్లాడుతూ భావితరాలకు ఉపయోగపడే విధంగా ప్రకృతి ని కాపాడుకోవాలని ప్రతి ఒక్కరు తమవంతు కృషిగా మొక్కలు నాటాలని పెర్కొన్నారు. మనం తినే ఒక్కో మెతుకు ఎంతో మంది త్యాగ ఫలితం అని గుర్తు ఉంచుకోవాలి. ఆగష్టు 15కి జనవరి 26కి వారిన గుర్తు చేసుకోవడం కాదు మనం చేయాల్సిన పని. మన దేశాన్ని అభివృద్ధి చేస్తూ ప్రపంచ దేశాల్లో ముమ్ముందుకు తీసుకుని వెళ్లడమే మనం వారికి ఇచ్చే ఘనమైన నివాళిగా భావించాలి. ఈ ఒక్కరోజే కాకుండా వారి పోరాట స్ఫూర్తి నిరంతరం మన గుండెల్లో ఉండాలి అని తెలిపారు. ఈ సందర్భంగా స్వర్గీయ ఆనంద గజపతిరాజు వారి పేరు మీద వారి శ్రీమతి సుధా గజపతిరాజు స్వామివారి సంస్కృత ఉన్నత పాఠశాలో 10వ తరగతిలో 524 అత్యధిక మార్కులు సాధించాన హారికకు 5000 రూపాయలు బహుకరించారు. ఈ వేడుకల్లో దేవస్థానం సహాయ కార్యనిర్వాహణధికారులు రమణమూర్తి, రమేష్ శ్రీనివాస్ ఎగ్జిక్యూటివ్ రాంబాబు ధర్మకర్తలమండలి సభ్యులు శ్రీదేవి వర్మ తదితరులు పాల్గొన్నారు.

## దూకుడు పెంచుతున్న టిడిపి సస్పెండ్ నేతలు

### - తనను కాదని అసెంబ్లీ బరిలో దిగితే తనబలమేంటో టిడిపి నేతలకు చూపిస్తా టిడిపి సస్పెండ్‌నేత రాజబాబు హెచ్చరిక

పాయకరావుపేట, ఆగష్టు 15 ప్రభాతవార్త



పాయకరావుపేట టిడిపి సస్పెండ్ నేతలు గొర్రెల రాజబాబు, మజ్జూరి నారాయణరావులకు మద్దత్తుగా టిడిపిసీనియర్ నాయకులు నడిగట్లశ్రీను ఆధ్వర్యంలో టిడిపి నేతలు మరోసారి సమావేశమయ్యారు. ఈ సమావేశంలో సస్పెండ్‌నేత గొర్రెలరాజబాబు మాట్లాడుతూ తనను పార్టీ ఏకారణం లేకుండా కొంతమంది స్వార్దపరుల చెప్పుడుమాటలు విని సస్పెండ్ చేసిందని ఈ విషయాన్ని నిజమైన కార్యకర్తలు గ్రహించి తనకు అండగా ఉంటున్నారని వారందరికీ ధన్యవాదాలు తెలియచేసారు. తమ సస్పెన్షన్ ఎత్తివేయాలని తిరిగి పార్టీలోనికి తీసుకోవాలని కొంతమంది తెలుగుదేశం పార్టీనాయకులు సమావేశం ఏర్పాటుచేసుకున్నారే తప్ప మేము ఈసమావేశం ఏర్పాటుచేయలేదన్నారు. మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గతంలో పలుమార్లు నాకు ఫోన్‌చేసి నియోజకవర్గంలో టిడిపి పరిస్థితి అడిగి తెలుసు కున్న సంధర్భాలు ఉన్నాయని అన్నారు. పార్టీఅధ్యక్షులు అచ్చెంనాయుడు కూడా గతంలో తనతో అనేకసార్లు మాట్లాడిన సంధర్బాలు ఉన్నట్లు చెప్పారు. రాజబాబు టిడిపిని ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తనపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేసి పార్టీలోనికి తీసుకోవాలని లేకపోతే పార్టీనుండి పూర్తిగా బహిష్కరించండంటూ పేర్కొన్నారు. తనను పార్టీనుంచి బహిష్కరించి 2024 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి బరిలోనికి దిగితే తానేంటో తనబలం ఏంటో తనవెనుక ఎంత ఓటు బలగం ఉందో టిడిపి ప్రత్యర్ధివర్గాలకు చూపిస్తానని రాజబాబు సవాల్ విసిరారు. మరో టిడిపి సస్పెండ్‌నేత మజ్జూరి నారాయణరావు మాట్లాడుతూ టిడిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తాను పార్టీలో నాలుగున్నర ఏళ్ళపాటు అన్నిరకాల రాజభోగాలు అనుభవించి చివర్లో పార్టీమీద బురదచల్లి బైటకువచ్చేసానని కొంతమంది లేనిపోని విమర్శలు చేస్తున్నారని వాస్తవానికి నేను పార్టీకోసం అహర్నిశలు కష్టపడి పనిచేసేనే తప్ప ఎక్కడా అవినీతికి పాల్పడలేదన్నారు. అవినీతికి పాల్పడినవారి గురించి చెపితేనే తనను పార్టీనుంచి బైటకు పంపించే ప్రయత్నం చేసారన్నారు. ప్రస్తుతం గెలిచిన ఎంపిటీసీలు ఈనేతల వల్ల ఎవరూ గెలవలేదని వారిస్వయంకృషితోనే గెలిచారన్నారు. పాయకరావుపేట సర్పంచ్ విషయంలో పేరుకు టిడిపి అభ్యర్ధిని నిలబెట్టి వైసిపితో చేతులు కలిపారని ఈ విషయం బహిరంగంగా అందరికీ తెలిసిందే అన్నారు. ఇదేనా మీరు తెలుగుదేశం పార్టీ గెలుపునకు కృషి చేయడం అని ప్రశ్నించారు. సస్పెండ్ నేతలకు మద్దత్తుగా టిడిపి నాయకులు కలిగట్లశ్రీను, సుంకరసూరిబాబు, గొల్లపల్లి నాగు, నారపురెడ్డి నానాజీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం రావాలంటే సస్పెండైన గొర్రెల రాజబాబు, మజ్జూరి నారాయణరావులను పార్టీలోనికి తీసుకోవాలన్నారు. పార్టీ అధిష్టానానికి ఆత్మీయ సమావేశం ద్వారా కార్యకర్తల మనస్సులో మాట తెలియచెయ్యాలని ఈ సమావేశం నిర్వహించామన్నారు. పార్టీని బజారుకు ఈడ్చే ఉద్దేశ్యం తమకు లేదని సస్పెండ్‌నేతల వల్ల పార్టీ భారీగా నష్టపోయే అవకాశం ఉందని వీరు స్పష్టంచేసారు. కార్యక్రమంలో తలారిరాజా, భజంత్రీలశివ, పడాలకోటి, వెలుగుల నూకరాజు, గంపలసుబ్బారావు, ఈల్లపుబాలకృష్ణ, రామోజుగౌరి, సఖిలేటినాగేశ్వరరావు, కోడూరి నూకరాజు, ముత్తిజగదీష్, చోక్కాశ్రీను, భద్రం, థామస్, అల్లుశ్రీను, ఒనుములశ్రీనివాస్, చందక అప్పలరాజు పాల్గొన్నారు.

## మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రాలను అందుకున్న అధికారులు, ఉద్యోగులు





పాడేరు, ఆగస్టు 15, ప్రభాతవార్త

77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అల్లూరిసీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు తలారిసింగి గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు అల్లూరి సీతారామరాజు జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, వాణిజ్యశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ముువ్వెన్నెల జాతీయ జెండా మంత్రి అవిష్కరించిన అనంతరం జిల్లా అభివృద్ధిని ఉద్దేశించి మంత్రి ప్రసంచారు. పలు సాంస్కృతిక ప్రదర్శనలు తదితర కార్యక్రమాలు తిలకించారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో వివిద ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన రెవెన్యూ, ఐటిడిఎ, గిరిజన సంక్షేమశాఖ, గిరిజన విద్యాశాఖ, పోలీస్ శాఖ, ఎస్ఈబి, ఆర్టీసి, హార్టికల్చర్, ట్రాన్స్‌పోర్టు, స్త్రీ శిశు సంక్షేమశాఖ, పశుసంవర్ధక శాఖ, పర్యాటక శాఖ, వికలాంగుల సంక్షేమశాఖ, అటవీశాఖ, వ్యవసాయ శాఖ, పిఆర్, ఆర్అండ్‌బి, గిరిజన సంక్షేమశాఖ ఇంజనీరింగ్, జిసిసి, కాఫీ, వైద్య ఆరోగ్యశాఖ వివిద శాఖల అధికారులకు, ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, ఎన్జీఒలకు రాష్ట్ర ఐటి మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చేతుల మీదుగా సుమారు 60 శాఖలకు చెందిన 308 మంది అధికారులకు, ఉద్యోగులకు, వైద్యులకు ఉత్తమ ప్రశంసా పత్రాలను అందజేసారు. ఈ ప్రశంసా పత్రాలను మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌తో పాటు అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

## ఆదివాసీలు కల్మషం లేని వారు - మంచి వారు

### సేవ చేసే సంస్థలకు ప్రోత్సాహాన్ని అందిస్తాం- అరకు శాశన సభ్యులు చెట్టి ఫాల్గుణ- ఆశ్రా ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుక



అరకులోయ, ఆగష్టు 15, ప్రభాతవార్త:

ఆదివాసీలు ఎటువంటి కల్మషం లేని వారని, చాలా మంచి వారని, అటువంటి వారికి సేవ చేసే ఏ సంస్థకైనా నిభందనలకు లోబడి తమ ప్రోత్సాహాన్ని అందిస్తామని అరకు లోయ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ అన్నారు. మంగళవారం మండలంలోని పద్మాపురం పంచాయతీ పరిదిలోకి వచ్చే రణజిల్లెడ గ్రామ సమీపంలో ఆశ్రా ఇంటర్నేషనల్ (అడ్వకేట్స్ అసోషియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్స బిలిటి అండ్ అవేర్‌నెస్) హెడ్ రత్న రాజు నేతృత్వంలో, వ్యవస్థాపకులు సుప్రీం కోర్టు అడ్వకేట్ హబీబ్ సుల్తాన్ అలీ ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. దీనిలో బాగంగా సుమారు 3 వందల మంది పేదలకు రగ్గులు పంపిణీ చేసి, అన్నదానం కార్య క్రమం నిర్వహించార. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఆశ్రా సంస్థ సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అభినందనీయమన్నారు. సేవా కార్యక్రమాలతో పాటు, పేలకు ఉచితంగా న్యాయ పరమైన సేవలు అందించడం గొపప విషయమన్నారు. ఆదివాసీలకు సేవ చేసే ఏ సంస్థకైనా తమ ప్రోత్సాహం అందిస్తామని, నిభందనలకు లోబడి తమ ప్రోత్సాహం ఉంటుందని స్పష్టం చేసారు. ఆశ్రా భవిష్యత్ లో ఇటువంటి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యమ్రంలో పాల్గొన్న వ్యవస్థాపకులు హబీబ్ సుల్తాన్ అలీ మాట్లాడుతూ తమ సంస్థ ఆద్వర్యంలో పేదలకు న్యాయ పరమైన సేవలను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. తాము అందించే సేవలకు ఫౌండర్‌గా రత్నరాజు వ్యవహరిస్తున్నారని, ఆయన సేవలు మరువలేని వని కొనియాడారు. రత్నరాజు మాట్లాడుతూ అరకులోయలో ఆదివాసీల మద్య, స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ సమక్షంలో పంద్రాగస్టు వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని, అలాగే పేదలకు సేవ చేసే అదృష్టం దక్కిందన్నారు. భవిష్యత్ లో మరిన్ని సేవా కార్యా క్రమాలు చేపడతానని చెప్పారు. అనంతరం ఆశ్రా నిర్వాహకులు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ను దుశ్వాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే ఆశ్ర సంస్థ జాతీయ సభ్యులు నర్సింగరావు, రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ఇక్బాల్, కర్నాటక, కేరళ నుండి వచ్చిన ప్రతినిధులు, పద్మాపురం పంచాయతీ సర్పంచ్ పెట్టెలి సుష్మిత, స్థానిక పాత్రికేయులకు, అరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కిల్లో రాజా రమేష్ బోష్ తదితరులుకు నిర్వాహకులు సన్మానించి, మెమొంటోలు అందజేసారు. కార్యక్రమంలో ఆశ్రా ప్రతినిధులు ఏపి స్టేట్ అధ్యక్షులు మహ్మద్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ విద్యార్థులకు కెనరా బ్యాంకు ఆర్థిక సహాయం

### కెనరా విద్యా జ్యోతి పేరున అందజేసిన మేనేజర్ లక్ష్మణరావు



అరకులోయ, ఆగస్టు 15, ప్రభాతవార్త:

అరకులోయ నియోజకవర్గం పరిదిలోకి వచ్చే అరకు గ్రామీణ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్థానిక కెనరా బాంకు మేనేజర్ సూర లక్ష్మణ రావు ఆద్వర్యంలో 77వ స్వాతంత్ర దినోత్సవం వేడుకులు ఘనంగా జరిగాయి. దీనిలో బాగంగా పాఠశాల వద్ద జెండా వందనం ఘనంగా నిర్వహించి, అత్యుత్తమంగా చదివిన ఎస్సీ, ఎస్టీ ఉత్తమ విద్యార్థులకు బాంకు మేనేజర్ లక్ష్మణ రావు కెనరా విద్యా జ్యోతి పేరున ఆర్థిక సహాయం అందజేసారు. 5,6,7 వ తరగతి విద్యార్థులకు ఒక్కరికి 2500 రూపాయిలు చెప్పున, 8,9,10వ తరగతి విద్యార్థులకు ఒకొ ్కక్కరికి 5 వేల రూపాయిలు చెప్పున ఈ సందర్భంగా అందజేసి, ఉన్నత చదువులు చదివి, కన్న తల్లి, దండ్రులకు, ఉన్న ఊరుకు, పాఠశాలకు, దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఈ సందర్భంగా బాంకు మేనేజర్ లక్ష్మణ రావు అన్నారు. కాగా స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసారు. పంద్రాగస్టు సందర్భంగా విద్యార్థులు ఆలపించిన గేయాలు, చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం జాను, పాఠశాల సిబ్బంది, కెనరా బాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## 6వ వార్డు ఉప ఎన్నికల్లో గెలిపొందిన సింహాద్రికి శుభాకాంక్షలు

అరకులోయ, ఆగష్టు 15, ప్రభాతవార్త



అరకులోయ మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయతీ 6 వ వార్డు కు జరిగిన ఉప ఎన్నికల్లో సిపిఎం పార్టీ బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేసిన పొట్టంగి సింహాద్రి ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో ఆ పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు, పద్మాపురం పంచాయతీ ఉప సర్పంచ్ జన్ని భగత్ రాం వార్డు సభ్యులు కిల్లో ముంగలి, పాడి రవి, పొట్టంగి చిన్ని, పీసా కమిటీ సభ్యులు కిల్లో మహేష్ హర్షం వ్యక్తం చేస్తూ, తమ శుభాకాంక్షలను తెలయజేసారు. వార్డు సభ్యునిగా ఏక గ్రీవంగా గెలుపొంది. సింహాద్రి 6 వ వార్డు అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## మన పంచాయతీ - మన గ్రామంలో పాలకవర్గం

### సమస్యలు పరిష్కారమే లక్ష్యం : పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు



అరకులోయ, ఆగస్టు 15, ప్రభాతవార్త:

అరకులోయ మండలంలోని పెదలబుడు మేజర్ పంచాయతీ పరిదిలోని సమస్యలు పరిష్కరించేందుకు గాను పంచాయతీ పాలక వర్గం కీలక నిర్ణయం తీసుకుందని, మన పంచాయతీ – మన గ్రామంలో పాలక వర్గం అనే వినూత్న కార్యక్రమం ను నిర్వహించనున్నట్లు పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసు బాబు తెలిపారు. మంగళవారం విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెదలబుడు పంచాయతీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించి, పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో పాలకవర్గం మొత్తం కలిసి మంచి నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. మన పంచాయతీ మన గ్రామంలో పాలక వర్గం కార్య క్రమం నిర్వహించి సమస్యలు గుర్తించి, వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పాలక వర్గం, ఈఓ, పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది తో కలిసి పర్యటించి, అక్కడ సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ దీపాలు, కాలువలు పూడిక తీత వంటి సమస్యలు పరిష్కరించనున్నట్లు తెలిపారు. పంచాయతీ పరిదిలోని 22 గ్రామాల్లో ఈ కార్యక్రమం చేపడతామని, వచ్చే సోమవారం నుండి మన పంచాయతీ మన గ్రామంలో పాలక వర్గం కార్యక్రమంను చేపడతామని సర్పంచ్ దాసుబాబు తెలిపారు. ఈఓ రాజ్ కుమార్, ఉప సర్పంచ్ విజయ నిర్మల మాట్లాడుతూ పాలక వర్గ ం ఆద్వర్యంలో మంచి కార్య క్రమంకు రూప కల్పన జరిగిందన్నారు. మన పంచాయతీ – మన గ్రామంలో పాలక వర్గం కార్యక్రమం పంచాయతీ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, సమస్యలు నేరుగా పరిష్కారం అవుతాయని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ ఎల్‌బి భీమరాజు, పంచాయతీ వార్డు సభ్యులు కిరణ్ కుమార్, త్రినాథ్, శివ, ఆర్ కె, సోమరాజు, సుబ్బమ్మ, అమ్ములు, శైలజ, సుమిత్ర, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## అబ్బురపరిచిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



గాజువాక, ఆగష్టు15, ప్రభాతవార్త

స్వాతంత్ర్య దినోత్సవం స్థానిక ఎస్.ఆర్ డిజీ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా స్టీల్‌ప్లాంట్ జనరల్ హోసకపటిల్ మాజీ డీజీఎం, పుస్తక రచయిత డాక్టర్ మాటూరు శ్రీనివాస్ హాజరై జాతీయ జెండాను ఎగురువేశారు. అనంతరం పాఠశాల ఎన్‌సీసీ విద్యార్థుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. విద్యార్థుల కవాతు వీక్షకులందరినీ కట్టిపడేసింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ ప్రగతి విద్యార్థుల యొక్క అభివృద్ధితో వృద్ధి చెందుతుందని, క్రమశిక్షణ, అంకితభావ ం, పట్టుదల మొదలైనవి విద్యార్థికి ఎంతో అవసరమని వాటిని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం మన దేశ పౌరులు ఎంత శ్రమించారో, ప్రాణాలను పణంగా పెట్టారో, గుర్తు చేస్తూ చక్కటి చైతన్యవంతమైన సందేశాన్ని అందించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలను శ్రీనివాస్ తిలకించారు. చిన్నారుల ప్రదర్శనలు ఎంతో అబ్బురపరిచాయని తెలిపారు. పాఠశాల డీజీఎం మోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ గౌరీ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఎంతో అబ్బురపరిచేలా ఉన్నాయని వీక్షకులందరూ మెచ్చుకున్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

## ఆకట్టుకున్న ప్రభుత్వ పథకాల శకటాల ప్రదర్శన



పాడేరు, ఆగస్టు 15, ప్రభాతవార్త

77వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు తలారిసింగి మైదానంలో అంగరంగ వైభవంగా ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర ఐటి మంత్రి గుడివాడ అమర్‌నాథ్ హాజరుకాగా ఈ కార్యక్రమానికి అతిధిలుగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, జెసి శివశ్రీనువాసు, ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు తదితరులు హాజరయ్యారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అల్లూరిసీతారామరాజు జిల్లాలో చేపడుతున్న సంక్షేమ పథకాలకు సంబందించిన ప్రభుత్వ శకటాలను సంబందిత శాఖ అధికారులు తయారు చేయించి వాటిని ఈ వేడుకల్లో ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలతో మైదానం అంతా కోలాహలంగా మారింది.

## ఆకట్టుకున్న డాగ్ షో విన్యాసాలు

పాడేరు, ఆగస్టు 15, ప్రభాతవార్త



77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాడేరు తలారిసింగి మైదానంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పోలీస్ శాఖ నిర్వహించచన డాగ్ షో విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. బాక్సుల్లో ఉన్న మాదకద్రవ్యాలను కనిపెట్టేలా డాగ్ షో అందరినీ ఆకట్టు కుంది. 10 బాక్సుల్లో ఒక బాక్సులో మాదకద్రవ్యాన్ని ఉంచి డాగ్‌ను కనిపెట్టడానికి విడిచిపెట్టగా అన్ని బాక్సులను ముందుగా వాసన చూసి ఏ బాక్సులో నైతే మారక ద్రవ్యం ఉందో దానిని గుర్తించి పెట్టడం అలాగే పోలీస్‌లు మాట్లాడే విధంగా రెండు డాగ్‌లు ప్రదర్శన చేయడం అలాగే అగ్ని ప్రమాదాల్లో ఏవిధంగా వెళ్లి సహాయం చేయడం వంటి డాగ్ షో అందరినీ అలరించింది. షో అనంతరం మంత్రి గుడివాడ అమర్‌రాధ్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, పిఒ అభిషేక్, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి డాగ్ పనితీరును అభినందించారు. అంతేకాకుండా మంత్రి ఉన్న సహావేదిక వద్ద వాటిని తీసుకురాగా మర్యాధపూర్వకంగా మంత్రికి డాగ్ నమస్కారం చేస్తూ ఉండటం అందరినీ అశ్చర్యపరిచింది. దీనికి మంత్రి అభినందిస్తూ డాగ్ వద్ద నుంచి కరచాలనం ఇవ్వమని అడగ్గా కరచాలనం ఇవ్వడం అందరూ సరదా పడ్డారు. డాగ్ నుంచి జిల్లా కలెక్టర్ సైతం కరచాలనం తీసుకున్నారు. ఈ షో అందరినీ ఆకట్టుకుంది.

## 59వ వార్డులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



గాజువాక, ఆగష్టు15, ప్రభాతవార్త.

జీవీఎంసీ 59వ వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణ, వైఎస ఆర్‌టీయూసీ ఇంచార్జి పుర్రె సురేష్‌యాదవ్ పారిశ్రామిక ప్రాంతం 59,60 వార్డులలో పలు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, గ్రామలలో, ప్రయివేటు స్కూల్‌లలో స్వతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ప్రజలకు విద్యార్థులకు ఆటల పోటీలలో గెలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఇఓ, ఎమ్మార్వో వీరభద్రరావు, స్కూల్ హెచ్‌ఎంలు, టీచర్లు, కాలనీల అధ్యక్షులు కుంచారావు, అప్పలరాజు, బంగార్రాజు, అప్పారావు, స్వామి, గండి అప్పారావు, శ్రీనివాసరావు, రేవళ్ల సత్యనారాయణ, పెంటారావు, సన్యాసిరావు, శ్రీను, భూపతి, సత్యం, ఖాన్, జిలాని తదితరులు పాల్గొన్నారు.

## సీబీఎన్ మిత్రమండలి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

గాజువాక, ఆగష్టు15, ప్రభాతవార్త.



సీబీఎన్ మిత్రమండలి గాజువాక నియోజకవర్గంలో పంతులుగారి మేడ వద్ద సీబీఎన్ కార్యాలయంలో గౌరవాధ్యక్షులు హర్షవర్ధన్ ప్రసాద్ ముఖ్య అతిధిగా విచ్చేసి పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో కష్టాలు పడి సాధించిన ఈ స్వాతంత్రాన్ని కాపాడుకోవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని, ఈ దేశాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత యువత పై ఉందని అన్నారు. కార్యక్రమంలో పాండ్రంగి జయరాజ్, నెల్లి శ్రీనివాసరావు, పసుపులేటి శ్రీనివాసరావు, దేవులపల్లి సీతారాం, అండిబోయిన గురుమూర్తి, పి.ధనరాజ్, శాంతి, దానబాల పైడికొండ, మసీనా, అధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



గాజువాక, ఆగష్టు15, ప్రభాతవార్త

జీవీఎంసీ 72వ వార్డులో గల వైసీపీ కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వార్డు ఇంచార్జి సిరట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి చేతుల మీదుగా జెండా వందనం జరిగింది. ఈ సందర్భంగా స్వాతంత్య్ర సమరయోధులను స్మరించు కున్నారు. కార్యక్రమంలో వాసవినాయుడు, మధుసూ ధన్‌రెడ్డి, ధనలక్ష్మి, విజయ, నాగమణి, దీప్తి, సాయి వరలక్ష్మి, అనుపమ, ఆదిలక్ష్మి, పద్మ, కృష్ణవేణి, సత్య నారాయణ, శ్రీరాములు, సాయి, సురేష్, వార్డు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

గాజువాక, ఆగష్టు15, ప్రభాతవార్త



గాజువాక పారిశ్రామిక ప్రాంతాల్లో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 74వ వార్డు పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలోతో పాటూ ప్రభుత్వ బాలికల సాంఘిక సంక్షేమ భవనంలో జాతీయ జెండా పండగను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి హాజరయి పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావులు వారి ప్రాణాలను త్యాగం చేసి భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చారని అటువంటి మహనీయులను స్మరించుకుంటూ వారి సన్మార్గంలో నడవాలని కోరారు. కార్యక్రమంలో ఎన్‌వై నాయుడు, బొడ్డు గోవిందా, కరజాడ కృష్ణ, దుర్గరెడ్డి, త్రినాధ్, కిషోర్, కోన నాయుడు, కోట నాయుడు, అప్పలరెడ్డి, చంద్రశేఖర్, శీతరామ్, లోకేష్, ఒమ్మి ఈశ్వరి పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు



గాజువాక, ఆగష్టు15, ప్రభాతవార్త

స్వాతం దినోత్సవం వేడుకలు వాడవాడలా ఘనంగా జరిగాయి. దీనిలో భాగంగా జీవీఎంసీ 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్ పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. వార్డు పరిధి వడ్లపూడి ఎంపీయూపీ స్కూల్, తిరుమలనగర్, డాలీప్లే స్కూల్, కే.ఏ.ఆర్ ప్లే స్కూల్, జిమ్స్ టాలెంట్ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ కుల, మత, వర్గ విభేదాలు లేకుండా దేశమంతా జరుపుకునే ఒకే ఒక్క పండగ స్వాతం దినోత్సవం అని అన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, పాఠశాలల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్కాపురం పోలీస్ స్టేషన్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

గాజువాక, ఆగష్టు15, ప్రభాతవార్త

మతాలకు అతీతంగా 77వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలు పారిశ్రామిక ప్రాంతం మల్కాపురం పోలీస్ స్టేషన్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సీఐలు జీడీ బాబూ, జీఆర్‌కె తులసీదాస్‌లు హాజరయి పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని లక్షల ప్రజల బలిదానానికి నిదర్శనంగా 77సంవత్సరాలుగా జరుపుకుంటున్న స్వాతంత్ర దినోత్సవం దేశవ్యాప్తంగా అలాగే ప్రపంచ వ్యాప్తంగా పండగలా జరుపుకోవడం చాలా సంతోషమన్నారు. కార్యక్రమంలో ఎస్సై సుదర్శన్‌రావు, కానిస్టేబుల్స్, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన దేవన్‌రెడ్డి

7వ పేజీ తరువాయి



సాధించడం జరిగింది. 77వ సంవత్సరాల వేడుకలు జరుపుకుంటున్న మనం స్వాతంత్ర్యం రాకముందు మన దేశంలో బ్రిటీష్ వారి వల్ల నానా కష్టలు పడ్డామని గుర్తుచేసుకున్నారు. అటువంటి వారిని నుంచి దేశవిముక్తి లభించిందని అన్నారు. అనంతరం ఆయన అందరికి స్వీట్స్ పంపిణీ చేశారు.









## వైజాగ్ ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





విశాఖపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త

77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విశాఖ తిమ్మాపురం వద్ద వైజాగ్ ఫిల్మ్ నగర కల్చర్ సెంటర్‌లో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకకు ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ వైజాగ్ ఫిల్మ్‌నగర్ కల్చరల్ సెంటర్ ప్రెసిడెంట్ కాయల వెంకటరెడ్డి జెండా వందనం జాతీయ గీతంలో పాల్గొనడం జరిగింది. అనంతరం కాయల వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తులు మన భారతదేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాల సైతం లెక్కచేయకుండా మన దేశం స్వాతంత్ర్య కోసం ప్రాణాల సైతం లెక్కచేయకుండా మన దేశ స్వాతంత్ర్యం సాధించడం జరిగింది. 77వ సంవత్సరాల వేడుకలు జరుపుకుంటున్న మనం స్వాతం త్ర్యం రాకముందు మన దేశంలో 20గ్రామాలకు మాత్రమే కరెంట్ ఉండేది కానీ ఈరోజు 99 శాతం కరెంట్ లేని గ్రామం అంటూ ఏమి లేదు. అప్పట్లో టెలిఫోన్ సౌకర్యం ప్రభుత్వనికి 15మందికే ఉండేది కానీ ఈరోజు దేశంలో 130 కోట్ల మందిలో 120 కోట్ల మంది చేతిలో సెల్‌ఫోన్లు ఉన్నాయి అంటే కారణం మన నాయకులు మన ప్రజలు అంతేకాదు అప్పట్లో పక్క గ్రామానికి వెళ్ళలన్న నడిచి వెళ్ళేవారు కానీ ఈరోజు మనం చంద్ర మండలానికి కూడా చేరుకున్నాం ప్రపంచపటంలో కనిపించని గుర్తింపు లేని మన దేశం ఉంది మనకి స్వాతంత్ర్యం రావడం వలనే ఈరోజు మన దేశం ఇంత అభివృద్ధి చెందుతుంది. కనుక మనం 100వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు జరుపుకునే నాటికి భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉండాలి అని వెంకటరెడ్డి మాట్లాడటం జరిగింది. ఈ వేడుకల్లో క్లబ్ మెంబెర్స్ టి శ్రీనివాస్ రెడ్డి సోమురెడ్డి, కె బాలిరెడ్డి, కర్రీ మురళీకృష్ణరెడ్డి, కంటిపూడి వెంకటేశ్వరరావు నాగోజీ వెంకటేశ్వరరావు ఎస్ అబ్బుల్ చౌదరి మురళి కృష్ణరాజు,నవీన్ బాబు వైజాగ్‌ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నతనం నుంచే స్వాతంత్ర్య దినోత్సవం ప్రాముఖ్యతను తెలుసుకోవాలి

7వ పేజీ తరువాయి



మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆరిలోవ, పెదగదిలి, బాలాజీనగర్ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన జెండా వందనం కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. పెదగదిలి శ్రీకృష్ణ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 77వ స్వాతంత్ర్య జండా వందనం కార్యక్రమానికి మేయర్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం వివిధ ఆటల పోటీల్లో పాల్గొని గెలుపొందిన చిన్నారులకు ఆమె చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు కోల బంగారయ్య, కార్యదర్శి చల్లా రాజు, ఒమ్మి వెంకటి, దూళీ రఘు, పెసల శ్రీను, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. శ్రీ అంజన స్కూల్‌లో... స్థానిక 11వ వార్డు పరిధిలోగల ఆరిలోవలో ఉన్న శ్రీ అంజన స్కూల్‌లో 77వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు మేయర్ గొలగాని హరివెంకటకుమారి హాజరై జాతీయ జండాను ఎగురవేశారు. అనంతరం భారత దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది ప్రాణత్యాగాలు చేశారని వారందరినీ మనం స్మరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎపిఎల్ సీజన్-2 ప్రారంభం


### అతిథిగా టాలీవుడ్ క్వీన్ శ్రీలీలా

జగదాంబ, ఆగస్టు 15, ప్రభాతవార్త

ఎపిఎల్ (ఆంధ్రా ప్రీమియర్ లీగ్) సీజన్-2 రోజురోజుకు మరింత పెద్దవుతుంది. ఈనెల 16న జరగబోయే ఎపిఎల్-2 ప్రారంభోత్సవానికి మా టాలీవుడ్‌క్వీన్ శ్రీలీలా ముఖ్యఅతిథిగా హాజరుకావాల్సిన సమయం వచ్చింది. ఈనెల 16వ తేదీ మధ్యాహ్నం 2.30 గంటలకు వైజాగ్ ఎసిఎ-విడిసిఎ వైఎస్సార్ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది.

## అక్కయ్యపాలెంలో ఘనంగా 77వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు

విశాఖపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త



అక్కయ్యపాలెంలోని ప్రధాన రహదారిలో ఉన్న సంఘం కార్యాలయంలో జాతీయ జర్నలిస్టులు సంఘం కార్యదర్శి సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు జాతీయ పతాకం ఆవిష్కరించారు. మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఇక్కడ పలువురు జర్నలిస్టులు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీనుబాబు మాట్లాడుతూ ఎంతోమంది త్యాగమూర్తుల పోరాటపటిమ వల్లే మనకు స్వాతంత్ర ఫలాలు సిద్ధించాయన్నారు. ఈసందర్భంగా దేశభక్తి గీతాలు ఆలపించడంతోపాటు మిఠాయిలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన డిఆర్ఎం సౌరభ్ ప్రసాద్

జ్ఞానాపురం, ఆగస్టు 15, ప్రభాతవార్త





వాల్తేరు డివిజన్‌లో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం ఉదయం 9 గంటలకు రైల్వే డిఆర్ఎం సౌరభ్ ప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేసి ఆర్‌పిఎఫ్ సిబ్బంది గౌరవ వందనాన్ని స్వీకరించారు. డిఆర్ఎం ఉదయం తాటిచెట్లపాలెం రైల్వే మైదానంలో ఆర్‌పిఎఫ్, బారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, సివిల్ డిఫెన్స్ కేడెట్‌ల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సంధర్భంగా డిఆర్ఎం ప్రసాద్ మాట్లాడుతూ వాల్తేరు డివిజన్ 2022-23లో 9305 కోట్ల ఆదాయాన్ని ఆర్జించినట్టు తెలిపారు. ఈ ఆదాయం గత ఆర్థిక ఏడాది 2021-22లో ఆదాయం 8499 కోట్లుగా ఉండేదన్నారు. రవాణా రంగం కూడా విస్తృతంగా విస్తరిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ ఏడాది ఇప్పటి రకు 26.41 మిలియన్ టన్నుల లోడింగ్ జరిగినట్టు ఆయన తెలిపారు. గత ఏడాది మొత్తంలో 66.63 మిలియన్ టన్నుల లోడింగ్ జరిగినట్టు ఆయన తెలిపారు. రైల్ ట్రాన్స్‌పోర్టు ద్వారా ఫ్లైయాష్, పిఇటి కోక్ వంటివి కూడా రవాణా చేయడం ద్వారా మెరుగైన ఆర్థిక ప్రగతి సాదిస్తున్నట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో డిఆర్ఎం మాట్లాడుతూ ఈ ఆర్థిక ఏడాదిలో ఏడు కెకె సెక్షన్‌లలో కొత్తవలస, కిరండోల్, కోరాపుట్‌ల్లో డబలింగ్ పనులు వేగవంతంగా జరుగుతున్నట్టు ఆయన తెలిపారు. ఈ ఏడాది రవాణా ద్వారా పదివేల కోట్ల రూపాయలు ఆర్జించాలన్న దృక్పదంతో పని చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడిఆర్ఎం సుదీర్ కుమార్ గుప్తా, మనోజ్‌కుమార్ సాహూలతో పాటు ఈకో మహిళా విభాగం అధ్యక్షురాలు మంజుశ్రీ ప్రసాద్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు నిర్వహించిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఆర్‌పిఎఫ్ నిర్వహించిన మోటార్ బైక్ రైడ్స్ అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమంలో వృత్తిపరమైన నైపుణ్యం ప్రదర్శించిన ఉద్యోగులకు డిఆర్ఎం ప్రసాద్ నగదు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు.

## త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన ఎమ్మెల్యే కన్నబాబురాజు

విశాఖపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త





77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అచ్యుతాపురం మండల ప్రజా పరిషత్,తహాశీల్దార్ కార్యాలయాల్లో యలమంచిలి నియోజకవర్గం శాసన సభ్యులు యు.వి.రమణమూర్తి రాజు (కన్నబాబు) త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం స్వీకరించారు. ఈసందర్భంగా స్వతంత్ర ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన మహనీయులు పోరాటపటిమను స్మరించుకున్నారు. స్వతంత్ర సమరయోధుల త్యాగఫలాలను గుర్తు చేసుకుంటూ ఏపి బంగారు భవిష్యత్తు కోసం మనమంతా ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్‌వర్మ(తేజ) ఎంపీడీవో ఎమ్మార్వో మండలం ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన అక్కరమాని



విశాఖపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త

స్వాతంత్ర దినోత్సవం చిన్న వాల్తేరు లిల్లీ వైట్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ముఖ్యఅతిధిగా విశాఖ తూర్పు నియోజకవర్గం సమన్వయ కర్త అక్కరమాని విజయనిర్మల హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 100సంవత్సరాలు చరిత్ర ఈక్లబ్ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలియజేశారు. ఈకార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మాజీ మేయర్ రాజాని రమణి, 20వ వార్డు కార్పొరేటర్ మువ్వల లక్ష్మి సురేష్, లిల్లీ వైట్స క్లబ్ అధ్యక్షులు నక్కన సూర్యప్రకాష్, కార్యదర్శి చంద్రన్న మురళిమోహన్ 21వ వార్డు సీనియర్ నాయకులు ప్రసాదల భాగ్యనంద్ వార్డు సీనియర్ నాయకులు కార్యకర్తలు, లిల్లీవైట్స్ క్లబ్ సభ్యులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## ఈపీడీసీఎల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం ఆగస్టు 15, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేటర్ కార్యాలయంలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పృధ్వీతేజ్ ఇమ్మడి జాతీయ జెండాను ఆవిష్కరించారు అనంతరం స్వాతంత్రదినోత్సవ సందేశంలో వినియోగదారులకు సంస్థ అధికారులకు ఉద్యోగులకు మరియు ఇతర సిబ్బందికి ప్రతికా ప్రతినిధులకు సీఎండి స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వీధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన 66మంది ఉద్యోగాలకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బి రమేష్ ప్రసాద్, డి చంద్రం, ఎ వి వి సూర్యప్రతాప్, అనుసూరి రాధిక, సంస్థ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ఏ వి ఎల్ ప్రసన్నకుమార్, సీజీఎంలు అచ్చి రవికుమార్, వి విజయలలిత, డి సుమన్‌కళ్యాణి, ఓ సింహాద్రి ఎస్ మసిలామని, జె శ్రీనివాసరావు, ఎం రామకృష్ణ, ఎం రవీంద్ర కార్పొరేట్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్యాకేంద్రం హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశం



విశాఖపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త

లంకవానిపాలెం ప్రాథమిక ఆరోగ్యాకేంద్రం నందు హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయడమైనది దీనికి మండల అధ్యక్షలు రెడ్డి జగన్మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగినది ఈ సమావేశంలో గత సంవంత్సరం చేసిన పనలు సమీక్షించి ఈ సంవత్సరం లో నిధులు ఖర్చుచేయుటకు ముఖ్యంగా కంటింజెంట్ వర్కర్ జీతాము పరిసరాలు శుభ్రం చేయించుటకు పెపెంట్స్‌కి తగిన వసతులు ఏమార్జెన్సీ మెడిసిన్స్ రావణ ఖర్చులు ఓపి టికెట్స్ ప్రింటింగ్ కేసెస్ షీట్స్ ప్రింటింగ్ మొదలగు అంశాలమీద చర్చ జరిగి ఆమోదించడమైనది ఈ సమావేశానికి కన్వీనర్ డాక్టర బి శైలజ సురేష్‌కుమార్, గ్రామసర్పంచ్ వెచలపు దొరబాబు మెంబర్ వారాడ గ్రామ సర్పంచ్ గొర్రుపోటు సౌజన్య ఎంపిడిఓ ఎమ్ఆర్ఓ గొర్రిపోటు రాము, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మహాత్ముల సేవలు మహనీయం

### దేశ రక్షణలో డాక్‌యార్డ్ ఉద్యోగులు సేవలు ప్రశంసనీయం -ఘనంగా 77వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు

విశాఖపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త



భారత స్వాతంత్ర పోరాటంలో ఎంతోమంది మహాత్ములు అందించిన సేవలు మహనీయమని నేవల్ డాక్‌యార్డ్ ఉద్యోగుల కేటీబీ అసోసియేషన్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు కొనియాడారు. ఇక్కడ కాకాని నగర్‌లో ఉన్న డాక్ యార్డ్ కేటీబి కళాక్షేత్రంలో మంగళవారం 77వ స్వాతంత్ర ఘనంగా నిర్వహించారు. తొలుత ముఖ్యఅతిధిగా హాజరైన గంట్ల శ్రీనుబాబు చేతుల మీదుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ ఎంతోమంది త్యాగమూర్లు పోరాట పటిమ వల్లే భారతదేశానికి సా వ్తంత్ర ఫలాలు సిద్ధించాయన్నారు. దేశ రక్షణ రంగ అధికారులు అత్యంత కీలకపాత్ర పోషిస్తున్నారని శ్రీనుబాబు కొనియాడారు. కార్య క్రమంలో స్వాతంత్ర సమరయోధులకు ఘనంగా నివాళులర్పించారు. అసోసియేషన్ అధ్యక్షులు బత్తుల చిరంజీవి, కార్యదర్శి భాస్కర్‌రావు కార్యవర్గ ప్రతినిధులు తేజ, రమణ, సన్యాసిరావుతో పాటు పెద్దఎత్తుని ఉద్యోగులు పాల్గొన్నారు. తొలుత పలువురు దేశభక్తి గీతాలు ఆలపించారు.

## ముగిసిన ఉపకార్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు

ఆరిలోవ, ఆగస్టు 15, ప్రభాతవార్త



ఉపకార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా ఆరిలోవ పినాకిల్ మైదానంలో జరుగుతున్న ఉపకార్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన వినర్స్ వైజాగ్ శ్రీను ఎలెవన్ జట్టుకు రూ. లక్ష నగదు, రన్నర్స్‌గా నిలిచిన కంచర్ల ఎలెవన్ జట్టుకు రూ. 50వేలు నగదు, తృతీమ విజేతగా నిలిచిన నేతాజీ రాయల్స్ జట్టుకు రూ. 25వేలు నగదును ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుతరావు, సినీ హీరో కంచర్ల ఉపేంద్ర చేతులు మీదుగా ట్రోపిని అందజేశారు. అదే విధంగా ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచిన క్రీడాకారుడు ఎం ఎన్ నాయుడు కు రూ. 10 వేలు, ఉత్తమ బ్యాట్స్‌మన్ అశోక్, ఉత్తమ బౌలర్ రవికుమార్, ఉత్తమ కీపర్ గోపికి రూ.5వేలు చొప్పున నగదు, జ్ఞాపికలు బహుకరించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని, శారీరక దారుఢ్యం కోసం క్రీడలు తప్పని సరన్నారు. క్రీడాకారుల ప్రోత్సాహం కోసమే ఈ టోర్నమెంట్ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపకార్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా పేడాడ జన్మదిన వేడుకలు

విశాఖపట్నం ఆగస్టు 15, ప్రభాతవార్త



వైసీపీ మహిళా నేత పేడాడ రమణకుమారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మాధవధార స్వగృహంలో మంగళవారం ఉదయం అభిమానులు వైసీపీ నేతలు మధ్య కేక్ కటింగ్ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అమరవీరుల త్యాగం చేసి సాధించిన స్వాతంత్ర్య దినోత్సవం నాడు తన పుట్టిన రోజు జరగడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. దినోత్సవ వేడుకల్లో వైసీపీ ప్రముఖ నేతలు పాల్గొని పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంఛలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు విఎంఆర్‌డిఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, డిప్యూటీ మేయర్ జి ఎం శ్రీధర్, సతీష్, మైనార్టీ నాయకులు ఎస్ఏ రెహ్మాన్ , వికెపిసిపిఐఆర్ చైర్మన్ చొక్కాకుల లక్ష్మీ వెంకట్రావు మాజీ వుడా చైర్మన్ రవిరాజు, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్, లీడర్ బాణాల శ్రీనివాసరావు, కార్పొరేటర్లు, అనిల్‌కుమార్‌రాజు, బర్కత్ అలీ, మాజీ కార్పొరేటర్ బాక్సర్ రాజుబులుసు జగదీష్, యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు, పీలా వెంకటలక్ష్మీ, బెహరా భాస్కరరావు, అడ్డాల కృపా జ్యోతి , 42వ వార్డు కార్పొరేటర్ ఆళ్ల లీలావతి తదితరులు పాల్గొన్నారు.

## 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పలు ప్రాంతాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్



విశాఖపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త

ఎస్‌వి కె జూనియర్ కళాశాలలో జరిగిన 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు అనంతరం విద్యార్థులు జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ అనేకమంది స్వాతంత్ర్య సమరయోధులు అందించిన స్వాతంత్ర సమరయోధులు అందించిన స్వాతంత్ర్య ఫలాలు నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ వాయువులు అని అన్నారు. ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డి విద్యాసంస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని రాష్ట్రంలో చదువుకు పేదరికం అడ్డంకి కాకూడదని అనేక పథకాలు అమలు చేస్తున్న ఘనత జగన్మోహన్‌రెడ్డిది లనా తెలియజేశారు. ఈకార్యక్రమంలో స్థానిక వైసీపీ నేత గుడ్ల సత్యారెడ్డి ఎస్‌వికె ప్రిన్సిపల్ సత్యనారాయణ కాలేజీ అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా పార్టీ కారా ్యలయంలో జిల్లా అధ్యక్షులు కోలా గురువులు ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుక వైసీపీ పెద్దలు నాయకులు కార్యకర్తలతో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ పాల్గొన్నారు. పోలీస్ బ్యారెక్స్ గౌండ్ వద్ద నిర్వహించిన 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో వైసీపీ సీనియర్ మహిళా నాయకురాలు పేడాడ రమణి కుమారి జన్మదిన వేడుకలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ శాలువా వేసి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మహిళా అధ్యక్షురాలు కృప, వైసీపీ పెద్దలు నాయకులు పాల్గొన్నారు.



## క్షత్రియ కళ్యాణ మండపంలో స్వాతంత్ర దినోత్సవం వేడుకలు రక్తదాన శిబిరం





విశాఖపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త

సీతమ్మదార క్షత్రియ కళ్యాణ మండపంలో క్షత్రియ సంక్షేమ సమితి విశాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం వేడుకలు పేద విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు పంపిణీ జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్యఅతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని జెండా ఆవిష్కరించి విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. అనంతరం క్షత్రియ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు అనంతరం క్షత్రియ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కార్పొరేటర్ కె అనిల్‌కుమార్‌రాజు, శివాజిరాజు, డిఎస్‌పి వర్మ, క్షత్రియ యూత్ వింగ్ పృధ్వి రాజు శ్రావణ్ వర్మ, క్షత్రియ సంక్షేమ సమితి పెద్దలు యూత్ వింగ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మర్రిపాలెం వుడా లేఔట్‌లో జెండా పండుగ నిర్వహించిన ఆడారి



విశాఖపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త

మర్రిపాలెం వుడా లేఔట్‌లోని పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ కార్యాలయంలో మంగళ వారం ఉదయం స్వాతం త్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్, జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు జాతీయజెండాను ఎగురవేశారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ ఎంతోమంది ధన మాన ప్రాణాలు త్యాగఫలితం కారణంగానే మనం ఈరోజు స్వేచ్ఛ వాయువులను పీల్చగలుగుతున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొని యువత దేశ పట్ల సమాజం పట్ల గౌరవంగా ఉండాలని ఆయన సందర్భంగా అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మార్కెట్‌లోకి ఎల్‌జి సరికొత్త ఓ ఎల్ఈడి టీవీ విడుదల

విశాఖపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త



ప్రముఖ ఎలక్ట్రానిక్ సంస్థ ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ తమ సరికొత్త సి 3 సిరీస్ ఓల్డ్ టీవీ ని మార్కెట్ లోకి విడుదల చేసింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి విచ్చేసి ఎల్‌జి ఉత్పత్తులను సీతమ్మపేటలో గల రిలయన్స్ డిజిటల్ నందు విడుదల చేశారు. ఆమె మాట్లాడుతూ టెక్నాలజీ సాంకేతిక విభాగాల్లో ఎల్‌జి బ్రాండ్ ఎల్లప్పుడూ ముందు ఉంటూనే తమ వినియోగదారులకు నమ్మకమైన సేవ అందిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎల్‌జి రీజనల్ బిజినెస్ హెడ్ కృష్ణ, బ్రాంచ్ మేనేజర్ యుగంధర్ రిలయన్స్ క్లస్టర్ హెడ్ ఐమాన్ పాల్గొని గత 10సంవత్సరాలుగా వినియోగదారులు తమకు నెంబర్ -1, స్థానాన్ని అందించి ముందుకు వెళ్లే ఉత్సాహన్ని అందించారని సంస్థ దృక్పదాన్ని కొనియాడారు.

## దేశపురోభివృద్ధికి సిబ్బంది కృషి చేయాలి



విశాఖపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త

ఎంతోమంది త్యాగమూర్తుల త్యాగాలతో సాధించిన భారతదేశ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకునేందుకు నేటి యువత తమవంతు సహకారాన్ని అందించాలని కనకమహాలక్ష్మీ కోఆపరేటివ్ బ్యాంక చైర్మన్ కొమ్మారెడ్డి రాంబాబు సూచించారు. అక్కయ్యపాలెంని బ్యాంకు ప్రధాన కార్యాలయంలో 77వ స్వాంతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను చైర్మన్ ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ సిబ్బంది అంతా ఖాతాదారులతో నిబద్ధతతో సన్నిహితంగా మెలగాలని తద్వారా బ్యాంకు అభివృద్ధితో పాటు దేశాభివృద్ధికి కూడా సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్ జి రామకృష్ణ, డైరెక్టర్ పి సత్యనారాయణ, ముఖ్య కార్యనిర్వహణ కె శ్యామ్‌కిషోర్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లంకవానిపాలెం ప్రాథమిక ఆరోగ్యాకేంద్రంలో జెండా వందన కార్యక్రమం

విశాఖపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త



77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని లంకవానిపాలెం ప్రాథమిక ఆరోగ్యాకేంద్రంలో జరిగిన జెండావందనానికి ముఖ్య అతిధిగా గ్రామసర్పంచ్ వెచ్చలపు దొరబాబు హాజరు అయ్యి జాతిని ఉద్దేశించి ప్రసంగించారు అలాగే దేశం కోసం దేశనాయకులు ఎంతో శ్రద్ధ భక్తి భావంతో ప్రాణాలకి తెగించి స్వాతంత్ర్యం తీసుకొని వచ్చారో మనవంతుగా బాధ్యతగా ప్రవర్తించాలి మన లక్ష్యాలను కూడా సాధించి సమాజానికి తనదైన శైలిలో మంచిచేయాలని అందరినీ కోరారు. వైద్యాధికారి డా. బిశైలజసురేష్‌కుమార్ సాయికిరణ్ నాగేంద్ర లక్ష్మిప్రసాద్ హెల్త్ సూపర్ వైసర్ సన్యాసిరావు, ప్రమీల స్టాఫ్ నర్స నాగమణి, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం

### డిటిసి రాజరత్నం



జగదాంబ, ఆగస్టు 15, ప్రభాతవార్త

భారత స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా పోర్ట్ ఎగ్జిమ్‌పార్క్ ఏరియాలో గల విశాఖపట్నం లారీ ఆపరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ లారీ పార్కింగ్ స్టాండ్‌లో 'జాతీయ పతాకావిష్కరణ' కార్య క్రమం ఘనంగా జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ (డిటిసి) జి.సి.రాజరత్నం పాల్గొని జాతీయపతాకావిష్కరణ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యంకోసం ప్రాణత్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలాల ఫలితమే ఈ స్వాతంత్ర్య దినోత్సవం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓ ఆర్‌సిహెచ్ శ్రీనివాస్, ఎంవి 1.బుచ్చిరాజు, అసోసియేషన్ ప్రతినిధులు అధ్యక్షులు ఎం.బాపిరాజు, కార్యదర్శి పి.వెంకటరావు, కోశాధికారి కె.కాశీవిశ్వనాథం, లారీ యజమానులు, డ్రైవ్లు, క్లీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ ఫౌండేషన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు



పీఎం పాలెం, ఆగస్టు 15, ప్రభాతవార్త

విశాఖపట్నంలోని నాయుడుతోటలో ప్రముఖ కమ్యూనిటీ ఐ కేర్ సర్వీస్ హాస్పిటల్ అయిన శంకర్ ఫౌండేషన్ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంతో విశాలమైన పచ్చటి క్యాంపస్‌లో జరుపుకుంది. శంకర్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ కృష్ణకుమార్ ఆత్మకూరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. గౌరవ వందనం స్వీకరించి, ఆప్టోమెట్రీ కాలేజ్ ఆఫ్ శంకర్ ఫౌండేషన్ విద్యార్థుల పెరేడ్‌ను తిలకించారు. డాక్టర్స్, ఉద్యోగులు, విద్యార్థులను ఉద్దేశించి కృష్ణ కుమార్ మాట్లాడుతూ కంటి సంరక్షణ నిర్వహణలో ఆసుపత్రిని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ఉద్యోగులు నిబద్ధత, అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. శంకర్ ఫౌండేషన్ తన విస్తరణలో భాగంగా గాజువాకలోని ప్రస్తుత ఆసుపత్రిని అత్యాధునిక ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేస్తోందని, అత్యాధునిక రోగనిర్ధారణ ప్రక్రియలతో కూడిన రెండు అల్ట్రా మోడ్రన్ ఆపరేషన్ థియేటర్లు, 20 పడకల సౌకర్యం, ల్యాబ్ సౌకర్యం, ఆప్టికల్ షాప్, ఫార్మసీ మొదలైనవి పూర్తి స్థాయిలో త్వరలో అందుబాటులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. కె.రాధాకృష్ణన్, జనరల్ మేనేజర్ (అడ్మిన్ అండ్ ఆపరేషన్స్), ప్రొఫెసర్ కె.కృష్ణ ప్రసాద్, ప్రిన్సిపాల్ మాట్లాడుతూ శంకర్ ఫౌండేషన్ సమాజానికి చేస్తున్న సేవలను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి ప్రముఖులు బహుమతులు అందజేశారు. పెద్ద సంఖ్యలో వైద్యులు, ఉద్యోగులు, విద్యార్థులు వేడుకల్లో పాల్గొన్నారు.

## ఘనంగా పౌర సంక్షేమ సంఘం కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు



పీఎం పాలెం, ఆగస్టు 15, ప్రభాతవార్త

పౌర సంక్షేమ సంఘం సంఘం కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు నాగోతి సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు ఎల్.ఎస్.నాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య సమర యోధుల త్యాగనిరతిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ వక్తలు ప్రసంగిస్తూ దేశ ఔన్నత్యం గురించి స్వాతంత్ర్య సమర యోధుల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇంకా ఎస్‌వి.రమణ, జగన్మోహన్ చౌదరి, సుందర్రావు, బ్రిక్స్ శ్రీనివాస్, డా.ఎస్. రమేష్, డా.బిఎన్.రావు, నూకవరపు బాబ్జీ, వంటాకుల శ్రీనివాస్, వై.శంకర్రావు, బయపల్లి సతీష్ కుమార్, టి.ఆశాస్వరూప్, ఎం.వరలక్ష్మి, ఆశాజ్యోతి, పి.నాగేశ్వరరావు, బెల్లపు పాపారావు, పందిరి రాము, కె.నాగేశ్వరరావు, దువ్వి శ్రీనివాస్ రెడ్డి, దువ్వి కావ్యరెడి, షరీఫ్ పాల్గొన్నారు.

## నాగోతి శివాజీ ఆధ్వర్యంలో ఆటో ర్యాలీ



పీఎం పాలెం, ఆగస్టు 15, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు విశాఖ పర్యటన భాగంగా విజన్-2047 పాదయాత్ర సందర్భంగా భీమిలి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు ఆదేశాల మేరకు జనగళంతో విజన్- 2047 పాదయాత్ర సంఘీ భావంగా మధుర వాడ 7వ వార్డు నుండి విశాఖపట్నం ఆర్కే బీచ్‌కు బయలుదేరుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ ఆధ్వర్యంలో 100 మందితో ఆటో ర్యాలీ నిర్వహింపబడింది. విశాఖ పార్లమెంటరీ కార్యదర్శి నాగోతి సూర్యప్రకాష్ చేతుల మీదుగా టీడిపి పార్టీ జెండాను ఊపి ప్రారంభించారు. 7వ వార్డు నాయకులు, వాంబేకాలనీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



పీఎం పాలెం, ఆగస్టు 15, ప్రభాతవార్త

మధురవాడ శ్రీ వెంకటేశ్వర విద్యాపీఠ్‌లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శ్రీ వేంకటేశ్వర విద్యా సంస్థలు, బిటెక్నో విద్యా సంస్థల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీ వేంకటేశ్వర విద్యా సంస్థల అధినేత వై.వి. వేంకటేశ్వర్లు డైరెక్టర్ సంధ్యారాణి, వినయ్ వికాస్, ప్రణిత కార్యక్రమంలో పాల్గొని పిల్లలను ఉద్దేశించి స్వాతంత్ర్య దినోత్సవం గురించి, జాతి సమైఖ్యత గురించి, పిల్లలకు తెలియజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా నృత్య ప్రదర్శనలు, నాటికలు, గీతాలాపనలు, చార్ట్‌డ్రిల్, పిరమిడ్స్ వంటి కార్యక్రమాలు ఆహుతులను హృదయాతో దేశభక్తిని పులకించేలా చేశాయి. తరువాత ఆటల పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.. రెప రెపలాడిన మువ్వన్నెల జండా



వి.ఆర్.పురం, ఆగస్టు 15, ప్రభాతవార్త


మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రవేటు, స్వచ్ఛంధ సంస్థల కార్యాలయాల్లో, మంగళవారం స్వాతంత్ర్య దినో త్సవ వేడుకలను పురస్కరించుకొని, స్వాతంత్ర్య వీరుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి, ఘనంగా నివాళి అర్పించి మువ్వన్నెల జండాలను ఘనంగా ఎగురవేశారు. స్థానిక మం డల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కారం లక్ష్మి జాతీయ జండాను ఎగుర వేశారు. స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ పూనెం సరోజిని, వెలుగు కార్యాలయంలో మండల మహిళా అధ్యక్షురాలు కారం శాంత, తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రవ్వా రామయ్య, ఎంఆర్‌సి భవనంలో ఎంఇఒ వివి లక్ష్మినారాయణ, అటవిశాఖ కార్యాలయంలో అటవీశాఖ అధికారి శ్రీనివాస్ రావు, ఎ.ఎస్.డి. ఎస్ స్వచ్ఛంధ సంస్థ కార్యాలయంలో సంస్థ డైరెక్టర్ వి.గాంధీబాబు మువ్వన్నెల జెండాలను ఎగురవేశారు. వీటితోపాటుగా మండల పరిదిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని, స్వాతంత్ర్య అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించి, మువ్వన్నెల జండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. స్వాతంత్ర అమరవీరుల త్యాగాలను నెమర వేసుకున్నారు. జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, రేఖపల్లి ఎంపిటిసి బంధం విజయలక్ష్మి, మాజీ జడ్పిటిసి ముత్యాల రామారావు, జీడిగుప్ప ఎంపిటిసి వాళ్ళ వెంకటేశ్వరరెడ్డి, వైసిపి నాయకులు పొడిం గోపాల్, మాచర్ల గంగయ్య, చిక్కాల బాలు, ముత్యాల శ్రీనివాస్ రావు, బొడ్డు సత్యనారాయణ, ముత్యాల మురళి, సిపిఎం నాయకులు పూనెం సత్యనారాయణ, గుర్రాల శ్రీనివాస్ రావు, పంకు సత్తిబాబు, చీరపు తాతబాబు, నాళ్లవరపు ప్రకాష్ రావు, టిడిపి నాయకులు బీరకా సూర్యప్రకాష్ రావు, బొర్రా నరేష్, ముత్యాల చంద్రశేఖర్ రావు, బొర్రా నరసింహారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవం నాడు.. మహాత్మగాంధీ విగ్రహానికి నివాళి మరచిన అధికారులు

హుకుంపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త

స్వాతంత్ర సమరంలో ఎంతో ప్రాముఖ్యమైన పాత్రను పోషించి తెల్లదొరలపై పోరాటాలు ఉద్యమాలు నిర్వహించిన జాతిపిత మహాత్మగాంధీ విగ్రహానికి స్వాతంత్ర్య దినోత్సవం నాడు కనీసం పూలమాలలు అధికారులు, నాయకులు కానీ వేయకపోవటం ఆశ్చర్యంగా ఉందని పలువురు అంటున్నారు. హుకుంపేట మండల కేంద్రం నడిబొడ్డుపై అరకు పాడేరు ప్రధాన రహదారి పక్కన ఉన్న శిఖరగుల విగ్రహం అధికారులకు, నాయకులకు కానీ కనిపించక పోవటంతో మండలంలో బోర్ మరమ్మత్తులు చేసే మెకానిక్ మధ్యాహ్నం విగ్రహాన్ని చూసి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. దానిని చూసిన మండల వాసులు వారికి అభినందనలు తెలిపారు. మరో పక్కన ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద జెండ పండుగ వేడుకలని ప్రభుత్వ అధికారులు ఉన్నప్పటికీ మండల కేంద్రంలో గల గ్రంథాలయం, పశుసంవర్ధకశాఖ కార్యాలయం, స్థానిక ఆరోగ్య కేంద్రం వద్ద, బాకూరు పశువైద్యశాల వద్ద జెండ ఎగురలేదు. స్వాతంత్రం ఈ కార్యాలయాలకు ఇంకా రాలేదని పలువురు గుసగుసలాడుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహించే అధికారులు స్వాతంత్ర దినోత్సవాలపై నిర్లక్ష్యం చూపించిన వారిపై ఉన్నత స్థాయి అధికారులు తగు చర్యలు తీసుకోకపోవడం వలన క్రింది స్థాయి అధికారులు నిర్లక్ష్యం చూపిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

## ఏ.ఎల్.పురంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



గొలుగొండ, ఆగస్టు 15, ప్రభాతవార్త

ఏ.ఎల్.పురం మేజర్ పంచాయితీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు లోచల సుజాత ముందుగా గ్రామ పంచాయితీ, ప్రధాన రహదారి కూడలి వద్ద స్థానికి అంబేద్కర్ యూత్ వారు ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలలో పాల్గొని రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల అవిష్కరణ చేసి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆహ్వానంతో పాఠశాలలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని విద్యార్ధుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలం అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను విద్యార్థులు చిన్నతనం నుంచి దేశ పట్ల గౌరవాన్ని, అభిమానాన్ని పెంపొందించుకోవాలని, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను తెలుసుకోవాలని అన్నారు. ఈ ప్రభుత్వ పాఠశాలల పట్ల, విద్యార్థుల పట్ల ఎంతో శ్రద్ధ చూపుతున్నారని దానిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పెదలబుడు పంచాయితీ కార్యాలయం వద్ద ఘనంగా పంద్రాగస్టు వేడుకలు



అరకులోయ, ఆగస్టు 15, ప్రభాతవార్త

అరకులోయ మండల కేంద్రంలో ఉన్న పెదలబుడు గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద పంద్రాగస్టు వేడుకలు ఘనంగా జరిగాయి. దీనిలో భాగంగా స్థానిక సర్పంచ్ పెట్టెలి దాసుబాబు జండా వందనం చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ ఎందరో మహనీయుల పోరాట ఫలితంగా భారత దేశానికి స్వాతంత్రం వచ్చిందని చెప్పారు. పోరాట యోధుల స్ఫూర్తితో ప్రజలందరూ ముందుకు నడవాలి అన్నారు. సోదర సోదర భావంతో మెలిగి, ఉన్న గ్రామపంచాయితీకి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈవో రాజకుమార్, పంచాయితీ ఉపసర్పంచ్ విజయనిర్మల మాట్లాడుతూ స్వాతంత్ర వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మహనీయుల స్ఫూర్తితో, గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని, ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమని వారు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వర్తక సంఘం పెద్దలు బేతా రాజారావు మాట్లాడుతూ నాడు మహాత్ముల పోరాట ఫలితంగా నేడు మనమందరం సంతోషంగా గడుపుతున్నామని చెప్పారు. భారత్ మాతాకీ జై అంటూ నినదించి, దేశ ప్రతిష్టను పెంచేలా పౌరులందరూ నడుచుకోవాలన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులను సన్మానించి, వారికి నిత్యావసర సరుకులను అందజేశారు. ఎంపీటీసీ సభ్యులు ఎలిపి భీమరాజు, దురియా ఆనంద్, శత్రుఘ్న, పాలకవర్గ సభ్యులు ఎలిపి కిరణ్ కుమార్, త్రినాధ్, శివ, అరకులోయ నియోజకవర్గం బీసీ సెల్ మహిళా అధ్యక్షురాలు దివ్య, వైసిపి మహిళా నాయకులు మంచి లక్ష్మి వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు నాగరాజు, చందు పాడి, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవం... ప్రతి ఒక్కరికి పండుగ దినం



చింతపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను చింతపల్లి మజీద్ వద్ద మంగళవారం ఘనంగా నిర్వహించారు. నూతనంగా ఏర్పడిన మజీద్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మొట్ట మొదటి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో మజీద్ కమిటీ అధ్యక్షుడు షేక్ మీరా సాహెబ్ పతాకావిస్కరణ చేశారు. అదేవిధంగా పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్, మండల కార్యాలయం అటవీశాఖ, ఎక్సైజ్ శాఖ, పోలీసు స్టేషను, ఆర్ఎఆర్ఎస్, ఐసిడిఎస్, కార్యాలయాలలో అధికారులు, కళాశాలలో ప్రిన్సిపల్, పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు, అధికారులు జెండా ఎగుర వేసి వందనం చేశారు. పలువురు మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం ప్రతి ఒక్కరికి పర్వదినం అని 2 వందల ఏళ్ల బ్రిటీష్ పరిపాలనా కాలంలో భారతీయులు ఎదుర్కొన్న ఇబ్బందులు అన్నీ ఇన్ని కావన్నారు. అటువంటి సమయంలో బ్రిటీష్ పాలకులపై తిరుగుబాటు బావుటా ఎగుర వేసి తరిమి కొట్టి స్వాతంత్ర్య ఫలాలను అందించిన స్వాతంత్ర్య సమర యోధులను ప్రతి ఒక్కరూ మననం చేసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## చేయూత వారియర్స్ ట్రస్ట్ సభ్యుల సహకారంతో అన్నదాన కార్యక్రమం



చింతపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త

మండలంలోని కొత్తపాలెం పంచాయితీ, దేగలపాలెం గ్రామంలో ఉన్న నిరుపేదల పివిటిజిలకు చేయూత వారియర్స్ ట్రస్ట్ సభ్యులు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మువ్వన్నెల జెండాను ఎగురవేసి చిన్నారులకు, గ్రామస్తులకు మిఠాయిలు, బిస్కట్స్ పంచుతూ దేశభక్తిని చాటుకున్నారు. ఈ ట్రస్ట్ ముఖ్య ఉదేశ్యం నెలకు 2 రోజులు నిరుపేదలకు అన్నదానం చేయుటకు నిర్ణయం తీసుకున్నారు. ఈ నెలలో మొదటి అన్నదానం ట్రస్ట్ సభ్యులు దూనబోయిన రమణ, ఈరెల్లి రాజేష్, ఇందుగ శేఖర్, ఇమ్మంది మోదగిరి, గుత్తుల లోవరాజు, కిముడు బిలాస్కర్, గంగల శివ, ఆర్థిక సహాయాలతో పాటు, గ్రామంలో ఉన్న సమాజ సేవకులు కొంతమంది దాతల ఆర్థిక సహాయ సహకారాలతో మొదటి కార్యక్రమం నిర్వహించారు. ఇక నుంచి ప్రతీ నెలలో ఇలాగే పేదలకు అవసరమైన అన్నదానం, నిత్యావసర సరుకులు, దుప్పట్ల పంపిణి, హాస్పిటల్స్ ఖర్చుల నిమిత్తం, విద్యకు ఆర్థిక చేయూతనివ్వడం నిత్యం జరుపుతామని చేయూత వారియర్స్ ట్రస్ట్ సభ్యులు తెలిపారు.

## మండల కేంద్రంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### వేడుకల్లో పాల్గొన్న పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు



కోటవురట్ల, ఆగస్టు 15, ప్రభాతవార్త

కోటవురట్ల మండలం కేంద్రంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ స్వాతంత్ర దినోత్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు పాల్గొని జండా ఆవిష్కరణ చేశారు. దేశ ప్రజలందరూ కలిసి చేసుకునే పండుగ అయిన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, స్కూళ్ళు, పాఠశాలలలో జాతీయ జెండాను ఎగరవేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రధానోపాధ్యాయురాలు, ప్రజాప్రతినిధులు స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలకు పూలమాలలు వేశారు. పాయకరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే గొల్ల బాబురావు జాతీయ జెండాను ఎగరవేశారు. రెపరెపలాడుతున్న జాతీయ జెండాకి సెల్యూట్ చేసిన అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలను ఆలపించారు. ఎమ్మెల్యే గొల్ల బాబురావు మాట్లాడుతూ బ్రిటీష్ వారి లెక్కల ప్రకారం సుమారుగా 3,50,000 మంది భారతీయులు దేశానికి స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించారని అలాంటి మహనీయుల త్యాగానికి ఫలితమే ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామిక దేశంగా భారతావని కొనసాగుతుందని తెలిపారు. ఎన్ని మతాలున్నా,ఎన్ని కులాలున్నా, ఎన్ని ప్రాంతాలున్నా, ఎన్ని సంస్కృతులున్నా అందరూ కలిసి భారతీయులుగా చేసుకునే పండుగలు స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం అని ఆయన తెలిపారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గత పదవ తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలను సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి అందచేసి వారిని సత్కరించారు. ఎం.పి.పి పాఠశాలలలో నిర్వహించిన జెండా వందనం కార్యక్రమమం కోటవురట్ల మండలంలో ఘనంగా నిర్వహించగా, మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకలలో పాయకరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే గొల్ల బాబురావు, మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణరాజు జాతీయ జెండాను ఎగరవేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆవరణలో తహశీల్దార్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పంచాయితీ కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ సురేష్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ కాశీ విశ్వనాథరావు, అధ్యక్షులు, మండల నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు. కాలేజీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఎమ్మెల్యే గొల్ల బాబూరావు జెండాను ఎగురవేశారు. మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు ద్వితీయ సంవత్సరం టాపర్‌కు 10000 నగదు బహుమతిని, మొదటి సంవత్సరం టాపర్‌కు 5000 నగదు బహుమతిని అందించారు, ఉపాధ్యాయులు సిబ్బంది కూడా టాపర్‌లకు రూ.10వేల విలువైన నగదు బహుమతులు అందించారు. ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ, ఎంపీపీ, జడ్పీటీసీ, దత్తుడుబాబు, రాంబాబురాజు, సర్పంచ్, ఎంపీటీసీ, పీఎంసి చైర్మన్ అండ్ మెంబెర్స్ వివిధ క్రీడల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రభుత్వ హాస్పటల్‌లో ఘనంగా ఎంపి హెచ్‌ఒ ఆధ్వర్యంలో జెండాను ఎగరవేశారు.

## కేజీబీవీలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



కోటవురట్ల, ఆగస్టు 15, ప్రభాతవార్త

కోటవురట్ల కస్తూర్బా విద్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ డివి సూర్య నారాయణ రాజు పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు. కేజీబీవీ స్పెషలా ఫీసర్ సరిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పిల్లలు ప్రత్యేక గీతాలను ఆలపించారు. మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు చేతుల మీదగా వివిధ ఆట పాటలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయునులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీయుపి స్కూల్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



కోటవురట్ల, ఆగస్టు 15, ప్రభాతవార్త

రాట్నాలపాలెం గ్రామం ఎంపీ యుపి స్కూల్ నందు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్లా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ కాకర కొండబాబు చేతుల మీదగా జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ ఆటపాటలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్లా, స్కూల్ కమిటీ చైర్మన్ కాకర కొండబాబు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అన్నవరంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



కోటవురట్ల, ఆగస్టు 15, ప్రభాతవార్త

కోటవురట్ల మండలం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అన్నవరం గ్రామంలో స్థానిక ఉరవకొండపై జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అన్నవరం గ్రామ సర్పంచ్ అయ్యపురెడ్డి బాబ్జీ పాల్గొని జండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటపాటలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. పాలపర్తి సత్యానందం, బత్తి రామకృష్ణ, నల్లబిల్లి నీలవేణి, కాము జయరాజు, కాము సుజ్ఞాన కుమారి, పిల్లలు వేడుకలో పాల్గొన్నారు.

## కూనవరంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



కూనవరం, ఆగస్టు15, ప్రభాతవార్త

కూనవరం మండలంలో మంగళవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ విద్యాసంస్థలు, ప్రైవేటు విద్యాసంస్థలు, వాణిజ్య బ్యాంకులు, గ్రామ సచివాలయాలు, గ్రామపంచాయితీ కార్యాలయాలు, వివిధ కూడళ్లలో పతాకావిష్కరణలు జరిగాయి. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పాయం రంగమ్మ, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ హేమంత్, తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ జల్లి సత్యనారాయణ, మాంటేస్సోరి కాన్వెంట్లో ప్రిన్సిపాల్ విక్కీ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్, తదితర సంస్థల్లో ఈ పతాకావిష్కరణలు జరిగాయి. ఈ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాంటేస్సోరి విద్యార్థులు, తహశీల్దార్ కార్యాలయం వద్ద, స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద చేసిన విన్యాసాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. విశిష్ట సేవలందించిన అధికారులకు అవార్డులు గోదావరి వరదల సమయంలో విశిష్ట సేవలందించిన పలువురు అధికారులకు జిల్లా కేంద్రం పాడేరులో ఐ.టి.శాఖామంత్రి అమర్నాథ్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. స్థానిక తహశీల్దార్ అనసూయ, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ప్రేమ్ సాగర్, స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్, కూనవరం సచివాలయ కార్యదర్శి సురేష్, ఈ అవార్డులు అందుకున్నారు. అలాగే వివిధ శాఖలలో విశిష్ట సేవలందించిన ఉద్యోగులు కూడా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.



గొలుగొండ ఎస్ఐ ఎం. నారాయణరావు ఉత్తమ సేవా పురస్కార అవార్డు డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర చేతుల మీదుగా అందుకున్నారు. (గొలుగొండ, ప్రభాతవార్త)

## గిరిజన శాఖమంత్రి చేతుల మీదగా ఉత్తమ సేవ అవార్డు అందుకున్న సచివాలయ డిజిటల్ అసిస్టెంట్



కోటవురట్ల, ఆగస్టు 15, ప్రభాతవార్త

కోటవురట్ల మండలంలో సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న జీరెడ్డి సురేష్ నాయుడు డిజిటల్ అసిస్టెంట్‌కు గిరిజన శాఖ మంత్రి చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారు. అలాగే అమలకంటి రాజువెల్ఫేర్ అసిస్టెంట్ కూడా అవార్డు తీసుకున్నట్లు స్థానిక ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు తెలియజేశారు. ఈ అవార్డులు తీసుకున్న ఉద్యోగులను స్థానిక ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు అభినందించారు.

## ఏపిటిడబ్ల్యూఆర్ స్పోర్ట్స్ స్కూల్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



అరకులోయ, ఆగస్టు 15, ప్రభాతవార్త

అరకులోయ ఏపిటిడబ్ల్యూఆర్ స్పోర్ట్స్ స్కూల్లో మంగళవారం స్వాతంత్ర దినోత్సవ వేడుక వైభవంగా జరిగింది. దీనిలో భాగంగా స్పోర్ట్స్ స్కూల్ కమిటీ చైర్మన్ కొర్రా విజయ రాణి, ప్రిన్సిపల్ పివి ఎస్ఎన్ మూర్తి సంయుక్తంగా జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రతి ఒక్కరూ ఘనంగా నిర్వహించు కోవాలన్నారు. స్వాతంత్ర పోరాట యోధుల ఫలితమే నేటి స్వాతంత్ర దినోత్సవం వేడుకలను చెప్పారు. దేశ కీర్తి ప్రతిష్టలను పెంచేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని చెప్పారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందుకోవాలి



అరకులోయ, ఆగస్టు 15, ప్రభాతవార్త

విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి, ఉన్నత శిఖరాల ను అందుకోవాలని భారతీయ విజ్ఞాన కేంద్రం (బివికె) ప్రిన్సిపల్ ఆచార్యులు, వర్తక సంఘం అధ్యక్షులు కాపుగంటి కృష్ణారావు ఆకాంక్షించారు. మంగళ వారం స్థానిక బివికె పాఠశాల వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్, వర్తక సంఘం అధ్యక్షులు కాపుగంటి కృష్ణారావు జండా వందనంలో పాల్గొని మాట్లాడారు. దేశ ప్రతిష్టను పెంచేలా ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి, తోటి వారికి ఆదర్శంగా నిలవాలన్నారు. పాఠశాలలో పంద్రాగస్టు పరిష్కరించుకొని నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను, మెమెం టోలను అందజేశారు. ఇదిలా ఉండగా స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా చిన్నారులు వేసిన స్వాతంత్ర పోరాట యోధుల వేషధారణలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీఎస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



అరకులోయ, ఆగస్టు 15, ప్రభాతవార్త

ఆదివాసి పరిరక్షణ సమితి చైర్మన్ చట్టు మోహన్ ఆధ్వర్యంలో మంగళవారం అరకులోయలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. స్థానిక పాత్రికేయులతో కలిసి వేడుకల్లో పాల్గొన్న చట్టు మోహన్ స్వాతంత్ర దినోత్సవంను ఉద్దేశించి మాట్లాడారు. మహనీయుల పోరాట ఫలితంగా సాధించుకున్న స్వాతంత్ర దినోత్సవంను దేశ ప్రజలందరూ ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రజాస్వామ్య భారతదేశంలో భారతీయులందరూ ప్రేమానురాగాలతో, ఐకమత్యంతో కలిసి మెలిసి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అరకులోయ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆశ్ర ఆధ్వర్యంలో గిరిజనులకు రగ్గులు పంపిణీ ..ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



అరకులోయ, ఆగస్టు 15, ప్రభాతవార్త

స్వతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా సుమారు 300 మంది గిరిజన వృద్ధులకు స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ రగ్గులు పంపిణీ చేశారు. రణజిల్లెడ సమీపంలోని ఓ రిసార్ట్‌లో అడ్వకేట్స్ అసోసి యేషన్ పర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్నెస్ (ఆశ్ర) ఇంటర్నే షనల్ హెడ్ అడ్వకేట్స్ పి.రత్నరాజు, వ్యవస్థాపకులు అబిబ్ సుల్తాన్ అలీ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ గిరిజనులకు రగ్గులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజనులకు న్యాయపరంగా, సామాజికపరంగా సేవ చేయాలన్న సంకల్పంతో అడ్వకేట్స్ అసోసియేషన్ ఏర్పడడం సంతోషకరమని, ఇటువంటి సేవలు మరింతగా విస్తరించాలని ఆయన సూచించారు. అనంతరం అడ్వకేట్స్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణను ఘనంగా సత్కరించి, మెమొంటును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్ర సంస్థ ప్రతినిధులు, వైసిపి పార్టీ నాయకులు అరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కిలో రాజా రమేష్ బోస్, పద్మాపురం సర్పంచ్ పెట్టెలి సుస్మిత, పెట్టెలి శుక్ర, ముఖి సాంబయ్య, యాసీను తదితరులు పాల్గొన్నారు.

## దివీస్ లేబరేటరీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం



భీమునిపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త

స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్, చిప్పాడ వారు చుట్టుపక్కల ఉన్న తొమ్మిది గ్రామ పంచాయితీల్లో గల 25 స్కూళ్లలో ఆటల పోటీలు నిర్వహించి సుమారుగా 1,50,000 విలువ గల బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పంచాయితీలకి సంబంధించిన సర్పంచులు పాల్గొని వారి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. చిప్పాడ జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రిన్సిపల్ ఎం.వి.టి రత్నం మాట్లాడుతూ విద్యార్థులలో స్వాతంత్ర దినోత్సవంపై అవగాహన కల్పిస్తూ మాట్లాడారు. దివిస్ యాజమాన్యం వారు విద్యను ప్రోత్సహిస్తూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారు. అదేవిధంగా విద్యార్థులకు ఆట పోటీలు నిర్వహించి విజయతలైన వారికి బహుమతులు అందించిన్నారని అన్నారు. చిప్పాడ పంచాయితీ సర్పంచ్ వెంపాడ రమావతి మాట్లాడుతూ ఎంతోమంది ప్రాణత్యాగాలు చేసి స్వతంత్రం తీసుకురావడం వల్ల సంతోషంగా స్వేచ్ఛగా జీవిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్ పార్టీ లీడర్ వెంపాడ సూరిబాబు, పాఠశాల చైర్‌పర్సన్ కే.సత్య కామేశ్వరి, వార్డ్ మెంబర్స్, ఉపాధ్యాయులు, సిఎస్ఆర్ అధికారి ఈ.ఎస్.నాగరాజు, ప్రతినిధులు నరసింహరావు పాల్గొన్నారు.

## నమ్మివానిపేట సచివాలయంలో స్వాతంత్ర దినోత్సవం వేడుకలు



భీమునిపట్నం, ఆగస్టు15, ప్రభాతవార్త

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జి.వి.ఎం.సి. రెండవ వార్డు పరిధిలో ఉన్న అన్ని సచివాలయాలు కలిసి నమ్మివానిపేట సచివాలయంలో స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జి.వి.ఎం.సి 2వ వార్డు కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి హాజరై సచివాలయం సిబ్బంది అడ్మిన్‌లు, స్టాఫ్‌తో కలిసి జెండా వందనం కార్యక్రమం చేపట్టారు. చిన్నికుమారి లక్ష్మి మాట్లాడుతూ ఎంతో మంది మహానుభావులు స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని ప్రాణత్యాగాలు చేసి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించి మనకు అప్పగించారు. ఇలా సాధించిన స్వతంత్ర భారతదేశంను ప్రపంచ దేశాలలో అగ్రగామి దేశంగా నిర్మించడానికి మనమందరం కృషి చేయాలని ఆకాంక్షించారు. తెలుగుదేశం సీనియర్ నాయకులు, కార్యకర్తలు గాడు అప్పలనాయుడు, మాజీ కౌన్సిలర్ బడిగంట్ల నీలకంఠం, చేట్ల రమణ, బర్ల సూర్యనారాయణ, బర్ల రాయలు, చిల్ల అప్పలరెడ్డి (మాస్టర్), జీరు సత్యం, సరగడ గోపి, చిల్ల ఎర్రయ్య రెడ్డి, జీరు ఈశ్వరరావు, చిల్ల సూరి రెడ్డి, రిక్క సత్యవతి, నీలాపు త్రనాదు, ఎరుసు రాంబాబు, పూతి రవికుమారు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఎగిరిన జాతీయ జెండా



భీమునిపట్నం, ఆగస్టు15, ప్రభాతవార్త

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ 2వ వార్డు బ్యాంకోలనీ నందు గల ప్రభుత్వ పాఠశాలలో జాతీయ జెండాను ఎగరవేసిన వార్డు ఇన్‌చార్జి శిల్లా సరళ రాణి, జీవీఎంసీ 2వ వార్డు బ్యాంకోలనీ ప్రభుత్వ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డు ఇన్చార్జి శిల్లా సరళ రాణి కరుణాకర్ రెడ్డి విచ్చేసి జాతీయ జెండాని ఎగరవేసి, పిల్లలతో సరదాగా కాసేపు మాట్లాడుతూ స్కూలుకు సంబంధించి ఎటువంటి సమస్యలున్నా అన్ని విధాలుగా తోడుగా ఉంటామని మాట్లాడారు. మాజీ మంత్రి భీమిలి శాసనసభ్యులు అవంతి శ్రీనివాసరావు చెరువుతో స్కూలును మరింత అభివృద్ధి చెందుతుందని మాట్లాడారు. స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ తమ స్కూల్ విషయంలో ఎప్పుడు ఏ అవసరం అని పిలిచినా వెంటనే స్పందించే మీలాంటి వాళ్ళు ఎన్నటికీ మర్చిపోమని తెలిపారు. కరుణాకర్ రెడ్డి, సరళ రాణికి శాలువలతో సత్కరించారు.

## మహాత్మా మన్నించు.. పూటుగా మద్యం మాంసం విక్రయాలు

చోడవరం, ఆగస్టు 15, ప్రభాతవార్త

హింస అశాంతి చెల రేగకూడదన్న ఉద్దేశంతో స్వాతంత్ర దినోత్సవం రోజున మత్స్యమాంశాలు మద్యం విక్రయించడాన్ని నిషేధించారు. అయితే చోడవరం ప్రాంతంలో మాత్రం వీటి అమ్మకాలు యద యచ్ఛగా సాగిపోయయి. ఎవరూ పట్టించుకోకపోవడం విచారకరమంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరి నిర్లక్ష్యం ఎవరి అ లక్ష్యము తెలియదు కానీ దేశానికి స్వతంత్రం వచ్చిన రోజున కూడా వీటి గురించి పట్టించుకోకపోవడం చూస్తుంటే పరిస్థితి ఏ విధంగా దిగజారి పోతుందో అర్థం చేసుకోవచ్చు అంటున్నారు. ఉదయాడాది కూడా చోడవరంలో ఇదే పరిస్థితి నెలకొంది.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్న జెడ్పీటీసీ అనురాధ

మాడుగుల, ఆగస్టు 15, ప్రభాతవార్త



కే.కోటపాడు మండల పరిషత్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోటపాడు జెడ్పీటీసీ ఈర్ల అనురాధ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నా భూమి - నా దేశం కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ ప్రాంగణంలో మొక్కలను నాటరు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జగన్ మోహన్, స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని, వారి చిత్రపటాలకు పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ వి.విజయసాయిరెడ్డి ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు పార్టీ ముఖ్యనేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆ మహానుభావుల త్యాగాలను స్మరించుకున్నారు.

### విజయసాయిరెడ్డి మాట్లాడుతూ.. ఏమన్నారంటే...

భారతదేశానికి స్వంతంత్రం సిద్ధించి నేడు 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నాం చాలా సంతోషంగా గర్వంగా ఉంది ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే ఈరోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ ప్రజాస్వామ్యం ఆ త్యాగధనుల త్యాగాల్ని ఎన్నటికి మర్చిపోకూడదు మనకు సిద్ధించిన స్వాతంత్ర్యాన్ని పరిరక్షించిన స్వాతంత్ర్యన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు మీద ప్రతి రాజకీయ పార్టీ మీద ఉంటుంది మన సైన్యం ఆహర్నిధలు శ్రమిస్తూ మనకోసం సరిహద్దుల్లో కాపలావుంటూ మనల్ని ఎలా కాపాడుతుందో అదేరకంగా ప్రతి పౌరుడు దేశ భక్తితో దేశ సమగ్రతను దేశ సార్వభౌమత్వాన్ని కాపాడాలి దేశంలోని కొన్ని రాజకీయ పార్టీలు, రాష్ట్రంలోని ప్రధాన విపక్షం కూడా ఏర్పాటు వాదాన్ని ప్రోత్సహిస్తూ కొన్ని ఏర్పాటు వాద శక్తులను బలపర్చడం చాలా శోచనీయమైన విషయం అటువంటి విపక్షాల కుయుక్తల్ని కుంత్రాలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ముఖ్యంగా వైయస్ఆర్సీపీ మన పార్టీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దేశ సమగ్రతకు సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు అహర్నిశలు కృషి చేస్తారు. దేశభక్తి కలిగిన పార్టీ దేశం కోసం ఏదైన చేయడానికి వైయస్సార్సీపి ముందుంటుంది అసెంబ్లీలో కానీ పార్లమెంట్ లో గానీ దేశ సమగ్రతను కాపాడే అంశాల్లో వైయస్ఆర్‌సీపీ ముందుండి పోరాడుతుంది.

### ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ

స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్దిష్టమైన ఆలోచనతో పాటు ఒక ఎజెండాతో జరుపుకోవాలి దేశవా ్యప్తంగా 200ఏళ్లకు పైగా స్వతంత్ర్యం కోసం అనేక మంది మహానుభావులు స్వతంత్ర సమరయోధులు ఎంతో నిబద్ధతతో ఎనో ్న త్యాగాలుపోరాటాలు చేశారు 200 ఏళ్ల పోరాటం తర్వాత భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది ఏదైనా ఉద్యమం అనేది నెల రెండు నెలలో జరపడం చూస్తుంటాం స్వతంత్ర ఉద ్యమం 200 ఏళ్ల పాటు జరగడం అనేది చాలా అరుదైన సంఘటన యావత్ భారత్‌దేశ ప్రజానీకం అంతే ఏకమై 200 సంవత్సరాల పోరాటం చేసి పట్టుదలతో స్వాతంత్ర్యం సంపాదించుకున్నాము, మా దేశాన్ని మమ్మల్ని పరిపాలించుకోనివ్వండి అని సుదీర్ఘమైన పోరాటం చేశారు. ఏ దేశంలో కూడా ఇలాంటి పోరాటం జరగలేదు ఇది చాలా అరుదైన సంఘటన బ్రిటీష పాలన పోఆలిన స్వతంత్ర్య ఉద్యమాన్ని తీవ్రతరం చేసి ప్రజల్లోకి తీసుకెళ్లిన నాయకుడు మహాత్మా గాంధీ ఆయనకున్న విజ్ఞత పట్టుదలతో ఎంతోమంది శ్రేణుల్ని ప్రభావితం చేయగలిగాడు గాంధీతో పాటు జవహర్ లాల్ నెహ్రూ సర్దార్ వల్లభాయ్ పటేల్ , భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, సుబాష్ చంద్రబోస్ లాంటి ఎందరో మహానుభావులు ఈ ఉద్యమానికి నాయకత్వం వహించి ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసి దేశానికి స్వాతంత్ర్యం వచ్చేదాక ముందుండి నడిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ నందిగం సురేష్, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, పోతుల సునీత, కుంభా రవిబాబు, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్, వివిధ కార్పొరేషన్ చైర్మను పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐదు వ్యూహాలు అవలంబిస్తే ప్రపంచాన్ని భారతదేశం ముందుండి నడిపించగలదు

7వ పేజీ తరువాయి

సమస్యను సులువుగా అధిగమించవచ్చని,ఇందుకు ఆంధ్రప్రదేశ్ ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. రాష్ట్రం అప్పటి ప్రధానమంత్రి దివంగత అటల్‌బిహారీవాజ్‌పేయినదుల అనుసంధానంపై కమిటీనిఏర్పాటుచేశారని గుర్తుచసి మాజీ ముఖ్యమంత్రి, పట్టిసీమ ఎత్తిపోత పథకం ద్వారా రికార్డు సమయంలో గోదావరి,కృష్ణా అనుసంధానాన్ని అంధ్రప్రదేశ మాత్రమే పూర్తి చేయగలదని అన్నారు. నదుల అనుసంధానంచేపడితే కరువు పీడితరాయలసీమను పోతిరెడ్డి పాడు రెగ్యులేటర్ ద్వారా సారవంతమైన భూమిగా మారుస్తామని, అలాగే రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు కూడా సీజనల్‌గా వచ్చే పంటలన్నింటికి సాగునీరు అందించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఇక మూడో వ్యూహంలోకి వస్తే, దేశప్రగతిలో డిజిటల్ టెక్నాలజీ ఖచ్చితంగా ప్రధానపాత్ర పోషిస్తుందని చంద్రబాబు భావిస్తున్నారు. ఆధార్, బ్యాంకు ఖాతాలు, యూపిఐ, హెల్త్, వ్యాక్సిన్, మొబైల్‌ఫోన్లు ఈ రూపాయి వంటి డిజిటల్ ప్రజావసరాల వల్లదేశానికి ప్రయోజనం ఉందని గమనించిన టిడిపి అధిష్టానం డిజిటల్ ప్రజావసరాల వల్ల దేశానికి ప్రయోజనగం ఉందని గమనించిన టిడిపి అధిష్టానం డిజిటల్ టెక్నాలజీని అన్ని రంగాల్లోను తీసుకురావచ్చని అభిప్రాయపడింది. జీవితంలో. డ్రోన్లు, రోబోటిక్స్,క్వాంటం కంప్యూటింగ , ఇతరాలు వ్యవసాయం, ఆరోగ్యం, విద ్య, పాలన మరియు రవాణాతో సహా అన్ని రంగాలను పూర్తిగా మారుస్తాయని చంద్రబాబు అన్నారు. డీప్ టెక్నాలజీ ప్రధాన ప్రభావాన్ని చూపుతుంది. ఇది ఉత్పాదకత, సామర్థ్యాన్ని పెంచుతుంది. అయిలే ప్రతి ఒక్కరూ డిజిటల్ వస్తువులకు ప్రాప్యత కల్గి ఉంటారు. ప్రధానవ్యూహమైన పి-4 విషయానికి వస్తే, లక్ష్యాలను చేరుకోవడంలో జనాభా నిర్వహణ ప్రధాన పాత్ర పోషిస్తుందని చంద్రబాబునాయుడు విజన్ డాక్యుమెంట్‌లో వివరించారు. భారతదేశంలో ఆధారపడిన జనాభా కంటే శ్రామిక జనాభా ఎక్కువగా ఉందని గమనించిన మాజీ ముఖ్యమంత్రి, 15న నుంచి 59 సంవత్సరాల వయస్సు గల సంపాదన జనాభా వేగంగా తగ్గుతోందని, ప్రత్యేకించి కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అదేవయస్సులో జనాభా ఉందన్నారు. బీహార్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఈ సంఖ్య పెరుగుతుంది. వివిధ దేశాలు , భారతదేశంలోనివివిధ రాష్ట్రాల్లోని మధ్యస్థ వయస్సు, మరియు వృద్దుల జనాభా గణాంకాలను తెలియచేస్తూ, జనాభా ప్రతికూలతలను యూరప్, జపాన్ మరియు యునైటెడ్‌స్టేట్స్ ఎదుర్కొంటున్న సమస్యల నుండి దేశం నేర్చుకోవాలని చంద్రబాబునాయుడు అన్నారు. జనాభా డివిడెండ్‌ను కొనసాగించడానికి భారతదేశం జనాభానిర్వహించాలని మరియు దేశంలో 20-25ఏళ్ళ వయసులో పెద్ద జనాభా ఉన్నందున ఆది వెంటనే ప్రారంభించాలని ఆయన గట్టిగా భావిస్తున్నారు. వారసత్వ కుటుంబానికి మరియు దేశానికి ఆర్థిక మారడానికి వివిధ నైపుణ్యాలపై వారికి అవగాహన కల్పించుటతో,తద్వారా ప్రపంచ సమాజానికి సేవచేయడానికి అని చంద్రబాబు వివరించారు.ప్రజలు, పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్ పి-4గా పిలుస్తున్నాం, ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉన్న ఉత్తమ అవకాశాలను పొందేందుకు అధికారం ఇవ్వాలని శ్రీచంద్రబాబు అన్నారు. మాజీముఖ్యమంత్రి, ప్రతి కుటుంబానికి మూలధనాన్ని రేటెచేయబడాలి. సాంకేతికతను మరియు దాని దృష్టిని సుల్లుకొని, మధ్యస్థ, మరియు దీర్ఘకాలిక కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలి. ఇప్పటికే అమలులో ఉన్న సంక్షేమ పథకాలతోపాటు, ప్రభుత్వం నుండి మద్దతు అవసరం మరియు చివరికి పి-4 ప్రతి కుటుంబంలో ఆదాయం మరియు జీవన ప్రమాణాన్ని పెంచుతుంది. ఇది వివరిస్తూ పేదరికం లేని సమాజానికి సహాయపడుతుంది. శ్రీచంద్రబాబునాయుడు వివరించారు. వివరణ చివర, ఐదవ వ్యూహం గురించి,దేశ పౌరులు మరియు ప్రవాసభారతీయులు భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఉదాహరణగా ఎదగగలదనిఆకాంక్షను వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1.8 కోట్ల మంది భారతీయులను అతిపెద్ద డయాస్పోరా అని అభిప్రాయపడిన ఆయన, యుఎస్‌లో నివసిస్తున్న ప్రవాస భారతీయులు ప్రపంచంలోనే అత్యంత ధనవంతులని అన్నారు. తెలుగు ప్రజలు ఏ ప్రదేశానికి అయినా, సులభంగా వెళ్ళగలిగే గొప్ప ప్రయోజనం ఉందని, అందువల్ల భారతదేశం ప్రస్తుతం ఉన్న 1.8 కోట్ల నుండి 10 కోట్లకు చేరుకునేలా ప్రవాసులనులక్ష్యంగా చేసుకోవాలని చంద్రబాబునాయుడు అభిప్రాయపడ్డారు. అందువల్ల ప్రపంచవ్యాప్తంగా వారిపెట్టుబడులు కూడా భారీగా పెరుగుతాయని అన్నారు. దేశంలో తిరిగి పెట్టుబడులు పెట్టడానికి, పి-4లో పాల్గొనడానికి, అన్ని రంగాల్లో వారి మాతృభూమికి మద్దతు ఇవ్వడానికి వారిని నిర్దేశించాలి. భారతదేశం, ముఖ్యంగా తెలుగువారు ఖచ్చితంగా ప్రపంచవ్యాప్తంగా ఎదగాలని, దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా ఎదగాలని నారా చంద్రబాబునాయుడు ఆకాంక్షించారు.

## సమరయోధుల ప్రాణత్యాగం స్వాతంత్ర్య దినోత్సవం అంటున్న అవంతి

విశాఖపట్నం ఆగస్టు 15, ప్రభాతవార్త

77వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని భీమిలి నియోజకవర్గం ప్రతి పౌరులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. అమరవీరుల త్యాగ ఫలం మన దేశానికి స్వాతంత్ర్యం అంటున్నమాజీ మంత్రి. ఈకార్యక్రమంలో భాగంగా ఆయన నియోజకవర్గంలో ఉన్న పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేసి అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ సా ్వతంత్ర్య పండుగ నాలుగు జెండాలు కట్టి పైన పట్టి నాలుగు మాటలు మాట్లాడి మిఠాయిలు పంచుకొని కొని సంతోషంగా జరుపుకుంటున్నాం గాని ఆ రోజు వచ్చిన స్వాతంత్ర్యం రావడానికి ఎంతమంది ప్రాణాలు అర్పించారో గుర్తుంచుకోవాలి. బ్రిటిష్ సామ్రాజ్యం మన దేశానికి వ్యాపారంకోసం వచ్చి 200 సంవత్సరాల పాటు పరిపాలించారు. దేశ ప్రజలను బానిసలుగా చేసి వారి సొమ్మును దోచుకొని తిరిగి వారి దేశానికి తరలించారు. భారతమాత వీరులు వారి ప్రాణాలను అర్పించి మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడం జరిగిందని ప్రాణాలు అర్పించిన వీరులను మనం స్మరించుకోవాలి. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది కాని మనకు ఇంకా స్వాతంత్ర్యం రాలేదని చెప్పారు. జాతీయ జెండా పై భారతదేశ గౌరవం ప్రేమ భక్తి ఉండాలని చెప్పారు. మన సైనికులు సరిహద్దుల్లో ప్రాణాలు అర్పిస్తూ దేశాన్ని కాపాడుతున్నారు. వారి సేవలను గుర్తించి గౌరవించాలి. ప్రతి ఒక్కరూ మహనీయులు వేసిన బాటలో సాగి దేశ సౌభాగ్యానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం వైసిపి పార్టీ నాయకులు వార్డు ప్రెసిడెంట్లు వార్డు ఇంచార్జులు, పార్టీ అధ్యక్షులు మండలాల జెడ్పిటీసీ లు ఎంపిటీసీలు సర్పంచ్‌లు సచివాలయ కన్వీనర్లు గృహసారథులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయంలో జెండా వందనం చేసిన మాజీ మంత్రి గంటా

7వ పేజీ తరువాయి

ఎంతో మంది త్యాగధనుల త్యాగాలతో సమకూరిన స్వాతంత్ర్య ఫలాలను నేడు ప్రజలు అనుభవిస్తున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం టిడిపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం భారీ మెజారిటీతో విజయం సాధించే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయకత్వాన్ని బలపరచాలని ఆయన కోరారు. నగరం నలుమూలల ప్రజలు నిర్వహణలో సాగుతున్న వేడుకల్లో పలువురు సారథ్యం వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ గండి బాబ్జి, పల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## విజన్-2027 పాదయాత్రకు తరలివెళ్లిన డా.సుజాత బృందం

జగదాంబ, ఆగస్టు15, ప్రభాతవార్త



టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విజన్-2047 పాదయాత్ర ర్యాలీకి విశాఖ విచ్చేసిన సందర్భంగా 55వ వార్డు నుండి రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాత ఆధ్వర్యంలో 55వ వార్డు నుండి వార్డు నాయకులు, కార్యకర్తలు , అభిమానులు ర్యాలీగా ఆర్‌కెబీచ్‌కు తరలివెళ్ళారు.

## వాడవాడలా రెపరెపలాడిన జాతీయజెండా

కశింకోట ఆగస్టు15,ప్రభాతవార్త

77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో పంద్రాగస్టు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి.కశింకోట మండల పరిషత్‌లో ఎంపీపీ కలగా గున్నయ్యనాయుడు, తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దార్ జి.సత్యనారాయణ, పాఠశాలల్లో ప్రజాప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు,ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండా ఎగురవేసి స్వాతంత్ర్యం యొక్క విశిష్టతను వివరించారు.పాఠశాలల్లో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.

## ఉత్తమ సిడిపిఓ విజయకుమారి.. ఉత్తమ సర్వేయర్ సత్యనారాయణ మంత్రి అమర్నాథ్, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు

కొయ్యూరు, ఆగస్టు15, ప్రభాతవార్త



ఆగస్టు15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మండలానికిచెందిన పలువురు ఉత్తమఅధికారులు, ఉద్యోగులు 'ఉత్తమ' అవార్డులు అందుకున్నారు. ఇందులో భాగంగా ఉత్తమ సిడిపిఓగా కొయ్యూరు ఐసిడిఎస్‌సిడిపిఓ విజయకుమారి, ఉత్తమసర్వేయర్‌గా మండల డిప్యూటిసర్వేయర్ వి.సత్యనారాయణ ఉత్తమసర్వేయర్‌గా ఎంపికయ్యారు. వీరికి సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లాకేంద్రమైన పాడేరులో జరిగిన స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో మంత్రి అమర్నాథ్, జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్ చేతుల మీదుగా, పాడేరుఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి తదితర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల సమక్షంలో ఉత్తమ ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

## ఘనంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో వేడుకలు

కొయ్యూరు, ఆగస్టు15, ప్రభాతవార్త

దేశస్వాతంత్ర్యం కోసం సాగిన పోరాటాలు, ఆ పోరాటాలు అమరులైన వీరులగాథలే నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. సోమవారం మండలంలోని మండలపరిషత్, తహశీల్దార్, ఐసిడిఎస్, వెలుగు, ఎన్ఆర్ఇజిఎస్, జిసిసి, పిఏసిఎస్, వ్యవసాయ, పిహెచ్‌సిలు, వెటర్నరీ తదితర ప్రభుత్వ కార్యాలయాల్లోనూ, పలు గిరిజన సంక్షేమ, ఉన్నత,ప్రాథమికపాఠశాలలు, కెజిబివి, రాజేంద్రపాలెం సిద్ధార్థ పబ్లిక్‌స్కూలు, అలాగే గ్రామ సచివాలయాల్లోనూ, అంగనవాడి కేంద్రాల్లోనూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జాతీయజెండాను ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా వేర్వేరుచోట్ల జరిగిన వేడుకల్లో పలువురు వక్తలు మాట్లాడుతూ-ప్రతీఒక్కరూ విధిగా దేశభక్తిని కలిగియుండాలన్నారు. దేశనాయకుల జీవితగాధలను ఆదర్శంగా తీసుకుని, జీవితంలో సన్మార్గంవైపు పయనించడానికి ప్రయత్నిం చాలన్నారు. వేర్వేరుగా సాగిన ఈ వేడుకల్లో ఎంపిపి బడుగురమేష్, వైస్‌ఎంపిపి అప్పనవెంకటరమణ, వైసిపి మండలాధ్యక్షుడు జల్లిబాబులు, జెడ్పీటిసి వారానూకరాజు, మండల సచివాలయ కన్వీనర్ బండిసుధాకర్, పిఏసిఎస్ అధ్యక్షుడు సుమర్లసూరిబాబు, ఎంపిడిఓ లాలంసీతయ్య, తహశీల్దార్ తిరుమలరావు, వెలుగుఎపిఎం శ్రీనువాసరావు, ఎన్ఆర్ఇజిఎస్ ఎపిఓ రాజు, ఇఒపిఆర్డీ ఆర్‌పినాయుడు,పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వీఆర్వోలు, గ్రామ పంచాయితీ కార్యదర్శులు, సచివాలయసిబ్బంది, వాలంటీర్లు, గ్రామపెద్దలు పాల్గొన్నారు. విద్యార్థులు దేశభక్తిగీతాలతో అలరించారు. పలుపాఠశాలల్లో ఆటలు, పాటల పోటీల విజేతలకు బహుమతులు అందించారు.

## యు.చీడిపాలెం 'ఆశ్రమ'లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కొయ్యూరు, ఆగస్టు15, ప్రభాతవార్త

మండలంలోని అతిమారుమూల యు.చీడిపాలెం గిరిజనసంక్షేమ బాలుర ఆశ్రమపాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆటలు, పాటల పోటీల విజేతలకు వారి తల్లిదండ్రులచే బహుమతులు అందింపచేసారు. ఈ వేడుకల్లో హెచ్ఎం టి.నాగేశ్వరావు, డిప్యూటి వార్డెన్ మిరియాల రాజుబాబు, యు,చీడిపాలెం పిహెచ్‌సి వైద్యాధికారి డా.జయప్రకాష్, సర్పంచ్ దడాలరమేష్, జిపిస్కూలు హెచ్ఎం బాలకృష్ణ, విద్యాకమిటిచైర్మన్ చెల్లాయమ్మ, మాజీసర్పంచ్, ఉపాధ్యాయులు క్రిష్ట,తమ్మయ్య, కెఎల్ఎన్‌రావు, సుబ్బారావు, గ్రామపెద్దలు పాల్గొనగా, 5నుండి 8వ తరగతి వరకుగల విద్యార్థులకు డిప్యూటివార్డెన్ రాజుబాబు పెన్నులు, పెన్సిళ్లు, వాటర్‌బాటిళ్లు, స్కేళ్లు, కాంపెస్‌బాక్సులు అందించారు. వేడుకల్లో పాల్గొన్నప్రతీ ఒక్కరికి హెచ్ఎం,డిప్యూటివార్డెన్‌లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## 'గురుకులా'నికి అనిశెట్టి చిరంజీవి, శివరామరాజు గ్రైండర్లు వితరణ



కొయ్యూరు, ఆగస్టు15, ప్రభాతవార్త

'మంచిమనస్సుకు సేవాగుణమొక్కటే తెలుసు'అని నిరూపించారు ఆ దాతలు. గురుకులపాఠశాలలో గ్రైండర్లులేక, విద్యార్థులకు సమయానికి ఆహార పదార్థాలు అందించలేక గురుకుల పాఠశాల యాజమాన్యంపడుతున్న కష్టాన్ని, దానివలన పరోక్షకంగా విద్యార్థులకు జరుగుతున్న నష్టాన్ని తెలుసుకున్న ఆ నేతలు కాస్తా దాతలుగామారి రెండు గ్రైండర్లు ఉచితంగా అందించిన అరుదైన సంఘటనిది. కొయ్యూరు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వంటశాలలో ఆహారతయారీసామాగ్రి లేదు. దీనితో ప్రతిరోజూ విద్యార్థులకు సమయానికి అల్పాహారం,ఆహారం అందించడానికి వంటపనివారు ఇబ్బందిపడుతున్నారు. సమయానికి ఆహారం అందక విద్యార్థులు కూడా ఆకలితో ఎదురుచూడాల్సివచ్చేది. ఈ విషయాన్ని ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వైస్‌ప్రిన్సిపాల్ మోహన్, ఇతర సిబ్బంది ద్వారా తెలుసుకున్న టిడిపినేతలు, కోవిడ్-19 టీం పేరుతో సేవాకార్యక్రమాలు నిర్వహించే దాతలు అనిశెట్టిచిరంజీవి, బి.శివరామరాజు ముందుకొచ్చి తమ మంచి మనస్సును చాటుకున్నారు. పాఠశాలకు రెండు గ్రైండర్లు వితరణగా అందించారు. సాధారణంగా గ్రామాల్లో నేతలు సేవా కార్యక్రమాలు చేస్తే అది ఓట్లకోసమే అని కొట్టిపడేసే ప్రజలు, ఇప్పుడు పాఠశాలలో విద్యార్థులకు కలుగుతున్న అసౌకర్యంపట్ల స్పందించి, గ్రైండర్లును వితరణగా ఇచ్చిన దాతలు చిరంజీవి,శివరామరాజును చూసి శహభాష్ అంటున్నారు. పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్యదినోత్సవవేడుకల్లో పాఠశాలయాజమాన్యంతో కలిసి పాల్గొన్న అనిశెట్టిచిరంజీవి, శివరామరాజు పాఠశాల విద్యార్థులనుద్దేశించి ప్రసంగించి దేశభక్తిని పెంపొందించుకోవాలని కోరారు.

## అమరులు త్యాగఫలమే మన స్వేచ్ఛే జీవనం-తహశీల్దార్

మాకవరపాలెం, ఆగష్టు 15 ప్రభాతవార్త



ప్రజల స్వేచ్ఛాజీవనం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీరులను భారతజాతి అజన్మాంతం రుణపడి ఉంటుందని తహశీల్ధార్ ఎం.వి.ప్రసాద్ రావు అన్నారు. ఈమేరకు మంగళవారం 77వ స్వాతంత్ర్య ధినోత్సవం పురస్కరించుకొని మండలంలోని అన్ని కార్యాలయాల్లో త్రివర్ణపతాకం ఎగురవేసి స్వాతంత్ర్యం కోసం అసువులు భాపిన సమర వీరులకు నివాళి అర్పించారు. మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ అరుణశ్రీ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిపిపి రుత్తల సత్యన్నారాయణ జాతీయ పతాకం ఎగురవేశారు. రెవిన్యూ కార్యాలయ ప్రాంగణంలో తహశీల్ధార్ ఎం.వి.ప్రసాద్‌రావు జాతీయ పతాకాన్ని ఎగురవేయగా ప్రాదమిక అరోగ్యకేంద్రం వైద్యాధికారి శ్రీవిధ్య స్థానిక పోలీస్-స్టేషన్‌లో ఎస్సై.రామకృష్ణారావు విధ్యుత్ సబ-స్టేషన్‌ల్లో ఇంజనీర్ బాలకృష్ణ ముచ్చెన్నెల జెండారు ఎగురవేశారు. అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ సి.హెచ్. మోహన్‌రావు ఇమ్మానియేల్ విధ్యాసంస్థలు తామరంలో ఇమ్మానియేల్ అధినేత రెవ;కె.జీవన్‌రాయ్ జిల్లాపరిషత్ హైస్కూల్లో వైస్.ఎంపిపి రుత్తలలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్ధార్ శంకరరావు మండల వైఎస్సార్‌పార్టీ అధ్యక్షులు రుత్తల శ్రీనివాసు పెట్ల బద్రాచలం గొంతిన హరిబాబు పాల్గొన్నారు.


## వాగ్దేవిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జగదాంబ, ఆగస్టు15, ప్రభాతవార్త

అక్కయ్యపాలెం వాగ్దేవి పాఠశాలలో 77వ స్వాతంత్ర్య దినోత ్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అతిధిగా పాల్గొన్న ప్రముఖ ఆధ్యాత ్మకవేత్త ఎంవిరాజశేఖర్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ వేలాదిమందికి దేశభక్తిన్నిభోధించి స్వాతంత్ర్య సమరయోధులుగా మలచి దేవంకోసం నిలిచి ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధులు స్వాతంత్ర్యం సాధించడానికి కీలకపాత్ర పోషించారన్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ మహనీయులను ఆదర ్శంగా తీసుకోవాలన్నారు. పాఠశాల వైస్‌ప్రిన్సిపల్ ఎం.శ్రీలక్ష్మిశైలజ సారథ ్యంలో దేశభక్తితో ప్రదర్శించిన విద్యార్థుల సాసంబ్కుతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతి ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

రాజవొమ్మంగి, అగష్టు 15, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గ్రామ గ్రామాన ఘనంగా జరిగాయి. రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయంలో మండలపరిషత్ అధ్యక్షురాలు గోము వెంకటలక్ష్మి జాతీయ జెండాను ఎగురవేసారు. కార్యక్రమంలో యంపిడిఓ యల్.యాదగిరేశ్వరావు, మండల సొసైటీ అధ్యక్షులు శింగిరెడ్డి రామకృష్ణ, జిల్లా వైసిపి కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, వైస్‌యంపిపిలు సప్పా సత్య చంద్రరాణి, జుర్రా రాజేశ్వరి, యంపిటిసిలు కనిగిరి గంగదుర్గ, ఆవుగడ్డ నిర్మలాదేవి, సుంద్రు లోవలక్ష్మి, ఏపిఓ సురేష్‌కుమార్, యంఇఓలు కె.తాతబ్బాయిదొర, తూము సూరయ్యరెడ్డి, సిఆర్పీలు శ్రీనివాస్, విష్ణువర్ధన్, మంగరాజు, వైసిపి నేతలు జుర్రా జాన్‌బాబు, కనిగిరి వీరబాబు, చింతలపూడి వెంకటరమణ, ఉపాధిహామీ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. రాజవొమ్మంగి జిసిసి కార్యాలయంలో మేనేజర్ విజయలక్ష్మి, తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి, రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్‌లో అడిషినల్ ఎస్ఐ నాజ్‌కుమార్, అటవీశాఖ కార్యాలయంలో సెక్షన్ ఆఫీసరు రాము, జెడ్‌పి హైస్కూల్‌లో విద్యాకమిటీ చైర్మన్ చింతలపూడి వీరబాబు, రాజవొమ్మంగి ఐసిడియస్ కార్యాలయంలో సిడిపిఓ యల్.దేవమణి, విద్యుత్‌శాఖ కార్యాలయంలో ఇన్‌చార్జి ఏఇ సురేష్‌కుమార్, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గొల్లపూడి రమణిలు జాతీయ జెండాలను ఎగురవేశారు. తంటికొండ సచివాలయం వద్ద సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మి, జెడ్డంగి సచివాలయం వద్ద సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, జెడ్డంగి పిహెచ్‌సిలో డా.సుజి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ టి.రఘునాధరావు, జెడ్‌పి హైస్కూల్‌లో విద్యాకమిటీ చైర్మన్ ఆవురుపల్లి చక్రవేణి, గడుఒకుర్తి సచివాలయంలో సర్పంచ్ సవిరాల చంద్రుడు, చెరుకుంపాలెం సచివాలయంలో సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, దూసరపాములో సర్పంచ్ చీడి శివ, లబ్బర్తి వద్ద సర్పంచ్ సత్యవతి, గణిలక్ష్మి, అమీనాబాద్‌లో సర్పంచ్ కించు వెంకటలక్ష్మి, వాతంగిలో సర్పంచ్ బీమిరెడ్డి సుబ్బలక్ష్మి, లోదొడ్డిలో సర్పంచ్ లోతా రామారావు, చికిలింత సర్పంచ్ కోండ్ల సూరిబాబు, వంచంగిలో సర్పంచ్ కూంట్రు కాంతం, మారేడుబాకలో సర్పంచ్ తొంటా ఆదిరాజులు జాతీయ జెండాలను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ విశిష్టతపై కార్యక్రమాల్లో వివరించారు. అన్ని సచివాలయాల వద్ద సర్పంచులు, పాఠశాలల్లో చైర్మన్లు, కార్యాలయాల వద్ద అధికారులు జాతీయ జెండాలను ఎగురవేయడం జరిగింది. రాజవొమ్మంగి మంచాయతీ ముర్లవానిపాలెం నరగామ పాఠశాలలో చైర్మన్ వెలుగుల అర్జున్, గంగరాజు అధ్యక్షతన హెచ్ఎం రమణ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. అదే గ్రామానికి చెంది తంటికొండ సచివాలయ పశువైద్య సహాయకులు సోముల కిషోర్‌కుమార్ పుట్టినరోజు సంధర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులను కిషోర్‌కుమార్ పంపిణీ చేయడం జరిగింది.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కాకి గోవిందరెడ్డి

గాజువాక, ఆగష్టు15, ప్రభాతవార్త

జీవీఎంసీ 69వ వార్డు పరిధిలోని తుంగ్లాం, కాపు తుంగ్లాం, చుక్కవానిపాలెం, నాతయ్యపాలెం, షీలానగర్, హరిజనజగ్గయ్యపాలెం ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలో జరిగే జెండా వందనం కార్యక్రమానికి వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి హాజరయి పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, పాఠశాలల యాజమాన్యాలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

గాజువాక, ఆగష్టు15, ప్రభాతవార్త.

మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గాజువాక యూనిట్ ఆధ్వర్యంలో ఎల్‌వీ నగర్ స్వామి వివేకానంద ప్రధాన కూడలిలో జాతీయ పతాకావిష్కరణ చైర్మన్ దీనకొండ కృష్ణంరాజు, కమిటీ వారి సమక్షంలో జరిగింది.ానవతా గాజువాక కమిటీ పిల్లలు తదితర పెద్దలు పాల్గొని శాంతి ర్యాలీ చేపట్టారు. దేశ భక్తి గేయాలను, స్వాతం సంగ్రామ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. భావితరాలు మానవ్వంతో సమైక్యంగా శాంతిగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంవీ సుబ్బరాజు, బలివాడ సత్యారావు, వీఆర్‌కె రాజు, డీవీ ప్రసాద్‌రావు, దీనకొండ పావని, జీఎల్ నాయుడు, బాసంగి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## భెల్‌లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

గాజువాక, ఆగష్టు15, ప్రభాతవార్త

భెల్ హెచ్‌పీవీపీ విశాఖ యూనిట్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యూనిట్ జీఎం హెడ్ జితేంద్రరెడ్డి హాజరయి తొలుత గౌరవవందనం స్వీకరించారు. అనంతరం యూనిట్‌ను, కార్మికులనుద్దేశించి మాట్లాడారు.స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఆటల పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. సీనియర్ కార్మికుడు జీటీపీ ప్రకాశ్ చేతుల మీదుగా పతాకావిష్కరణ చేశారు. చిన్నారుల నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పలు యూనియన్‌ల నాయకులు, కార్మికులు, కార్మిక కుటుంబాలు పాల్గొన్నారు.

## హెచ్‌పీసీఎల్‌లో ఘనంగా 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

గాజువాక, ఆగష్టు15, ప్రభాతవార్త

పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న హెచ్‌పీసీఎల్ విశాఖ రిఫనరీ సంస్థలో 77వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఈడీ రతన్‌రాజ్ హాజరయి కార్మికులనుద్దేశించి మాట్లాడారు. సంస్థలో పని చేస్తున్న సీఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ వినోద్‌బిస్త్ చేతుల మీదుగా పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో అధికారులు కిరణ్‌కుమార్, పి.వీరభద్రరావు, ఆర్.రామకృష్ణ, పీఆర్వో కాళీ, సీజీఎంలు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## హిందూస్థాన్ షిప్‌యార్డులో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

గాజువాక, ఆగష్టు15, ప్రభాతవార్త

హిందూస్థాన్ షిప్‌యార్డులో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సీఎండీ హేమంత్ కాత్రీ హాజరయి తొలుత గౌరవ వందనం స్వీకరించి అనంతరం జెండా ఆవిష్కరించారు. కార్మికులను, కార్మిక కుటుంబాలనుద్దేశించి ప్రసంగించారు. స్వంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఆటల పోటీల్లో విజేతలకు ఆయన చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పలు యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## ములగాడ ఎమ్మార్వో కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

గాజువాక, ఆగష్టు15, ప్రభాతవార్త.

ములగాడ ఎమ్మార్వో కార్యాలయం వద్ద స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంనకు ముఖ్య అతిధిగా పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు హాజరయ్యారు. తొలుత పతాకావిష్కరణ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా ఆయన స్వతంత్ర సమరయోధులను స్మరించుకున్నారు. వారి అడుగు జాడల్లో నడిచి అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్వో వీరభద్రరావు, నాయకులు రామ్మోహన్‌నాయుడు, మజ్జి మాలినాయుడు, జోజిబాబు, ఎమ్మార్వో కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు డివిజన్ వ్యాప్తంగా ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

చింతూరు ఆగష్టు 15 ప్రభాతవార్త



చింతూరు డివిజన్‌లోని అన్ని ప్రాంతాల్లో పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు.1947ఆగస్టు15న తెల్లదొరల పాలన నుండి భరతమాతకు విముక్తి లభించింది.ఆ రోజు నుండి ప్రతి ఏడాది భారతీయులందరు దేశవ్యాప్తంగా పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు.అందులో భగంగా మంగళవారం ఈ వేడుకలను చింతూరు డివిజన్ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.చింతూరు ఐటిడిఎలో ప్రాజెక్టు అధికారి అందుబాటులో లేకపోవటంతో ఐటిడిఎ ఎపివో రాజ్‌కుమార్ జేండాను ఎగరవేశారు.ఈ కార్యక్రమానికి యస్.టి.కమీషన్ సభ్యులు ,చింతూరు జెడ్‌పిటిసి చిచ్చడి మురళి,యంపిపి అమల,సర్పంచ్ కారం కన్నారావు,వివిధ శాఖల అధికారులు,సిబ్బంది,విద్యార్థిని ,విద్యార్థులు పాల్గోన్నారు.

## చింతూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

చింతూరు ఆగష్టు15 ప్రభాతవార్త



చింతూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం స్వాతంత్రదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.చింతూరు పోలీసు స్టేషన్‌కు ఎదురుగా ఉన్న మహాత్మగాంధి విగ్రహం వద్ద జెండా పండుగను ఘనంగా నిర్వహంచారు.చింతూరు ప్రెస్ క్లబ్‌లో సీనియర్ సభ్యులు యంబి భాస్కరచారి జెండాను ఎగరవేశారు.ఈ కార్యక్రమములో సీనియర్ రిపోర్టర్ చదలవాడ విజయ్‌కుమార్,సినియర్ పాత్రికేయులు ,ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు యం.సత్యనారాయణ,చంటి,షౌకత్,శ్రీను,ప్రేమ్,ఈశ్వరచారి,రియాజ్,టింకు,జీవన్ తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

గొలుగొండ, ఆగస్టు 15, ప్రభాతవార్త

దేశం కోసం ఏంతోమంది వీరుల ప్రాణాలను త్యాగం చేసం మన దేశానికి నేడు స్వేచ్ఛా స్వాతంత్ర్యం అందించారని ఎంపిపి గజ్జలపు మణికుమారి, తహశీల్ధార్ జి అనందరావు అన్నారు. 77 స్వాతంత్ర్య వేడుకలు మండల పరిషత్, తహశీల్ధార్ కార్యాలయంతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయితీలు, పాఠశాలు,సచివాలయాల్లో సిబ్బంది జాతీయ జెండా ఏగురవేసి పండగలా నిర్వహించారు. బానిస సంకెళ్ళనుండి విముక్తిని పోంది నేడు అందుకుంటున్న స్వేచ్ఛ ద్వారా అందుతున్న సంక్షేమ ఫలాల వెనుక ఏంతోమంది ప్రాణత్యాగాల ఫలితం ఉందన్నారు. గాంధిజీ కలలు కన్న స్వారాజ్యం గ్రామాలు దేశానికి పట్టుకోమ్మలుగా నిలపాలని అరోజుల్లో అకాంక్షించారలని పలువురు అన్నారు. గొలుగొండ ఎస్ఐబి స్టేషన్‌లో సిఐ రాజారావు జెండా ఏగురవేసారు.27 గ్రామ పంచాయితీలల్లో సర్పంచ్‌లు జెండా ఏగురవేసారు. ఎంపిడిఓ ఎస్ డేవిడ్‌రాజ్,ఇఓపిఆర్‌డి రఘురాం,ఎఓ సత్యనారాయణమూర్తి, 7హైస్కూళ్ళ ప్రధాన ఉపాధ్యా యులు, స్కూలు కమిటీ చైర్మెన్‌లు,ప్రాధమిక పాఠశాలల ఉపాధ్యాయులు,సిచివాలయం సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది,గ్రామాల పెద్దలు వేడుకల్లో పాల్గోన్నారు. పాఠశాలల్లో నిర్వహించిన అటల పోటీల్లో విధ్యార్థుల బహుమతులు అందజేసారు.

## జిల్లాస్థాయి ప్రశంసలు పొందిన తహశీల్ధారు.. ఎస్ఐ

రాజవొమ్మంగి, అగష్టు 15, ప్రభాతవార్త

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు సిఏహెచ్ పాఠశాల ఆవరణలో జరిగిన వేడుకల్లో రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్నాద్, జిల్లాకలెక్టర్ చేతులు మీదుగా రాజవొమ్మంగి మండల తహశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి, రాజవొమ్మంగి రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ విఘ్నేష్, అమీనాబాద్ పంచాయతీ కార్యదర్శి (గ్రేడ్.6, డిజిటల్ అసిస్టెంట్) చెక్కా రమేష్ ప్రశంసాపత్రాలను అందుకున్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాద్, జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్, పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అభిషేక్ పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎస్పీ తుహిన్‌సిన్హా చేతులు మీదుగా రాజవొమ్మంగి ఎస్ఐ తొర్లపాటి గోపినరేంద్రప్రసాద్ జిల్లా ఉత్తమ సేవా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల బాటలో పయనించాలి

జగదాంబ, ఆగస్టు15, ప్రభాతవార్త

హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ నేత మంత్రి శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా దామోదర సంజీవయ్య యూనివర్శిటి మాజీ ఉపకులపతి ఆచార్య వై.సత్యనారాయణ పాల్గొన్నారు. ముందుగా ఆయన జాతీయజెండాను ఎగురవేసి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు చూపిన బాటలో పయనించాలనిపిలుపునిచ్చారు. తాము నిరంతరం మానవ హక్కుల పరిరక్షణకు పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ రమణ, కె.రవికుమార్, డాక్టర్ వాసవి,విస్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బిసి సంఘం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జగదాంబ, ఆగస్టు15, ప్రభాతవార్త

జాతీయ బిసి సంక్షేమ సంఘం విశాఖ జిల్లా యువజన విభాగం ఆధ్వ్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం గనంగానిర్వహించారు. జాతీయ బిసి సంఘం అధ్యక్షుడు ఉదండరావు వెంకటగిరి ఆధ్వర్యంలో మురళీనగర్ తెన్నేటి విశ్వనాధంపార్కులో జరిగిన కార్యక్రమంలో ముఖ ్య అతిధులుగా జాతీయ బిసి సంక్షేమ సంఘం విశాఖ జిల్లా అధ్యక్షుడు డబ్బీరు కుమారస్వామి తెన్నేటినగర్ కాలనీ ప్రెసిడెంట్ నంబాల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం నాయకులు పివి సన్యాసిరావు, ఎన్.సంతోష్‌కుమార్,ఎన్.వెంకటేష్, కె.సాయికుమార్, వి.సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగాలు మరువలేనివి

జగదాంబ, ఆగస్టు15, ప్రభాతవార్త

మహనీయుల త్యాగాలు మరువలేనివని పబ్లిక్ అండ్ పోలీస్ అసోసియేషన్ ఫర్ స్టేట్ చిల్డ్రన్ (పాపాహోం) ప్రాంగణంలో జరిగిన స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిధిగా పాల్గొన్న విశ్రాంత ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కె.లక్ష్మణ్ మోహన్ పేర్కొన్నారు. స్వాతంత్ర్యంను సాధించడంలో మహనీయుల త్యాగాలను మరువరాదన్నారు. గౌరవ అతిధిగా విచ్చేసిన విశ్రాంత జిఆల్లజడ్జి ఎస్.నరసింహారావు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ స్వాతంత్రయ సముపార్జనలో ఎందరో మహనీయులు త్యాగధనులు తమ ప్రాణాలను సైతనం ఫణంగా పెట్టి నిస్వార్థమైన సేవలందించారన్నారు.అతిధుల చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులందచేసారు.ఈ కార్యక్రమంలో పాపాహోమ్ అధ్యక్షులు డి.సూర్యప్రకాశరావు, కార్యదర్శి టి.హేమచందర్, కోశాధికారి రమేష్‌చంద్‌జన్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి.రాజశేఖర్,పి.వెంకటేశ్వరరావు, కృషా ఆరావుఆచారి, పాపాహోం కార ్యవర్గసభ్యులు, విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

యలమంచిలి, ఆగస్టు 15, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో స్వతంత్ర దినోత్సవ సందర్భంగా మంగళవారం ప్రభుత్వ కార్యాలయాలు వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వతంత్ర దినోత్సవం వేడుకలను ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ యలమంచిలి మున్సిపల్ చైర్పర్సన్ రామాకుమారి ఎంపీపీ బోదుపు గోవింద్ ఘనంగా నిర్వహించారు. మంగళవారం పట్టణంలో ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు జెండా వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎండిఓ ఆఫీస్ కార్యాలయంలో తహశీల్దార్ కార్యాలయంలో మున్సిపల్ కార్యాలయాల్లో జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమణమూర్తి రాజు మాట్లాడుతూ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా స్వతంత్రం కోసం పోరాడిన స్వతంత్ర సమరయోధులు గురించి వారి కష్టార్జితమే వారు పోరాడిన ప్రతిఫలమే మనం అనుభవిస్తున్నామని వారి త్యాగాలకు గుర్తింపుగా స్వాతంత్రం వచ్చిన గుర్తింపు సందర్భంగా వారిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు గుప్త, తహశీల్దార్ రాణి అమ్మాజీ, మున్సిపల్ కమిషనర్ వీరయ్య టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస రావు, ఆర్వో నీలిమ ఎంపీడీవో అప్పలనాయుడు కౌన్సిలర్లు వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు దొర మండల అధ్యక్షుడు కొల్లి త్రినాథ్ వైఎస్ఆర్సిపి నాయకులు డాక్టర్ త్రినాథ్ శేఖర్ గోపి రెవెన్యూ అధికారులు మండల పరిషత్ అధికారులు ఎంఈఓ, మున్సిపల్ సిబ్బంది సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



యలమంచిలి, ఆగస్టు 15, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో బాలిక ఉన్నత పాఠశాలలో స్వతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునిసిపల్ చైర్పర్సన్ రమాకుమారి ఎంపీపీ బోదుపు గోవింద్ పాల్గొన్నారు. మంగళవారం బాలిక ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో స్కూల్ కమిటీ చైర్మన్ గంధం శివ పతాకావిష్కరణ చేశారు. అనంతరం పదవ తరగతిలో సాధించిన విద్యార్థులకు అవార్డులను ప్రధానం చేశారు అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి మాట్లాడుతూనే మనం ఇంత స్వేచ్ఛగా బతుకు తున్నామని అన్నారు వారి అడుగుజాడల్లో అందరూ నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు పట్టణ వైసిపి అధ్యక్షుల దొర ఎంఈఓ బాలిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థిని పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ జెండా పండుగ

యలమంచిలి, ఆగస్టు 15, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ది కొక్కరాపల్లి పిఎసిఎస్ కార్యాలయం ఆవరణలో స్వతంత్ర దినోత్సవ సందర్భంగా సంఘ చైర్పర్సన్ నల్లగొండ బాబు జాతీయ జెండా ఎగరవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు పందిరి రాంబాబు ఎర్రంశెట్టి చిన్నబ్బాయి మున్సిపల్ కౌన్సిలర్లు కొరుబిల్లి శీను మైచర్ల కిరణ్ ఇరుగుల గణేష్ సంఘ సీఈవో పిల్ల మహాలక్ష్మి నాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏటికొప్పాక హైస్కూల్ ఆవరణలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



యలమంచిలి, ఆగస్టు 15, ప్రభాతవార్త

యలమంచిలి మండలం ఏటికొప్పాక హైస్కూల్ ఆవరణలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి సంధ్యా రాము, సర్పంచ్ బజంత్రీల లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పిటిసి సంధ్యారామం జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సంధ్యారామం మండల స్థాయిలో ప్రథమ స్థానం నిలిచిన విద్యార్థిని దేవరపల్లి తేజస్విని వెంకట దుర్గా భవానికి హైస్కూల్ చైర్మన్ దేవరపల్లి రమణ రూ.5వేలు నగదు ప్రకటించారు. రిటైర్డ్ టీచర్ హరినాథ్ రూ.5వేలు నగదు ప్రకటించారు. అనంతరం ఆదినారాయణ చేతులమీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి సంజీవరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇదే విధంగా మండల స్థాయిలో మంచి ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ ముఖ్య నాయకులు ప్రతాప్ బాబు కన్వీనర్ ఇన్‌చార్జ్ దేశం వాసు గ్రామ ఉపసర్పంచ్ కర్రీ సింహాచలం కన్వీనర్ రమణ ఆనం వెంకట్రావు హై స్కూల్ చైర్మన్ దేవరాపల్లి రమణ ఎంపీపీ స్కూల్ చైర్మన్ మల్లేటి ప్రసాద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ పాఠశాల ఉపాధ్యాయులు స్కూల్ కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.



## కనుల పండువగా స్వాతంత్ర దినోత్సవం

యలమంచిలి, ఆగస్టు 15, ప్రభాతవార్త

స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవం కనుల పండుగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హృషికేశ్ దాస్ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది స్వాతంత్ర సమరయోధుల త్యాగఫలంగా మనకు స్వాతంత్రం సిద్ధించిందని తెలియజేశారు. విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. పిరమిడ్ విన్యాసంతో విద్యార్థులు అందర్నీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి డీన్ దత్తు, అసిస్టెంట్ డీన్ శ్రీనివాసరావు, ఏవో ప్రకాష్, ప్రైమరీ ఇన్‌చార్జ్ శ్రీలక్ష్మి, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ శాంతి, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు



యలమంచిలి, ఆగస్టు 15, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం వద్ద స్వతంత్ర దినోత్సవ సందర్భంగా యలమంచిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గఫూర్ జండా ఎగురవేశారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గఫూర్ మాట్లాడుతూ స్వతంత్రం కోసం పోరాడిన స్వతంత్ర సమరయోధుల త్యాగాలను మరో లేనివని అన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్ళు, చాక్లెట్లను పంచారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై సన్నీ బాబు సర్కిల్ కార్యాలయ సిబ్బంది రూరల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

యలమంచిలి, ఆగస్టు 15, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న కమిషనర్ (ఎఫ్ఏసి) డిఈ ఉత్తమ ఇంజనీరింగ్ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి జగన్నాథ్ మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. యలమంచిలి మున్సిపాలిటీలో డివిజనల్ ఇంజనీరింగా మంచి ప్రతిభను కనిపెట్టినందుకు సకాలంలో పనులను పూర్తి చేసినందుకు గాను గతంలో కూడా ఇదే మాదిరిగా విధులు పట్ల అంకితభావంతో పనిచేసినందుకు గాను ప్రభుత్వం నుంచి ఉత్తమ ఇంజనీరింగ్ అవార్డు వీరయ్య పొందారు. అవార్డు అందుకున్న వీరయ్యకు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది అధికారులు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## విలువల సహిత విద్య విశిష్టమైనది



మాధవధార, ఆగస్టు 15, ప్రభాతవార్త

మానవతా విలువలతో కూడిన ఆధునిక విద్యా విధానమే విశిష్టమైనదని, తద్వారా సమానతకి, దేశానికి ఎంతో మేలు జరుగుతుందని, విద్యార్థులను ఆ దిశగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ జనశిక్షణ సంస్థాన్ చైర్మన్ సి.అచ్యుత రామరాజు ఉద్బోధించారు. స్థానిక బాలభానుల విద్యాలయ వైభవోపేతంగా నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి పిమ్మట సందేశమిచ్చారు. మాస్టర్ ఎక్కిరాల కృష్ణమాచార్య (మాస్టర్ ఇ.కె) వంటి మహాత్ముల ఆశీర్వచనం విద్యార్థులకు లభించడం అదృష్టంగా భావించాలన్నారు. ఆధునిక విద్యతోపాటు బాలబాలికలకు సంస్కారాన్ని నేర్పుతున్న విద్యాలయ యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను కృషిని రామరాజు ప్రశంసించారు. సభకు అధ్యక్షత వహించిన జగద్గురు పీఠం డైరెక్టర్ చింతలపాటి సత్యదేవ్ ప్రసంగిస్తూ మానవ జీవితంలో విద్యార్థి దశ ముఖ్యమైనది, కనుక తల్లిదండ్రుల సంరక్షణ, విద్యాలయాలలో నేర్పే విద్య బుద్ధులు గురుశరణమైనని హితవు చెప్పారు. బాలభానుల విద్యాలయ పూర్వ అధ్యక్షులైన మాస్టర్ కె.పార్వతీకుమార్ ఈ విద్యాలయ పురోభివృద్ధికి ఎంతో తోడ్పడ్డారని ఆయన అన్నారు. ఈ ఉత్సవ సభలో బాలభాను కార్యనిర్వాహక సభ్యులు వారణాసి పార్వతి, ప్రిన్సిపాల్ ఎస్.వి. శుభశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ టి.మనో రమణి కూడా ప్రసంగించారు. బాలభానులు ఆలపించిన దేశభక్తిగీతాలు, హృద్యంగా సాగాయి. వివిధ రంగాలలో ప్రతిభ కనబరచిన బాలబాలికలకు ఈ కార్యక్రమంలో అతిథులు పారితోషికాలు అందజేశారు. ఈ ఉత్సవ నిర్వహణకు ఫిజికల్ డైరెక్టర్ బి.వి.రమణారావు, మేడూరి లక్ష్మి, విద్యాలయ సిబ్బంది సహకరించారు.

## ఉత్తమ సేవా అవార్డు అందుకున్న ఎస్ఐ కెవి నాగార్జున

### ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, అల్లూరి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా చేతుల మీదుగా అవార్డు అందుకున్న నాగార్జున -ఐటీ మినిస్టర్ గుడివాడ అమర్నాథ్ ప్రశంసల వెల్లువ



దేవీపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పాడేరులో పోలీస్ పెరేడ్ మైదానంలో మంగళవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పలువురు పోలీస్ సిబ్బంది సేవలను గుర్తించి వారికి అవార్డులు అందజేశారు. దేవీపట్నం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ కెవి నాగార్జున ముందుచూపు ఆలోచనలతో దేవీపట్నం మండల ప్రజలను ఆకర్షిస్తూ ఇదివరకు జరిగిన కొంటె క్రైమ్ రేటును తగ్గిస్తూ వారం రోజుల క్రితం మండలంలో భారీ దొంగతనాన్ని 24గం.లో ఛేదించి సుమారు పది లక్షల రూపాయల సొత్తును రికవరీ చేసి ఆయన పై అధికారులల్లో ఇటు ప్రజల్లోనూ మంచి గుర్తింపు పేరు తెచ్చుకొన్న ఎస్సై నాగార్జునకు గుడివాడ అమర్నాథ్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా చేతుల మీదుగా అవార్డు స్వీకరించారు. దీనిపై సహచర సిబ్బంది నుండి, దేవీపట్నం ప్రజల తరఫునుంచి అభినందనలు వెల్లువెత్తాయి. ఎస్ఐ కెవి నాగార్జున మాట్లాడుతూ ప్రజలకు మంచి చేయడమే తన ముఖ్యఉద్దేశమని అలాగే నాకు అభినందనలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని ఆయన అన్నారు.

## సీతంలో ఘనంగా జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మాధవధార, ఆగస్టు 15, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో పలువురు ప్రముఖులు, పాత్రికేయులు, కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీలక్ష్మి, బొత్స పూజిత, కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎన్‌సిసి కెప్టెన్ మీసాల సత్యవేణి, లెఫ్టినెంట్ మజ్జి వరలక్ష్మి, ఉదయ్ కిరణ్, సత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సాయిదేవ మణి, సీతం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి ల సమక్షంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం జరుపబడినది. తమ తమ విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలందించిన నలుగురు ప్రముఖులను ఆహ్వానించి సత్కరించడం ఈ ఉత్సవంలో విశేష విషయం. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీలక్ష్మి మనమంతా వసుధైక కుటుంబకం అనే నినాదంతో మన తల్లిదండ్రులనూ, గురువులనూ, పెద్దలనూ గౌరవిస్తూ భారత దేశాన్ని అగ్రగామిగా నిలబెట్టాలని ఆమె అన్నారు. తదుపరి ప్రముఖ హరికథా కళాకారిణి తాళ్ళ నిర్మలను దుశ్శాలువాతో సత్కరించారు. సీతం ఇంజనీరింగ్ కళాశాల ఎప్పుడూ కళలను ప్రోత్సహిస్తున్నదని ఈ సత్కారం తనకు చిరస్మరణీయమని నిర్మల తన హర్షం వ్యక్తం చేశారు. ప్రముఖ పాత్రికేయుడు, పవర్ పత్రిక సంపాదకులు పి.అప్పారావు తనకు జరిగిన సత్కారానికి స్పందిస్తూ సీతం కళాశాల జర్నలిజంకు, పాత్రికేయులుకు ఎప్పుడూ తన మద్దతు ఇస్తూ ఉంటుందని అన్నారు. తన విధి నిర్వహణలో ఉత్తమ కార్యదీక్ష ప్రదర్శించిన హెడ్ కానిస్టేబుల్ కె.కృష్ణమూర్తి తన ఉపన్యాసంలో తల్లిదండ్రులను గౌరవించడం, సమయ పాలన, దేశభక్తి వంటి లక్షణాలను విద్యార్ధి దశనుంచే అలవర్చుకోవాలని పేర్కొన్నారు. సినిమా దర్శకులు కాదూరి రమేష్ సీతమ్ కళాశాల సినిమా రంగానికి కూడా ఎంతో ప్రోత్సాహం అందింస్తోందనీ తనకు జరిగిన సత్కారం సినిమా రంగమునకు జరిగినదేననీ అన్నారు. ఈ కార్యక్రమం ఇంత వైభోగంగా జరగడం పట్లతన హర్షం వ్యక్తం చేశారు. అందరూ దేశాభివృద్ధికి పాటు పడాలని, పెద్దలనూ స్త్రీలనూ గౌరవించాలనీ కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణరావు పేర్కొన్నారు. దేశభక్తితో కార్యక్రమం అద్భుతంగా జరిపించినందుకు కళాశాల చైర్మన్ బొత్స సత్యనారాయణ అభినందనలు తెలిపుతూ సందేశాలు పంపారు.

## ఘనంగా స్వతంత్ర దినోత్సవం



మాధవధార, ఆగస్టు 15, ప్రభాతవార్త

భారత స్వతంత్ర దినోత్సవ సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ ఏ.మల్లికార్జున రావు విశాఖపట్నం పోలీస్ కమిషనర్ త్రివిక్రమ్ వర్మ, జిల్లా మంత్రి రాష్ట్ర ఆరోగ్య శాఖ మాచిరాలు విడుదల రజిని చేతుల మీదుగా రవాణా శాఖ విశాఖపట్నం డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ జి.సి.రాజారత్నం, జె.రామ్‌కుమార్ ఆర్టిఓ ఐ/సి, ఐ.మాధవి, వై.లలిత, కోటేశ్వరరావు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఎస్.రామగోపాల్-సీనియర్ అసిస్టెంట్, మల్లికా అక్తర్-జూనియర్ అసిస్టెంట్ పురస్కారాన్ని అందుకున్నారు.



## ఘనంగా పతాకావిష్కరణ

మాధవధార, ఆగస్టు 15, ప్రభాతవార్త

స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మహానగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల కే కాలనీ 49వ వార్డు నందు వార్డ్ కార్పొరేటర్ అల్లు శంకర్రావు పూర్వ ప్రధానోపాధ్యాయులు ఏఎస్ నాయుడు అతిథులుగా పాల్గొనడం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కుమారి పతాకావిష్కరణ చేశారు. అనంతరం కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగిస్తూ భావి భారత పౌరులుగా ఎదగాల్సిన విద్యార్థులు గురువులు చెప్పిన మాట ప్రకారం మెలుగుతూ తద్వారా మంచి పౌరులుగా ఎదగాలని అందుకు పాఠశాల నుండే స్థాయి నుండి ఆ రకమైన అలవాట్లను అలవర్చుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు ఏఎస్ నాయుడు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి దేశంలో అమృత ఉత్సవాలు జరుపుకుంటున్న ఈ సందర్భంలో ఈ మధ్యకాలంలో మణిపూర్‌లో జరిగిన సంఘటనలు లాంటివి చాలా దురదృష్టకరమని అటువంటి సంఘటనలు స్వతంత్ర భారతిలో తిరిగి ఎప్పుడూ జరగకుండా ఉండాలని ఆ వైపుగా విద్యార్థులుగా ఉన్న వారు ప్రణాళికాయుతంగా చక్కని సమాజం కోసం పాటుపడాలని కోరారు. స్వతంత్రోద్యమ స్ఫూర్తిని అందజేస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయుని సాయిలక్ష్మి, దేవుడు శ్రీయ కృష్ణారావు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సబ్జెక్టుల వారి హైయెస్ట్ మార్కులను సంపాదిం చుకున్న ఎస్ఎస్సి విద్యార్థిలకు ఆయా ఉపాధ్యాయులు స్పాన్సర్ చేసిన నగదు బహుమతులను శంకర్ రావు ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమాన్ని సీఎం తినాధ, కే.కిరణ్ కుమార్, సమన్వయపర్చుగా ప్రాథ మిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని అరుణ, శ్రీనివాసరావు జయ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మాధవధార, ఆగస్టు 15, ప్రభాతవార్త

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉప రవాణా కమిషనర్ వారి కార్యాలయంలో డిటిసి రాజారత్నం జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓ ఆర్‌సిహెచ్ శ్రీనివాస్, మోటారు వాహన తనిఖీ దారులు, సహాయక మోటారు వాహన తనిఖీ దారులు, కార్యాలయ సిబ్బంది, హెూంగార్డులు పాల్గొన్నారు.

## మోతుగూడెంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుక



మోతుగుడెం, ఆగస్టు 15, ప్రభాతవార్త


లోయరు సీలేరు జలవిద్యుత్ ప్రాజెక్టులో వున్న మోతుగూడెంలో ఏ.పి జెన్‌కో సంస్థకు చెందిన ఐయన్టియూసి 327 కార్మిక సంఘం కార్యాలయం ప్రాంగణంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకను నాయకులు కార్మికులు జరుపుకున్నారు. రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఆర్‌వి. రమణ పోల్లురులో బి.చం టిబాబు ఫోర్‌మెన్ వారి చేతుల మీదగా జెండా ఆవిష్కరణ జరిగింది. రీజనల్ సెక్రెటరీ పి.ఆనంద బాబు కే.రామ కృష్ణ, బ్రాంచ్ ప్రెసిడెంట్ పి.శ్రీను, బ్రాంచ్ సెక్రటరీ టి.దుర్గా ప్రసాద్, యు.ఏ.పి.శర్మ, డి.శ్రీను జి.శ్రీను, ఎం.పాండ్యన్, రాములు ఎర్రయ్య, సత్తిబాబు, భగవాన్, రాంప్రసాద్, వెంక టేశ్వరరావు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



చింతూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వాతంత్ర దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత స్వాతంత్రం కోసం ప్రాణ త్యాగం చేసిన స్వాతంత్ర సమర యోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.రత్న మాణిక్యం త్రివర్ణ పతకాన్ని ఎగుర వేసి కార్యక్రమంను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎందరో త్యాగ ధనుల పోరాట ఫలితం మన ఈ స్వాతంత్ర్యం అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్ళు గడుస్తున్నా మన దేశం ఇంకా ఎన్నో సవాళ్ళను ఎదురుకుంటుందని నేటి యువత స్వాతంత్ర్య వీరుల స్ఫూర్తితో మంచిగా చదువుకొని వారి వారి రంగాల్లో రాణించి దేశం అభివృద్ధికి పాటు పడాలని పిలుపునిచ్చారు. ఇతర అధ్యాపకులు విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ విశిష్టతను వివరించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జి.వెంకట్రావు, డా.వై.పద్మ, ఎస్.అప్పనమ్మ, కె.శకుంతల, జి.హారతి, కె.శైలజ, ఎం.నాగ మోహనరావు, శీనయ్య, ఎస్.నాయుడు సి.హెచ్. రాజబాబు, కె.శ్రీలక్ష్మి, ఆర్.మౌనిక, గౌతమీ, సాయి కుమార్, తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




## వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా..

ఎటపాక, ఆగస్టు 15, ప్రభాతవార్త

గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల వ్యాప్తంగా వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రవేట్, స్వచ్ఛంద సేవ సంస్థ కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశ గొప్పతనం దేశ స్వాతంత్ర్యం గురించి విద్యార్థులకు వివరించారు. మహాత్ముల త్యాలగ ఫలితమే ఈ దేశ స్వాతంత్రం అని అటువంటి వారి గొప్పతనం గురించి ఎప్పుడు గుర్తుంచుకోవాలని అన్నారు. అలాగే భావిభారత పౌరులుగా మీరు దేశానికి కీర్తి ప్రతిష్టలతో పాటు దేశానికి గొప్ప సేవలు అందించాలని అన్నారు. డా.బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. యువత సన్మార్గంలో నడవాలని చెడు మార్గాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం ప్రధాన రహదారి విస్తరణపై అపోహలు వద్దు : నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్



నర్సీపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త

నర్సీపట్నం ప్రధాన రహదారి విస్తరణపై అపో హలు వద్దని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కోరారు. మంగళవారం స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తహశీల్దార్ కార్యాలయం జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ భవిష్యత్ తరాల కోసం నర్సీపట్నం ప్రధాన రోడ్డు విస్తరణ జరిగి తీరుతుందన్నారు. అవసరమైతే భూసేకరణ చేసి విస్తరణ చేపడతామన్నారు. విస్తరణకు అంగీకరించిన భవన యాజమానులు, వ్యాపారస్తులతో ఈ నెల 17న సమావేశం ఏర్పాటు చేయనున్నామన్నారు. రోడ్డు విస్తరణ ఆపాలని హై కోర్టు ఎక్కడా చెప్పలేదన్నారు. రోడ్డు విస్తరణ చేపట్టినట్లు అయితే ఒప్పించి పిడిఆర్ బాండ్లు ఇవ్వాలని, లేదా స్థలాలు కేటాయించాలని మాత్రమే చెప్పిందన్నారు. ఇప్పటికే ప్రతి భవన యాజమానులను కలిసి పిడిఆర్ బాండ్ల వల్ల కలిగే ఉపయోగాలను వివరించడంతో సుమారు 100 మంది. భవన యాజమానులు అంగీకరించారన్నారు. వారందరికి చేతులెత్తి దండం పెడుతున్నానన్నారు. రోడ్ల విస్తరణపై రకరకాల అపోహలు వస్తున్నాయని, వాటిని ఎవరూ పట్టించుకోవద్దన్నారు. రోడ్ల విస్తరణ ఖచ్చితంగా జరుగుతుందన్నారు. నర్సీపట్నం అభివృద్ధి కోసం సహకరిస్తున్న భవన యాజమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, అయ్యరక కార్పొరేషన్ డైరెక్టర్ కర్రీ శ్రీనివాసరావు, ముస్లిం సంచార జాతుల స్టేట్ డైరెక్టర్ చోటి పాల్గొన్నారు.



## వైభవంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ఎటపాక, ఆగస్టు 15, ప్రభాతవార్త

సెయింట్ పాల్స్ పాఠశాల ఆవరణలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా.మోహన్‌రావు జెండా ఆవిష్కరణ చేసి పాఠశాలతో వారికి ఉన్న అనుబంధాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశిస్తూ వారి జీవిత లక్ష్యాలు ఉన్నత శిఖరాలకు చేరుకోటానికి లక్ష్యం పట్ల కృషి పట్టుదల నిరంతర శ్రమ నియమ నిబద్ధతగా ఉండి సాధించాలని అన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ హెడ్ మిస్సెస్‌లు అయినా డా.కే.అబ్రహం డా.కే.రాధా మంజరి స్వాతంత్ర దినోత్సవాన్ని ఉద్దేశిస్తూ దీని ప్రాధాన్యతను ఆవశ్యకతను విశిష్టతను విద్యార్థులకు తెలియజేసి విద్యార్థులను ఆశీర్వదించారు. అలాగే ఆర్ట్ అండ్ సైన్స్ ఎగ్జిబిషన్‌కి సంబంధించిన విజేతలకు ముఖ్యఅతిథిగా చేతులమీదుగా బహుమతి ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్స వేడుకలు



హుకుంపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త

మండల కేంద్రాంతో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్స వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపిడీవో కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయాల్లో ఎంపిపి కూడా రాజుబాబు, ఎంపిడీవో వెంకటరావు, తహశీల్దార్ రాజ్యలక్ష్మిల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. కామయ్యపేటలోని స్వాతంత్ర్య సమరయోధుడు మర్రి కామయ్య సమాధి వద్ద స్థానిక సర్పంచ్ బేసు, ఎంపీటీసీ నాగారాజుల ఆధ్వర్యంలో మర్రి కామయ్య విగ్రహానికి నివాళులు అర్పించారు. తూర్పు కనుమల్లో అత్యంత ఎత్తైన శిఖరంగా గుర్తింపు పొంది, పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న సీతమ్మపర్వతం, జెండాకొండలో స్థానిక గిరిజనులు జాతీయ జెండాను ఎగురవేశారు. స్వతంత్ర దినోత్సవ సందర్భంగా పాడేరు అల్లూరి కేంద్రంలో ఐటీ శాఖ, భారీ పరిశ్రమల శాఖ మాత్యులు గుడివాడ అమర్నాథ్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటీడీపీఓ అభిషేక్, స్థానిక ఎమ్మెల్యేలు చేతులు మీదుగా స్థానిక ఈవోపీఆర్డి అశోక్ కుమార్‌తో పాటు పలు శాఖల అధికారులకు ప్రశంస పత్రాలతో పాటు అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఒంటుబు ప్రియంక, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు సామ్యూల్, పంచాయితీ రాజ్ ఏఈ ఎస్.సంజీవరావు, ఆర్ఐ రంగారావులు, ఆర్‌డబ్ల్యు ఎస్‌జేఈ రమేష్, స్థానిక వీఆర్వో కొండ బాబు, స్థానిక సర్పంచ్ వెంకట పూర్ణిమ, ఎంపీటీసీ కే.రమ, సీనియర్ అసిస్టెంట్ ఎం.మోహన్ రావు, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ కోటగుల్లి సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.



## జనసేన ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

నర్సీపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర ఆధ్వర్యంలో మంగళవారం నాతవరం మండలం చెర్లోపాలెం గ్రామంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో వీరులు అలుపెరగని పోరాటం చేస్తేనే నేటి మన స్వాతంత్రం సిద్దించిందని, మనం పీల్చుకుంటున్న స్వేచ్ఛా వాయువులు ఎందరో వీరులు వదలిని తుదిశ్వాసల ఫలితమేనన్నారు. మాన్యులు నుండి సామాన్యుల వరకు ఏకదీక్షతో సాగించిన ఉద్యమ కారణంగానే పరాయి పాలన అంతమైందని, దేశభక్తుల త్యాగం చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, కొరుప్రోలు రమణమూర్తి, మాకిరెడ్డి వెంకటరమణ. మహిళలు పోలిరెడ్డి రత్నం, లోకవరపు సత్యవతి, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటర్ల సర్వేపై నర్సీపట్నం ఆర్డీవో సమీక్ష సమావేశం



నర్సీపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం బూత్ లెవెల్ అధికారులతో ఆర్డీవో జయ రాం మంగళవారం సాయంత్రం ఇంటింటికి ఓటర్ల సర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించారు. 80శాతం సర్వే పూర్తి చేయని బూత్ లెవెల్ అధికారులను కారణాలు అడిగారు. ఈనెల 21వ తారీకు లోపు ప్రతి ఒక్కరు 100% సర్వే పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సర్వే పూర్తి అయ్యే విధంగా తహశీల్దార్ అన్నాజీ రావు, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ దృష్టి పెట్టాలని సూచించారు.

## నర్సీపట్నంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



నర్సీపట్నం, ఆగస్టు 15,ప్రభాతవార్త

నర్సీపట్నంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో తహ శీల్దార్ అన్నాజిరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకశివ, పలువురు వైసిపి నాయ కులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ఆర్డీవో కార్యాలయం ఆర్డీవో జయరాం జెండా ఎగురవేశారు. అదే విధంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కనకారావు, వైస్ ఈ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్, వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

## ఉత్తమ ప్రతిభా పురస్కారం అందుకున్న నర్సీపట్నం టౌన్ సిఐ గణేష్



నర్సీపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సీపట్నం టౌన్ సిఐ ఎన్.గణేష్, టౌన్ ట్రాఫిక్ ఏఎస్సై కామేశ్వరరావుకు ఉత్తమ ప్రతిభా పురస్కారంను అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర, కలెక్టర్ రవిపట్టాన్ శెట్టి, జిల్లా ఎస్పీ మురళీకృష్ణ చేతుల మీదుగా వీరు ఈ అవార్డులను అందుకున్నారు.

## నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు ఉత్తమ ప్రతిభా పురస్కారం



నర్సీపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త

వైద్యశాఖలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి సూపరిండెంటెంట్ డా.నీలవేణిదేవికి ఉత్తమ ప్రతిభా పురస్కారం దక్కింది. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అనకాపల్లి జిల్లా కేంద్రంలో ఈ ఉత్తమ ప్రతిభా పురస్కారాన్ని ఉపముఖ్యమంత్రి రాజన్నదొర, కలెక్టర్ రవిపట్టాన్‌శెట్టి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ అవార్డు అందుకోవడంపై డా.నీలవేణిదేవిని పలువురు అభినందనలు తెలియజేశారు.

## ఉత్తమ ఉద్యోగిగా నర్సీపట్నం ఆర్డీవో జయరాం



నర్సీపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త

నర్సీపట్నం రెవెన్యూ డివిజన్ అధికారి హెచ్.వి.జయరాంకు ఉత్తమ ఉద్యోగిగా డిప్యూటీ సీఎం రాజన్న దొర జిల్లా కలెక్టర్ రవి సుభాష్ శెట్టి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు. విధి నిర్వహణలో ఆయన అత్యుత్తమ ప్రతిభ నైపుణ్యం చూపించినందుకు అవార్డు దక్కింది. ఆర్డిఓ డివిజన్ పరిధి 12 మండలాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి రీ సర్వే పనులు వేగవంతం అయ్యేలా చూడడంతోపాటు రెవెన్యూ సమస్యలను పరిష్కరించారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో జెండా వందన కార్యక్రమం



పీఎం పాలెం, ఆగస్టు 15, ప్రభాతవార్త

వాంబే కాలనీలో గల నాయి బ్రాహ్మణ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో జెండా వందన కార్యక్రమం చేశారు. 7వ వార్డు కార్పొరేటర్ పిల్ల మంగమ్మ, టిడిపి వార్డు అధ్యక్షులు తులా నరసింహారావు, రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగపు కార్యదర్శి పిల్ల వెంకటరావు, రాష్ట్ర టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి నాగోల్ శివాజీ, నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు మల్లువలస రాము, నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు కమిటీ సభ్యులు, పెద్దలు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు.

## జీకేవీధిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### ఎందరో అమరుల త్యాగఫలమే నేటి మన స్వేచ్ఛకు కారణం : ఎస్ఐ అప్పలసూరి -బానిస సంకెళ్ల నుండి విముక్తి కలిగించిన వీరులకు స్మరిస్తూ ముందుకు సాగుదాం : డిప్యూటీ తహశీల్దార్ కుమార స్వామి



గూడెంకొత్తవీధి, ఆగస్టు 15, ప్రభాతవార్త

స్వాతంత్ర్య భారతావని ఎందరో అమరుల త్యాగఫలమని ఎస్ఐ అప్పల సూరి అన్నారు. మంగళవారం జీకేవీధి కేంద్రంగా పోలీస్ స్టేషన్, తహశీల్దార్, ప్రజా పరిషత్ కార్యాలయాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి బాలికల గీతాలాపన సంబరాలతో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ బ్రిటిష్ వారి బానిస సంకెళ్ల నుండి భారతీయులను విడిపించడానికి విముక్తి కలిగించడానికి మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, ఝాన్సీలక్ష్మీ బాయ్, అల్లూరి సీతారామరాజు లాంటి ఎందరో మహనీయులు అమరులయ్యారని పోరాట సమర యోధుల త్యాగఫలమే నేటి మన స్వేచ్ఛకు కారణమని త్యాగమూర్తులను స్మరించారు. ఎంతోమంది పోరాట యోధుల త్యాగఫలమైన భారతదేశ స్వాతంత్ర్యాన్ని స్వేచ్ఛను దుర్వినియోగం చేయకుండా దేశ ఆర్థిక వ్యవస్థను అంచెలంచెలుగా అభివృద్ధి చేయుటకు ప్రపంచదేశాలు గర్వించదగ్గ దేశంగా ప్రపంచ దేశాలకు ఆదర్శంగా భారతదేశ కీర్తి ప్రతిష్టలను కాపాడుతూ ముందుకు సాగాలన్నారు. కుల మత వర్గ బేధాలకు తావు లేకుండా అందరూ సమాననే నినాదంతో స్నేహభావంతో కలిసికట్టుగా ఉంటూ రాజ్యాం గానుసారంగా జీవించాలని సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు పాత్రికేయులు పాల్గొన్నారు.



# భీమిలిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

భీమునిపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త

భీమిలి జోనల్ కార్యాలయంలో జోనల్ కమీషనర్ బి.రాము ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పల కొండ హాజరయ్యారు. జోనల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఎమ్డీఓ కార్యాలయంలో ఎమ్డీఓ వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎంపీపీ వాసురాజు ముఖ్య అతిథిగా పాల్గొని త్రివ ప్రతాన్ని ఆవిష్కరించారు. జిల్లా విద్యా శిక్షణ సంస్థ భీముని పట్నం నుండి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సంస్థ ప్రిన్సిపాల్ ఎల్. సుధాకర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో వీరుల త్యాగఫలం మనం అనుభవి స్తున్నామని, దానిని పరిరక్షించాల్సిన బాధ్యత అందరికీ ఉందని అన్నారు. చాత్రోపాధ్యాయులు దేశభక్తి గీతాలు ఆలపించారు. వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్ర మంలో వైస్ ప్రిన్సిపాల్ గొట్టేటి రవి, అధ్యాపకులు సోమయాజులు మహాలక్ష్మి, మాధవి, హరిణి హరినాథ్ రావు త్రినాధ రావు కమాండ్ కంట్రోల్ కేంద్రం సిబ్బంది, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. స్థానిక మున్సిపల్ హైస్కూల్, 18వ వార్డు నందు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు చెట్టి సింహాచలం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మూడో వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ హాజరయ్యారు. పతాకావిష్కరణ అనంతరం వివిధ పోటీల్లో గెలుపొం దిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయులు నయీం, సుజాత కుమారి, అల్లాడ శ్రీనివాసరావు, వెంకట్రావు, ఆల్తి రామకృష్ణ, మరగడ రామకృష్ణ, అశోక్, రవికుమార్ పాల్గొన్నారు. చిట్టివలస జ్యూట్ మిల్ కాంగ్రెస్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడు కలు ఘనంగా నిర్వహించారు. సీనియర్ నాయకులు గుండేల అప్పారావు జ్యోతిని వెలిగించగా పి.ఎఫ్ ఆఫీసర్ ప్రసాదరావు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దల్లి అప్పలరెడ్డి, నీలాపు శంకర్రావు పాల్గొన్నారు. సాగర్ అసోసియేషన్ ఆఫ్ వాకర్స్ అధ్యక్షులు కోట మల్లికార్జున రావు ఆధ్వర్యంలో సాయి సదన్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా ప్రముఖ వైద్యులు ఎన్.ఎల్.రావు హాజరయ్యా రు. వాకర్స్ సెక్రటరీ ఎ.అప్పలనాయుడు, కోశాధికారి బి.వి.ఎన్. బాలాజీ, సభ్యులు పాల్గొన్నారు.

# స్వతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ కోరాడ

భీమునిపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త



భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు మువ్వన్నెల జాతీయ జెండాను ఎగరవేసి జెండాకు వందనం చేసి స్వతంత్రం రావడానికి కారకులైన స్వతంత్ర సమరయోధుల కీర్తిని గుర్తు చేసుకుని వారి త్యాగ ఫలాలకు జోహార్లు అర్పించి స్వాతంత్ర దినోత్సవ పండుగను జరుపుకున్నారు. అలాగే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రం ఎందరో త్యాగఫలంతో వచ్చినటువంటి స్వేచ్ఛ స్వాతంత్రం మనకు అమలు కావల్సిన భారత రాజ్యాంగ సృష్టికర్త అయినటువంటి అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం రాష్ట్రంలో వర్తింప చేయ కుండా రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలుపరుస్తున్న తీరు మారి బ్రిటిష్ పాలన బానిస సంకెళ్ల విడనాడి అమరవీరులు ఇచ్చిన స్వాతంత్రాన్ని స్వేచ్ఛగా ఆంధ్ర రాష్ట్ర ప్రజలు అనుభవించాలంటే సమన్యాయ పాలన జరగాలంటే ఈ వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించితే తప్ప బ్రిటిష్ పాలన నుంచి మనకు విముక్తి కలిగినట్టు కాదని ప్రభుత్వాన్ని ఉద్దేశించి తెలియజేయడం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గొల్లంగి ఆనంద్‌బాబు, మాజీ జెడ్పి టిసి సరగడ అప్పారావు, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, నాలుగో వార్డ్ పార్టీ అధ్యక్షులు పాసి నర్సింగరావు, 8వ వార్డు పార్టీ అధ్యక్షులు చెట్టుపల్లి గోపి, విశాఖ పార్లమెంట్ యువత ఉపాధ్యక్షులు గనెడ్డి రమేష్, ఆనందపురం మండల పార్టీ అధ్యక్షులు బొద్దాపు శ్రీనివాస్, రాష్ట్ర మత్స్యకార సాధికార సమితి సెంబర్ వాసుపల్లి పోలమ్మ, రాష్ట్ర చెట్టు బలిజ సంఘం అధ్యక్షులు అంగిటి రాము, జీవీఎంసీ రెండో వార్డు ఉపాధ్యక్షులు జగన్నాథం గణేష్ రెడ్డి, నియోజకవర్గ వాణిజ్యభాగా ప్రధాన కార్యదర్శి గుండు గోవిందరావు, నియోజక వర్గ తెలుగు యువత అధ్యక్షులు పినగం రామకృష్ణ, ఉపాధ్యక్షులు పాసి త్రినాథ్‌కుమార్, జనరల్ సెక్రెటరీ దంతులూరి సిద్ధార్థ వర్మ, విశాఖ పార్లమెంట్ తెలుగు మహిళ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోటూరి కనక రత్నం, కొక్కిరి అప్పన్న, దేవుళ్ళు, సన్యాసిరావు, నారాయణరావు, కాసరపు ఎల్లాజీ, కాసరపు నాగ రాజు, గిరితూరి శ్రీను, చందక శ్రీను, కొనతల సంతు నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

నిరంతర శ్రామికుడు ఉత్తమ ప్రశంసకుడు సిఐ అశోకుడు

# గిరిజన ప్రాంతాలలో మార్పు-గిరిజన ప్రజల రక్షణ ధ్యేయంగా విధి నిర్వహణ

## -ఉత్తమ సిఐగా కేంద్ర రాష్ట్ర స్థాయి అవార్డులకు ఎంపిక








గూడెంకొత్తవీధి, ఆగస్టు 15, ప్రభాతవార్త

మన్య ప్రాంత ప్రజల రక్షణే ధ్యేయంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాల నుండి గిరిజనుల మార్పే మార్గంగా సంఘ విద్రోహశక్తులను ఎదుర్కొంటూ నిరంతరం ప్రజల క్షేమమే విధి నిర్వహణగా భావిస్తూ ఎనలేని కృషితో కేంద్ర రాష్ట్రస్థాయి అధికారుల మన్ననలు పొందుతూ కేంద్ర రాష్ట్ర స్థాయిలో అవార్డులకు ఎంపిక కాబడుతున్న జీకేవీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ ప్రత్యేక కథనం. పోలీస్ డిపార్ట్‌మెంట్ మీద మక్కువతో 2009వ సంవత్సరంలో ఎస్సైగా మారుమూల మావోయిస్టు కంచుకోటలుగా పేరు గాంచిన అన్నవరం పోలీస్ స్టేషన్‌లో విధులు మొదలుపెట్టి గిరిజన ప్రాంత మావోయిస్టు ప్రాబల్య ప్రాం తాల అడుగడుగున అధ్యయనం చేస్తూ పట్టు సాధిస్తూ అరాచకాలకు అడ్డుకట్ట వేశారు. నిరంతరం ప్రజల క్షేమమే ధ్యేయంగా అనేక సేవా కార్యక్రమాలతో నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం నింపుతూ మార్పుకు శ్రీకారం చుట్టారు. అనంతరం వివిధ మైదాన ప్రాంతాలలో విధులు నిర్వహించి ప్రస్తుత జీకేవీధి సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా అనేక గిరిజన ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆపరేషన్ పరివర్తన పేరుతో గంజాయి నిర్మూలనకు ప్రధాన పాత్ర పోషించారు.అధికారుల ఆదేశాలను ఎప్పటికప్పుడు చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తూ నిరంతరం కృషి చేస్తూ ముందుకు సాగారు. ఇటీవల కాలంలో దారకొండ ప్రాంతంలో ప్రయాణికులకు బెంబేలెత్తిస్తున్న దారి దోపిడీ ముఠాల ఆగడాలను అడ్డుకట్ట వేసేందుకు నిఘా వర్గాలను ఏర్పాటు చేసి నిందితులను ఆయుధాలతో పట్టుకొని అరెస్టు చేసి జైలుకు పంపించారు. మహారాష్ట్రలో గంజాయి ముఠా చేతిలో బందీలుగా ఉన్న ఏబులం ప్రాంతానికి చెందిన ఐదుగురు గిరిజనులను వారి చెర నుండి రక్షించి నిందితులను కటకటాల పాలు చేశారు. ఇలా మన్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలుమార్లు డీజీపీ గౌతమ్ సవాంగ్, అప్పటి విశాఖపట్నం జిల్లా కలెక్టర్ వినయ్ కుమార్ చంద్, ప్రస్తుత ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేతుల మీదుగా ఉత్తమ సర్కిల్ ఇన్స్పెక్టర్ అవార్డులు ప్రశంస పత్రాలు అందుకున్నారు. సిఐ అశోక్ కుమార్ విధి నిర్వహణను గుర్తించిన కేంద్ర హోంశాఖ బెస్ట్ ఇన్వెస్టిగేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా కేంద్ర స్థాయిలో మెడల్ అందించేందుకు ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు జిల్లాలకు గాను సిఐ అశోక్ కుమార్‌కు ఎంపిక చేశారు. 26న కేంద్ర హోం శాఖ చేతుల మీదుగా అందుకోనున్నట్లు సిఐ అశోక్ కుమార్ తెలిపారు. విషయం తెలుసుకున్న మండల వర్గాలు అభినందనలు వెలువ కురిపిస్తున్నారు.మారుమూల ప్రాంతాలలో విధులు నిర్వహిస్తూ మన్య ప్రాంత మార్పుకు భావితరాల భవితకు సన్మార్గంలో నడిపిస్తున్న సిఐ అశోక్ కుమార్‌కు కేంద్ర హోం శాఖ స్థాయి అవార్డు రావడం సంతోషకరమని ఆనందిస్తూ అభినందిస్తున్నారు.


# సమాచార శాఖ వద్ద జెండా ఎగుర వేసిన డిపిఆర్ఓ

పాడేరు, ఆగస్టు15, ప్రభాతవార్త

స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక ప్రచార విభాగం కార్యాలయం వద్ద జిల్లా పౌర సంబంధాల అధికారి పి.గోవిందరాజులు మంగళవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి పండురాములు, సీనియర్ సహాయ కులు పి.శ్రీనివాసరావు, జూనియర్ సహాయకులు కె.సంధ్యారాణి, సిబ్బంది కె.మోహన్, వరలక్ష్మి పాల్గొన్నారు.

# ప్రజా సేవకు పునరంకితం అవుదాం..కలెక్టరేట్‌లో జెండా ఆవిష్కరించిన కలెక్టర్


పాడేరు, ఆగస్టు 15, ప్రభాతవార్త



స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జాతీయ పతా కాన్ని ఆవిష్కరించారు. ముందుగా స్వాతంత్ర్యం కోసం పోరాటం జరిపిన అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. జాతీయ పతాకావిష్కరణ అనం తరం కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది మహానుభావులు వారి ప్రాణాలు పణంగా పెట్టి మనకు స్వేచ్ఛ కల్పించారన్నారు. అటువంటి మహానుభావుల త్యాగాల స్ఫూర్తిగా ప్రజా సేవకు మన మందరం పునరంకితం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఎల్లప్పుడూ ప్రజాసారలను దృష్టిలో పెట్టుకుని అవినీతి రహితంగా, పారదర్శకంగా, నీతినిజాయితీలతో సేవలందించాలని సూచించారు. సంయుక్త కలెక్టర్ జే.శివ శ్రీనివాసు, డిఆర్ఓ పి.అంబేద్కర్, ప్రత్యేక ఉప కలెక్టర్ వి.ఎస్.ఎస్ శర్మ, తహశీల్దార్ చిన్ని కృష్ణ, జిల్లా వ్యవసాయ, ఉద్యాన అధికారులు బి.ఎస్.నందు, రమేష్ కుమార్, డిపిఆర్ఓ గోవింద రాజులు, డిఎస్ఓ శ్యాంకుమార్, పౌర సరఫరాల డి.ఎం.గణేష్ కుమార్, కలెక్టరేట్ సిబ్బంది,పాల్గొన్నారు.

# వివిధ విద్యాసంస్థల్లో పైలా పతాక ఆవిష్కరణ

చోడవరం/మాడుగుల, ఆగస్టు 15, ప్రభాతవార్త



చోడవరం మాడుగులలో గల వివిధ విద్యా సంస్థలలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన విద్యా సంస్థల చైర్మన్ పైలా ప్రసాదరావు పతాకావిష్కరణ చేశారు. సందర్భంగా మాడుగుల విజ్ఞాన్ టెక్నో స్కూలు, చోడవరం వివేకానంద విద్యాసంస్థల్లోనూ జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన ఎన్సిసి పరేడ్‌ను తిలకించారు. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ జె.చిట్టమ్మ, ప్రిన్సిపాల్ వేపలపు అర్జున్, పైలకొండలరావు కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలను మరువద్దు

## జగన్మోహన్ రెడ్డి పాలనలో విప్లవాత్మక మార్పులు -ప్రపంచమే మన వైపు చూసేలా అభివృద్ధి -స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి

పాడేరు, ఆగస్టు15, ప్రభాతవార్త



స్వతంత్ర భారతదేశ కోసం ఎంతోమంది ప్రాణార్పణ చేశారు. వారి త్యాగాలను ఎప్పటికీ మరువకూడదని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక తలారిసింగి పాఠశాల గ్రౌండ్లో కన్నుల పండుగగా జరిగాయి. జిల్లా ఇన్‌చార్జి మంత్రి హోదాలో మంత్రి గుడివాడ అమర్నాథ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. స్వతంత్ర సాధన పరమావధిగా భావితరాలకు స్వేచ్ఛ ప్రశాంత జీవితాన్ని అందించడానికి అహర్నిశలు శ్రమించి ప్రాణార్పణ చేసిన వారందరికీ ముందుగా మంత్రి అమర్నాథ్ నివాళులర్పించారు. ఈ జిల్లా వాసి అయిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అతని అనుచరులు గంటం దొర, గాం మల్లుదొర, స్వతంత్ర సమరయోధులు మర్రి కామయ్య, పండు పడాల్ వంటి అనేకమంది వీరులు చేసిన త్యాగాలతో మనం స్వేచ్ఛ వాయువులను పీల్చుతున్నామని ఆయన అన్నారు. స్వతంత్ర స్ఫూర్తితో, గ్రామాభ్యుదయమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారని అమర్నాథ్ చెప్పారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపన కోసం గ్రామ వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసి మహాత్ముని ఆశయాలను జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని చెప్పారు. ప్రపంచమే మన వైపు చూసేలా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి చూపిస్తున్న జగన్మోహన్ రెడ్డిని జాతీయ అంతర్జాతీయ సంస్థలు కొనియాడుతున్నాయని మంత్రి తెలియజేశారు. అర్హత ప్రామాణికంగా నవరత్నాలను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్నారని అమర్నాథ్ చెప్పారు. మీ సమస్య పరిష్కారమే మాకు ప్రాధాన్యత అంశం అనే లక్ష్యంతో సతశాతం సంతృప్తి లక్ష్యంగా ప్రవేశపెట్టిన జగనన్నకు చెప్పుకుందాం కార్యక్రమం మరే ఇతర రాష్ట్రాల్లో కూడా అమలు జరగడం లేదని ఇది మన రాష్ట్రానికి ప్రత్యేకమని ఆయన అన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని అక్కడికక్కడేపరిష్కరించేందుకే నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల సేవలకు ఎటువంటి రుసుము లేకుండా అక్కడికక్కడే ధృవపత్రాలను అందించామని మంత్రి అమర్నాథ్ తెలిపారు. మిషన్ కనెక్ట్ పాడేరు కింద 972 డోలీ గ్రామాలతో సహా రహదారి సౌకర్యం లేని 1,648 గ్రామాలలో వచ్చే మూడేళ్లలో రహదారుల నిర్మాణానికి ఉపాధి హామీ పథకం ద్వారా రూ.732 కోట్లతో ప్రతిపాదన సిద్ధం చేశామని ఆయన తెలియజేశారు. ఇందులో భాగంగా మొదటి దశలో 514 గ్రామాలకు లబ్ధి చేకూరుస్తూ రూ.274 కోట్లతో నిర్మిస్తున్న 960 కిలోమీటర్ల రహదారి పనులు చురుకుగా సాగుతున్నాయని మంత్రి అమర్నాథ్ వెల్లడించారు. రూ.526 కోట్లతో లక్ష ఎకరాల కాఫీ సాగులో భాగంగా ఇప్పటివరకు 84 వేల ఎకరాలలో కాఫీ తోటలు వేశామని ఆయన చెప్పారు. ఈ ఏడాది మరో 16,000 ఎకరాలు పెంచడం ద్వారా 14,500 మంది గిరిజన రైతులు లబ్ధి పొందుతారని ఆయన తెలియజేశారు. కాగా రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో అటవీ హక్కు ల చట్టం కింద 25 వేల 145 గిరిజన కుటుంబాలకు రెండు విడతలలో 73,200 ఎకరాలు భూమిపై హక్కు పత్రాలు పంపిణీ చేశామని చెప్పారు. అలాగే చింతూరు ఐటీడీఏ పరిధిలో 4,348 గిరిజన కుటుంబాలకు 16,714 ఎకరాల భూమి పై హక్కు పత్రాలు అందజేశామని, పాడేరు ఐటిడిఎ పరిధిలో 10వ విడత కింద 2500 మంది గిరిజనులకు 4500 ఎకరాల భూమి పంపిణీ చేస్తామని మంత్రి అమర్నాథ్ వివరించారు. అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐటిడిఎపీఓ వి.అభిషేక్, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, జెసి శివ శ్రీనివాసు, జిల్లా రెవెన్యూ అధికారి పీ.అంబేద్కర్, ఎపీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా.తమర్భ నరసింగరావు, ఐటిడిఎ ఎపిఓ ప్రభాకరరావు, వెంకటేశ్వర రావు, డిడి ఐ.కొండలరావు, ఎటిడబ్ల్యుఓ ఎల్.రజని, వివిధ శాఖల జిల్లా అధికారులు, డివి జన్ అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.

# మాడుగులలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



మాడుగుల, ఆగస్టు 15, ప్రభాతవార్త

మాడుగుల పట్టణంలోనూ మండలంలోని భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం ప్రజలంతా సాంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. వివిధ పాఠశాలలు కళాశాలలో ప్రభుత్వ కార్యాలయాలు కార్మిక సంస్థలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ పీవీ రత్నం పతాక ఆవిష్కరణ చేయగా పోలీసు వారు సైనిక వందనం అందజేశారు. అలాగే గ్రామపంచాయతీలో సర్పంచ్ ఎడ్ల కళావతి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వీ.రామధర్మజ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల పాఠశాలలో ఎంపీపీ రామ ధర్మజ, జూనియర్ డిగ్రీ కళాశాలలో కళాశాల చైర్మన్ ఎస్.శ్రీనివాసరావు, సహకార సంఘంలో సంఘ అధ్యక్షుడు పి.వెంకటరావు, కోర్టులో మెజిస్ట్రేట్, బస్టాండ్ ఆవరణలో మోటార్ వర్కర్స్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ ధర్మజా పతకావిష్కరణ చేశారు. అలాగే విజ్ఞాన్ టెక్నో స్కూల్లో చైర్మన్ పైలా ప్రసాదరావు పతాక ఆవిష్కరణ చేశారు. అలాగే ఆర్.సి.ఎం పాల్గొన్న పాఠశాల శివయ్య పాఠశాల ఆర్.సి.ఎం ఇంగ్లీష్ మీడియం పాఠశాల మాడుగుల ప్రాథమిక పాఠశాల తదితర ప్రాంతాల్లో కూడా పతాక ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టారు. పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ఎం.దామోదర్ నాయుడు, ఎక్సైజ్ స్టేషన్లో సీఐ ఎస్ సింహాద్రి పతాక ఆవిష్కరణ చేశారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో నూ కూడా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండలంలో గల ఎం.కోడూరు, తాటిపర్తి, సాగరం, కేజేపురం, ఎం.కోటపాడు, ఎంకె వల్లపురం వీరవెల్లి, కింతలి, గాదిరాయి, సత్యవరం ఒమ్మలి వీరనారాయణ, చింతలూరు, జాలంపల్లి, అవురు వాడ, పొంగలి పాక, జెడి పేట, గోటివాడ తదితర గ్రామాల్లో ఆయా గ్రామ సర్పంచులు పతాక ఆవిష్కరణ చేపట్టారు. మండలంలో గల అన్ని పాఠశాలలోనూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పలుచోట్ల విద్యార్థులు సంస్కృతి కార్యక్రమాలు ఆటలు పోటీలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామధర్మజ, జడ్పిటిసి కే.రమణమ్మ, మండల ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ టీవీ రాజారాం, మాడుగుల సర్పంచ్ వై.కళావతి, ఉప సర్పంచ్ శ్రీనివాసరావు, ఎంపీటీసీలు పీ.విజయలక్ష్మి కే.మహేశ్వరి, సర్పంచులు జి.సంజీవరావు, అల్లంగి గౌరీ సంజీవరావు, సేనాపతి గంగాధర్ రావు, కోడ్ని లక్ష్మీ కరణం రాము, పెంటపాడు జగన్నాథ రావు తదితరులు పాల్గొన్నారు.

# మూడు దశాబ్దాల తర్వాత కలుసుకున్న ముచ్చటైన విద్యార్థులు

మాడుగుల, ఆగస్టు 15, ప్రభాతవార్త



మూడు దశాబ్దాల తర్వాత ఆ పాత విద్యార్థులు ముచ్చటగా కలుసుకొని అలనాటి జ్ఞాపకాలను చోడవరం కేంద్రంగా నెమరు వేసుకున్నారు. ఆగస్టు 15 పురస్కరించుకొని కందర్ప కాలనీ ఎంపీ యుపి స్కూల్‌లో 1983-1989లో చదువుకున్న పూర్వ విద్యార్థులు సుమారు 50మంది 34 సంవత్సరాల తరువాత ఆత్మీయ కలయిక చేపట్టారు. ఎంతో సరదాగా ఆనందంగా వారంతా పాఠశాల బాల్య విశేషాలు, అప్పటి గురువులను, గత స్మృతులను తలుచుకొంటూ, మళ్ళీ ప్రతి ఏడు ఇలా కలుసుకోవాలని ఆకాంక్షిస్తూ, మునుముందు ఈ మిత్రబృందం ద్వారా సంఘానికి పనికివచ్చే మంచి పనులు చెయ్యాలని నిర్ణయించుకున్నారు. చోడవరం పట్టణ ప్రముఖ సివిల్ ఇంజనీర్ జయరామ్, సీనియర్ ఇన్‌స్పెక్టర్ ఇన్ కోఆపరేషన్ డిపార్ట్మెంట్ బి రాజేష్, వైసిపి నాయకుడు జి.శ్రీను, చిట్టియాలా సుజాత టాక్స్ కన్సల్టెంట్, సువచ్చల, పువ్వుల పద్మజ, గీతం కాలేజీ ప్రొఫెసర్ డా.జాజిమొగ్గల సరోజినీ, న్యాయవాది కందర్ప మంజు, విదేశాల్లో స్థిరపడిన స్థానికుడు దారముక్కల కిషోర్, సత్య, భాను, మంగ, ఉమాదేవి టీచర్స్, స్టీల్‌ప్లాంట్ మేనేజర్ రవికిశోర్ పాల్గొన్నారు.



# పైడారావుకి ఉత్తమ అధికారి అవార్డు

చోడవరం, ఆగస్టు 15, ప్రభాతవార్త

చోడవరం జలవనరుల శాఖలో సీనియర్ సహాయకులుగా పని చేస్తున్న పైడారావ్ సేవలను గుర్తించి స్వతంత్ర దినోత్సవ సందర్భంగా అనకాపల్లి జిల్లా కలెక్టర్ మంగళవారం ఆయనకు ఉత్తమ అధికారిగా అవార్డు అందజేసి అభినందనలు తెలిపారు. ఈయన చోడవరం వాకర్స్ క్లబ్ సంయుక్త కార్యదర్శిగా వ్యవహారిస్తున్న నేపథ్యంలో క్లబ్ అధ్యక్షుడు ఓరుగంటి రాంబాబు క్లబ్ సభ్యులు అభినందనలు తెలిపారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## పేదల పక్షాన పనిచేయాలి : ఎమ్మెల్యే గొల్లబాబూరావు

నక్కపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త



మండలంలోని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు ఈ వేడుకల్లో భాగంగా అందంగా తీర్చి దిద్దారు. దేశభక్తిని చాటారు. ఇందులో భాగంగా తహశీల్దార్ కార్యాలయం వద్ద శాసన సభ్యులు, ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్లబాబూరావు జాతీయ పతాకాన్ని ఎగురు వేసేం దుకు రాగా తహశీల్దార్ ఎస్వి అంబేద్కర్, ఉపతహశీల్దార్ నీరజనాలు స్వాగతం పలకారు. అనంతరం జెండాను ఆయన చేతుల మీదుగా ఎగురవేశారు. ఇదే కాకుండా 50 పడకల ఆసుపత్రి, ఏపి రెసిడెన్షి యల్ పాఠశాల, బాలుర హైస్కూల్, ఎండివో కార్యాలయం వద్ద ఎంపీపీ ఏనుగుపల్లిరత్నంతో పాటు ఎమ్మెల్యే గొల్లబాబూరావులు ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాబూరావు మాట్లాడుతూ పేదల పక్షాన ఎవరైతే ఏ పాలకులైతే పనిచేస్తారో అప్పుడే నిజమైన స్వాతంత్ర్యమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారన్నారు. ఇటువంటి ముఖ్యమంత్రి 30సం.లపాటు ఉంటే పేదరికం కనిపించదన్నారు. ఈ మేరకు నక్కపల్లి పోలీసు స్టేషన్ వద్ద ఎస్ఐ శిరీషా, నక్కపల్లి పంచాయితీ వద్ద సర్పంచ్ నేత జయరత్నకుమారి, బాలికల హైస్కూల్ వద్ద స్కూల్ చైర్మన్ అమలకంటి దేవి, కేజిబివి పాఠశాలల్లో చైర్మన్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద సబ్ రిజిస్ట్రార్ బేగం, జూనియర్ కళాశాలల్లో చైర్మన్, ప్రిన్సిపాల్ శ్యాములు ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేట్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, మండల పార్టీ అధ్యక్షులు శీరం నర్సింహమూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు, సర్పంచ్ నేతల జయరత్నకుమారి, బీసి నాయకులు గొర్లబాబూరావు, ఎండివో శ్రీనివాసరావు, ఏవో దెందుకూరి సీతారామరాజు, ఎంఇవో ఎన్.నరేష్, వివిధ శాఖలకు సంబంధించిన పలువురు అధికారులు, రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు, పంచాయితీ కార్యదర్శులు పివిపి రాజశేఖర్, ఆర్ఐ శివ, డిటి అశోక్, సర్వేయర్ మూర్తి, విఆర్వోల అధ్యక్షులు కామరాజు, పలువురు ప్రధానోపాధ్యాయులు, రెసిడెన్షి యల్ ప్రిన్సిపాల్, వార్డు సభ్యులు గొడుగుల బంగార్రాజు, కొల్నాటి నానాజీ, తాతాజీ, సీనియర్ అసిస్టెంట్ కుమారస్వామి, మూర్తి జ్యోతి, ఉపసర్పంచ్ వీసం రాజు, చైర్మన్ కర్రి పద్మలుఉన్నారు.



# జాతి నేతలకు ఘన నివాళ్లు

నక్కపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎండివో కార్యాలయం వద్ద జాతి పత మహాత్మా గాంధీ డా.బి.ఆర్.అంబేద్కర్, అల్లూరి సీతా రామరాజులకు పువ్వుల మాలలు వేసి ఘనంగా ఎమ్మెల్యే గొల్లబాబూరావు నివాళ్లు అర్పించారు. తహశీల్దార్ అంబేద్కర్ ఉపతహశీల్దార్ నీరజలతో పాటు ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేట్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, మండల పార్టీ అధ్యక్షులు శీరం నర్సింహమూర్తి, పిఎసిఎస్ అధ్య క్షులు యలమంచిలి తాతబాబు, సర్పంచ్ నేతల జయరత్నకుమారి, బీసి నాయకులు గొర్లబాబూరావు, ఎండివో శ్రీనివాసరావు, ఏవో దెందుకూరి సీతా రామరాజు, ఎంఇవో ఎన్.నరేష్, వివిధ శాఖలకు సంబంధించిన పలువురు అధికారులు, రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు, పంచాయితీ కార్యదర్శులు పివిపి రాజశేఖర్, ఆర్ఐ శివ, డిటి అశోక్, సర్వేయర్ మూర్తి, విఆర్వోల అధ్యక్షులు కామరాజు, పలువురు ప్రధానోపాధ్యాయులు, రెసిడెన్షి యల్ ప్రిన్సిపాల్, వార్డు సభ్యులు గొడుగుల బంగార్రాజు, కొల్నాటి నానాజీ, తాతాజీ, సీనియర్ అసిస్టెంట్ కుమారస్వామి, మూర్తి జ్యోతి, ఉపసర్పంచ్ వీసం రాజు, చైర్మన్ కర్రి పద్మలుఉన్నారు.

# ఎండివో కార్యాలయం వద్ద మొక్కలు నాటిన ఎమ్మెల్యే బాబూరావు

నక్కపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త



మండల కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎండివో శ్రీనివాసరావు, ఏవో దెందుకూరి సీతారామరాజు లు ఆధ్వర్యంలో నేలతల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అంబేద్కర్, ఉపతహశీల్దార్ నీరజ, ఇవో ఆర్టీ వెంకట నారాయణలతోపాటు ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేట్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, మండల పార్టీ అధ్యక్షులు శీరం నర్సింహమూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు, సర్పంచ్ నేతల జయరత్నకుమారి, బీసి నాయకులు గొర్లబాబూరావు, ఎండివో శ్రీనివాసరావు, ఏవో దెందుకూరి సీతా రామరాజు, ఎంఇవో ఎన్.నరేష్, వివిధ శాఖలకు సంబంధించిన పలువురు అధికారులు, రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు, పంచాయితీ కార్యదర్శులు పివిపి రాజశేఖర్, ఆర్ఐ శివ, డిటి అశోక్, సర్వేయర్ మూర్తి, విఆర్వోల అధ్యక్షులు కామరాజు, పలువురు ప్రధానోపాధ్యాయులు, రెసిడెన్షి యల్ ప్రిన్సిపాల్, వార్డు సభ్యులు గొడుగుల బంగార్రాజు, కొల్నాటి నానాజీ, తాతాజీ, సీనియర్ అసిస్టెంట్ కుమారస్వామి, మూర్తి జ్యోతి, ఉపసర్పంచ్ వీసం రాజు, చైర్మన్ కర్రి పద్మలుఉన్నారు.

# గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా జగన్ పరిపాలన

## -స్వాతంత్ర సమరయోధుల త్యాగాల మరువలేనివి -రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి విడదల రజని -విశాఖలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

(విశాఖ క్రైమ్ -ప్రభాతవార్త)

గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్యాశాఖ మంత్రి విడదల రజని అన్నారు. నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొని జాతీయ పతాకావిష్కరణ చేసి, జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రగతిని గూర్చి ఆమె ప్రసంగిస్తూ విముక్తికై పోరాటాలు సాగించినస్వాతంత్ర సమరయోధులనుగుర్తించుకొని, వారి ఆశయాలను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ 77 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో ఎన్నో సంస్కరణలు, మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. సంక్షేమం, అభివృద్ధి, మౌలిక వసతులు కల్పన, ఉపాధి కల్పనకు పెద్దపీట వేస్తూ సమాజంలో అన్ని వర్గాల సామాజిక ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి చేపట్టనటువంటి అభివృద్ధి కార్యక్రమాలను జగన్ అమలు చేసి చూపిస్తున్నారన్నారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖలు రూపొందించిన 11 శకటాలను ప్రదర్శించారు. అదే విధంగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన 16 స్టాల్స్‌ను మంత్రి పరిశీలించారు.

### జి.వి.ఎం.సి శకటానికి మొదటి బహుమతి..

జిల్లాలో ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన శకటాలలలో జి.వి.ఎం.సి శకటానికి మొదటి బహుమతి, విద్యా శాఖ శకటం రెండవ బహుమతి, డి.ఆర్.డి.ఏ., వి.ఎం.ఆర్.డి.ఎ శకటాలు మూడవ బహుమతిని సాధించాయి. పశుసంవర్ధక శాఖ శకటం కన్సోలేషన్ బహుమతి పొందింది.

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..

సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా గాజువాక జిల్లా పరిషత్ హైస్కూలు 60 మంది విద్యార్థులు వందేమాతరం డ్యాన్స్ బ్యాలెట్, గోపాలపట్నం జిల్లా పరిషత్ హైస్కూల్ 70 మంది విద్యార్థిని విద్యార్థులు జగతి సిగలో జాబిలమ్మకి జగతి, ఆనందపురం జిల్లా పరిషత్ హైస్కూలు 60 మంది విద్యార్థులు భవతు భారతం పేట్రీయాట్రిక్ సాంగ్, చంద్రంపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ 61 మంది విద్యార్థులు యూనిటి ఇన్ డైవర్సిటి, ఇతర పాఠశాలల నుండి విద్యార్థులు థింసా నృత్యం, పాడవోయి భారతీయుడు, పాడుదామా స్వేచ్ఛ గీతం తదితర నృత్యాలను ప్రదర్శించారు. ఈ వేడుకలలో జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లిఖార్జున, పోలీస్ కమిషనర్ సిఎం త్రివిక్రమ వర్మ, జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాథ్, జివిఎంసి కమిషనర్ సిఎం సాయి కాంత్ వర్మ, పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ, శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి, వంశీ కృష్ణ శ్రీనివాస్, పి.రవీంద్రబాబు, గ్రంథాలయ చైర్మన్ కొండా రమాదేవి, ఏసిపిలు, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# విశాఖలో దారుణ హత్య

## ఇద్దరు యువకుల మధ్య కొట్లాట ..హత్యకు దారితీసిన వైనం

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

స్వాతంత్ర్య దినోత్సవం నాడు విశాఖలో మరో దారుణ హత్య జరిగింది. ఈ ఘటన మద్దిలపాలెం వద్ద మంగళవారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే స్థానికంగా నివాసం జుత్తులోడు అనే పెయింటింగ్ పనులు చేసుకొనే యువకునికి మరో యువకునికి మధ్య ఏదో విషయంలో పిఠాపురం కాలనీ రైతు బజార్ సులభ కాంప్లెక్స్ వద్ద ఘర్షణ జరిగినట్టు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో ఇద్దరు యువకుల మధ్య తలెత్తిన వాదన కాస్తా కొట్లాటతో మొదలై దాడి చేసుకొనే వరకు వెళ్లారు. ఈ ఘటనలో జుత్తులోడు హత్యకు గురైయ్యాడు. సమాచారం అందుకొన్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొన్నారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కెజిహెచ్‌కు తరలించారు. హత్యకు దారి తీసిన గల కారణాలను గూర్చి ఆరా తీసున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎమ్మెల్యే గొల్లబాబూరావుకు స్వాగతం పలికిన తహశీల్దార్

నక్కపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త



మండల తహశీల్థార్ కార్యాలయం వద్ద మంగళవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ శాసనసభ్యులు గొల్లబాబూరావుకు తహశీల్దార్ ఎస్వి అంబేద్కర్, ఉపతహశీల్దార్ నీరభ ఆర్ఐ శివ, ఉపతహశీల్దార్ అశోక్, సర్వేయర్ మూర్తిలతోపాటు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు.

# కాంగ్రెస్ పార్టీ, ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయంల వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



నక్కపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త

నక్కపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర స్వతంత్ర దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేడేటి శంకర్రావు, మోటార్ యూనియన్ అధ్యక్షులు కర్రీ నానాజీల ఆధ్వర్యంలోని జాతిపిత మహాత్మా గాంధీ పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్స్‌కి పెన్నులు, చాక్లెట్లు పంచారు. గ్రామస్తులు డా.బత్తుల రఘు, నీల అశోక్, మొల్లేడి చిన్ని, దూది నగేష్, దేశెట్టి నాగేశ్వరరావు, కర్రి బాబురావు ముద్ద నాగేశ్వరావు, దేవవరపు బాలాజీ, అల్లాడి ఈశ్వరరావు, గంగిసెట్టి గణేశు, గంగిశెట్టి గణేశు పాల్గొన్నారు.

# వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంల వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుక

నక్కపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త



నక్కపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర స్వతంత్ర దినోత్సవం సంద ర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలోని జాతిపిత మహాత్మా గాంధీ పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమం ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోశల కాసులమ్మ, సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, ఉప సర్పంచ్ వీసం రాజులతోపాటు గొడుగుల బంగార్రాజు, కర్రి బాబ్జి, దేవరపు వెంకట సత్తయ్య, ముద్ద శ్రీను, అమలకంటి అప్పారావు, ఎల్లెటి సత్యనారాయణ, నవర నూకరాజు శర్మ, కర్రి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# వాడ వాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు



ఎస్.రాయవరం, ఆగస్టు 15, ప్రభాతవార్త

స్వాతంత్య దినోత్సవ వేడుకలతో వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మంగళవారం ఉదయం మండలం కేంద్రమైన ఎస్.రాయవరంలో ఎంపిడివో, తహశీల్ధారు, పోలీస్ స్టేషన్ ఇతర ప్రభుత్వ కార్యాలయాలలో జెండా పండుగను దేశభక్తి పొంగి పొర్లుతూ జరుపుకున్నారు. కొరు ప్రోలు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల నందు కమిటీ చైర్మన్ జానకి రాధ జెండా ఆవిష్కరణ కావించారు. అనంతరం పెద్దలు స్వాతంత్ర్యం ఫలాలు మనకు ఎలా సిద్ధించాయి అనే అంశాలను వివరించారు. అనంతరం ఆటలపోటీల్లో పాల్గొని గెలిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం కావించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అంగిరెడ్డి సుబ్బారావు, చేకూరి రాముడు, కొరపాటి గోపాలం, వంగలపూడి సత్యవతి, కోరా జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# శోభను సంతరించుకొనేలా..



స్వాతంత్ర్య దినోత్సవాలనగానే మొదట గుర్తొచ్చేది జెండానే! దీని తయారీ అనగానే కర్ణాటకలోనే బెంగేరీ గుర్తొస్తుంది. కానీ కొన్ని రాష్ట్రాల్లో మహిళా స్వయం సహాయక సంఘాలూ ఈ బాధ్యతను తీసుకున్నాయి.

❖ అందమైన కశ్మీరం ఉగ్రదాడులకీ నెలవే! అందుకే నిత్యం సైనిక పహారా తప్పనిసరి. ఈసారి ఆ సైనికుల భద్రత, పర్యవేక్షణల మధ్యే ఓ మహిళా బృందం జెండాల తయారీ ప్రారంభించింది. ఉత్తర కశ్మీర్‌లోని బొనియార్‌కు చెందిన స్వయం ఉపాధి సంఘం ఈ అవకాశాన్ని దక్కించుకుంది. వీళ్ళు తయారు చేసిన జెండాలు బొనియర్, ఉరితోపాటు పలుసరిహద్దు గ్రామాలకూ పంపిణీ అవుతాయి. కావాల్సిన సామగ్రినీ సైన్యమే స్వయంగా అందించింది.

❖ ఒడిశా గంజాం జిల్లా మహిళలు చేపట్టిన అవిశ్రాంత కృషి ఈ ఏడాది అక్కడి గ్రామాలన్నీ త్రివర్ణపతాక శోభను సంతరించుకొనేలా చేసింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ కార్యాలయాలు సహా ప్రతి ఇంటా జాతీయజెండా రెపరెపలాడాలని ప్రధాని ఇచ్చిన పిలుపుతో వీరికీ అవకాశం దక్కింది. మిషన్ శక్తి పేరిట 73 స్వయం సహాయక బృందాలలో 1700 మంది మహిళలు 4 లక్షల జాతీయ పతాకాలను తయారు చేశారు. దీన్ని సంపాదనగానే చూడటం లేదు. దేశభక్తిని చాటుకునే మార్గంగానూ భావించాం. అందుకే ఇష్టంగా, వేగంగా పూర్తిచేశాం అంటున్నారీ మహిళలు.



❖ తెలంగాలోని సిరిసిల్ల చేనేతకార్మికులు కూడా ఈ వేడుకల్లో భాగమయ్యారు. తెలంగాణసహా మరో 13 రాష్ట్రాల నుంచి అందుకున్న రూ.10 కోట్ల రూపాయల ఆర్డర్లకు లక్షలాది పతాకాలను తయారు చేసిచ్చారు. వీరిలోనూ మహిళల పాత్ర ఎక్కువే. ❑

# 'ఇండియన్ వరల్డ్ రికార్డ్స్'లో చోటు !




మహిళల హక్కులు మానవ హక్కుల గురించి అందరూ మాట్లాడతారు. కానీ అంతర్జాతీయ వేదికలపై వీటి గురించి ప్రసంగాలు చేస్తూ.. ఎంతోమందిలో చైతన్యం తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోంది యువ యాక్టివిస్ట్ దీపికా దేశ్వాల్. ఇటీవలే ముగిసిన 'హ్యూమన్ రైట్స్ యూత్ సమిట్-2023లో స్ఫూర్తిదాయక ప్రసంగం చేసి ఐరాస ప్రతినిధుల్నే కాదు.. ఎందరో దేశాధినేతల మనసు దోచుకుందామె. అయితే ఐరసా వేదికగా తానిలా ప్రసంగించడం ఇలా మూడోసారి తద్వారా యూఎన్ వేదికగా మూడుసార్లు ఉపన్యసించిన మొదటి అమ్మాయిగా, పిన్న వయస్కురాలిగా 'ఇండియన్ వరల్డ్ రికార్డ్స్'లో చోటు సంపాదించిందామె. వృత్తి రీత్యా లా ఆఫీసర్ ఆయిన దీపిక.. వక్తగానే కాదు, సమాజ సేవకురాలిగా, అథ్లెట్‌గానూ ఎంతోమందికి సుపరిచితం! ఈ నేపథ్యంలో ఈ యువ యాక్టివిస్ట్ గురించి కొన్ని విశేషాలు తెలుసుకుందాం...

**అథ్లెట్‌గా.. యూత్ లీడర్‌గా...** దీపిక చిన్నతనం నుంచి రాజకీయాలపై మక్కువ చూపేది. ఈ క్రమంలోనే ఢిల్లీ యూనివర్సిటీలో చదువుకునే సమయంలో ఆ విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘానికి (డియుఎస్‌యు) సెక్రటరీగా వ్యవహరించింది. ఎక్కువగా లింగ సమానత్వం, మానవ హక్కులపై దృష్టి సారించే ఆమె.. ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ఆయా అంశాలపై తలెత్తిన సవాళ్లు, సమస్యల పరిష్కారం దిశగా కృషి చేసింది. ఇలా ప్రజల మేలు కోరి ఆమె చేస్తోన్న సేవలకు గుర్తింపుగా ఇటీవలే జరిగిన 'ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించింది ఢిల్లీ ప్రభుత్వం. ఈ క్రమంలోనే సరస్వతీ విహార్ వార్డ్ 58 నుంచి పోటీ పడి గెలుపొందింది. మరోవైపు దీపిక క్రీడాకారిణి కూడా! రెజ్లింగ్ జూడో.. వంటి క్రీడల్లో పట్టు పెంచుకుంది. 'స్కూల్లో చదువుకునే రోజుల్లో బాస్కెట్‌బాల్ ఎక్కువగా ఆడేదాన్ని. మా నాన్న, అంకుల్ ఇద్దరూ రెజ్లర్లే. వాళ్ల స్ఫూర్తితో రెజ్లింగ్ ఎంచుకున్న నేను.. అంతర్ కళాశాల పోటీల్లో తొలిసారి పాల్గొన్నా. ఆపై ప్రొఫెషనల్ ట్రైనింగ్ తీసుకొని. ఢిల్లీ తరఫున జాతీయ స్థాయి క్రీడల్లో పోటీ పడ్డా. ఆరు బంగారు పతకాలు సాధించా. నాకు జూడో క్రీడలోనూ ప్రవేశం ఉంది. అని చెబుతోంది దీపిక.

**కొవిడ్ వారియర్‌గా...!** స్కూల్లో ఉన్నప్పట్నుంచే సమాజ సేవ చేయడంలో ముందుండేది దీపిక. ఇక కరోనా సమయంలో ఆమె సేవా గుణం మరింత విస్తృతమైంది. కొవిడ్ కేసులు అంతకంతకూ పెరుగుతున్న సమయంలో పంజాబ్‌లోని కొన్ని గ్రామాల్ని దత్తత తీసుకొని.. వారి ఆహారం, వైద్య సదుపాయాలు అందేలా చూసిందామె. ఢిల్లీలోని పలు గ్రామాలు, కాలనీలకు రేషన్ బియ్యం అందేలా చొరవ తీసుకుంది. అక్కడి సావన్ పార్క్, రాణా పార్క్, సిరాస్ పూర్ గ్రామం..వంటి ప్రాంతాల్లో ఆకలితో అలమటిస్తోన్న రోజువారీ కూలీలకు మూడు పూటలా భోజనం అందించి వారి ఆకలి తీర్చింది. అధికారులను సమన్వయం చేసుకుంటూ.. అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి వెంటిలేటర్లు, అంబులెన్స్ సేవలు అందేలా కృషి చేసింది. ఈ క్రమంలో తన నెలవారీ జీతాన్ని సేవల కోసమే వినియోగించిందామె. అంతేకాదు తన తల్లితో కలిసి మాస్కులు తయారుచేసి ఎంతోమందికి అందించిందామె. ఇలా ఆమె సేవల్ని గుర్తించిన అప్పటి పంజాబ్ ముఖ్యమంత్రి అమరీందర్‌సింగ్ వీడియో కాల్ చేసి ఆమెతో మాట్లాడారు. ఆమె సేవల్ని కొనయాడారు.

**బ్రేవరీ' గర్ల్ ! .....** అవసరార్థుల్ని ఆదుకోవడమే కాదు.. ప్రమాదంలో ఉన్న ఎంతోమంది అమ్మాయిల మాన, ప్రాణాలు కాపాడింది దీపిక. 2019లో సోషల్ మీడియాలో వేధింపులకు గురైన దాదాపు 80 మంది అమ్మాయిల్ని ఆ ఉచ్చులో నుంచి బయటపడేసి.. నేరస్థుల్ని ప్రభుత్వానికి పట్టించిందామె. ఈ క్రమంలోనే పంజాబ్ ప్రభుత్వం ఆమెను 'బ్రేవరీ అవార్డు'కు సిఫార్సు చేసింది. మరోవైపు.. వ్యభిచార కూపంలో చిక్కుకున్న అమ్మాయిలను రక్షించి వారికి పునరావాసం కల్పించడంలో కృషి చేసింది. గృహ హింసను ఎదుర్కొన్న పలువురు మహిళలకు కావాల్సిన సహాయ సహకారాలు అందించింది దీపిక. 'అమ్మాయిలు, మహిళలు ఎలాంటి కష్టంలో ఉన్నా ఆదురోవడానికి నేను సిద్ధంగా ఉంటా. అయితే చాలామంది కుటుంబ సభ్యుల ఒత్తిడి, భయకం కారణంగా తామెదుర్కొనే హింస గురించి బయటపెట్టలేకపోతున్నారు. దీనివల్ల నేరాలు పెరుగుతాయే తప్ప తగ్గవు. కాబట్టి మహిళలపై జరుగుతున్న నేరాలు తగ్గుముఖం పట్టాలంటే వారు ధైర్యంగా బయటికి రావాలి. తమపై జరిగిన హింస గురించి పోలీసులకు ఫిర్యాదు చేయాలి. అప్పుడే నేరస్తులకు శిక్ష పడుతుంది. స్త్రీలకు న్యాయం జరుగుతుంది. అంటుంది దీపిక. మరోవైపు అమ్మాయిలు, మహిళల కోసం పలు వర్క్‌షాప్స్ ఏర్పాటుచేసి స్వీయ రక్షణ నైపుణ్యాలూ నేర్పించిందీ యువ యాక్టివిస్ట్.



**హక్కుల పరిరక్షకురాలు ! ......** మానవ హక్కులు, మహిళల హక్కులపై పోరాడడంలోనూ ముందుంటుంది దీపిక. గతంలో రెండేళ్ల పాటు ఐరాస మానవ హక్కుల మండలికి మన దేశం తరఫున ప్రాతినిథ్యం వహించిన ఆమె.. ఈ క్రమంలో నాలుగు ప్రముఖ అతర్జాతీయ సంస్థలతో కలిసి పనిచేసింది. 'మానవ హక్కులు-మహిళా హక్కులు అనే అంశంపై ఇప్పటికే రెండుసార్లు ఐరాస వేదికగా ప్రసంగించిన దీపిక. ఇటీవలే ముగిసిన 'హ్యూమన్ రైట్స్ యూత్ సమిట్-2023లో మూడోసారి ఇదే అంశంపై ప్రసంగించింది. ఇలా తన ప్రసంగంతో ఈ సమావేశంలో పాల్గొన్న 150 దేశాల ప్రతినిధులు, పలువురు దేశాధినేతల్ని ఆకట్టుకుందామె. తద్వారా 2018-2023 మధ్యలో మూడుసార్లు ఐరాసలో ప్రసంగిచిన తొలి భారతీయ అమ్మాయిగా, పిన్న వయస్కురాలిగా 'ఇండియన్ వరల్డ్ రికార్డ్స్'లో చోటు సంపాదించింది. అంతేకాదు. దీనిపై 'గిన్నిస్ బుక్'లోనూ తన పేరును రిజిస్టర్ చేసుకోనున్నట్లు చెప్పుకొచ్చింది దీపిక. ❑

# త్రివర్ణ ఇడ్లీలు

మల్లెపూల ... వేడివేడి

మనందరికీ ఇష్టమైన ఫలహారాలు ఇడ్లీ, ఉప్మా, ఎక్కువమంది, ఎక్కువసార్లు అవే తింటాం. కొబ్బరిపచ్చడి, సాంబార్‌లతో ఇడ్లీ ఆహా అనిపిస్తే.. అల్లం, మిర్చి జీడిపప్పులతో ఉప్మా వహ్వా అనిపిస్తుంది.

## పాలక్ ఇడ్లీ



**కావలసిన పదార్థాలు :** రవ్వ, మందపాటి అటుకులు, పెరుగు-కప్పు చొప్పున, ఉప్పు-తగినంత, వంటసోడా-అరచెంచా, నీళ్లు- అరకప్పు.

**తయారీ :** పాలకూర శుభ్రం చేసి 3 నిమిషాలు ఉడికించి, చల్లారిన తర్వాత గ్రైండ్ చేయాలి. ఒక పాత్రలో ఇడ్లీ పిండి, కారం, ఉప్పు, గరం మసాలా, పాలకూర పేస్టు వేసి బాగా కలపాలి. ఈ పిండితో ఇడ్లీ వేసి 10 నుంచి 12 నిమిషాలు ఆవిరి మీద ఉడికించాలి అంతే ఆరోగ్యకరమైన పాలక్ ఇడ్లీ వేడి వేడిగా సర్వ్ చేయండి.

## రవ్వ ఇడ్లీ



**కావలసిన పదార్థాలు...** ఇడ్లీ పిండి-3 కప్పులు, పాలకూర-2 కప్పులు, ఉప్పు-తగినంత, కారం, గరం మసాలా- టీస్పూన్ చొప్పున

**తయారీ..** అటుకులు అరగంట నానబెట్టండి. పెరుగులో వంటసోడా, రవ్వ వేసి బాగా కలిపి 30 నిమిషాలు నానవివ్వాలి. నాన అటుకుల్లో కొని నీళ్లుపోసి మెత్తగా మెదపండి. రవ్వలో అటుకులు పేస్టు, ఉప్పువేసి బాగాకలపండి. అసరమైతే కొద్దిగా నీరు జోడించండి. ఇడ్లీ ప్లేట్లలో పిండి వేసి, పెద్ద సెగ మీద 5 నిమిషాలు, సన్న సెగ మీద మూడు నిమిషాలు ఉడికించండి.

## క్యారట్ ఇడ్లీ



**కావలసిన పదార్థాలు..** ఉప్మా రవ్వ, పెరుగు-2 కప్పుల చొప్పున, క్యారెట్-ఒకటిన్నర కప్పు, ఉప్పు-తగినంత, ఈనో ఫ్రైట్ సాల్ట్-చెంచా.

**తయారీ :** ఒక పాత్రలో రవ్వ, పెరుగు, ఉప్పు వేసి బాగా కలిపి, 20 నిమిషాలు నానపెట్టండి. అందులో క్యారెట్ పేస్టు, ఈనో ఫ్రైట్ సాల్ట్ వేసికలియపేండడి. ఈ మిశ్రమంతో ఇడ్లీలు వేసి 10 నుంచి 12 నిమిషాలు ఉడికించండి. వేడి క్యారెట్ ఇడ్లీలను సాంబార్ లేదా చట్నీతో ఆరగించి ఆనందించండి. ❑

# వీరికి నోటి పరిశుభ్రత ముఖ్యం

గర్భవతి తన నోటి ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకోవడం ఎంతో అవసరం. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. గర్భవతుల్లో సాధారణంగా 'ప్రెగ్నెన్సీ జింజివైటిస్' అనే చిగుర్ల వ్యాధి వస్తుంటుంది. ఇది గర్భధారణ జరిగిన రెండో నెలలో కనిపిస్తుంటుంది. ఒకవేళ ఆ మహిళకు ముందే చిగుర్ల సమస్య ఉంటే అది గర్భధారణ తర్వాత మరింత తీవ్రమవుతుంది. ఇలాంటి సమయాల్లో నోటి శుభ్రతకు తగిన ప్రాధాన్యం ఇవ్వకపోతే చిగుర్లలో వాపురావడం లేదా నోటిలో కణుతులు, నాన్ ఇన్‌ఫ్లమేటరీ, నాన్ క్యాన్సరస్ వంటి గడ్డలు పెరగవచ్చు. అంతేకాదు.. గర్భధారణ సమయంలో నోటి ఆరోగ్యాన్ని చక్కగా కాపాడుకోకపోతే నిర్ణీత వ్యవధి కంటే చాలా ముందుగానే ప్రసవం కావడం (నెల తక్కువ బిడ్డలు పుట్టడం), చాలా తక్కువ బరువుతో బిడ్డ పుట్టడం వంటి సమస్యలు రావచ్చు. నోటి శుభ్రత పరంగా దీనికి కారణాలూ ఉన్నాయి. నోటిలో ఉండే హానికరమైన బ్యాక్టీరియా రక్త ప్రవాహంతో పాటు కలిసిపోయి గర్భసంచికి చేరి, ప్రోస్టాగ్లాండిన్ వంటి రసాయనాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. అదే గర్భధారణ వ్యవధికి ముందే ప్రసవానికి (ప్రీ-మెచ్యూర్ లేబర్‌కు) దారితీసే అవకాశం ఉంది. అందుకే గర్భవతులు నోటి ఆరోగ్యాన్ని, పరిశుభ్రతను (ఓరల్ హైజీన్‌ను) ఎంత బాగా పాటిస్తే.. కాబోయే తల్లికే కాదు.. పుట్టబోయే బిడ్డకూ మేలు చేస్తుంది. ఇదే విషయాన్ని ఇటీవలి కొన్ని పరిశోధనలూ వెల్లడిస్తున్నాయి.



# కాలుష్య రక్షణకు జాగ్రత్తలు

చర్మ సోయగాన్ని దెబ్బతీసే వాటిలో కాలుష్యం ప్రధానమైనది. కాలుష్యం ప్రభావంతో చర్మం రంగు మారడం, మచ్చలు ఏర్పడడం, వయసు పైబడినట్టు కనిపిస్తుంది. చర్మంగరుకుగా మారుతుంది. ఈ సమస్యలు ఎదురవకూడదంటే కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి. అవేమిటంటే..



- ఇంటి నుంచి బయటకు వెళ్లినప్పుడు తలచుట్టూ స్కార్ఫ్‌లేదా దుపట్టా కప్పుకోవాలి.
- ఎండ పూట అడుగు బయట పెట్టేముందు సన్‌స్క్రీన్ రాసుకోవడం మరచిపోవద్దు. అవసరమైతే గొడుగు వెంట తీసుకెళ్లాలి.
- రాత్రిపూట నిద్రపోయే ముందు ఒంటికి మాయిశ్చరైజర్ రాసు కోవాలి.
- వారంలో ఒకసారి అయినా నూనెతో స్నానం చేయాలి. దాంతో చర్మం మీద నూనెలు నిలిచి ఉంటాయి.
- సబ్బు బదులు అప్పుడప్పుడూ కుంకుడు కాయల పొడి, సెనగపిండి, పసుపులో తగు మోతాదులో నీళ్లు కలిపి స్నానం చేసేట ప్పుడు ఒంటికి రుద్దుకోవాలి.
- ఇంటికి వచ్చిన తరువాత వేడినీళ్లు, స్క్రబ్బర్‌తో ముఖం కడుక్కో వాలి. ఇలా చేస్తే ముఖం మీది మలినాలు, మురికి తొలగిపోతాయి.
- ఈ జాగ్రత్త లతో పాటు పోషకాహారం తీసుకోవడం ముఖ్యమే. దాంతో ఒంట్లోని విష పదార్థాలు బయటకు వెళతాయి. చర్మం నిగారింపు సంతరించుకుంటుంది. ❑

# ఏది ముఖ్యమైతే అదే కొనండి



ఇంట్లో సరకులు కొనే ముందు మన దగ్గర ఏముంది, ఏంలేదు అని నిశితంగా పరిశీలించి కొనుక్కునే మహిళలు.. మేకప్ సామాన్ల దగ్గరకు వచ్చేటప్పటికి వీటన్నిటిని పక్కకు నెట్టేస్తుంటారు. కొత్త ఉత్పత్తి బాగుందనో, డిస్కౌంటు ఉందనో ఒకటికి రెండు కొనేస్తుంటారు. అలా కాకుండా ఒక ప్రణాళికను సిద్ధం చేసుకుని స్టోర్‌కి వెళితే డబ్బు , సమయం రెండూ ఆదా అవుతాయి అంటున్నారు నిపుణులు.

◆ మాయిశ్చరైజర్ లేకుండా మేకప్ మొదలవదు. కాబట్టి ముందుగా అవసరం మేరకు దీన్నే తీసుకోవాలి. నచ్చిన లేదా మీ చర్మానికి సరిపడే బ్రాండ్‌లను ఎంచుకోండి.

◆ చర్మం మీద రంధ్రాలు ఎక్కువగా ఉంటే వాటిని కవర్ చేసుకోవడానికి ప్రైమర్‌ను వినియోగిస్తుంటారు. మాయిశ్చరైజర్ తర్వాత ప్రాధాన్యత దీనికి ఇవ్వాలి.

◆ లిప్‌స్టిక్‌లను బ్రాండ్, కొత్తరకం అనికాకుండా మనం వేసుకునే రంగులకే ప్రాధాన్యమివ్వాలి.

◆ మార్కెట్లో ట్రెండ్స్‌కి అనుగుణంగా రకరకాల కాటుకలు తెచ్చిపెడుతున్నారు. వాటర్ ప్రూఫ్ పేరుతో విక్రయాలు చేస్తున్నారు. వాటిలో చాలా బ్రాండ్‌లు రాసుకోవడం వల్ల కళ్లు పొడారుతుంటాయి. దీనివల్ల డ్రైనెస్ సమస్యలు వస్తుంటాయి. అలా కాకుండా మీరు ఎప్పుడు వాడే వాటినే ఎంపిక చేసుకోండి. ఇలా బ్లష్‌లు, ఐషాడోలు, లిప్‌లైనర్లు లాంటి మేకప్ వస్తువులను కొనేటప్పుడు ప్రణాళిక బద్ధంగా ఉంటే ఇక్కడా పొదుపు సాధ్యమవుతుంది.

**చెలి చిట్కా**

చాకు జిగురుగా మారి తరగడానికి వీలుగా లేకపోతే, వెనిగర్‌లో ముంచిన స్పాంజితో తుడిస్తే సరి. ❑

# దైవారాధన వల్ల జ్ఞానం లభ్యం

ఆధ్యాత్మికం



మనిషి దైనందిన జీవితంలో.. భగవంతున్ని అనేక రూపాలుగా భావించి, మలుచుకుని, ఆరాధిస్తున్నాడు. పూర్వం నుండి కూడా ఒక్కో మతానికి ఒక్కో రూపంగా, అనేక పేర్లతో పిలుస్తూ.. దైవారాధనచేస్తున్నారు. భగవంతుడు ఒక్కడే అనే నానుడి అనేక గ్రంథాలు విశదపరుస్తున్నా కూడా.. కులదైవాలుగా విశ్వసించడం అనాది నుండి ఆచార వ్యవహారంగా మారు పోయింది. భగవంతుడు నిరాకారుడు. అంటే ఆకారం లేనివాడు. అందుకే ఆత్మతో పోల్చుకుంటాము. శిలను శిల్పంగా మలిచి, ప్రతిష్టించి పూజలు చేస్తున్నాము. కానీ అందుకలడు ఇందు లేడనే సందేహం వలదని సాక్షాత్తు విష్ణు స్వరూపుడైన ప్రహ్లాదుడు విశ్వసించాడు. భగవంతుడు పంచభూతాలలో నిక్షిప్తమై ఉన్నాడు. దైవారాధన వలన మనిషి జ్ఞానాన్ని పొందుతాడు. మనసు నిర్మలం చేత కామ, క్రోధ, మోహ, మద మత్సరాలను విడనాడి, మానవత్వానికి మరో రూపంగా జీవించగలుగుతాడు. దైవాన్ని ఆరాధించడం వలన కలిగే ఫలితం అనన్యమైనది. ధ్యానించడం వలన పాపాలు తొలగవు. పరమార్థ స్వరూపాన్ని అందులోని తాత్వికతను గుర్తైననాడే మనిషి నడవడికలో మార్పు వస్తుంది. ఆ మార్పు వలన జీవన సరళిలో స్పష్టత చేకూరినప్పుడే మనిషి కోరిక సఫలీకృత మైందని గ్రహించాలి. భారం మొత్తం భగవంతునిపై వేసి, మనం తేలిక పడినంత మాత్రాన కష్టాలు తీరిపోవు. చేసే పని సవ్యంగా జరగాలని విశ్వసిస్తూ.. పట్టుదలతో పూర్తి చేసినప్పుడే మనిషి గెలిచినట్లు. దైవారాధన అంటే ఆత్మవిశ్వాసం, నమ్మకం, ధైర్యం, ఇవి కలిగినప్పుడే ఫలితమనేది పొదిలో ఇమడగలుగుతుంది. మనిషి జీవితానికి ఒక సార్థకర చేకూరుతుంది. దైవారాధన వలన మనసుకు స్థిమితం కలుగుతుంది దీనివలన అజ్ఞానమనే చీకటి తొలగి, మనిషి మసలుకోవాల్సిన తీరు ఏర్పడుతుంది. సవ్యంగా నడిచినప్పుడే జన్మ ఫలితానికి ఒక నిండుదనం వస్తుంది. కోరికతో ఫలితం రాదు. దీనికి కష్టం పట్టుదల, తోడైతేనే ఫలితం సిద్ధిస్తుంది. ❑

# తక్కువ స్థలంలో ఎక్కువ మొక్కలు



తక్కువ స్థలంలోనూ ఎక్కువ మొక్కలు పెంచాలా? కంపానియన్ ప్లాంటింగ్ విధానాన్ని అనుసరించండి. మూడు నాలుగు రకాల మొక్కలను విధానంలో ఒకే తొట్టెలో కలిపి నాటితే.. ఎదుగుదలకు సాయపడుతూనే పరాగసంపర్కం, కీటకబారి నుంచి తప్పించడంలో మొక్కలు ఒకదానికొకటి సాయపడతాయి.

ఈ విధానంలో కాయగూరలు, ఆకు కూరలు లేదా పూల మొక్కలను ఒకే తొట్టెలో కలిపి పెంచొచ్చు. టొమాటో మొక్కలను పెంచాలన్నప్పుడు దానికి తోడుగా పచ్చిమిర్చి, తులసి వంటి మొక్కలు నాటాలి. మొక్కకు చీడపట్టకుండా ఇవి కాపాడతాయి. వెడల్పుగా ఉన్నతొట్టెను ఎంచుకొని సేంద్రియ ఎరువులు కలిపిన మట్టిని నింపాలి. ఎప్పటికప్పుడు నీటి సౌకర్యాన్ని అందిస్తే చాలు. టొమాటో మొక్కలు ఎదుగడానికి అవసరమయ్యే వాతావరణాన్ని కంపానియన్ మొక్కలు అందించడమే కాకుండా తెగుళ్లు, శిలీంద్ర వ్యాధులను దరిచేరనివ్వవు. అలాగే తులసి మొక్క నుంచి వచ్చే సువాసన టొమాటో మొక్కపై కీటకాలను దరిచేరనివ్వదు.

**పూల మొక్కలతో..** టొమాటోకు మరోపక్క బంతి, చామంతి పెంచినా ప్రయోజనాలెక్కువే. టొమాటో ఎత్తుగా పెరిగినా, ఆ నీడలో హైబ్రిడ్ బంతి, చామంతి మొక్కలకు ఎదుగుదల సమస్య ఉండదు. చీడ బెడద లేకుండా చూడాలి. తొట్టె పెద్దదిగా ఉంటే లోపలి వైపు చుట్టూ పెట్యూనియాలాంటి ఆర్నమెంటల్ ప్లాంట్స్ నాటొచ్చు. టొమాటో, బంతి చామంతి, ఆర్నమెంటల్ ఫ్లవర్స్ విరబూసి తోటకే ప్రత్యేకమవుతాయి. ఈ విధానంలో టొమాటో పువ్వులు కాయలుగా మారడానికి పాలీనేటర్స్ ప్లాంట్స్‌గా బంతి పూలు పరాగసంపర్కానికి దోహదపడతాయి. వీటి నుంచి విడుదలయ్యే ఒక రకమైన రసాయనం ప్రభావంతో టొమాటోపై చేరే పురుగులు, తెల్లదోమలను దరిచేరవు.

**ఆకుకూరల్లో ..** కూరగాయలు, ఆకుకూరలు పెంపకంలోనూ ఈ విధానం దిగుబడి ఎక్కువగా ఉంటుంది. తోటకూర, బచ్చలి, పుదీనాకు తోడుగా పొద్దుతిరుగుడు పూల మొక్కలను చుట్టూ నాటితే మంచిది. కొత్తిమీరకు టొమాటో తోడు మంచిది. ప్రయోజనకరమైన కీటకాలను కొత్తిమీర పరిమళం ఆకర్షిస్తుంది. దీంతో టొమాటోకి ఎదురయ్యే చీడను దరికి రానివ్వదు. టొమాటోతోపాటు ఉల్లి కాడలను కూడా పెంచుకోవచ్చు. ❑

16-08Pg7exHMNWJQE:Layout 1 1/1/02 6:19 AM Page 1



# పంద్రాగస్టుకు ఎర్రకోటకు వెళ్లని ఖర్గే

## మాజీ ప్రధానుల కృషిని వివరించిన ఏఐసిసి నేత



**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** ఎర్రకోటవద్ద నిర్వహించిన స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో ప్రముఖులకోసం ప్రతిపక్ష నేతలకోసం వేసిన కుర్చీల్లో మల్లిఖార్జున్‌ఖర్గేకు కేటాయించినస్థానం ఖాళీగా కనిపించింది. మూడోనెంబరు సీటును కేటాయించినా కూడా ఖర్గే ఈ వేడుకలకు హాజరుకాలేదు. తనకు కొంత నలతగా ఉందని అందువల్లనే రాలేదని చెప్పుకొచ్చారు. అంతేకాకుండా రికార్డుచేసిన విడియో సందేశం విడుదలచేసారు. గతంలో ప్రధానమంత్రులుగాపనిచేసినవారు చేసిన కృషిని ప్రస్తుత ప్రభుత్వం ప్రతిపక్షాలను పట్ల వ్యవహారిస్తున్న తీరుపై ఆయన ఆక్షేపణ వ్యక్తంచేసారు. ఖాళీగా ఉన్న కుర్చీల్లో ఖర్గేకు కేటాయించిన స్థానం కూడా కనిపించి చర్చకు దారితీసింది. అయితే ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఖర్గే మొట్టమొదటిసారి అధ్యక్షహోదాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తన ప్రసంగంలో ఖర్గే మాట్లాడుతూ తనకు కంటిసమస్య కారణంగా ఎర్రకోటకువెళ్లలేకపోయానని అంతేకాకుండా తన ఇంటివద్ద కాంగ్రెస్ కార్యాలయాల్లో పతాకావిష్కరణచేయాల్సి ఉందన్నారు. దీనికితోడు ప్రధానమంత్రికి ఏర్పాటుచేసిన సెక్యూరిటీ కూడా ఇబ్బందులు ఉంటాయని, హోంమంత్రి, రక్షణమంత్రి, స్పీకర్‌లు వెళ్లేంతవరకూ ఎవ్వరినీ వదలరని అందువల్ల తానున హాజరుకాలేకపోయానన్నారు. తన విడియోసందేశంలో ఖర్గే స్వాతంత్ర్య సమరయోధులు మహాత్మాగాంధీ, జవహర్‌లాల్‌నెహ్రూ, సర్దార్ వల్లభ్‌భాయ్‌పటేల్, నేతాజీ సుభాష్‌చంద్రబోస్, మౌలానా ఆజాద్, రాజేంద్రప్రసాద్, సరోజిని నాయుడు, బిఆర్ అంబేద్కర్‌లకు నివాళులర్పించారు. భారత మొదటిప్రధాని నెహ్రూచేసిన కృషినికొనియాడిన ఖర్గే ఇతర ప్రధానలు ఇందిరాగాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రి, రాజీవ్‌గాంధీ, పి వి నరసింహారావు, మన్మోహాన్ సింగ్‌లు జాతినిర్మాణంలో చేసిన కృషిని ప్రస్తావించారు. అంతేకాకుండా బిజెపి ప్రధాన మంత్రి అటల్‌బిహారీ వాజ్‌పేయిని కూడా గుర్తుచేసారు. అయితే నేడు కొందరు భారత్ గడచినకొన్నేళ్లనుంచే అభివృద్ధిచెందుతోందని చెపుతున్నారని పరోక్షంగా ప్రధానిమోడీని విమర్శించారు. వాజ్‌పేయితోపాటుప్రతి ఒక్క ప్రధానమంత్రి కూడా అభివృద్ధికి అనేక చర్యలు తీసుకున్నారన్నారు. నేటిప్రజాస్వామ్యంలో రాజ్యాంగం, స్వయంప్రతిపత్తి సంస్థలకు ముప్పు వాటిల్లిందని, ప్రతిపక్ష వాణిని నొక్కిపెట్టేంకు కొత్తదారులు వెతికారని, సిబిఐ, ఇడి, ఐటి దాడులేకాకుండా ఎన్నికల సంఘం కూడా నిర్వీర్యం అవుతున్నదని అన్నారు. ప్రతిపక్ష ఎంపిలను అణిచివేస్తూ వారిని సస్పెండ్‌చేస్తున్నారని, మైకులు మూగబోతున్నాయని, ప్రసంగాలు రికార్డులనుంచి తొలగిస్తున్నారన్నారు.

ఐఐఎంలు, ఎయిమ్స్, స్పేస్ ఆటమిక్ రీసెర్చి వంటి వాటిప్రగతిని ప్రస్తుత ప్రభుత్వం విస్మరిస్తోందని అన్నారు. లాల్‌బహదూర్‌శాస్త్రి, ఇందిరాగాంధీ విధానాలే భారత్‌ను ఆత్మనిర్భర్‌భారత్‌గా చేసాయని ఇపుడున్న ప్రభుత్వాలు పేర్లు మార్చి వాటినే మళ్లీ తెస్తున్నాయని దుయ్యబట్టారు. ముందు అచ్చేదిన్ అన్నారని, ఇపుడు కొత్తభారత్ అన్నారని, ఇపుడు అమృత్‌కాల్ అని చెపుతున్నారని, వారి వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు పేర్లు మారుస్తున్నారని ఖర్గే అన్నారు.

# టిడిపి అధికారంలోకి రాగానే పంచాయతీలకు పూర్వవైభవం

## -పసుపు రైతులకు హార్టికల్చర్ సబ్సిడీల పునరుద్ధరణ

## 'యువగళం' పాదయాత్రలో నారా లోకేష్



**అమరావతి, ఆగస్టు 15, ప్రభాతవార్త ప్రతినిధి:** హక్కుల కోసం పోరాడే సర్పంచ్‌లకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ అన్నారు.. పంచాయతీలకు తిరిగి పూర్వవైభవం తీసుకొస్తామని ఆయన హామీ నిచ్చారు. యువగళం పేరుతో లోకేష్ చేపట్టిన పాద్రయాత్ర మంగళవారం185వ రోజుకు చేరుకుంది. మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో ఆయన పర్యటిస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా చేతపట్టి ఫ్రీడమ్ వాక్‌లో పాల్గొన్నారు. నిడమర్రులో ఉమ్మడి గుంటూరుజిల్లా సర్పంచ్‌లు లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ప్రభుత్వం కొల్లగొట్టిన 14,15 ఆర్థిక సంఘం నిధులు తిరిగి ఇప్పించేలా చొరవ తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. పంచాయతీ రాజ్‌శాఖ మంత్రిగా లోకేష్ తీసుకొచ్చిన ఎన్నో సంస్కరణలను వైకాపా ప్రభుత్వం నిర్వీర్యంచేసిందని పలువురు సర్పంచ్‌లు మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే పంచాయతీలను ఏవిధంగా అభివృద్ధి చేస్తుందో ఎన్నికల మేనిఫెస్టోలో రూపొందించాలని సర్పంచ్‌లు విజ్ఞప్తిచేశారు. అదేవిధంగా సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్పీటిసిల కుటుంబ సభ్యులకు ఏడాదిలో ఒక రోజు తిరుమల స్వామివారి బ్రేక్ దర్శనం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌లు విజ్ఞప్తి చేశారు.లోకేష్‌ను కలిసిన దుగ్గిరాల పసుపు రైతులు మంగళగిరి నియోజకవర్గం నిడమర్రు సెంటర్‌లో దుగ్గిరాలకు చెందిన పసుపు రైతుల నారా లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందించారు.. గతంలో దేశవాళీ టేకూరిపేట రకం విత్తనం పంటకు ప్రపంచ వ్యాప్తంగా మంచి డిమాండ్ ఉండి రైతులు, వ్యాపారులకు లాభదాయకంగా ఉండేదన్నారు. కాలక్రమంలో ఆ రకం పంట అంతరించి పసుపు పంట విస్తీర్ణం కూడ తగ్గిపోయిందన్నారు. నేలరకం పసుపు విత్తనాలు మాకు అందుబాటులోకి తెచ్చినట్లయితే ఇత రాష్ట్రాల మాదిరిగా మాకు గిట్టుబాటు ధరలు లభించే అవకాశం ఉందని రైతులు పేర్కొన్నారు. గతంలో హార్టికల్చర్ శాఖ తరపున హెక్టారుకు రూ.12,500 సబ్సిడీ అందించేవారని, 2020లో తర్వాత ఎలాంటి రాయితీలు రావటం లేదని అన్నారు. ఆర్బీకేల్లో వైకాపాకు అనుకూలంగా ఉన్నవారి పంటలు మాత్రమే నమోదు చేస్తున్నారని అన్నారు. ఈ-నామ్ టెండర్ విధానం వల్ల రైతులు అవగాహన లేక పసుపును మార్కెట్‌యార్డుకు తీసుకురావటం లేదన్నారు. ఓపెన్ ఆక్షన్ లేకపోవటంతో దళారుల ప్రమేయంతో పసుపు రైతులు ఇబ్బందులు పడుతున్నారని, మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యలు పరిష్కరించాలని రైతులు వేడుకున్నారు. ఈసందర్భంగా లోకేష్ స్పందిస్తూ.. వ్యవసాయంపై అవగాహన లేని సిఎం కారణంగా రాష్ట్రంలో రైతాంగం నానా అగచాట్లు పడుతోందన్నారు.. రైతులకు అవసరమైన విత్తనాలను కూడ సరఫరా చేయకపోవటం ఈ ప్రభుత్వ దివాళాకోరు తనానికి అద్దం పడుతోందన్నారు. తెదేపా అధకారంలోకి రాగానే పసుపు పంటకు హార్టికల్చర్ సబ్సిడీలను అందిస్తామన్నారు. రైతులు కోరుకుంటున్న విధంగా సేలం రకం విత్తనాలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. నాణ్యమైన విద్యుత్‌తోపాటు పసుపు పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందిస్తామని చెప్పారు. మెరుగైన మార్కెటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధరలు లభించే లా చర్యలు తీసుకుంటామన్నారు.

# త్యాగధనుల ఆశయ సాధనకై పునరంకితం కావాలి

## రైల్వేలో జరిగిన స్వాతంత్ర్య వేడుకలో డిఆర్ఎం మనీష్ అగర్వాల్



**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 15 ప్రభాతవార్త** దేశ స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం అలుపెరగని పోరాటం చేసిన త్యాగధనులు, మహనీయులు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని డిఆర్ఎం మనీష్ అగర్వాల్ అన్నారు. స్థానిక రైల్వే క్రీడా మైదానంలో మంగళవారం జరిగిన 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గుంతకల్లు రైల్వే డివిజనల్ ప్రధాన కేంద్రంలో ఆనందోత్సాహాలతో మధ్య ఆడంబరంగా జరిగాయి. నిర్ణీత కార్యాక్రమం ప్రకారం డిఆర్ఎం మనీష్ ఆగర్వాల్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి ఆర్‌పిఎఫ్, రైల్వే పాఠశాల విద్యార్థులు, భారత స్కౌట్ , గైడ్స్‌లు సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ రైల్వేసిబ్బందికి పంపిన సందేశాన్ని, డివిజన్‌సాధిస్తున్న ప్రగతి ఫలాలను వివరించారు. సమావేశంలో అదనపు డిఆర్ఎంలు సూర్యనారాయణ సుధాకర్, సిఎంఎస్ డాక్టర్, ప్రభావతి గజలక్ష్మి, రైల్వేఉన్నతాధికారులు జయశంకర్ చౌహాన్, కుందా ప్రదీప్‌బాబు, మురళీకృష్ణ, మనోజ్, శ్రావణ్‌కుమార్, అక్కిరెడ్డి, మంగా చార్యులు, గంగరాజు, సుదర్శన్‌రెడ్డి, వీరయ్య, రైల్వేపాఠశాల ప్రిన్సిపాల్ బి.మధుసూధన్‌రావు, రైల్వేసిబ్బంది, రైల్వే కుటుంబాలు, తదితరులు పాల్గొన్నారు. డివిజనల్‌ప్రధాన కేంద్రంలోని రైల్వే ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యాలయంలో రైల్వే ఎ స్పీ చౌడేశ్వరి పతాకావిష్కరణ గావించి ప్రతిభా సామర్థ్యాలను కనబర్చిన సిబ్బందికి ప్రశంసాపత్రాలను సమర్పించారు. అలాగే డిఆర్ఎంకార్యాలయం, రైల్వే ఆసుపత్రి, డీజిల్ షెడ్, రైల్వేక ఒర్కు, రైల్వే స్టేషన్, రైల్వే కార్యాలయాలు తోపాటు రైల్వేకార్మిక సంఘాల కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

# రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ రంగాలపై ఆకట్టుకున్న అలంకృత శకటాలు

## - విద్యా, వైద్యం, గ్రామ సచివాలయ శకటాలకు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయబహుమతులు

**విజయవాడ,ఆగస్టు15,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ స్థానిక ఇందిరాగాంధీ నగర పాలక సంస్థ క్రీడా మైదానంలో 76వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రదర్శించిన అలంకృత శకటాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి,స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఇవి కొత్త శోభను తీసుకుని వచ్చాయి.విద్యావ్యవస్థలో మార్పులు తదితరంశాలపైన,,నాడు,నేడు,వైద్యరంగంలో సంస్కరణలు,నూతన విద్యావిధానం,గ్రామ,వార్డు సచివాలయం,మనబడి.నాడు,నేడు, గ్రహనిర్మాణం తదితరంశాలు కీలకంగా శకటాల ప్రదర్శన జరిగింది,నవరత్నాల పరిధిలో సంక్షేమ పథకాలు ఎలా పొందాలి వివరించారు.పారి శ్రామిక అభివృద్ధి, జగనన్నకాలనీలు,పేదలకు ఇళ్లస్థలాలు, ఇళ్ళ నిర్మాణం తదితరం పథకాలను శకటాలు చక్కగా విశదీకరించాయి, రాష్ట్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా చేపట్టిన ప్రగతిని,వివిధ సంక్షేమ కార్యక్రమాలను కళ్ళకు కట్టినట్లుగా వివరించేందుకు మొత్తం 13 శకటాలను ఈ సా ్వతంత్ర్య దినోత్సవ వేడుకలలో ప్రదర్శించబడ్డాయి కమీషనరు టి.విజయకుమార్‌రెడ్డి, జాయింట్ డైరెక్టరులు టి,కస్తూరిబాయ్, కిరణ్‌కుమార్ వారి సిబ్బంది పర్యవేక్షించారు,ఈ శకటాలను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాలొ ్గన్న ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గమనించి,ఆయా శాఖల వారిని అభినందించారు.ఈ శకటాల్లో విద్యా.వైద ్యం,. గ్రామ సచివాలయాల ప్రతిబించే రీతిలో ప్రదర్శించిన శకటాలు వరుసగా ప్రథమ,ద్వితీయ.,తృతీయ బహుతులను గెలుచుకున్నాయి.వారికి సీఎం జగన్ అవార్డులను అందించారు.మైదానంలో కవాతు చేసిన వివిధ పోలీసుల దళాలకు,ఉత్తమ పోలీసు అధికారులకు,ఆయా శాఖల వారికి సీఎం జగన్ అవార్డులు.పతకాలు అందచేసారు.



ప్రథమ బహుమతి గెలుచుకున్న విద్యాశాఖ శకటం

# టిటిడి ఉద్యోగులందరికీ ఇంటి స్థలాలు

## - సెప్టెంబర్ 18న సిఎం ఇంటి స్థలాల పంపిణీ

## - వడమాలపేట ప్రాంతంలో 310 ఎకరాల పరిశీలనలో టిటిడి ఛైర్మన్ భూమన



**తిరుమల,ఆగస్టు 15ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులందరికీ ఇంటిస్థలాలు ఇచ్చే బాధ్యత తాను తీసుకుంటానని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఉద్యోగులు అంతర్గత ఇబ్బందులు విడనాడి ఏకంగా తమకు సహకరించాలని కోరారు. ఇక్కడ ఉద్యోగులకు ఇంటిపట్టాలు సెప్టెంబర్ 18వతేదీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పంపిణీ చేస్తారన్నారు. అవసరమైతే మరో వంద ఎకరాలు అయినా ప్రభుత్వం నుండి సేకరించి అందరికీ ఇంటిస్థలాలు ఇప్పిస్తామన్నారు. మంగళవారం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, ఉద్యోగసంఘాల నాయకులు చీర్లకిరణ్, రవికుమార్, రామచంద్రయాదవ్, నాగార్జున,గోల్కొండ వెంకటేశులు, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇలు జగదీశ్వర్‌రెడ్డి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లుతో కలసి వడమాలపేటమండలం పాదిరేడు వద్ద స్థలాలను పరిశీలించారు. ఈ స్థలాన్ని ఉద్యోగులకు 35కి 55 అడుగుల ఇంటిస్థలాలు కేటాయిస్తామని తెలిపారు. దాదాపు 7వేలమంది ఉద్యోగులకు ఇంటిస్థలాలు రావడంతో పెద్ద టౌన్‌షిప్ తయారవుతుందన్నారు. చెన్నై జాతీయరహదారి పక్కనే ఈ స్థలం ఉండటంతో మంచి ధరపలుకుతుందన్నారు. సెప్టెంబర్ 18వతేదీ లోపు ఈ స్థలాన్ని ప్లాట్లుగా విభజించి కచ్చారోడ్లు వేసి తుడ అనుమతి కూడా తీసుకునే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి పట్టుదల,కృషితోనే ఉద్యోగులకు ఇంటి స్థలాలు వస్తున్నాయని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి, తాను ఉద్యోగులతో స్నేహపూర్వక సంబంధాలు కోరుకునే వారమని కరుణాకర్‌రెడ్డి తెలిపారు.

# చిరుతలు, ఎలుగుబంట్ల సంచారంతో నడకమార్గం భక్తుల్లో వీడని భయం

## - 500 ట్రాప్ సిసికెమెరాలు, నిరంతర నిఘాతో మరింత భరోసా! - కంచే రక్షణ కవచమంటున్న నిపుణులు

**తిరుమల,ఆగస్టు 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకు ఉన్న రెండు కాలినడక మార్గాల్లో ఇప్పుడు చిరుతలు, ఎలుగుబంట్లు సంచారంతో భక్తుల్లో భయాందోళన మొదలైంది. ఏకంగా శేషాచలం అటవీప్రాంతంలోనే కాలినడక మార్గాలతోబాటు ఘాట్‌రోడ్లపై కూడా చిరుతలు సమయం, సందర్భం లేకుండా సంచరిస్తుండటంతో ఎప్పుడు ఎలా వచ్చి దాడిచేస్తాయనే భయం నెలకొంది. తాజాగా జూన్ 22న అలిపిరి కాలినడక మార్గంలో ఏడవమైలు వద్ద నాలుగేళ్ళ కౌశిక్ బాలుడిపై దాడిచేసి తీవ్రంగా గాయపరచడం, ఈనెల 11వతేదీ శుక్రవారం రాత్రి నెల్లూరుజిల్లా కోవూరుకు చెందిన ఆరేళ్ళ లక్షిత పాపను చిరుత దాడిచేసి తలభాగం పూర్తిగా తినేసిన దారుణఘటన జరిగిపోయింది. ఈ రెండు ఘటనలేగాక తరచూ చిరుతలు పలుచోట్ల దాడిచేసిన పాత ఘటనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో శేషాచలంలో కాలినడక మార్గంలో ,ఘాట్‌రోడ్లపై టిటిడి భక్తుల భద్రత లక్ష్యంగా కొన్ని చర్యలు తీసుకుంది. శేషాచలంఅటవీప్రాంతంలో ఉన్న అలిపిరి నుంచి గాలిగోపురం, లక్ష్మీనరసింహస్వామి ఆలయం, మోకాళ్ళపర్వతం వరకు, శ్రీవారిమెట్లుమార్గంలో పూర్తిగా చిరుతలు, ఎలుగుబంట్లు విచ్చలవిడిగా దారితప్పి నడకమార్గంలోకి వచ్చేస్తున్నాయి. ఆదివారం రాత్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయం సమీపంలో ఓ చిరుతను బంధించిన అటవీశాఖ అదికారులు ఇంకా మరో మూడు చిరుతలు సంచరిస్తున్నట్లు సిసి కెమెరాల ట్రాఫ్‌ద్వారా కనుగొన్నారు. అలాగే ఎలుగుబంట్లు కూడా ఉన్నట్లు గుర్తించారు. వీటిని భక్తుల దరిచేరకుండా గట్టి చర్యలు తీసుకునే దిశగా టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, అటవీశాఖ వ్యూహాన్ని రూపొందించారు. ఆ దిశగా యాక్షన్‌ప్లాన్ అమలుచేస్తున్నారు. నడకదారుల్లో భక్తులకు ఊతకర్రలు ఇవ్వాలని, ఉదయం 5గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు 12ఏళ్ళ పిల్లలను అనుమతించాలని, రాత్రి 10గంటల వరకు భక్తులను గుంపుగా కొండకు పంపేలా భద్రత సిబ్బందిని నియమించారు. 500 వరకు సిసికెమెరాలు ఏర్పాటుచేసి ట్రాఫ్ చేయాలని, అటవీసిబ్బందిని అదనంగా నియమించుకునేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అయినా నడకమార్గాల్లో ఇనుపకంచే భక్తులకు రక్షణ కవచమని నిపుణులు సూచిస్తున్నారు. తిరుమల శేషాచలంఅటవీప్రాంతాన్ని ఆనుకునే అలిపిరి, శ్రీవారిమెట్టు నడకమార్గాలు ఉన్నాయి. ఒక మొదటి,రెండవ ఘాట్‌రోడ్లు చాలావరకు అటవీప్రాంతంలోనే ముడిపడిఉన్నాయి. ఈ నేపథ్యంలో తరచూ ఘాట్‌రోడ్లపై వెళ్ళే ద్విచక్రవాహనదారులను వెంబడించి దాడిచేసి గాయపరిచిన ఘటనలు ఉన్నాయి. దాదాపు 200పైగా చిరుతపులులు ఉన్నట్లు వాటి పాదాల అడుగుల ద్వారా అటవీశాఖ గణనచేసింది. ఏడాదికేడాది చిరుతల సంఖ్య పెరుగుతోంది. మనుషులు గుంపుగా ఉంటే ప్రమాదం లేదని టిటిడి అధికారుల, అటవీశాఖ వర్గాల సమాచారం. అవసరమైతేనడకమార్గాల్లో డ్రోన్లు కూడా వినియోగించేందుకు ,వైల్డ్‌లైఫ్ అవుట్‌పోస్టులు 24/7గంటలు ఏర్పాటుచేసి అనిమల్ ట్రాకర్స్, వైద్యులను అందుబాటులో ఉంచుతున్నారు.

# పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్

**వికారాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో మువ్వన్నెల జెండా వాడ వాడలా రెప రెపలాడింది. అన్ని ప్రభుత్వ కార్యాలయాల ముందు, పలు రాజకీయ పార్టీ కార్యాలయాల ముందు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల ముందు జాతీయ జెండాను ఆవిష్కరించారు. వికారాబాద్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయం అవరణలో నిర్వహించిన 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ముఖ్యతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బి.వినోద్‌కుమార్ హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదరిక నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే ఉద్దేశంతో రైతు బంధు, రైతు బీమా, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందించి రైతు బాంధవుడుగా సీఎం కేసీఆర్ పేరుగడించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు పథకం ద్వారా పెట్టుబడి సహాయం కింద ఎకరానికి పదివేల రూపాయల చొప్పున వానకాలం, యాసంగి పంటలకు వికారాబాద్ జిల్లాలో రూ.8.82 కోట్లు నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు.

దళిత బంధు ద్వారా జిల్లాలో 358 మంది లబ్ధిదారులకు 10 లక్షల రూపాయల ఆర్థిక ఆర్థిక సహాయం చొప్పున అందించదాంతో పాటు అ ఎ్రోని సంఘటనలు జరిగినప్పుడు అండగా నిలిచేందుకు రక్షణ నిధిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో పలు శాఖలు అమలు చేసిన పథకాలు, అభివృద్ధి పనులను ముఖ్యతిథి సభికులకు తన ఉపన్యాసము ద్వారా వినిపించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించారు.

# అవినీతి, మాదకద్రవ్యాల వినియోగంపై పోరాడాలి

## సినీహీరో నందమూరి బాలకృష్ణ

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** దేశంలో నెలకొన్న పలుజాడ్యాలైన అవినీతి, యువతలో పెరుగుతన్న అలసత్వం, మాదకద్రవ్యాల వినియోగంపై పోరాడాలని సినీహీరో బసవతారకం ఆసుపత్రి ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ పిలుపునిచ్చారు. ఈమేరకు 77వ స్వాతంత్ర్య దినోత్సం పురస్కరించుకుని మంగళవారం బంజారాహిల్స్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరై జాతీయ జెండా ఎగురవేశారు. ఈసందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ భారత దేశసాంస్కతిక వారసత్వాన్ని కాపాడుకోవాలని ఎందరో మహానుభావులు, విప్లవకారులు స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్నారని వారు చేసిన త్యాగాల ఫలితంగా భారతదేశానికి స్వేఛ్ఛావాయువులు లభించాయన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలిరోజుల్లో తిండి గింజలకు ఇబ్బంది పడే రోజు నుంచి నేడు చంద్రునిపై స్వయంగా కాలూనే స్థాయికి భారతదేశం ఎదిగిందన్నారు. దేశానికి ఎందరో మహనీయులు సేవలు అందించారని వారిలో ఒకరైన తనతండ్రి నందమూరి తారకరామారావు స్థాపించిన ఈసంస్థ 23ఏళ్లుగా ఎందరో పేద కాన్సర్ రోగులకు నిరంతరాయంగా సేవలు అందిస్తుందన్నారు. భవిష్యత్‌లో ఈపంథా కొనసాగడానికి తనవంతు కృషిచేస్తానని అన్నారు. అనంతరం క్యాన్సర్‌పై పోరాడుతున్న చిన్నారులు, వైద్యులతో కలిసి మూడురంగులల్లో ఉన్న బెలున్లను గాలిలో ఎగురవేశారు. తర్వాత కార్యక్రమానికి హాజరైన చిన్నారులకు, పేషెంట్లకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో సిఈఓ డా.ఆర్.వి ప్రభాకర్, డా.టిఎస్ రావు ,మెడికల్ డైరెక్టర్ డాకల్పానా రఘునాథ్‌లతోపాటు వైద్యులు,వైద్యేతర సిబ్బంది పాల్గొన్నారు.



చిన్నారులకు మిఠాయిలు పంచుతున్న బాలకృష్ణ

# పల్లా రాజేశ్వర్‌రెడ్డితో గండ్రకోట భేటీ

**ములుగు, ఆగస్టు 15, ప్రభాతవార్త :** 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు భూపాలపల్లి జిల్లాకు ముఖ్య అతిధిగా వచ్చిన రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు డా. పల్లా రాజేశ్వర్ రెడ్డిని, జయశంకర్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ములుగు జిల్లా బిఆర్ఎస్ నాయకులు గండ్రకోట సుధీర్ యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ ఎస్ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మా నించి, స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ము లుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గండ్రకోట సుధీర్ యాదవ్, ఎంపీటీసీ జాన్నారపు శ్రీను, ములుగు మండల ఉపాధ్యక్షులు, ఆత్మ డైరెక్టర్ కవ్వంపల్లి బాబు, సర్పంచులు పాపా, తిరుపతి, రూప్ సింగ్, నాయకులు అమరేందర్, పసుల కార్తీక్, ముబీన్, పూర్ణ, అజీత్ తదితరులు పాల్గొన్నారు.

### మిషన్ భగీరథ ప్రధాన కార్యాలయంలో..

ఎర్రమంజిల్‌లోని మిషన్ భగీరథ ప్రధాన కార్యాలయంలో జాతీయ పతకాన్ని మిషన్ భగీరథ ఈఎన్‌సి కృపాకర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధిలో మిషన్ భగీరథ, పంచాయతీరాజ్‌తో పాటు ఇతర విభాగాల ఇంజనీర్ల పాత్ర మరిచిపోలేదన్నారు. ఈ సమావేశంలో ఈఎన్‌సి సంజీవరావు, ఇంజనీర్లు విజయప్రకాష్, లలిత, శ్రీనివాస్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.




# ఆసియా క్రీడలనుంచి తప్పకున్న వినేశ్ ఫొగట్

**న్యూఢిల్లీ:** ఆసియా క్రీడలకు నేరుగా ప్రవేశం పొందిన స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగట్ ఆపోటీలనుంచి నిష్క్రమించింది. మోకాలి గాయం కారణంగా వచ్చే నెలలో జరిగే ఆసియా క్రీడల్లో తాను పాల్గొనలేనని తెలిపింది. ఈమేరకు మంగళవారం సోషల్‌మీడియా వేదికగా సుదీర్ఘ పోస్ట్ పెట్టింది. రెండురోజులక్రితం 13వన శిక్షణలో ఉండగా నా ఎడమ మోకాలికి గాయం అయిందని, వెంటనే వైద్యులను సంప్రదించానని, సాక్కనింగ్, ఇతరపరీక్షలుచేసాక సర్జరీ ఒక్కటే మార్గమని వైద్యులు సూచించారు. ఆగస్టు 17న ముంబయిలో సర్జరీచేయించుకుంటున్నట్లు తెలిపింది. 2018లో జకార్తాలోజరిగిన ఆసియా క్రీడల్లో దేశానికి ప్రాతినిధ్యం వహించి స్వర్ణపతకం సాధించానని, ఈసారికూడా ఆపతకాన్ని దక్కించుకోవాలని కలలు కన్నాని కానీ దురదృష్టంకొద్దీ ఈ గాయం కారణంగా పోటీల్లో పాల్గొనే అవకాశం కోల్పోయినట్లు వినేశ్ ఆవేదన వ్యక్తంచేసింది. వెంటనే సంబంధిత అధికారులకు సైతం చెప్పానని, నాబదులుగా ఆసియా క్రీడలకు రిజర్వు ఆటగాళ్లను పంపేందుకు వీలుంటుందని, 2024లో జరిగే పారిస్ ఒలింపిక్స్‌కు సిద్ధం అవుతానని, మీ మద్దతే నాకు కొండంత బలం అని వినేశ్ పోస్టుపెట్టింది. ప్రముఖ రజ్లర్లు బజరంగ్‌పూనియా, వినేశ్ ఫొగట్‌లకు ట్రయల్స్‌నుంచి మినహాయింపునిచ్చి ఆసియా క్రీడల్లో నేరుగాప్రవేశం కల్పిస్తూ ఆడ్‌హాక్‌కమిటీ నిర్ణయించింది. రెజ్లర్లు అంతిమ్ పంగాల్, సుజీత్ కల్కల్‌లు కోర్టుకు కూడా వెళ్లారు. వీరి పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది. ఇపుడు వినేశ్ పోటీలనుంచి వైదొలగడంపై ఆమెస్థానంలో అంతిమ్ పంగాల్ ఆసియా క్రీడలకు వెళ్లేమార్గం సులువయింది. అండర్ 20 ప్రపంచ ఛాంపియన్ అయిన పంగాల్ ఇప్పటికే ట్రయల్స్‌లో గెలిచి ఆసియా క్రీడలకు స్టాండ్బైగా ఎంపికయింది. సెప్టెంబరు 23నుంచి చైనాలోని హాంగ్‌ఝౌవేదికగా ఆసియా క్రీడలు జరగనున్నాయి.



# రాహుల్, అయ్యర్‌ల రీఎంట్రీ!

**న్యూఢిల్లీ:** ఆసియాకప్ మరో రెండువారాల్లో ప్రారంభం అవుతోంది. నెలన్నరరోజుల్లో ప్రపంచకప్ ప్రారంభం అవుతున్న తరుణంలో టీమిండియాకు గాయాలనుంచి రికవరీ అయిన ఆటగాళ్లువస్తున్నారు. కెఎల్‌రాహుల్, శ్రేయస్ అయ్యర్‌లు జట్టులోకి రీఎంట్రీ ఇస్తున్నారు. జాతీయ క్రికెట్ అకాడమీలో కోలుకుంటున్న వీరు మునపటి స్థాయికి వచ్చారని సమాచారం. ప్రస్తుతం నెట్స్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్‌చేస్తున్నారు. ఈవెంట్లు ప్రారంభం నాటికి వీరిద్దరు పూర్తిస్థాయి ఫిట్‌నెస్ సాధిస్తారని అంచనా. వరల్డ్‌కప్‌కు ముందు భారత జట్టుకు బ్యాటింగ్‌లో నాలుగోస్థానంలో సరైన ఆటగాడు లేకపోవడం ఇబ్బందిగా మారింది. ఆస్థానంలో శ్రేయస్ అయ్యర్ వస్తాడని అంతా భావించారు. కానీ గాయంతో దూరం కావడంతో క్రికెట్‌ఫాన్స్ నిరాశకు లోనయ్యారు. అలాగే కెఎల్ రాహుల్ లాంటి ప్లేయర్ తుదిజట్టులో ఉండాలి. వికెట్‌కీపర్ రిషబ్ పంత్ ఇప్పుడే మైదానంలోకి వచ్చే అవకాశంలేదు. అందువల్లనే రాహుల్‌పైనే టీమిండియా ఫోకస్ మొత్తం ఉంది. వీరిద్దరు కమ్‌బాక్ అవుతారని కోచ్ రాహుల్‌ద్రవిడ్ ఇప్పటికే సంకేతాలిచ్చాడు. సుదీర్ఘకాలంగా రెస్ట్‌లో ఉన్న జస్‌ప్రీత్‌బుమ్రా సైతంమరో మూడు రోజుల్లో ప్రారంభం అవుతున్న ఐర్లాండ్ సిరీస్‌తో రీ ఎంట్రీ ఇస్తున్నాడు. ప్రసిద్‌కృష్ణకూడా ఈ టూర్‌లో ఉంటాడు. అలాగే బిసిసిఐ డొమెస్టిక్, బిసిసిఐ వుమన్స్ ఖాతాల డిపిలను కూడా మార్చడంతో వాటిటిక్‌లు కూడా మాయం అయ్యాయి.



## పంద్రాగస్టు వేడుకల్లో
# స్టార్‌క్రికెటర్లు

**ముంబయి:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా క్రికెటర్లు కూడా ఈ వేడుకలు నిర్వహించారు. టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్‌ధోనీ రాంచీలోని తన ఫాంహౌస్‌లో జాతీయ జెండాను ఎగురవేసాడు. అలాగే మాజీ ఓపెనర్, ఎంపి గౌతమ్‌గంభీర్ కూడా జాతీయ జెండాను ఎగురవేసాడు. క్రికెట్‌గాడ్ అని పిలిచే సచిన్ టెండూల్కర్ సోషల్‌మీడియాలో అందరికీ శుభాకాంక్షలు తెలిపాడు. ఐలవ్‌మై ఇండియా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నాతోటి భారతీయులందరికీ శుభాకాంక్షలు అని ట్వీట్‌చేసాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మకూడా పంద్రాగస్టు శుభాకాంక్షలు ట్వీట్‌చేసాడు. త్రివర్ణ పతాకాన్ని మాటల్లో వర్ణించలేమని, అందరికీ హ్యాపి ఇండిపెండెన్స్‌డే అని పోస్టుపెట్టాడు. విరాట్‌కోహ్లీ తన ఇన్‌స్టాలో జాతీయ పతాకం ఎగురవేసే విడియోషేర్‌చేసాడు. ప్రేమంటే నాకు తెలియదు. కానీ నీపై ఉన్న ప్రేమ మరెవరిపైనా లేదు జైహింద్ అని క్యాప్షన్ జతచేసాడు. మహిళా కెప్టెన్ మిథాలిరాజ్ కూడా ఎక్స్‌లో పోస్టుపెట్టింది. భారతీయులుగా ఉండటంలో ఉండే అనందాన్ని ఇపుడు వేడుకచేసుకుంటున్నామని, మన త్రివర్ణపతాకం ఎప్పుడూ ఉన్నతంగా ఎగురుతూనే ఉండాలని ఆశిస్తూ జైహింద్ అని పోస్టుపెట్టింది. ఝులన్‌గోస్వామి ఇతరులు కూడా పంద్రాగస్టు శుభాకాంక్షలు ట్వీట్‌చేసారు.

# టెస్ట్‌క్రికెట్‌కు హసరంగ గుడ్‌బై



**బెంగళూరు:** ఆర్సీబీ స్టార్‌క్రికెటర్ వనిందు హసరంగా టెస్ట్‌క్రికెట్‌కు వీడ్కోలు చెప్పాడు. స్టార్‌క్రికెటర్లు వర్క్‌లోడ్ తగ్గింపుపై ఫోకస్‌పెడుతూ ఏదో ఒక ఫార్మాట్ క్రికెట్‌కు గుడ్‌బై చెపుతున్నారు. అలాగే ఇపుడు హసరంగా కూడా టెస్ట్‌క్రికెట్‌కు గుడ్‌బై చెపుతున్నాడు. టి20ల్లో ప్రపంచ మూడో బెస్ట్ స్పిన్నర్‌గా ఉన్న హసరంగా ఇకపై వైట్‌బాల్ క్రికెట్‌పై పూర్తిగా ఫోకస్ పెడతానని చెప్పాడు. అందుకోసమే టెస్ట్‌క్రికెట్‌కు గుడ్‌బై చెపుతున్నానన్నాడు. ఇదేవిషయమై హసరంగా బోర్డుకు లేఖను కూడా రాసాడు. అలాగే హసరంగా రిటైర్మెంట్‌ను కూడా తాము ఆమోదించినట్లు శ్రీలంక క్రికెట్‌బోర్డు ప్రకటించింది. హసరంగా టెస్టుకెరీర్ ఇక ముగిసినట్లేనని ఫ్యాన్స్ చెపుతున్నారు. శ్రీలంకబోర్డు సిఇఒ యమాస్లే డిసిల్వా మాట్లాడుతూ ఆతని రిటైర్మెంట్‌నిర్ణయాన్ని స్వీకరిస్తున్నామని, టీమ్ వైట్‌బాల్ ప్రోగామ్‌లో కీలక క్రికెటర్‌గా ఉంటాడనే భావిస్తున్నట్లు చెప్పాడు. 2020లో దక్షిణాఫ్రికాపై టెస్టు అరంగేట్రంచేసిన ఆతడు కెరీర్‌లోమొత్తం నాలుగు మ్యాచ్‌లే ఆడాడు. చివరిగా 2021లో బంగ్లాదేశ్‌తో తన చివరి టెస్టుమ్యాచ్ ఆడాడు. ఐపిఎల్‌లో హసరంగ ఆర్సీబీకి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.

# బిసిసిఐ 'ఎక్స్'ఖాతాకు గోల్డెన్‌టిక్ మాయం




**న్యూఢిల్లీ:** పంద్రాగస్టు సందర్భంగా సోషల్‌మీడియా ప్రొఫైల్‌పిక్ మార్చాలని ప్రధానిమోడీ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈపిలుపుతో బిసిసిఐ కూడా అధికారిక ట్విట్టర్‌ఖాతా డిపిని మార్చింది. హర్‌ఘర్ తిరంగాలో భాగంగా బిసిసిఐ లోగో స్థానంలో భారత జెండాను ఉంచింది. ట్విట్టర్ అధికారిక గుర్తింపు ఖాతాలకు గోల్డెన్ టిక్, బ్లూటిక్‌లు ఇస్తుంది. డిపిని మార్చేవరకూ బిసిసిఐకి గోల్డెన్ టిక్ ఉండేది. డిపి మార్చాక అధికారిక గుర్తింపు అయిన గోల్డెన్‌టిక్ కోల్పోయింది. ఖాతా వెరిఫికేషన్‌కురాలేదు. దీనితో బిసిసిఐ పరంగా ఫ్యాన్స్ కలత చెందారు. ఈ ట్విట్టర్ ఖాతా అధికారికమా, లేక బోగస్ ఖాతానా అని సందేహాల్లో ఉన్నారు. ఎలాన్‌మస్క్ కొనుగోలు తర్వాత ట్విట్టర్‌లో అనేక మార్పులుజరిగాయి. ట్విట్టర్‌ను ఇటీవలే ఎక్స్‌గా మార్చారు. కొత్తపాలసీ ప్రకారం మొత్తం వసూలుచేయడం సహా అధికారిక సర్టిఫైడ్‌కంపెనీలకుగోల్డెన్ టిక్‌లు ఇస్తున్నారు. అందుకే బిసిసిఐకి గోల్డెన్ టిక్‌వచ్చింది. డిపి మార్చడంతో ఈ మార్పులు అమలుకురాలేదు. అందుకే బిసిసిఐ బ్లూటిక్ కోల్పోయిందని తెలుస్తోంది. ప్రొఫైల్ ఫోటోలు మార్చితే బ్లూ, గోల్డెన్‌టిక్‌లు కనిపించకుండాపోతాయి.

## వరల్డ్‌కప్ టోర్నీకి
# టికెట్ల రిజిస్ట్రేషన్ షురూ



**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్‌కు రోజులు సమీపించాయి. ఈ మెగా టోర్నీ టికెట్ల అమ్మకంపై బిసిసిఐ ఫోకస్ పెట్టింది. వరల్డ్‌కప్ టికెట్లు కావాలనుకునేవారు తమ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ప్రకటించింది. ఈ ప్రక్రియ మంగళవారం మధ్యాహ్నం 3.30నుంచి ప్రారంభం అయినట్లు తెలిపింది. అక్టోబరు ఐదునుంచి నవంబరు 19వరకూ భారత్ వేదికగా వన్డే వరల్డ్‌కప్ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈమ్యాచ్‌లు జరిగే వేదికలను బిసిసిఐ ఇటివలే పరిశీలనచేసింది. ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని భావించిన తర్వాతనే టికెట్లు విక్రయిస్తామని బిసిసిఐ ఇప్పటికే ప్రకటించింది. క్రికెట్‌వరల్డ్‌కప్ డాట్‌కామ్‌లో రిజిస్టరుచేసుకోవాలి. వారికి మాత్రమే ఈనెల 25నుంచి టికెట్లు కొనుగోలుకు వీలుంటుంది. ఈనెల 25,30, 31తోపాటు సెప్టెంబరు 1,2,3 తేదీల్లో టిక్కెట్లు బుక్‌చేసుకునే అవకాశంఉంటుంది. ఐసిసిలోని మూడు సభ్యదేశ బోర్డులు వరల్డ్‌కప్ షెడ్యూలులో మార్పులుకావాలని కోరాయని బిసిసిఐ సెక్రటరీ జైషా వెల్లడించారు. ఈక్రమంలోనే కొన్ని మార్పులు కూడా జరిగాయి. భారత్ పాక్‌మ్యాచ్ ఒకరోజు ముందుగానే అంటే అక్టోబరు 14న ఈమ్యాచ్ జరుగుతుంది.

# ద్రవ్యోల్బణంపై ప్రధాని హామీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతిని ఉద్దేశించి మోడీ ప్రసంగిస్తూ ప్రపంచం అధిక ద్రవ్యోల్బణంతో సతమతమవుతోందని అన్నారు. ఈక్రమంలో భారత దేశం వస్తువులను దిగుమతి చేసుకుంటే అది ద్రవ్యోల్బణాన్ని కూడా దిగుమతి చేసుకుంటుందని అన్నారు. కరోనా మహమ్మారి తర్వాత ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు అనేక కారణాలతో అతలాకుతలం అయ్యాయి. ఆ ప్రభావం నుంచి అవి ఇప్పటి వరకు పూర్తిగా కోలుకోలేదు. యుద్ధం మరో సమస్యను సృష్టించింది. అధికస్థాయిలో ద్రవ్యోల్బణం ప్రజలను పట్టి పీడిస్తోందని ప్రధాని పేర్కొన్నారు. ఈ క్రమంలో ద్రవ్యోల్బణాన్ని అదుపుచేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ క్రమంలోనే కొంత మేర విజయం సాధించినట్లు వెల్లడించారు. ఈ క్రమంలో మన ప్రజలపై ధరల పెరుగుదల భారాన్ని తగ్గించడానికి తాము మరిన్ని చర్యలు తీసుకోవాలని, కచ్చితంగా చర్యలు తీసుకుంటామని ప్రధాని హామీ ఇచ్చారు. దీని కోసం తన ప్రయత్నాలు కొనసాగుతాయని మాటిచ్చారు. తాజాగా జులై నెలలో దేశీయ రిటైల్ ద్రవ్యోల్బణం 7.44 శాతానికి పెరిగిన ఒక్క రోజు తర్వాత ప్రధాని మోడీ



ప్రసంగం వచ్చింది. ప్రధానంగా టమాటా, కూరగాయల ధరలు దీనికి కారణంగా నిలిచాయి. దీంతో ఆర్‌బిఐ నిర్దేశించిన 6 శాతం కంటే ఎక్కువకు రిటైల్ ద్రవ్యోల్బణం చేరుకుంది. ఆర్‌బిఐ రిటైల్ ద్రవ్యోల్బణాన్ని 2 నుంచి 6 శాతం పరిధిలో ఉంచేందుకు లక్ష్యాన్ని కలిగి ఉంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో చాలా నెలల్లో గరిష్ట పరిమితి కంటే ఎక్కువగానే ద్రవ్యోల్బణం కొనసాగుతోంది. ఈ ఆర్థిక సంవత్సరం జూన్ వరకు ద్రవ్యోల్బణం సెంట్రల్ బ్యాంకు కంఫర్ట్ జోన్‌లో ఉంది. గతవారం ద్రవ్యపరిపతి సమావేశంలో మాట్లాడిన రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ సమీప కాలంలో ప్రధాన ద్రవ్యోల్బణం గణనీయంగా పెరుగుతుందని హెచ్చరించారు. ఈ క్రమంలో రెండవ త్రైమాసిక ద్రవ్యోల్బణం అంచనాను 6.2శాతానికి సవరించారు.

# 2047 నాటికి రూ.15లక్షలకు తలసరి ఆదాయం

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** శత స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించుకునే నాటికి దేశంలో తలసరి ఆదాయం గణనీయంగా పెరగనుందని ఎస్‌బిఐ రీసెర్చ్ పేర్కొంది. 247 నాటికి తలసరి ఆదాయం ఇప్పుడున్న రూ.2 లక్షల నుంచి రూ.14.9 లక్షలకు పెరగనుందని పేర్కొంది. అంటే దాదాపు ఏడున్నర రెట్లు పెరగనుందని ఎస్‌బిఐ రీసెర్చ్ ఆర్థికవేత్తలు పేర్కొన్నారు. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ నుంచి 2047 నాటికి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా అవతరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. తాజాగా స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలోనూ ఈ అంశాన్ని ప్రధాని మోడీ ప్రస్తావించారు. 2047 లక్ష్యాలు చేరుకోవాలంటే వచ్చే ఐదేళ్లాయ చాలా కీలకమని మోడీ అభిప్రాయపడ్డారు. అభివృద్ధి చెందిన దేశమనేది స్వప్నవం కాకూడదని, 140 కోట్ల పౌరుల ప్రతిజ్ఞ కావాలని ఆకాంక్షించారు. ఈ నేపథ్యంలో ఎస్‌బిఐ రీసెర్చ్ నివేదిక, తలసరి ఆదాయంతో పాటు మరికొన్నిగ గణాంకాలను తన నివేదికలో బయటపెట్టింది. 2021-22లో పన్ను చెల్లింపుదారుల సగటు



ఆదాయం రూ.13 లక్షలుగా ఉండగా, 2047 నాటికి ఆ మొత్తం 49.9 లక్షలకు పెరగనుందని ఎస్‌బిఐ రీసెర్చ్ ఆర్థికవేత్తలు తెలిపారు. తక్కువ ఆదాయ వర్గాలు కాస్త అధికాదాయ వర్గాలుగా మారనున్నారని పేర్కొన్నారు. పన్ను చెల్లింపుదారుల సంఖ్య కూడా ప్రస్తుతం ఉన్న ఎనిమిదిన్నర కోట్ల నుంచి 48.2 కోట్లకు పెరగనుందని ఎస్‌బిఐ రీసెర్చ్ నివేదిక తెలిపింది. పన్ను పరిధిలోకి వచ్చే శ్రామిక శక్తి 2022-23లో 22.4 శాతం కాగా, 2047 నాటికి 85.3శాతానికి పెరగనుందని అంచనావేసింది. జీరోట్యాక్స్ రిటర్నులు దాఖలు చేసే వారి సంఖ్య మరో 25శాతం మేర తగ్గనుందని అంచనా కట్టింది.

# ప్రధాని నోట 6జి ప్రస్తావన..

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రధాని మోడీ ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతినుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా 6జి సాంకేతికత గురించి తన ప్రసంగంలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అభివృద్ధి చెందుతోందని, అంతర్జాతీయంగా ఎక్కడా లేని విధంగా తక్కువ ధరకే మొబైల్ డేటా ప్లాన్లను అందిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం దేశంలో 5జి సాంకేతికత అందుబాటులో ఉందని, త్వరలోనే 6జి సాంకేతికతను ప్రనజలకు పరిచయం చేసేందుకు భారత్ వడివడిగా అడుగులు వేస్తోందన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా 6జి టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతో 6జి గురించి మరోసారి చర్చ మొదలైంది. 5జి నెట్‌వర్క్‌కు అడ్వాన్స్‌డ్ వెర్షనే 6జి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 5జి సేవలు 700 జిల్లాల్లో అందుబాటులో ఉన్నాయి. త్వరలో దేశవ్యాప్తంగా మారుమూల ప్రాంతాలకు కూడా 5జి సేవలు విస్తరించనున్నట్లు టెలికాం నెట్‌వర్క్ సంస్థలు చెబుతున్నాయి. ఇక 6జి నెట్‌వర్క్ 5జి కంటే వెయ్యి రెట్ల వేగంతో పనిచేస్తుంది. టెలికం విభాగం విడుదల చేసిన 6జి డాక్యుమెంట్ ప్రకారం, 5జి నెట్‌వర్క్ సెకనుకు 10 గిగాబైట్స్ వేగంతో పనిచేస్తే 6జి సెకనుకు ఒక టెరాబైట్ వేగంతో పనిచేస్తుంది. ఫ్రీక్వెన్సీ బ్యాండ్‌ల పరంగా 5జి ఆపరేటర్లు 24 గిగాహెడ్జ్ నుంచి 66 గిగాహెడ్జ్ స్పెక్ట్రమ్ వేవ్‌లను ఉపయోగిస్తుంటారు. దీని వల్ల డేటా బదలీ వేగంగా జరుగుతుంది. 6జిలో మాత్రం స్పెక్ట్రమ్ వేవ్‌లు 30 గిగా హెడ్జ్‌ల నుంచి 300 గిగాహెడ్జ్‌లను దాటి టెరాహెడ్జ్‌ల వరకు ఉపయోగించవచ్చు. ప్రస్తుతం సెల్ఫ్ డ్రైవింగ్ కార్లు, స్మార్ట్ సిటీలు, రిమోట్ హెల్త్‌కేర్ వంటి సేవల్లో 5జి నెట్‌వర్క్ కీలకం కానుంది. 6జి ద్వారా ఈ సేవలు మరింత ఆధునిక సాంకేతికతతో వినియోగదారులకు అందుబాటులోకి వస్తాయని సాంకేతిక రంగ నిపుణులు చెబుతున్నారు. ఉదాహరణకు 6జి నెట్‌వర్క్ ద్వారా హెచ్‌డి క్వాలిటీ కలిగిన 100 సినిమాలను ఒక నిమిషంలో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అంతేకాకుండా కారులో లేదా విమానంలో ప్రయాణిస్తూ, ఫోన్ ద్వారా వేర్వేరు సాంకేతికతలను ఉపయోగించుకునే వెసులుబాటు ఉంటుంది. దీని వల్ల ఎంత దూరంలో ఉన్న డివైజ్‌లనైనా ఫోన్‌తో కంట్రోల్ చేయడంతోపాటు, ఒకేసారి అధిక సంఖ్యలో వేర్వేరు గ్యాడ్జెట్‌లతో అనుసంధానం కావచ్చు. 6జి నెట్‌వర్క్ వాస్తవిక ప్రపంచానికి, డిజిటల్ వరల్డ్‌కు మధ్య ఉన్న దూరాన్ని చెరిపేస్తుందని టెక్ నిపుణులు చెబుతున్నారు.




# కృత్రిమ మేధతో ప్రత్యర్థులపై ఫోకస్

**ముంబై, ఆగస్టు 15:** దేశంలోని ప్రముఖ వ్యాపారవేత్తగా ఉన్న ముఖేష్ అంబానీ రిలయన్స్ గ్రూప్ కంపెనీల పగ్గాలు పిల్లలకు అప్పగించిన విషయం విదితమే. అప్పటి నుంచి వ్యాపారాలు మెరుపు వేగంతో విస్తరిస్తూ ప్రత్యర్థులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న విషయం విదితమే. ప్రధానంగా ఇషా అంబానీ ఫుల్ స్పీడ్‌లో బిజినెస్ గ్రో చేస్తున్నారు. కొన్ని సంవత్సరాల కొందట ముఖేష్ అంబానీ, ఇషా అంబానీ అజోర్టే అనే సొంత ప్రీమియం దుస్తుల బ్రాండ్‌ను ప్రారంభించారు. తాజాగా గురుగావ్‌లో తమ మొదటి రిటైల్ స్టోర్ ప్రారంభించారు. ఇది హెచ్‌అండ్‌ఎం, జరా, ఫరేవర్21 వంటి దుస్తులు, ఫాస్ట్ ఫ్యాషన్ బ్రాండ్‌లకు గట్టిపోటీని ఇస్తుంది. అయితే రిలయన్స్ ట్రెండ్స్‌కు చెందిన అజోర్టపైన పేర్కొన్న బ్రాండ్లకు భిన్నంగా ఉంటుంది. అయితే తమ కోట్ల విలువైన కంపెనీని ముందుకు నడిపించేందుకు ముఖేష్-ఇషాలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫీచర్లను (ఏఐ) అజోర్టే గురుగావ్ స్టోర్‌లో అందుబాటులోకి తెచ్చారు. సాంప్రదాయ షాపింగ్ విధానానికి భిన్నంగా కస్టమర్లకు ప్రత్యేకమైన అనుభవాన్ని ఇది సృష్టించింది. అజోర్టే స్టోర్‌లో మొబైల్ చెక్ అవుట్ ఎంపిక, స్మార్ట్ ట్రయల్ రూమ్‌లు, సెల్ఫ్-చెకౌట్ కియోస్క్‌లు అందుబాటులో ఉన్నాయి. దీనికి తోడు స్టోర్‌లో ఫ్యాషన్ డిస్కవరీ స్టేషన్ వంటి అనేక టెక్-ఎనేబుల్ కూడా ఉంది. ఏఐ ఆధారంగా పనిచేసే ఇది మీ శరీర రకాన్ని బట్టి దుస్తులను కనుగొనడంలో సహాయపడుతుంది. అజోర్టే ప్రారంభం రిలయన్స్ రిటైల్ ఆదాయాన్ని మరింత పెంచింది. ఇది ప్రస్తుతం రూ.2.60 లక్షల కోట్లుగా ఉంది.

# వాణిజ్యం

# ప్రపంచానికి రష్యా సెంట్రల్ బ్యాంకు షాక్!

**కీవ్, ఆగస్టు 15:** ఇటీవల వరుసగా ప్రపంచంలోని అగ్రదేశాల సెంట్రల్ బ్యాంకులు వడ్డీరేట్ల విషయంలో సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నాయి. తాజాగా రష్యా సెంట్రల్ బ్యాంకు కీలక వడ్డీరేట్లను అమాంతం పెంచేసింది. గతంలో 8.5శాతంగా ఉన్న వడ్డీరేట్లను మంగళవారం ఏకంగా 12 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించి పెద్ద ప్రకంపనను సృష్టించింది. అమెరికా ఫెడ్ దూకుడు తగ్గదంటూ ప్రకటించిన తర్వాత రేసులోకి చాలా దేశాలు ప్రవేశిస్తున్నాయి. అయితే రిస్క్ టూ ప్రైస్ స్టెబిలిటీ కోసమే తాము ఈ పెంపు నిర్ణయాన్ని తీసుకున్నామని రష్యా సెంట్రల్ బ్యాంకు వెల్లడించింది. ఈ క్రమంలో ఒక్కసారిగా కీలక వడ్డీరేట్లను 350 బేసిస్ పాయింట్లు పెంచడంపై ప్రపంచవ్యాప్తంగా ఆర్థికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది తప్పకుండా గ్లోబల్ మార్కెట్లను ప్రభావితం చేస్తుందని వారు అంటున్నారు. క్రెమ్లిన్ మందలింపు తర్వాత బ్యాంకు ఆఫ్ రష్యా అసాధారణ సమావేశాన్ని నిర్వహించింది. రష్యా కరెన్సీ రూబూల్ సోమవారం డాలర్‌తో పోలిస్తే మారకపు విలువ 100 దాటింది. ఈ క్రమంలో కరెన్సీ మరింతగా బలహీన పడకుండా ఆపేందుకు కఠినమైన ద్రవ్య విధాన చర్యలకు ఉపక్రమించి రేట్లను పెంచుతున్నట్లు ప్రకటించింది. యుద్ధం వల్ల భారీగా సైనిక వ్యయాలు పెరగడం, రష్యా వాణిజ్య సమతుల్యతపై పాశ్చాత్య ఆంక్షల ప్రభావం, సోమవారం రూబుల్ మారకపు విలువ భారీగాపడిపోయిన నేపథ్యంలో ఈ అసాధారణ రేటు సమావేశం జరిగినట్లు వెల్లడైంది. దీనికి ముందు అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆర్థిక సలహాదారు మాగ్జిమ్ ఒరేష్కిన్ సెంట్రల్ బ్యాంకు బలహీనపడుతున్న రూబుల్‌పై దాని మృదువైన ద్రవ్య విధానాన్ని తప్పుబట్టారు. ఒరేష్కిన్ చెప్పిన కొన్ని గంటల తర్వాత డాలర్‌తో పోలిస్తే రూబుల్ 102 మార్కుకు చేరుకోవడంతో కఠిన చర్యలు వెలువడ్డాయి. చివరిసారిగా ఫిబ్రవరి 2022చివరలో అత్యవసర రేటు పెంపును రష్యా సెంట్రల్ బ్యాంకు చేపట్టింది. ప్రస్తుతం ఇండియా-రష్యాల మధ్యఉన్న స్నేహపూర్వక వాతావరణం కారణంగా రెండుదేశాలు రూపీ-రూబుల్ చెల్లింపు విధానాన్ని తమ వాణిజ్యంలో అవలంబిస్తున్నాయి. అయితే తాజా రేట్ల పెంపు ఈ చెల్లింపులను ప్రభావితంచేయవచ్చని, ఖర్చులను మరింతగా పెంచవచ్చని మార్కెట్ వర్గాల అంచనా.

# తగ్గిన వంట నూనె ధరలు

**ముంబై, ఆగస్టు 15:** దేశంలో వంట నూనె ధరలు తగ్గుతోన్నాయి. దిగుమతి పెరగడంతోనే ధరలు తగ్గినట్లు తెలుస్తోంది. అక్టోబర్‌తో ముగిసిన ప్రస్తుత చమురు సీజన్‌లోని మొదటి తొమ్మిది నెలల్లో భారతదేశ ఆహార చమురు దిగుమతులు 25.04 శాతం పెరిగాయి. సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఇఎ) నుంచి వచ్చిన డేటా ప్రకారం ప్రస్తుత సీజన్‌లో నవంబర్-జులై కాలంలో 121.22 లక్షల టన్నుల ఎడిబుల్ ఆయిల్ దిగుమతి అయింది. ప్రస్తుత చమురు సంవత్సరం మొదటి మూడు త్రైమాసికాలలో ఎడిబుల్ ఆయిల్స్ దిగుమతిని పరిశీలిస్తే. దిగుమతులు కనిపించడంతో ఆశ్చర్యం లేదని ఎస్ఇఎ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బివి మెహతా అన్నారు. 2022 జులై నెలలో నమోదైన 12.14 లక్షల టన్నుల దిగుమతులతో పోలిస్తే 46శాతం పెరిగినట్లు పేర్కొన్నారు. 2022-23లో తొలి తొమ్మిది నెలల సీజన్‌లో దిగుమతులు 23శాతం పెరిగి 122.54 లక్షల టన్నులుగా సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలిపింది. అయితే నూనెల్లో వంటకు వినియోగించేవే కాకుండా, వంటకు వినియోగించనవి కూడా ఉంటాయి. జులైలో వంట నూనెల దిగుమతులు 46శాతం పెరిగి 17.55 లక్షల టన్నులకు చేరాయి. గత యేడాది ఇదే నెలలో ఇవి 12.05 లక్షల టన్నుల మేర దిగుమతి అయినట్లు తెలుస్తోంది. దిగుమతి భారీగా పెరగడంతో ధరలు తగ్గాయి. ధరలు తగ్గడంతో డిమాండ్ కూడా పెరిగినట్లు సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా పేర్కొంది. ప్రస్తుతం దేశంలో 45 రోజులకు సరిపడ వంట నూనె నిల్వలు ఉన్నట్లు వివరించింది. ఇండోనేషియా, మలేషియా ఉంచి భారత్‌కు భారీగా పామాయిల్ దిగుమతి అవుతోందని తెలిపింది. అర్జెంటీనా నుంచి సోయాబీన్ నూనె, రష్యా, ఉక్రెయిన్ నుంచి పొద్దుతిరుగుడు నూనె భారత్ ఎక్కువగా దిగుమతి చేసుకుంటుంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.